Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

## (పరిష్కృత పాఠ్యపుస్తకం)

## భాగం -2

©KTBS
Not to be republished

10

పదవ తరగతి

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (ఠి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3 వ స్టేజి,
బెంగళూరు -560 085.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విషయసూచిక


| క్ర.సం | శీర్షిక | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 7. | స్వాతంత్ర్యోద్యమం | 1 |
| 8. | గాంధీయుగం మరియు జాతీయ పోరాటం | 7 |
| 9. | స్వాతంత్ర్యానంతర భారతదేశం | 29 |
| 10. | 20వ శతాబ్దపు రాజకీయ పరిణామాలు | 36 |
| | **రాజనీతి శాస్త్రం** | |
| 4. | ప్రపంచ సమస్యలు మరియు భారతదేశ పాత్ర | 47 |
| 5. | ప్రపంచ సంస్థలు | 51 |
| | **సమాజ శాస్త్రం** | |
| 3. | సామాజిక ఉద్యమాలు | 62 |
| 4. | సామాజిక సమస్యలు | 72 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 8. | భారతదేశ ఖనిజాలు మరియు శక్తి వనరులు | 89 |
| 9. | భారతదేశ రవాణా మరియు సంపర్కం | 99 |
| 10. | భారతదేశ పరిశ్రమలు | 110 |
| 11. | భారతదేశ ప్రకృతి విపత్తులు | 117 |
| 12. | భారతదేశ జనాభా | 124 |
| | **అర్థ శాస్త్రం** | |
| 3. | డబ్బు మరియు ఋణం | 129 |
| 4. | సర్వజన ఆర్థిక మరియు ఆదాయ-వ్యయాలు | 138 |
| | **వాణిజ్య అధ్యయనం** | |
| 3. | ప్రపంచీకరణ లావాదేవీలు | 147 |
| 4. | వినియోగదారుని విద్య మరియు రక్షణ | 153 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# చరిత్ర

## అధ్యాయం – 7

# స్వాతంత్ర్యోద్యమం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- జాతీయత పుట్టుక.
- భారతీయ జాతీయ కాంగ్రెస్.
- మితవాదులు, అతి వాదులు మరియు విప్లవకారులు.

**జాతీయత పుట్టుక :**

స్వాతంత్ర్య పోరాటం భారతదేశ చరిత్రలో అత్యంత మహత్వపూర్ణ మరియు చలనశీల అధ్యాయం జాతీయత అను పరికల్పన 19వ శతాబ్దం చివరిభాగంలో తీవ్రంగా పెరిగింది. విదేశీయులకు వ్యతిరేకం గా పోరాడిగ ప్రయత్నాలను రాజ ప్రభుత్వాలు చేసివుండుటను దీనికిముందు అనేక సార్లు చూశాం. అయితే, వాటికి గల కారణాలు, వారి రాజకీయ హితాసక్తులు మాత్రమే విదేశీ సామ్రాజ్యశక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కారణంగావారి ప్రయత్నాలను జాతీయ పోరాటం అస్పష్ట ఆరంభిక చిహ్నాలు అనవచ్చు.

19వ శతాబ్దం ఉత్తరార్థంలో రవాణా మరియు సంపర్కం, ఆంగ్ల విద్య విస్తరణ, ప్రతికోద్యమం, సాంస్కృతిక సంస్థల పుట్టుక మరియు దానితోపాటు కరువులు, బ్రిటిష్ ఆర్థిక విధానాలు సృష్టించిన సంక్షోబాలనుండి ప్రజలు నలిగిపోయారు. ఈ పరిణామాల వలన బ్రిటిష్ వ్యతిరేక ఆక్రోశం వ్యక్తపరచడం ప్రారంభించారు. ఆ కాలంలో జరిగిన రైతులు మరియు సంచార జాతుల (బుడకట్ట) పోరాటాలే దానికి సాక్షి. వివిధ రకాల సంకష్టాలకు లోనైన భారతీయులు 1857 నాటి సందర్భంలో ఆంగ్లేయులకు వ్యతిరేక నిర్ణయ విధానంలో ప్రతిరోధకాలను చూపారు. దాని పరిణామంగా 1858లో బ్రిటన్ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసి, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని పాలనను అంతంచేసి, నేరుగా బ్రిటిష్ ప్రభుత్వ పాలనను బ్రిటన్ రాణిపేరుతో జారీచేసింది. భారతీయులు చట్టాలు రూపించు ప్రక్రియలో పాల్గొను చట్టాలను 1861 నాటి చట్టం ద్వారా చేశారు. వీటన్నింటి పరిణామంగా ఆంగ్లంనేర్చుకున్న క్రొత్త విద్యావంత వర్గం జాతీయత పరికల్పనలను సృష్టించు మరియు ప్రజల జతలో పంచుకొను ప్రయత్నం చేసినందున జాతీయత ఒక ఆశయంగా స్పష్టమైన రూపం పొందింది. దాని కొనసాగిన సంస్థాగత రూపమే భారతీయ జాతీయ కాంగ్రెస్.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## భారతీయ జాతీయ కాంగ్రెస్

భారతదేశం 1857నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాట ఘటనానంతరం రాజకీయ పర్వాన్ని చూపడం ప్రారంభించింది. జాతీయ దృష్టికోణాలు పొందియున్న అనేక నూతన సంస్థలు విద్యావంత భారతీయుల నేతృత్వంలో ప్రారంభమైనాయి. 'ది హిందూ మేళ', 'ది ఈస్ట్ ఇండియన్ అసోషియేషన్ ' 'పూనా సార్వజనిక సభ' మరియు 'ద ఇండియన్ అసోషియేషన్' మొదలగునవి ముఖ్యమైనవి. పత్రికలు బ్రిటిష్ ప్రభుత్వ దోరణులను వ్యతిరేకించాయి. పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించడానికి వర్ణాక్యులర్ ప్రెస్ యాక్ట్ అను చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం లార్డ్ లిట్టన్ గారి కాలంలో అమలు చేయబడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ లాంటి జాతీయ సంస్థ అవతరణ అనివార్యమైంది.

భారతదేశ రాజకీయ దిక్కును మార్చేసిన 'భారత జాతీయ కాంగ్రెస్' డిశంబరు 1885లో బాంబె నగరంలో జరిగిన జాతీయ సమావేశంలో అవతరించింది. దాని ప్రథమ అధ్యక్షుడు డబ్లు, సి. బెనర్జి. ఈ సంస్థ పుట్టుక నేపథ్యంలో అవిశ్రాంత ప్రయత్నం జరిపారు నివృత్త బ్రిటిష్ పౌర సేవాధికారి. ఎ.ఓ. హ్యూం గారు బాంబె, మదరాసు మరియు కల్కత్తా కేంద్రాలలోగల రాజకీయ నాయకులను సందర్శించి, వారితోపాటు సర్వజన హితాసక్తిగల విషయాలను చర్చించారు. వారి ఫలితమే కాంగ్రెస్ సంస్థ స్థాపన ప్రారంభ సభలోనే కాంగ్రెస్ తన ముఖ్య ఉద్దేశం జాతీయ సమైక్యతను సాధించి అభివృద్ధి చేయడం అని చాటింది. సామాజికంగా, సాంస్కృతికంగా బహుముఖధారలు పొందిన భారతీయులలో వాటిలోనున్న ఐక్యతను సాధించడానికి దశకలుగా ప్రయత్నించింది. ఈ కాలపు జాతీయ నాయకులకు కూడా ఈ బద్ధత ఉండేది.

దేశీయ భాషలలో పత్రికలను ప్రచురించి, వాటి ద్వారా రాజకీయ సమస్యల చర్చ ప్రారంభించింది. దీనివలన రాజకీయ సమస్యలు మరియు విచారాలు ప్రజల మనస్సుతట్టాయి. కాంగ్రెస్ బలవర్ధనను గమనించిన ఆంగ్లేయులు తమ విభజించు పాలించు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. హిందూ – ముస్లింలను వేరు చేశారు. అయినా కూడా భారతీయ జాతీయ కాంగ్రెస్ జాతీయ విషయాలకు సంబంధించి నిర్మాణాత్మకమైన కార్యతంత్రాలను రూపించింది.

19వ శతాబ్ధం చివరిభాగంలో భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో భిన్నస్వరాలు ఏర్పడ్డాయి. కార్యతంత్రాలు, నమ్మకాలు మరియు ఉద్యమ మాదరీల వలన వారిని మితవాదులు మరియు అతివాదులుగా గుర్తించారు.

### మితవాదులు

సాంప్రదాయకంగా కాంగ్రెస్ ప్రారంభపు ఇరవై సంవత్సరాలను 'మితవాదయుగం' అంటారు. మితవాదులలో యం.జి. రానడె, సురేంద్రనాథ బెనర్జి, దాదా బాయి నౌరోజి, గోపాల కృష్ణ గోఖలే



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



దాదాబాయి నౌరోజీ



గోపాల కృష్ణ గోఖలే

మొదలగు వారిని ముఖ్యంగా గుర్తించవచ్చు. మితవాదులు బ్రిటిష్ పరిపాలన మరియు న్యాయపరంగా నమ్మకం పెట్టుకున్నారు. రాజ్యాంగ చదరంలోపల ప్రార్థన మరియు విన్నవించడం. ద్వారా తమ అవసరాలను ప్రభుత్వం ముందు ఉంచారు. మితవాదులు ప్రజలకు జాతీయ విద్యనిచ్చు ప్రయత్నం చేశారు. వీరి సమస్యల గురించి సభలు జరిపి, చర్చించి ప్రభుత్వానికి విన్నపాలు చేశారు. దేశ పారిశ్రామికాభివృద్ధి, సైనిక ఖర్చులు తక్కువ చేయడం, ఉత్తమ విద్య ఇవ్వడం, పేదరికం గురించి అధ్యయం జరపడానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడం మొదలైన కోరికలు ప్రభుత్వ ముందు ఉంచారు.

భారత దేశంలో బ్రిటిష్ పరిపాలన వలన దుష్పరిణామాలను మొట్ట మొదటి సారి మితవాదులు కూలంకషంగా అవలోకించు ప్రయత్నం చేశారు. భారతీయ సంపద ఏవిధంగా ఇంగ్లాండు తరలిపోతున్నదోవారు కూలంకషంగా లెక్కలతోపాటు వివరించారు. దాదాబాయి నౌరోజీ ఇంగ్లాం డుకు తరలిపోతున్న సంపద గురించి విశ్లేషించారు. వారు దానిని "సంపద ప్రవాహ సిద్ధాంతం" (Drain Theory) అని పిలిచారు. దిగుమతులను పెంచి, ఎగుమతులు తక్కువ చేయడం వలన ప్రతికూల జమలు ఏర్పడి దేశ సంపద ఇంగ్లాండుకు ప్రవహించడానికి కారణమైందని వారు ప్రతిపాదించారు. బ్రిటిష్ అధికారులకు ఇస్తున్న వేతనాలు, నివృత్తి వేతనాలు మరియు పరిపాలనాత్మక ఖర్చులను భారతదేశమే భరించాల్సిన నేపథ్యంలో అపారమైన సంపద బ్రిటన్‌కు ప్రవహించిపోయేదని వారు వివరంగా ప్రజల ముందు ఉంచారు. మితవాదుల కాలాన్ని ఉదార జాతీయ వాదుల కాలమని చెప్పబడింది. 1885 నుండి 1905ల మధ్య కాలాన్ని మితవాదుల యుగం అని చరిత్రకారులు గుర్తించారు.

## అతివాదులు

మితవాదులు ఆంగ్లేయుల గురించి మృధు ధోరణులవలన కాంగ్రెస్‌వారిలోనే అసంతృప్తి చెందిన మరొక గుంపు వీరిని 'రాజకీయ భిక్షువులు'గా పిలిచారు. మితవాదుల మృధుదోరణులను ఎత్తి చూపుతూ తీవ్రమైన స్థితులను ప్రతి పాదిస్తూ వచ్చిన గుంపును అతి వాదులుగా గుర్తిం చడమైంది. అరబిందో ఘోష్, బిపిన్ చంద్రపాల్, లాలాలజపతరాయ్ మరియు బాలగంగాధర తిలక్ మొదలగువారు ఈ గుంపులో ముఖ్యులు. రాజ్యాంగ పరమైన చట్టాల ద్వారా భారతీయులకు శాసన

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సభలకు నామినేట్ చేయడం ద్వారా మహోపకారం చేస్తున్నామను ఆంగ్లేయుల ధోరణులను బలంగా వ్యతిరేకించారు. (భారతీయ చట్టం 1861 మరియు 1892 ల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి).


అరబిందో ఘోష్


బాలగంగాధర్ తిలక్


లాలా లజపత్ రాయ్


బిపిన్ చంద్రపాల్

**బెంగాల్ విభజన:** బెంగాల్ తీవ్ర స్వరూపంలో బ్రిటిష్ వ్యతిరేక భావనలు మరియు కార్యాచరణాలను కేంద్రంగా ఉండేది. దీనిని అణచివేయడానికి వైస్రాయ్ లార్డ్ కర్జన్ పరిపాలనాత్మక నెపాలను ముందుంచుకొని బెంగాల్ విభజనకు ప్రణాళిక రూపించాడు. తూర్పు మరియు పశ్చిమ బెంగాల్‌ను హిందూ మరియు ముస్లిం బహు సంఖ్యాత ప్రదేశాలుగా విభజించారు. ఈవిధంగా సముదాయాల మధ్య అంతరాన్ని ఏర్పరచి, స్వాతంత్ర్య పోరాట తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు.

ఆంగ్లేయుల విభజించు పాలించు నీతికి ప్రతీకమైన 1905 లో బెంగాల్ విభజనను అతివాదులు వ్యతిరేకించారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతటా ప్రతిరోధకాలు వ్యక్తమయ్యాయి. వాటిలో ముఖ్యమైనది స్వదేశీ ఉద్యమం విదేశీ వస్తువులు మరియు వాటిని ప్రోత్సహించు సంస్థలను బహిష్కరించడానికి స్వదేశీ ఆందోళనకు పిలుపునిచ్చింది. స్వదేశీ వస్తువులను ఉపయోగించునట్లు వారు భారతీయులను ప్రేరేపించారు. భారతీయుల తీవ్ర ప్రతిఘటన నేపథ్యంలో 1911లో బెంగాల్ విభజనను బ్రిటిష్ ప్రభుత్వం వాపసు తీసుకొంది.

**మీకిది తెలిసుండనే:**

తిలక్ గణేష్ పండుగ మరియు శివాజి ఉత్సవాల ద్వారా ప్రజలను జాతీయత వైపుకు ప్రేరేపించారు.

అతివాదులు ఉత్తమ పరిపాలన ఏనాడూ స్వయం పాలనకు పర్యాయం కాదని ప్రతిపాదించారు. తిలక్ స్వరాజ్యం నా జన్మహక్కు దానిని పొంది తీరుతామని ప్రకటించారు. సంపూర్ణ స్వరాజ్యాన్ని పొందడం అతివాదుల లక్ష్యంగా ఉండేది. వీరు స్వాతంత్ర్య పోరాటం లో సామ్రాజ్య ప్రజలను కలిపే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ధార్మిక ఆచరణల ద్వారా ప్రజలను కలిపి బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి సిద్ధం చేశారు. తిలక్ మరాఠి భాషలో 'కేసరి' మరియు ఆంగ్ల భాషలో 'మరాఠ' పత్రికలను ఆంగ్లేయులకు వ్యతిరేక పోరాటానికి ఉపయోగించు కున్నారు. ఈ పత్రికల ద్వారా సామాన్య ప్రజలను జాతీయ పోరాటానికి ప్రేరేపించారు. వారి విప్లవాత్మక రచనలు ప్రజలను ఉద్రేకించిన నేపథ్యంలో బ్రిటిష్ ప్రభుత్వం తిలక్‌ను బంధించి, విచారణకు లోబరిచింది.

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విప్లవ కారులు

విప్లవకారులు సంపూర్ణ స్వాతంత్ర్య కలలు కన్నారు. భారతీయులపైన పెత్తనం చలాయిస్తున్న ఆంగ్లేయులను హింసాత్మక మార్గంలో మాత్రమే ఓడించవచ్చని వారు బలంగా నమ్మినారు. వీరు రహస్య సంఘాల ద్వారా భారతదేశం మరియు విదేశాలలో తమ శాఖలను స్థాపించి డబ్బు, శస్త్రాస్త్రాలను సేకరించు కార్యాలతోపాటు విప్లవకారులకు తర్ఫీదు నివ్వడంలో నిమగ్న మయ్యారు. పరిశీలనా సమితి మరియు అభినవ భారత్ లాంటి రహస్య వ్యవస్థలలో ముఖ్యమైనవి. వీరు తమ లక్ష్యసాధన కొరకు బాంబులు, పిస్తోళ్ళు ప్రయోగించారు. ప్రభుత్వం వీరిని అణచి వేయడానికి సర్వ ప్రయత్నాలు చేసింది. విప్లవ కారులను హత్యాయత్నం ఆరోపణలతో బంధించి, వారిని అపరాధులుగా గుర్తించి, జీవిత ఖైదీ శిక్షనిచ్చింది. ఆ సమయంలో అనేక మందిని జైలు పాలు చేశారు. వి.డి. సావర్కర్, అరబిందో బోస్, శామ్ కృష్ణవర్మ, రాస్ బిహారి ఘోష్, మ్యాడమ్ కామా, ఖుదిరామ్ బోస్, రామ్ ప్రసాద్ బిస్మిల్ , భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ మొదలగువారు ముఖ్యమైన విప్లవకారులు.



భగత్ సింగ్    చంద్రశేఖర్ ఆజాద్    వి.డి. సావర్కర్

విప్లవ కారులు హింసాత్మక మార్గాల ద్వారా స్వాతంత్ర్యం తెచ్చి ఇచ్చేవారి కల నెరవేరలేదు. అయినప్పటికీవారు జాతీయోద్యమానికి స్ఫూర్తిగా నిలిచారు. అతివాదులైన చాలా మంది నాయకులు తరువాతి రోజులలో విప్లవకారులు తమ పోరాటాలను కొనసాగించారు. వారిలో అరవిందో ఘోష్ ముఖ్యులు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమపు వివిధ దశలలో విప్లవ కారుల దశ చాలా కారణాల వలన విశేషమైనది.

©KTBS Not to be republished

### అభ్యాసాలు

**I. కింది వాక్యాలలోని ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. భారతీయ జాతీయ కాంగ్రెస్ ____________ లో స్థాపించబడింది.
2. సంపద లూటీ సిద్ధాంతాన్ని ____________ తెలిపారు.
3. స్వరాజ్యం నా జన్మ హక్కు అని ____________ ప్రకటించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. బాలగంగాధర తిలక్ మరాఠి భాషలో ____________ పత్రికను ప్రకటించారు.

5. అభినవ భారత అను రహస్య సంస్థను ____________ లు పొందియుండేవారు.

**II. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను ఇవ్వబడిన వాటినుండి సరైన దానిని ఎన్నుకొని పూరించండి.**

1. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపకులు ____________.

   (a) మహాత్మాగాంధీ (b) ఎ.ఓ.హ్యూమ్

   (c) బాలగంగాధర తిలక్ (d) గోపాల కృష్ణ గోఖలే

2. 'మరాఠ' పత్రికను ప్రకటించినవారు ____________.

   (a) జవహర్ లాల్ నెహ్రూ (b) రాస్ బిహారి బోస్

   (c) బాలగంగాధర తిలక్ (d) వి.డి. సావర్కర్

3. ముస్లిం లీ ____________ లో అవతరించింది.

   (a) 1924 (b) 1922 (c) 1929 (d) 1906

4. బెంగాల్ విభజనను రూపించిన వైస్‌రాయ్ ____________.

   (a) లార్డ్ కార్న్ వాలీస్ (b) డల్‌హౌసి (c) లాడ్ కర్జన్ (d) రాబర్ట్ క్లైవ్

**III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపనకు ముందుగా ఉన్న సంస్థలేవి?
2. బ్రిటిష్ ప్రభుత్వం ముందుంచిన మితవాదుల కోరికలేవి?
3. సంపద లూటి సిద్ధాంతాన్ని వివరించండి.
4. భారత స్వాతంత్ర్య పోరాటంలోని విప్లవ కారులను పేర్కొనండి.
5. స్వాతంత్ర్యోద్యమంలో బాలగంగాధర తిలక్ పాత్రను వివరించండి.
6. బెంగాల్ విభజనను వాపసు తీసుకోవడానికి కారణాలేవి?

**IV. కార్యాచరణాలు.**

1. స్వాతంత్ర్యోద్యమ కారుల చిత్రాలు సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.
2. మితవాదుల చిత్రాలు సేకరించి, వారి జీవిత చరిత్రల పుస్తకాలను చదవండి.

**V. కార్య యోజనం.**

1. పాఠశాలలో దేశ ప్రేమకు పూరకమైన నాటకాలు ఏర్పాటు చేయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


## అధ్యాయం-8

# గాంధీయుగం మరియు జాతీయోద్యమం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మహాత్మాగాంధీ జీవనం.
- భారతదేశంలో మహాత్మాగాంధీగారి ప్రారంభ ఉద్యమం.
- గాంధీగారి అంతః సత్వపు సాధనలు.
- జలియన్ వాలాభాగ్ హత్యాకాండ.
- ఖిలాఫత్ ఉద్యమం.
- సహాయ నిరాకరణోద్యమం.
- శాలనోల్లంఘనోద్యమం.
- క్విట్ ఇండియా ఉద్యమం.
- రౌండ్ టేబుల్ సమావేశం.
- సుభాష్ చంద్రబోస్ మరియు ఇండియన్ నేషనల్ ఆర్మీ.
- డా. బి.ఆర్. అంబేడ్కర్ మరియు వారి సంస్కరణలు.
- జయప్రకాష్ నారాయణ.
- మహ్మద్ ఆలీ జిన్నా.
- జవహర్ లాల్ నెహ్రూ.

©KTBS Not to be republished


గాంధీజీ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు

భారతీయ జాతీయోద్యమంలో మహాత్మాగాంధి చాలా ముఖ్యపాత్ర వహించారు. వారు జాతీయోద్యమంలో 'గాంధియన్ మాదరి' లేదా గాంధియన్ విధానాన్ని రూపించారు. 1920-47 కాలంలో గాంధీ విషయాలు వారి పోరాటం యొక్క సైద్ధాంతిక పునాదిని తయారు చేసిన కారణం మరియు వారి పోరాటపు మాదరి భారతదేశ జాతీయోద్యమ దిక్కును గణనీయంగా రూపించినందువలన ఈ కాలాన్ని గాంధీయుగం అని అంటారు.

## ప్రారంభ జీవనం మరియు పెరుగుదల

బాపు అని ప్రేమగా పిలువబడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధి 1869 అక్టోబర్ 2న ఇప్పటి గుజరాత్‌లోని కాథెవాడ్ జిల్లాలోని పోరుబందర్‌లో జన్మించారు. వీరి తండ్రి కరమ్ చంద్ గాంధి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజ్‌కోట్ సంస్థానంలో దివానుగా పనిచేశారు. తల్లి పుతలీబాయి. వీరు గాంధీజీ, మీద దట్టమైన నైతిక ప్రభావం చూపారు. ప్రారంభ విద్యను పోరుబందర్‌లోనే ముగించిన గాంధీజీ, 1888లో ఇంగ్లాడులో న్యాయశాస్త్ర అధ్యయనం చేయడానికి వెళ్ళి “బార్ ఎట్‌లా” ముగించి, తిరిగ భారతదేశానికి వాపసు వచ్చారు. 1893లో దాదా అబ్దుల్లా మరియు కంపెనియొక్క వకాలత్తు (బాధ్యత) వహించుకోవడానికి దక్షిణాఫ్రికాలోని ‘నటాల్’కు వెళ్ళారు. అక్కడ గాంధీ కేవలం మూడు నెలలు ఉండవలసినవారు సుమారుగా తరువాత 20 సంవత్సరాలు గడిపారు. ముఖ్యంగా అక్కడ నల్లజాతివారు మరియు భారతీయుల గురించి అక్కడి బ్రిటిష్ ప్రభుత్వం చూపిన అమానవీయ వర్ణభేద నీతి (Aparthied) మరియు కుల తారతమ్య పద్ధతిని వ్యతిరేకించారు ఈ ఉద్యమం ద్వారా గాంధీగారు ‘సత్యాగ్రహం’ అను క్రొత్త సామాజిక ఆవిష్కారాలు చేసి, వాటి నీతి నిరూపణ సృష్టించారు. చాలామంది ఆఫ్రికన్లకు అనే గర్వకారణం అనగా “మీరు ఏమి కాని గాంధీని పంపారు. మేము మీకు ఈ గాంధీని ఇచ్చాము ఉంది.

**మీకిది తెలిసుండనీ:**

మహాత్మాగాంధి మొట్టమొదటిసారి ఆఫ్రికాలో సత్యాగ్రహం, అహింస సూత్రాల ఆధారంగా పోరాటం చేశారు. నతాల్ ఇండియన్ కాంగ్రెస్ అను సంస్థ స్థాపించారు. గాంధీగారు మొట్ట మొదటి సారి ‘ఇండియన్ ఒపీనియన్ అను పత్రికను తమ విచారాలను వ్యక్తపరచడానికి మరియు ప్రజల అభిప్రాయాలను రూపించడానికి ప్రారంభించాడు. గాంధీ తమ పోరాటాన్ని ఇంకా తీవ్రం చేయడానికి ‘ప్యాసివ్ రెసిస్టెన్స్ ఆర్గనైజేషన్’ అను సంస్థను స్థాపించాడు. సత్యాగ్రహం మరియు పోరాట శిక్షణను రూపించడానికి గాంధీగారు ఆఫ్రికాలో ‘ఫొనిక్స్’ మరియు ‘టాల్‌స్టాయ్’ ఫామ్స్‌లు అను ఆశ్రమాలను స్థాపించాడు. గాంధీజీ మిత్రుడు క్యాలెన్ బ్యాక్, భార్య కస్తూర్బా, పిల్లలు మరియు మిత్రులతో కలిపి చాలామంది భారతీయులు గాంధీగారికి పోరాటాలలో బాసటగా నిలిచారు. చివరకు ఈ విధమైన పోరాటాల నుండి ఒత్తిడి అనుభవించి బ్రిటిష్ ప్రభుత్వం దక్షిణాఫ్రికాలోని నల్లజాతివారు మరియు భారతీయుల వ్యతిరేకపు అన్ని రకాల నిషేధాలు మరియు నిర్బంధ చట్టాలను వాపసు పొందింది. ఆఫ్రికాలో ఉన్నప్పుడు ఒకసారి దర్బాన్‌నుండి ప్రిటోరియామధ్య రైలులో ప్రయాణించేవారు. ప్రథమ దర్జి (First Class) టికెట్ పొందియున్నప్పటికీ బలవంతంగా రైలులోని శ్వేతజాతి అధికారి గాంధీగారిని ఆ బోగినుండి బయటకు పంపారు. దక్షిణాఫ్రికా కాలోనిలలో నివసిస్తున్న భారతీయుల కష్టాలను అభవవంలో కనుగొనడానికి సాధ్యమయింది. ఇంగ్లాండు కంటే తీవ్ర రూపరిలో జాతుల బేధ-భావం మరియు తిరస్కారాలు దక్షిణాఫ్రికాలో ఆచరణలో ఉన్నాయని వారే నమోదుచేశారు. దక్షిణాఫ్రికాలో సుధీర్ఘ పోరాటం అనంతరం గాంధీగారు 1915లో భారతదేశానికి వచ్చారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## భారతదేశంలో మహాత్మాగాంధి–ప్రారంభ పోరాటాలు

భారతదేశానికి వచ్చిన గాంధీగారు తమ రాజకీయ గురువు గోఖలే మార్గదర్శనం మేరకు ఇక్కడి ప్రజల బ్రతుకు, సమాజం మరియు ఆనాటి సామాజిక వాస్తవాలను తెలుసుకోవడానికి రైలులోని మూడవ దర్జె బోగీలోనే భారతదేశాన్ని సందర్శించారు. 1916లో వారు అహ్మదాబాద్‌లో సబరమతి ఆశ్రమాన్ని స్థాపించడం ద్వారా తమ పోరాటానికి ఒక సంస్థాగత రూపాన్నిచ్చారు. రైతులు, దళితులు, గిరిజన జాతులు, కార్మికులు, పేదల కష్టాలు మరియు సమస్యలను విన్నారు. 1917లో గాంధీగారు బిహార్‌లోని చంపారణ్ ఉద్యమం స్థాపించి బ్రిటిష్ ప్రభుత్వం దిగివచ్చేటట్లు చేశారు. 1918లో అహ్మదాబాద్‌లోని ప్రత్తి యంత్రం కార్మికుల వేతనం పెంచడానికి వారి జతలో కలిసి ఉద్యమం చేసి విజయం సాధించారు. అదే సంవత్సరం గుజరాత్‌లోని ఖేడా అనుచోట జరిగిన రైతుల మీద పన్ను సంబంధించిన పోరాటం కూడా విజయవంతమయింది. ఈ ఉద్యమాలన్నింటిలో గాంధీజీ సత్యం, అహింస మరియు సత్యాగ్రహ మార్గాలను పరిచయం ప్రయోగించారు. దీనికితోడు భారతీయుల సాధారణ ప్రజలతో సంవాదాలను ప్రారంభించడం ద్వారా స్వాతంత్ర్య పోరాట స్వరూపాన్ని ప్రజలపరంగా మార్చేడి ప్రక్రియకు చోదనం ఇచ్చారు.

మహాత్మాగాంధీ ప్రవేశం వలన స్వాతంత్ర్యోద్యమం నూతనోత్సాహం పొందింది. గాంధీజీ తమపోరాటంలో 'పరోక్ష ప్రతిరోధక; 'అహింస' మరియు 'సత్యాగ్రహాలను ఉద్యమానికి ప్రముఖ తంత్రాలుగా ఉపయోగించుకున్నారు. తమ సిద్ధాంతాలను వారు 'హరిజన్' మరియు 'యంగ్ ఇండియా పత్రికలో వ్యక్తపరచేవారు.

**మీకిది తెలిసుండనీ:**

గాంధీగారి ప్రవేశంతో క్రొత్త కాంగ్రెస్ తన సభ్యత్వాన్ని అందరికీ స్వేచ్ఛచేసి, సాధారణ ప్రజల సంస్థ అయింది. సంస్థ తీసుకొను నిర్ణయాలను ఒత్తిడి చేయడానికి సహాయ నిరాకరణ మరియు శాసనోల్లంగ ఉద్యమాల కార్యతంత్రం రూపించింది. అది సామాజిక ఉన్నతికొరకు అంచులోనున్న (అణగారిన) సముదాయాలను వాహినికి తేవడానికి నిర్మాణాత్మక కార్యక్రమాలను సూచించింది. తమ కార్యాచరణను నెరవేర్చడానికి కోటి రూపాయల పెట్టుబడిగల 'తిలక్ స్వరాజ్య నిధి' ని ప్రారంభించింది. ఈవిధంగా మహాత్మాగాంధీ ప్రవేశంతో కాంగ్రెస్‌లో సంపూర్ణ మార్పులు చూడవచ్చు. ఈ కారణాలన్నింటి వలన ఆ కాలాన్ని గాంధీయుగంగా గుర్తించబడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## గాంధీ పోరాటపు అంతః సత్యపు సాధనలు

**సత్యాగ్రహం:** గాంధీజీగారి పోరాటపు బహుముఖ్యమైన విధానమే సత్యాగ్రహం. 'సత్యాగ్రహం' అను పదానికి అర్థం, సత్యాన్ని ఆగ్రహించడం లేదా ఒత్తిడి చేయడమే అవుతుంది. ఆఫ్రికాలో గాంధీగారు కనుగొని ఉపయోగించిన ఈ అస్త్రం, వారికి నైతిక శక్తి రూపం అయింది. సత్యాగ్రహం అహింసను ఆధార పడి తప్పు, హింస మరియు అసత్యాలను ఖచ్చితంగా నిరాకరించు విధానం కూడా అయింది. ఈ అస్త్రాన్ని భారతదేశ జాతీయోద్యమంలో నిరంతరం ఉపయోగించారు. అదొక పెద సామాజిక అన్వేషణ అయింది.

**అహింస:** గాంధీగారి పోరాటం యొక్క ప్రాథమిక ఆశయం అహింస. సశస్త్ర బలప్రయోగానికి వ్యతిరేకంగా అహింస మరియు సత్యాగ్రహం ద్వారా ముఖాముఖికావాలనేది వారి ఆశయం. బ్రిటిష్ దర్పపు ఆయుధాలైన మిలిటరి, పోలీస్, చట్టం మొదలగువాటికి వ్యతిరేకంగా సత్యం, అహింస, ఉపవాసం అను మాతృత్వపు మాంత్రిక ఆయుధాలను ఉపయోగించి, వారిని లొంగేటట్లు చేయడం గాంధీగారి పోరాటపు చారిత్రాత్మక సందేశం.

**హిందూ-ముస్లిం ఐక్యత:** భారతీయ స్వాతంత్ర్య పోరాట సమయంలో హిందూ-ముస్లిం ఐక్యతను అత్యంత బలంగా ప్రతిపాదించిన వ్యక్తే గాంధీ. ఈ సమాజాల మధ్య ఐక్యత లేకపోతే భారతదేశం స్వాతంత్ర్యం సాధించడం మరియు భవిష్యత్తులో దేశంగా ఎదగడం కష్టమని వారి నమ్మకం. హిందువులు, ముస్లింలు భారతమాతయొక్క రెండు కన్నులు అని గాంధీజీ చెప్పారు. ఈ నేపథ్యంలో వారు 1919 సమయంలో ఖిలాపత్ ఉద్యమానికి కాంగ్రెస్ సంస్థనుండి మద్దతు వ్యక్తపరచారు.

> ఈ భూమి అందరి అవసరాలను తీరుస్తుందేతప్ప వారి దూరాశలు కాదు – మహాత్మాగాంధీ.

## సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రేరేపించిన సన్నివేశాలు

**జలియన్ వాలాభాగ్ హత్యాకాండ:** బ్రిటిష్ ప్రభుత్వం 1919లో రౌలత్ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. దీనిద్వారా ఆంగ్లేయులు భారతీయ జాతీయవాదులను నియంత్రించడం మొదలు పెట్టారు. ఈ చట్టం పరిధిలో ఏ వ్యక్తినైనా విచారించకుండానే బంధించి, కోర్టు ద్వారా నేరస్థుడుగా నిర్ణయించి, శిక్ష విధించవచ్చు. అది భారతీయ స్వాతంత్ర్యోద్యమ కారులు సభచేరడం, సంస్థ (నిర్వహణ) చేయడం, స్వేచ్ఛంగా వ్యక్త పరచు స్వాతంత్ర్యం పోగొట్టుకున్నారు. గాంధీజి దీనిని ప్రతిఘటించడానికి 'సత్యాగ్రహసభ' అను సంస్థను స్థాపించి పోరాటం ప్రారంభించారు. బృహత్ సభ, ఊరేగింపు, బహిష్కారం మొదలగు వైవిధ్యమయ రాజకీయ కార్యవిధానాలను దీని ద్వారా చేపట్టబడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### జలియన్ వాలాభాగ్ హత్యాకాండ:



జలియన్‌వాలా భాగ్ హత్యాకాండ

బ్రిటిష్‌ప్రభుత్వం రౌలత్ చట్టం అమలుకు వ్యతిరేకంగా ప్రతిఘటనలను అణచివేయాలని నిర్ణయించింది. గాంధీగారు 1919 ఏప్రిల్ 6 న ఒక బృహత్ ఆందోళనకు పిలుపునిచ్చారు. పంజాబ్‌లో డా. ఫక్రుద్దీన్ డా. సత్యపాల్ మొదలగువారిని బంధించడమైంది. దీనిని వ్యతిరేకించడానికి 1919 ఏప్రిల్ 13 న పంజాబ్‌లోని అమృత్ సర్‌లోని జలియన్ వాలా భాగ్‌లో ప్రజలు బైసాకీ పండుగ రోజున ప్రతిఘటనా సభ చేరారు. అమృత్ సైన్యాధికారి జనరల్ డయర్ అక్కడ చేరిన ప్రజలమీద పది నిమిషాల నిరంతర తుపాకి దాడి జరిపిన కారణంగా సుమారు 380 మంది మరణించారు. వేలాదిమంది గాయాలపాలయ్యారు ఈ ఘటన గాంధీగారితోపాటు అనేకమంది భారతీయులను శోక సముద్రంలో ముంచివేసింది. ఈ ఘటనానంతరం పంజాబ్‌లో సైనిక పాలన అమలు చేయబడింది. ఈ హత్యాకాండను వ్యతిరేకించి రవీంద్ర నాథ్ టాగూర్ తమ 'నైట్‌హుడ్' బిరుదును బ్రిటిష్ ప్రభుత్వానికి వాపస్సు చేశాడు. గాంధీ, సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించడానికి ఈ ప్రకరణ కూడా కారణమైంది. కలత చెందిన భారతీయ ఉద్యమకారులను హత్య చేసిన జనరల్ డయర్‌ను భారతీయ విప్లవ వీరుడు ఉదమ్‌సింగ్ హత్య చేశాడు.

### ఖిలాఫత్ ఉద్యమం:

టర్కీ సుల్తానులు ముస్లింల ధార్మిక ప్రముఖులైవుండి, ఖలీఫులని పిలువబడేవారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఖలీఫులమీద జరుగుతున్న ఆంగ్లేయుల దౌర్జన్యాలను ఖండించి, ముస్లింలు ప్రపంచయంతటా ప్రతిఘటించారు. అదేవిధంగా అహ్మద్ అలి మరియు శౌకత్ అలి సోదరులు భారతదేశంలో టర్కుల పరమైన 1919 ఖిలాఫత్ ఉద్యమాన్ని 1919లో ప్రారంభించారు. హిందూ-ముస్లింలు ఒకటై జరిపిన దేశవ్యాప్త ఆందోళన అయింది. చాలామంది జాతీయ నాయకులు, కాంగ్రెస్‌సంస్థ ఖిలాఫత్ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు.

### సహాయ నిరాకరణోద్యమం:

1920 సెప్టెంబర్ 4న భారతీయ జాతీయ కాంగ్రెస్ కల్కత్తా విశేష సమావేశంలో సహకార నిరాకరణోద్యమం ప్రారంభించాలనే తీర్మానమొకటి ఆమోదించింది. అహింస ద్వారా స్వరాజ్



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పొందడం ఆంగ్లేయుల నిర్దయ పరిపాలన యొక్క వికృత స్వరూపాన్ని ప్రజలకు పరిచయం చేయడం మరియు ముఖ్యంగా జలియన్‌వాలాభాగ్ హత్యాకాండలాంటి ఘటనలు భవిష్యత్తులో జరుగకుండా వ్యతిరేకించడం, బ్రిటిష్‌పాలనను సంపూర్ణంగా వ్యతిరేకించడం ముఖ్య గురిగాయుండేది. వాటితోపాటు రౌలత్ చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం వాపసు తీసుకోవడం మరియు క్రొత్త రాజకీయ సంస్కరణలను జారీ చేయడం ద్వారా స్వరాజాన్ని భారతదేశానికి ఇవ్వాలనే ముఖ్య డిమ్యాండుగా వుండేది.

## సహాయ నిరాకరణోద్యమం యొక్క ప్రముఖ కార్యక్రమాలు

1. పాఠశాలలు-కళాశాలలు మరియు న్యాయాలయాలను బహిష్కరించడం.
2. 1919 నాటి చట్టం ప్రకారం ప్రాంతీయ శాసన సభలకు జరుగు ఎన్నికలను బహిష్కరించడం.
3. ఆంగ్లేయులు ఇచ్చిన గౌరవ పదవులు (బిరుదులు) మరియు హోదాలను వాపస్సు ఇచ్చేయడం.
4. స్థానిక సభలకు నామనిర్దేశనం చెందిన సభ్యులు రాజీనామా చేయడం.
5. ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా బహిష్కరించడం.
6. విదేశీ వస్తువులను బహిష్కరించడం.

వీటితోపాటు సహాయ నిరాకరణోద్యమం యొక్క ఇతర ప్రముఖ కార్యప్రణాళికలు అనగా చేతిమగ్గాల నేతకారులను ఉత్తేజపరచడం మరియు ఖాదీని తయారు చేయడం, జాతీయ పాఠశాలలు ప్రారంభించడం, హిందువులు మరియు ముస్లింల మధ్య ఐక్యత సాధించడం. అంటరాని తనాన్ని నిర్మూలించడం మరియు మహిళలను శోషనీయ స్థితినుండి పారద్రోలి వారిలో సబలీకరణ లేవడం.


సహాయ నిరాకరణోద్యమం

## సహాయ నిరాకరణోద్యమం సమయంలో అయిన ముఖ్య అభివృద్ధులు

1. దేశబంధు చిత్తరంజన్‌దాస్, మోతిలాల్ నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ మొదలగు సీనియర్ లాయర్లు వారి లాయరు (వకీలు) వృత్తిని వదిలేశారు
2. విద్యార్థులు పాఠశాలలు-కళాశాలలను బహిష్కరించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. కాంగ్రెస్ 1919 నాటి చట్టం ప్రకారం ప్రాంతాలకు జరిగిన ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టకుండా ఎన్నికలను బహిష్కరించింది.
4. కాశి విద్యాపీఠం, గుజరాత్ విద్యాపీఠం, బిహార్ విద్యాపీఠం మరియు జామియా మిలియా ఇస్లామియా జాతీయ విద్యాలయాలు స్థాపించబడ్డాయి.
5. రవీంద్రనాథ్ టాగూర్ తన 'నైట్‌వుడ్' బిరుదును బ్రిటిష్ ప్రభుత్వానికి వాపసు ఇచ్చేశారు.
6. మహిళలతో కలిపి సామాన్య ప్రజలు కాంగ్రెస్ పోరాటానికి విరాళాలిచ్చారు. విదేశీ వస్తువులను అమ్మేడి అంగళ్ళ ముందు సమ్మె జరుపబడింది, విదేశీ బట్టలను కాల్చేశారు.
7. 1921 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్' రాజకుమారుడు వచ్చే కార్యక్రమాన్ని వ్యతిరేకించబడింది.

**సహాయ నిరాకరణోద్యమపు పరిణామాలు:** ఈ ఉద్యమం ప్రముఖ ఉద్దేశాలు చేపట్టనప్పటికీ కొన్ని గంభీరమైన పరిణామాలు సృష్టించింది. ముఖ్యంగా జాతీయోద్యమం ప్రజల పోరాటంగా రూపాంతరం చెందింది. కాంగ్రెస్ ప్రణీత ఉద్యమం విప్లవాత్మక నిర్ణయాలు పొందింది. హిందూ-ముస్లింల భాతృత్వం తాత్కాలికంగానైనా సృష్టించబడింది. జాతీయోద్యమం, నగరాలను దాటి గ్రామీణ ప్రదేశాలకు కూడా వ్యాపించింది. అస్పృశ్యతా నివారణ, మహిళలకు కూడా సార్వజనిక ప్రదేశాలలో ప్రవేశం మొదలగునవి గమనించాల్సిన అంశాలయ్యాయి.

**చౌరి చౌరి ఘటన:** 05-02-1922న ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలోని చౌరి చౌరి అనుచోట సుమారు 3000 మంది రైతులతో కూడిన పెద్ద గుంపు పోలీస్ స్టేషన్ ముందు చేరింది. వారి ముఖ్య ఉద్దేశం మద్యం అంగళ్ళ ముందు సమ్మెచేస్తున్న కాంగ్రెస్ ఉద్యమకారులను చెదరగొట్టి పోలీస్ అధికారికి వ్యతిరేకంగా ప్రతిరోధకాన్ని వ్యక్తపరచారు దీనిని సహించలేని పోలీసులు అక్కడ చేరినవారి మీద తుపాకీ పేల్చడం ప్రారంభించారు. అది ప్రజలకు భాదకల్గించింది. వారు పోలీస్ స్టేషన్‌కు నిప్పు పెట్టారు. దానివలన లోపల ఉన్న 22 మంది పోలీసులు సజీవంగా కాలిపోయారు. వేరేచోట్లంతా ఈ రకమైన హింసాత్మక ఘటనలు జరిగాయి. పరిస్థితి గంభీర తను తెలుసుకున్న గాంధీగారు ప్రజలకు ఇంకా అహింసాత్మక పోరాటానికి కావలసిన సిద్ధత మరియు నైతిక శక్తి కొరత ఉందని భావించారు. అందువలన 12-02-1922 న సహాయ నిరాకరణోద్యమాన్ని వాపసు తీసుకున్నారు. గాంధీగారు ప్రజలను ప్రేరేపిస్తున్నారనే ఆరోపణ వలన 10-03-1922న వారిని బంధించి 6 సంవత్సరాలు కారాగృహ వాసానికి ఆంగ్లేయులు పంపారు. ఆయితే, వారిని అనారోగ్యం కారణంగా రెండు సంవత్సరాల తరువాత జైలునుండి విడుదల చేశారు. గాంధీజిగారి ఈ నిర్ణయం వలన రాజకీయ శూన్యం ఏర్పడింది.


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**స్వరాజ్‌పక్షం:** సహాయనిరాకరణోద్యమాన్నివాపసుతీసుకొన్నదాని పరిణామంగా కాంగ్రెస్ వాదులలో ఉత్సాహం తగ్గిపోయింది. సి.ఆర్.దాస్ మరియు మోతిలాల్ నెహ్రూ శాసన సభలను బహిష్కరించడాన్ని అంతంచేసి వాటికి ప్రవేశం చేయాలని వాదించారు. శాసన సభలలో ప్రవేశించి అక్కడే కార్యకలాపాలకు అడ్డు తగలాలి. దీనివలన స్వాతం త్ర్యోద్యమం మరింత గట్టిపడుతుందని వాదించారు. సెప్టెంబర్ 1923లో సి.ఆర్.దాస్ మరియు మోతిలాల్ నెహ్రూనుండి స్వరాజ్ పక్షం స్థాపించబడింది. అదే సంవత్సరం అబ్దుల్ కలాం ఆజాద్ గారి అధ్యక్షతన డిల్లీలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో స్వరాజ్ పక్షంవారు ఎన్నికలలో పోటీచేయడానికి సమ్మతి పొందారు. నవంబర్ 1923లో జరిగిన ఎన్నికలలో స్వరాజ్ పక్షంవారు 101 స్థానాలకుగాను 42 స్థానాలలో గెలుపొందారు.


మోతీలాల్ నెహ్రూ

## పౌర శాసనోల్లంఘు నోద్యమం ప్రారంభం కావడానికి కారణమైన అంశాలు

1927లో బ్రిటిష్ ప్రభుత్వం సైమన్ కమిషన్‌ను నియమించింది. 1919లో అమల్లోకి వచ్చిన భారత ప్రభుత్వ చట్టం (మాంటెగ్యూ–చర్మ్స్‌ఫర్డ్ చట్టం) అమలు మరియు దాని పరిణామాలను విమర్శించడానికి 03–02–1928న సైమన్ కమిషన్ భారతదేశానికి వచ్చినప్పుడు 'సైమన్ గోబ్యాక్' అను నినాదంతో విస్తారమైన వ్యతిరేకత వ్యక్తమయింది. ముంబై, లాహోర్, మద్రాసు మొదలగు వాటివైపు బంద్ ఆచరించబడింది. లాహోర్‌లో జరిగిన ఉద్యమ సమయంలో లాలా లజపతిరాయ్ మీద లాఠిచార్జ్ చేసినదాని కారణంగా వారు మరణించారు. దీనివలన భారతదేశంలో జాతీయోద్యమం మరింత బలపడింది.

| |
|---|
| లాలాలజపతిరాయ్ గురించి ఎక్కువ వివరాలు సేకరించండి. |

బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులకు ఒక పరోక్ష సవాలు విసిరింది. అన్ని రాజకీయ పక్షలకు మరియు సముదాయాలకు సమతమయే ఒక రాజ్యాంగాన్ని తయారు చేయు విషయానికి సంబంధించిన నివేదికను సిద్ధపరచడమే ఆ పరోక్ష సవాలు. ఈ నేపథ్యంలో 1928లో మోతిలాల్ నెహ్రూగారి అధ్యక్షతన ఒక సమితి నిర్మాణమై నెహ్రూ నివేదిక తయారుచేశారు. గాంధీగారు కూడా సమితిని శ్లాఘించారు. నెహ్రూ నివేదిక భారతదేశానికి డోమినియన్ స్టేటస్‌తోపాటు ఫెడరల్ రాజ్య వ్యవస్థ, అల్పసంఖ్యాకులకు ఉన్న ప్రత్యేక ఎన్నికల క్షేత్రాల అంతం, బ్రిటిష్‌ప్రాంతాలను భాషావారి ప్రాంతాలుగా విభజన, భారతీయులకు ప్రాథమిక హక్కులివ్వడం భారతదేశానికి ప్రజా సాంకేతిక ప్రజాప్రభుత్వాన్ని లేవడం. మొదలగువాటిని శిఫారస్సు చేసింది. తరువాత బ్రిటిష్ లేబర్ పక్షపు ప్రధాని రామ్‌సే మ్యాక్

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

డొనాల్డ్ వైస్రాయ్ లార్డ్ ఇర్విన్‌గారితో చర్చలు జరిపి, భారతదేశానికి డొమినియన్ స్టేటస్ ఇవ్వడాన్ని పరిశీలించవలసినదిగా ప్రకటించాడు.

ఆ తరువాత జరిగిన ముఖ్య అభివృద్ధి ఏమనగా 1929న లాహోర్ కాంగ్రెస్ సమావేశమై, ఆ సమ్మేళనం భారతీయ జాతీయ పోరాటాన్ని మరింత తీవ్రత తెచ్చిపెట్టింది. జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మరియు జాతీయోద్యమ పరమగురియైన 'పూర్ణ స్వరాజ్' (సంపూర్ణ స్వరాజ్యం)ను అంగీకరించబడింది. 1930, జనవరి 26ను స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించబడింది. ఈ సమావేశం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చేపట్టిన శాసనోల్లంగ ఉద్యమపు పూర్తి బాధ్యతను గాంధీగారికి వహించడమైనది. ఆ చారిత్రాత్మక రోజు మహత్వాన్ని ఎత్తి చూపడానికే స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని 26-01-1950న అంగీకరించబడింది.

## సవినయ శాసనోల్లంఘనోద్యమం


ఉప్పు సత్యాగ్రహం

1930 ఫిబ్రవరిలో కాంగ్రెస్ కార్యవర్గ సమితి సబర్మతిలో సభచేరి శాసనోల్లంఘ ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. గాంధీగారు 02-03-1930న పదకొండు అంశాలుగల డిమ్యాండ్ల పత్రాన్ని వైస్రాయ్‌కు రాశారు. ఒకవేళ ప్రభుత్వం దీనిలో తప్పులున్నచో, పన్నులు నిరాకరించడంతోపాటు పౌర శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించాలని గాంధీ ప్రకటించారు. వైస్రాయ్ ఈ పత్ర మనవిలను తిరస్కరించిన కారణంగా 1930 మార్చి 12న అనుచరులతో సబర్బమతి ఆశ్రయం నుండి గుజరాత్‌లోని సముద్ర తీరం వరకు సుమారు 375 కి.మీ. దూరాన్ని ప్రయాణించారు. ఏప్రిల్ 6న గాంధి దండియాత్రను చేరి ఆంగ్లేయులు విధించిన పన్ను దండిలో ఉప్పును తయారుచేయడం ద్వారా ఉప్పు చట్టాన్ని వ్యతిరేకించారు. చరక ఈ ఉద్యమంలో చాలా ప్రసిద్ధి చెందింది. వేలాదిమంది గాంధీగారి పిలుపుకు స్పందించి, ఉద్యమంలో పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం తరువాత ఏప్రిల్ 6నుండి 13 వరకు జాతీయోద్యమ వారోత్సవాన్ని ఆచరించారు.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీకిది తెలిసుండనీ:**

- సబర్మతి నుండి దండి వరకు జరిగిన పాదయాత్ర గుంపులో కర్నాటకకు చెందిన 18 సం వత్సరాల యువకుడు మైలార మహదేవప్ప పాల్గొన్నారు.
- కర్నాటక కాంగ్రెస్ కూడా ఆర్.ఆర్.దివాకర్, కౌజలగి హనుమంతరాయలు, గంగాధర దేశపాండె, హర్డీకర్ మంజప్ప మరియు కార్నాడు సదాశివరాయలతో కూడిన సత్యాగ్రహ సమితిని నిర్మించి, కారవార జిల్లా అంకోలా తాలూకాలో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించింది.

శాసనోల్లంఘనోద్యమంలో గాంధీతోపాటు పాల్గొన్న విజయలక్ష్మి పండిట్, కమలానెహ్రూ, వల్లభాయ్ పటేల్, రాజగోపాలాచారి, బాబు రాజేంద్ర ప్రసాద్ మొదలుకొని వేలాది మంది ప్రజలను ఆంగ్లేయులు బంధించారు. ఈ ఉద్యమం దేశంలోని నానా భాగాలలో వ్యాపించింది.

దీని మధ్యలో గతంలో ప్రస్తావించినట్లుగా భారతీయ జనప్రతినిధుల సమావేశాన్ని పిలిచే బ్రిటిష్ ప్రభుత్వ సూచనలాగా 1930లో లండన్‌లో మొదటి రౌండ్ టేబల్ పరిషత్ సమావేశంగా పిలువబడింది. దీనివలన భారతీయులను మినహాయించి ప్రభుత్వం ఏక ముఖంగా నిర్ణయాలు తీసుకోవడానికి సాధ్యంకాదని వ్యక్తమయింది ఈ సమావేశంలో మొట్టమొదటిసారి అస్పృశ్యులను ప్రత్యేకంగా ప్రతినిధించు అవకాశం కల్పించింది. ఈ సమావేశంలో పాల్గొనడానికి ఆ సందర్భం లో బంధితులైన మహాత్మాగాంధీ ఈ సమావేశంలో పాల్గొనడానికి నిరాకరించారు. ఈ సమావేశం లో దేశీయ సంస్థాన ప్రతినిధులు, వివిధ సముదాయ ప్రముఖులైన బి.ఆర్.అంబేడ్కర్, యం. ఆర్. జయకర్, తేజ బహద్దూర్ సప్రు, మహమ్మద్ ఆలి జిన్నా, శ్రీనివాస శాస్త్రి మొదలైనవారు. పాల్గొన్నారు డొమినియన్ స్టేటస్, బాధ్యతాయుత ప్రభుత్వం మరియు మత ప్రాతినిధ్యలను గురించి ఈ సమావేశంలో సమ్మతించడమైంది. అయితే, కాంగ్రెస్ మొదటి రౌండ్ టేబల్ పరిషత్ సమావేశం లో పాల్గొన్న నేపథ్యంలో సమావేశం పూర్తికాలేదు. భారతీయ జాతీయ కాంగ్రెస్, ఒప్పుకొని రౌం డ్ టేబుల్ సమావేశ ఉద్దేశ్యాన్ని విజయం సాధించు దృష్టితో మహాత్మాగాంధీ మరియు వైస్రాయ్ ఇర్విన్ మధ్య 1931 మార్చిలో ఒక ఒప్పందం జరిగింది దీనిని గాంధీ-ఇర్విన్ ఒప్పందం అని అం టారు. దీని పరిణామంగా కాంగ్రెస్ పక్షం శాసనోల్లంఘనోద్యమాన్ని నిలిపి, రెండవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశంలో నిర్ణయించింది. మహమ్మద్ ఆలిజిన్నా మరియు బి.ఆర్. ఆంబేడ్కర్ ఈ సభలో పాల్గొన్నారు.

రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంబేడ్కర్ అంటరానివారికి ప్రత్యేక క్షేత్రాలను ఇచ్చే ప్రస్తావన ముందుంచారు. ఈ ప్రస్తావనను మహాత్మాగాంధీ ఒప్పుకోలేదు. దీనివలన మహాత్మాగాంధీ మరియు ఆంబేడ్కర్‌ల మధ్య తాత్విక భిన్నాభిప్రాయం ఏర్పడింది. దీనివలన రెండవ రౌండ్ టేబుల్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పరిషత్తు సమావేశం కూడా ఎటువంటి నిర్ణయాలు లేకుండా ముగిసింది. అయితే, బ్రిటిష్ ప్రభుత్వం అంటరాని వారికి ప్రత్యేక ఎన్నికల క్షేత్రంగా పరిగణిస్తూ ప్రకటించింది. దీనిని మహాత్మాగాంధీ వ్యతిరేకించి ఆమరణ నిరాహార దీక్ష (సత్యాగ్రహం) ప్రారంభించారు. ఆ సమయంలో అంబేడ్కర్ మనస్సును ఒప్పించే ప్రయత్నాలు జరిగాయి. దీని ఫలితంగా పూనా ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ప్రత్యేక ఓటు క్షేత్రానికి బదులుగా సాధారణ ఓటు క్షేత్రాలలోనేకొన్ని క్షేత్రాలను అంటరానివారికి కేటాయించారు. అలాంటి చోట్ల అస్పృశ్య ప్రతినిధి ప్రజలందరి ప్రతినిధి అయ్యేవారు. ప్రత్యేక ఓటు క్షేత్రానికి బదులుగా కొన్ని నియోజకవర్గాలు అంటరాని వారికి కేటాయించబడ్డాయి.

బ్రిటిష్ ప్రభుత్వం కేంద్రంలో కూటమి స్వరూప ప్రభుత్వం, రాష్ట్రాలలో ప్రాంతీయ ప్రభుత్వాలు నిర్మించడానికి సూచించింది. ఈ నేపథ్యంలో మూడవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశాన్నికి 1932లో పిలిచారు. ప్రభుత్వం ప్రస్తావించిన వ్యవస్థను ధిక్కరించి కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనలేదు. రౌండ్ టేబుల్ పరిషత్తుల పరిణామంగా బ్రిటిష్ ప్రభుత్వం అనేక సంస్కరణలు అమల్లోకి తేవడానికి ఉద్దేశించింది. ఈ నేపథ్యంలో 1935లో భారత ప్రభుత్వ శాసనం (చట్టం) జారీఅయింది. ఈ శాసనం భారత కూటమి నిర్మాణం మరియు ప్రాంతీయ అధీనంలోనికి అవకాశాలు కల్పించింది. భారతీయులకు రాజకీయ హక్కులు లభించాయి. దీనివలన కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ ఎన్నికలలో పోటీ చేశాయి. కాంగ్రెస్ మెజారిటీ పొంది కూటమి ప్రభుత్వాన్ని నిర్మించింది. ఆ సమయంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రకటించాడు. దీనిని కాంగ్రెస్ ప్రతిఘటించింది. ఆ విషయం మంత్రి మండళినుండి బయటికొచ్చింది. వైస్రాయ్ నిర్ణయాన్ని వ్యతిరేకించి మహాత్మాగాంధీ వ్యక్తిగత సత్యాగ్రహం చేశారు. అప్పుడు భారతీయులను తృప్తిపరచడానికి స్టాఫర్డ్ క్రిప్స్‌ను సంధికొరకు పంపారు.

## క్విట్ ఇండియా ఉద్యమం (1942):

బ్రిటిష్ప్రభుత్వంభారతీయనాయకులతో సంధికొరకు పంపిన స్టాఫర్డ్ క్రిప్స్ కమిషన్ 1942లో కొన్ని సలహాలను భారతీయుల ముందు ఉంచింది. ఈ కమిషన్ భారతదేశానికి డొమినియన్ హోదా ఇవ్వడం, దాని కొరకు రాజ్యాంగం రాయడానికి సభ పిలువడం, క్రొత్త రాజ్యాంగంలో. భారతదేశ కూటమిలో కలుపు లేదా వదిలివేయబడునటువంటి సలహాలనిచ్చింది. ఈ సలహాలను కాంగ్రెస్


క్విట్ ఇండియా ఉద్యమం

©KTBS Not to be republished





Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఒప్పుకోకుండా క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపు నిచ్చింది. ''ఆంగ్లేయులారా భారతదేశాన్ని తొలగి పోండి'' అనునది క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపు నిచ్చింది. ఆంగ్లేయులారా భారతదేశాన్ని తొలగి పోండి అనునది క్విట్ ఇండియా ఉద్యమ ఆశయం.

మహాత్మాగాంధీ దేశ ప్రజలకు చేయి లేదా చావు అను పిలుపు నిచ్చారు. ఈ పిలుపు నిచ్చిన నేపథ్యం లో మహాత్మాగాంధీ, నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్, అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆచార్య కృపలాని, కస్తూర్భాగాంధి మొదలైన నాయకులను బ్రిటిష్ ప్రభుత్వం బంధించి, జైల్లో ఉంచింది. భారతీయ జాతీయ కాంగ్రెస్‌లోని చాలామంది నాయకులు బంధించబడిన కారణంతో ఆ సందర్భంలో భారతీయ జాతీయ కాంగ్రెస్సేతర సంస్థలు ముఖ్య భూమికలో ఉండేవి. క్రొత్త నాయకుల ఆవిర్భావానికి ఈ పోరాటం దారి కల్పించింది. ఆ సమయంలో ఉద్యమ నేతృత్వాన్ని జయప్రకాష్ నారాయణ్ వహించుకున్నారు. వీరు కాంగ్రెస్ సమాజ వాది గుంపు ముఖ్య నాయకులుగా ఉండిరి. వీరు తమ మద్ధతుదారులతో దేశంలోని వివిధ చోట్ల విప్లవాత్మక కార్యాచరణాలలో పాల్గొన్నారు. సమాజవాదులు 'ది ఫ్రీడంస్ట్రగల్ ఫ్రంట్' అను దాఖలా ద్వారా తమ కార్యతంత్రాలను అమల్లోకి తెచ్చారు. దీనిద్వారా వారు కార్మికులకు తర్ఫీదు నిచ్చారు. ప్రజలకు పోరాటంలో పాల్గొనవలన వలసినడిగా పిలుపు నిచ్చారు. అలాగే డబ్బును క్రోఢీకరించారు. దీని ద్వారా వీరు దిక్కు లేని పోరాటానికి దిక్కునిచ్చారు. కుతూహలమైన విషయమేమిటంటే ఆ సమయంలో భారతదేశ స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటం భారతదేశ సరిహద్దు వరకు ప్రారంభమైంది. ఈ దిశలో సుభాష్ చంద్రబోస్ ప్రయత్నం అద్వితీయమైనది. 1937లో ఎన్నికల తరువాత ప్రభుత్వంలో పాల్గొనడంలో ముస్లిం లీగ్‌ను వదిలేశారు. 1939లో భారత ప్రభుత్వం ఏక పక్షంగా రెండవ ప్రపంచ యుద్ధానికి భారతదేశం కూడా భాగస్వామి అను సందర్భంలో మంత్రి మండళిలోని కాంగ్రెస్‌వారందరూ బయటికొచ్చిన సందర్భంలో ముస్లిం లీగ్ విముక్తి రోజును ఆచరించింది. దీనివలన ముస్లిం లీగ్ భారతదేశం తొలగిపోండి ఆందోళనలో పాల్గొనలేదు. అది భారతదేశ విభజన ప్రస్తావనను ముందుంచింది.


వల్లభాయ్ పటేల్


మౌలానా అబుల్ కలాం ఆజాద్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీకిది తెలిసుండనీ:**

**ఈసూరు ఘటన:** మైసూరు సంస్థానంలోని శికారిపుర సమీపంలోగల ఒక గ్రామం ఈసూరు. స్వాతంత్ర్యోద్యమంలో ఒక స్థానం పొందిన ఈ గ్రామాన్ని స్వాతంత్ర్య గ్రామం అను పేరు పెట్టబడింది. ఇక్కడ అందరూ గాంధీ టోపి ధరించేవారు. అధికారులకు గ్రామ ప్రవేశం నిషేధం ఉండేది. అయితే, 1942లో సందర్శించిన అధికారులకు గాంధీ టోపి ధరించమని గ్రామస్థులు ఒత్తిడిచేశారు. దీనిని వ్యతిరేకించిన అధికారుల జతలో ఉన్న పోలీసులు ప్రజలవైపు గుండు పేల్చారు, దీనివలన కోపోద్రేకులైన ప్రజలు వారిని హత్య చేశారు. దీనిని చరిత్రలో ఈసూరు ఘటనగా పిలుస్తారు.

## రైతులు మరియు కార్మికుల ప్రతిఘటన

స్వాతంత్ర్య సంగ్రామంలో రైతు కార్మిక సంస్థలు ప్రతిఘటనలు కూడా ముఖ్యం అయ్యాయి. ఈ సంస్థలు జాతీయ కాంగ్రెస్‌వలన ప్రభావితంకాగా, కొన్ని సంస్థలు మార్క్స్ వాదంవలన ప్రభావితమయ్యాయి. బ్రిటిష్ పరిపాలా కాలంలో జమీన్దారులు మరియు యూరోపియన్ ప్లాంటర్లకు వ్యతిరేకంగా రైతులు చాలాచోట్ల తిరుగుబాటు చేశారు. చంపారణ్య జిల్లాలో నీలి పండించడాన్ని వ్యతిరేకించారు. భూశిస్తుకు వ్యతిరేకంగా సమ్మెచేశారు. మహాత్మాగాంధీ సత్యాగ్రహం ద్వారా బ్రిటిష్ అధికారుల మనస్సు గెలిచి, పన్ను రద్దు చేయించాడు.

జాతీయ పోరాటంలో భాగంగా రైతులను కలిపే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. చంపారణ్యం, ఖేడా మొదలగు ప్రదేశాల కార్యక్రమాలలో మహాత్మాగాంధీ ప్రభావం ఉండేది. భారతీయ జాతీయ కాంగ్రెస్ ప్రభావంవలన ఖేడాభాగం, మలబార్ మొదలైన చోట్ల శోషణకు గురియైన రైతులు తీవ్రంగా జమీన్దారులు మరియు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. సహాయ నిరాకరణోద్యమం, శిస్తునిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో రైతుల సమస్యలు వెలుగులోకి వచ్చాయి. చాలాపోరాటాలు ఎడపంథీయ విచార ధారలతో నిర్మాణమైన కిసాన్ సభలో ఏకమైనాయి. పోరాటాలు ఒక్కొక్కసారి కాంగ్రెస్‌తో మరియు ఒక్కొక్కసారి కాంగ్రెస్‌కు వ్యతిరేక స్థితిని కల్గియుండేవి. తెలంగాణ రైతుపోరాటం జమీన్దారులు మరియు నిజాముల రజాకార్లకు వ్యతిరేకంగా ప్రతిఘటించింది. బెంగాల్ రైతులు జమీన్దారుల శోషణకు వ్యతిరేకంగా తిరగబడ్డారు. మహారాష్ట్రలో రైతులు తక్కువ కూలికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు.

## కార్మికుల తిరుగుబాటు

1827లో కార్మికుల పోరాటం కల్కత్తాలో ప్రారంభమయింది. జనుము, నేత కార్మికులు, రైల్వే కూలీలు తమ అవసరాల కొరకు ఐక్యంకావడం మొదలుపెట్టారు. రైల్వే కూలీలు నిలయంలో సమ్మెచేసి, కూలికొరకు బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా ప్రకటనల కేకవేశారు. కల్కత్తాలో ప్రింటర్స్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

యూనియన్‌లు మరియు బట్ట నేత కార్మికులు జాతీయ జాగృతి ఏర్పరచారు. మద్రాస్‌లో లేబర్ యూనియన్ స్థాపించబడింది. ఆ తరువాత కార్మిక సంస్థలు స్థాపించబడ్డాయి. కాంగ్రెస్ కార్మిక సంస్థల ఇలాంటి ఉద్యమానికి మద్దతు నిచ్చింది.

## బుడకట్టు (గిరిజన) తిరుగుబాట్లు

బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని పాలనలో అమల్లోకి తెచ్చిన శిస్తు మరియు అటవీచట్టాలు బుడకట్టు తిరుగుబాటుకు నేరుగా ప్రేరణనిచ్చాయి. బుడకట్టు తిరుగుబాటలో సంతాలుల తిరుగుబాటు ఈ దిశలో గమనించదగినది.

సంతాల బుడకట్టు తిరుగుబాటును భారతదేశ ప్రధాన పోరాటంగా గుర్తించబడింది. ఈ బుడకట్టు ప్రజలను బెంగాల్ మరియు ఒరిస్సా గుట్టల ప్రదేశాలలో గుర్తించవచ్చు. ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన శాశ్వత జమీన్దారి పద్ధతి వలన బుడకట్టు ప్రజలు నిర్గతులైనారు. అలాగే కంపెని ప్రభుత్వం సంతాలుల నేరు శోషణకు కారణమయ్యాయి. సంతాలుల శాంతి, ప్రేమ మరియు సభ్యతను కంపెని ప్రభుత్వం శోషణకు ఉపయోగించుకొనింది. దీనివలన అసంతృప్తి చెందిన సంతాలులు రహస్య సభలు నిర్వహించి జమీన్దారులు మరియు ఉన్నత వర్గాలను లూటీ చేయాలని నిర్ణయించారు. తిరుగుబాటు బారహత్ ప్రదేశంలో తీవ్రమైంది. బాగత్ పూర్ మరియు రాజమహల్‌లలో తీవ్రమైంది. దీని పరిణామంగా బుడకట్టు ప్రజలు వారి శత్రువులను హత్య చేశారు. దీనివలన జమీన్దారులు లావాదేవీల వారు పలాయనం చేశారు. సంతాలుల తిరుగుబాటును అణచివేయడానికి ఆంగ్లేయులు సైన్యాన్ని ఉపయోగించుకున్నారు. సంతాలుల తిరుగుబాటు అంతమైనప్పటికీ దాని స్ఫూర్తి తరువాతి అనేక పోరాటాలకు ప్రేరణనిచ్చింది. ఇదేరకంగా కోలరు మరియు ముండరు ఆంగ్లేయులు మరియు జమీన్దారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు.

| |
|---|
| కోలరు మరియు ముండరు–ఈ బుడకట్టు ప్రజల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి. |

## సుభాష్ చంద్ర బోస్


సుభాష్ చంద్ర బోస్

భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్ర బోస్ పాత్ర ఒక దిట్టమైలురాయి. భారతీయ పౌర సేవా పరీక్షలో (ఐఇఖ) నాల్గవ ర్యాంక్ పొందాడు. అయిననూ దేశాభిమానంతో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిష్ఠిత పదవిని వదులుకొని స్వాతంత్ర్యోద్యంలో పాల్గొన్నారు. వీరు నేతాజిగా జనప్రియమైనారు.

మహాత్మా గాంధీ సౌమ్య పోరాటానికి పర్యాయంగా 30వ దశాబ్దం ప్రారంభంలో విదేశాలలో నెలకొన్న భారతీయులను ఐక్యంచేసి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడు ప్రయత్నంలో ఉండిరి. వీరు వియన్నా, బెర్లిన్, రోమ్, ఇస్తాన్ బుల్ మొదలగు వివిధ దేశాల నగరాలను పర్యటించి, మాతృ భూమికి తమ మద్దతు నివ్వడానికి ప్రేరేపించాడు. యూరప్‌లో ఆవిర్భవించిన కమ్యూనిస్ట్ మరియు సమాజవాద అల భారతదేశంలో కాంగ్రెస్ సంస్థను కూడా మార్పుకు లోను చేసింది. కాంగ్రెస్ లోపల కూడా స్పష్టంగా సమాజవాద ఎడపంథీయం గోచరించబడింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో 1934 లో జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్‌లు కాంగ్రెస్ సమాజవాది పక్షాన్ని స్థాపించారు.

> **మీకిది తెలిసుండనీ:**
>
> జర్మన్లు రావడానికి ముందే భారతదేశం విడుదల కావాలి.... యూరప్‌లో ఇంగ్లాండు పొందిన ప్రతికితోడు భారతదేశం పైన బ్రిటిష్ సామ్రాజ్య అధికార పట్టు ఖచ్చితంగా కుగ్గుతుంది.
>
> –సుభాష్ చంద్ర బోస్

భారతీయ జాతీయ కాంగ్రెస్ హరిపురం సమావేశంలో మహాత్మాగాంధీ మద్దతుతో సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షులైరి. ఆంగ్లేయుల యుద్ధనీతి తయారీకి సంబంధించి మెత్తటి ధోరణులు కల్గియున్న గాంధీజీ మరియు ఆంగ్లేయులకు వ్యతిరేక ధోరణులు కల్గియున్న సుభాష్ చంద్రబోస్ మధ్య బాంధవ్యంలో బిరుకు కల్గింది మహాత్మగాంధీ అంతర్జాతీయ సహాయాన్ని ఈ సందర్భంలో కోరకుండా ఉండటాన్ని ఆక్షేపించారు. 1938 లో కాంగ్రెస్ త్రిపుర సమావేశంలో సుభాష్ చంద్రబోస్ మహాత్మగాంధీ వ్యతిరేకత మధ్యలో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఆ తరువాతి రోజులలో మహాత్మాగాంధీ మరియు సుభాష్‌చంద్రబోస్‌ల భిన్నాభిప్రాయాలు తీవ్రమయ్యాయి. కాంగ్రెస్‌లోపలివుండి, ఆంగ్లేయులను తీవ్రంగా తరిమివేయాలని సుభాష్ చంద్ర బోస్ కార్యక్రమం వెనుకబడిపోయింది. సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ కార్యాచరణాలు మరియు మహాత్మాగాంధీ కార్యవిధానంవలన అసంతృప్తి చెంది కాంగ్రెస్ నుం డి వెలుపలికొచ్చి ఫార్వర్డ్ బ్లాక్ అను క్రొత్త పక్షాన్ని కట్టినారు. ఇది కాంగ్రెస్ లోపల ఉండి, ప్రగతిపర మరియు తీవ్రతర ఆశయాలను కల్గియుండేది. ఆంగ్లేయుల యుద్ధ తయారీని మరియు ప్రపంచ యుద్ధంలో భారతదేశం పాల్గొనటాన్ని చంద్రబోస్ వ్యతిరేకించారు. దీని పరిణామంగా బ్రిటిష్ ప్రభుత్వం సుభాష్ చంద్రబోస్‌ను బంధించింది.

బ్రిటిష్‌లకు వ్యతిరేక శక్తులను కలిపి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడటానికి ఇష్టపడి, వారు గృహబంధనంనుండి తప్పించుకొని జర్మనీ వెళ్ళారు. జర్మనీ సర్వాధికారి హిట్లర్ వీరికి అన్ని రకాల సహాయాన్నిచ్చు భరోసా వ్యక్త పరచారు. చంద్రబోస్ జర్మనీలో భారతీయ యుద్ధ ఖైదీలను ఐక్యం చేశారు. ఆజాద్‌హింద్ రేడియో ద్వారా తమ ప్రసంగాలను భారతీయులకు ప్రసారం చేశాడు. యుద్ధం లో జపాన్ విజయాన్ని తెలుసుకొని, దాని సహాయంతో భారతదేశ విడుదల సాధ్యతకు సంబంధించి భారతీయులను ఐక్యం చేసిన రాస్ బిహారి బోస్‌తోపాటు టోక్యోలో స్థాపించిన ఇండియన్ ఇండిపెం



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

డెన్స్ లీగ్ సేనా విభాగాన్ని భారతీయజాతీయ సేన (ఇండియన్ నేషనల్ ఆర్మీ) (ఐూఅ) అని పిలిచేవారు. ఆ తరువాతి రోజులలో ఐూఅ నాయకత్వాన్ని సుభాష్ చంద్రబోస్ వహించారు. సుభాష్‌చంద్రబోస్ ఆ సమయం లో డిల్లీ చలోకి పిలుపునిచ్చారు. "నాకు రక్తమివ్వండి, నేను మీకు స్వాతంత్ర్య మివ్వడానికి ప్రమాణం చేస్తున్నాను" అను పిలుపు నిచ్చారు. ఇండియన్ నేషనల్ ఆర్మీలో ఝాన్సి రెజిమెంట్ అను విభాగం కూడా ఉండేది. కెప్టెన్ లక్ష్మి ఈ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

**మీకిది తెలిసుండనీ:**

"భారతదేశం మరియు 38 కోట్ల మన దేశీయులను విముక్తి చేస్తాను అని దేవుడి పేరుతో ప్రమాణం చేస్తున్నాను.... స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా స్వతంత్ర భారతదేశం రక్షణ కొరకు నా చిట్టచివరి రక్తపు బొట్టు ప్రవహించడానికి సదా సిద్ధుడిగా ఉంటాను."

–సుభాష్ చంద్రబోస్

సుభాష్ చంద్రబోస్ రంగూన్ ద్వారా ఆంగ్లేయుల చేతిలో ఉన్న డిల్లీని వశపరచు కోవడానికి యుద్ధ తంత్రాలు రూపించాడు. దీనికొరకు భారతదేశంనుండి ఐ.ఎన్.ఎ లో చేరిన వేలాదిమంది యోధులు డిల్లీని ఆక్రమించడానికి తయారీ జరిపారు. ఈ నేపథ్యంలో వీరు సుభాష్ చంద్రబోస్ ఆదేశం మేరకు సశస్త్ర పోరాటాన్ని బర్మా సరిహద్దులో ప్రారంభించారు. ఆంగ్లేయులు మరియు ఐ.ఎన్.ఎ మధ్య తీవ్రమైన యుద్ధం జరిగిన సమయంలో సుభాష్ చంద్రబోస్ ఆకస్మికంగా విమాన ప్రమాదంలో మరణించారు. బర్మారాజధాని రంగూన్ ఆంగ్లేయుల వశంలో ఉన్నందున ఐ.ఎన్.ఎ సైనికులను ఆంగ్లేయులు బంధించారు. తదనంతర రోజులలో మహాత్మాగాంధీతో కలిపి కాంగ్రెస్‌లోని చాలామంది నాయకులందరు ఐ.ఎన్.ఎ సైనికులను బంధవిముక్తుల్ని చేయడంలో శ్రమించారు.

## బి.ఆర్. అంబేడ్కర్

సామాజిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం అర్థహీనమని డా.బి.ఆర్. ఆంబేడ్కర్ బలంగా నమ్మారు, భారతదేశ శ్రేణీకృత వ్యవస్థలో గల చిట్టచివరి మానవునికి సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం లభించనట్లయితే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు. అది కేవలం కనుమరుగై మిగులు తుందని ఆంబేడ్కర్ తెలుసుకొన్నారు. వారు భారతదేశాన్ని కేవలం ఒక రాజకీయ పరికల్పనగా చూడకుండా, దాని భావనాత్మక ముఖాన్ని పరిచయం చేశారు. వీరు కులవ్యవస్థ గురించి అధ్యయనం జరిపి దాని వినాశనానికి పోరాటాలు రూపించాడు.



డా.బి.ఆర్. ఆంబేడ్కర్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అస్పృశ్యులు కనీసస్థాయి అవకాశాల నుండి వంచించబడటాన్ని నిరూపించడానికి 'మహద్' మరియు 'కాలారాం' దేవాలయ ఉద్యమాలను రూపించాడు వీరు మూడు రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశాలలో పాల్గొని అమూల్యమైన సూచనలిచ్చారు. హరిజనోద్ధారం మరియు అంటరాని వారి ఉన్నతికి సంబంధించి ఈ దిశలో మహాత్మాగాంధీ మరియు అంబేస్కర్‌లో భిన్నాభిప్రాయాలు కలిగినాయి. అంటరాని వారి రక్షణ కొరకు ప్రత్యేక నియోజక వర్గాలను ఇష్టపడటాన్ని మహాత్మాగాంధీ మరియు ఆంబేడ్కర్‌ల మధ్య వివాదానికి కారణమైంది. వీరు బరోడ మహారాజుగారి దగ్గర దివాన్ అయ్యారు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ మరియు తదనంతరం వైస్రాయ్ ఎక్సిక్యూటివ్ కౌన్సిల్‌లో కూడా అత్యంత దక్షతతో కార్యభారాలు నిర్వహించారు.

**మీకిది తెలిసుండనీ:**

“పత్రికలులేని నాయకుడు రెక్కలు లేని పక్షి”

**–డా. బి.ఆర్.ఆంబేడ్కర్**

ఆంబేడ్కర్ కాంగ్రెస్ పక్షంలో చేరకుండానే బహిష్కృత హితకరణి సభ అను సంస్థను స్వతంత్ర కార్మిక పక్షం మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అను స్వతంత్ర పక్షాన్ని స్థాపించారు. ప్రభుత్వం భారతదేశం జనతా, మూక నాయక, బహిష్కృత భారతదేశం పత్రికలు నడిపారు. కమ్యూనిస్ట్ మరియు సమాజవాది ధోరణులకు దూరంగా ఉండి, కార్మికుల ఉన్నతీకరణానికి కూడా వీరు శ్రమించారు.

**కార్యాచరణం:**

అంబేడ్కర్ పొందిన విద్యా పదవులు మరియు రాసిన గ్రంథాల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

**మీకిది తెలిసుండనీ:**

మహారాష్ట్రకు చెందిన “మహద్” అను ఊరిలోగల చెరువు నీటిని అస్పృశ్యులు వినియోగించునట్లుండేది కాదు. నీటి వినియోగాన్ని ఊరిలోని అంటరానివారు. ఉపయోగించునట్లు రూపించిన ఉద్యమాన్ని మహద్ ఉద్యమం అని పిలుస్తారు. అదేవిధంగా 'కాలరాం' అను దేవాలయంలో మిగిలినచోట్ల మాదరిగానే అంటరానివారికి ప్రవేశం ఉండేదికాదు. అక్కడ కూడా అంటరానివారు దేవాలయంలో ప్రవేశించు విప్లవాత్మక ప్రణాళికను ఆంబేడ్కర్ రూపించాడు. అయితే అవి ప్రజలలో చైతన్య పరచినా ఉద్యమాలు ఆ కాల ఘట్టంలో విజయవంతం కాలేదు.

వీరు స్వతంత్ర భారతదేశ దిక్సూచిగా భారతదేశ రాజ్యాంగాన్ని రచన చేయవలసి వచ్చింది. రాజ్యాంగ సభకు అధ్యక్షుడిగా డా.బాబు రాజేంద్ర ప్రసాద్‌ను ఎన్నుకోవడమైంది. కొనసాగించి రాజ్యాంగ ముసాయిదా సమితి అధ్యక్షులుగా డా.బి.ఆర్. ఆంబేడ్కర్‌ను రాజ్యాంగ నిర్మాణ ఎన్నుకొనింది. రాజ్యాంగంలో సమానత్వాన్ని ప్రతిపాదించి అస్పృశ్యతా ఆచరణలకు వ్యతిరేకంగా చట్ట రక్షణలను

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఒదిగించారు. అంటరాని తనం అపరాధం అని భారతదేశ రాజ్యాంగం పరిగణించింది. స్వతంత్ర భారత దేశంలో డా.బి.ఆర్.ఆంబేడ్కర్ న్యాయశాఖ మంత్రి అయ్యారు. ఆధునికత్వం, వైచారికత్వం మరియు పాశ్చాత్య విద్వాంసుల నుండి ప్రేరణ పొందిననూ దేశీయ వేర్లవైపు ఆసక్తి చూపారు. కుల వ్యవస్థ వలన విసుగు చెందిన వీరు హిందూ మతాన్ని వదిలి భారతీయ సంస్కృతిలో భాగమైన బౌద్ధ మతం స్వీకరించారు. మార్క్స్వాదం. ఏ మార్పులను రక్తం మరియు హింసను తేవచ్చో, దానిని బౌద్ధ మతం శాంతి మరియు అహింసాత్మకంగా తేవచ్చని వారు నమ్మారు. వారి జీవితాంతరం సాధనకొరకు భారత ప్రభుత్వం వీరికి మరణానంతరం భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించింది.

**జవహర్ లాల్ నెహ్రూ:**


జవహర్ లాల్ నెహ్రూ

జవహర్ లాల్ నెహ్రూ హోంరూల్ ఉద్యమంతో స్వాతంత్ర్య పోరాటంలోనికి ప్రవేశించారు. 1920 లో జరిగిన సహాయ నిరాకరణోద్యమంలో ముఖ్య పాత్ర నిర్వహించిన నెహ్రూ 1929 లో లాహోర్ సమావేశానికి అధ్యక్షులైరి. ఈ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్య లక్ష్యాన్ని ప్రతిపాదించడమైంది. మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని వాపసు తీసుకొన్నందున నెహ్రూ నిరాశ వ్యక్తపరచారు.

నెహ్రూ ఆలోచనలు రాజకీయ కార్యాచరణాలకు క్రొత్త రూపునిచ్చాయి. ఈ గొప్ప నాయకుడు కమ్యూనిష్టు సిద్ధాంతాలకు ప్రభావం కల్గియుండేవారు. దీని పరిణామంగా భారతీయ జాతీయ కాంగ్రెస్‌లో ఎడ పంథీయ ఆశయాలు ప్రబలమయ్యాయి. దీని ఫలితంగా నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్‌లు కాంగ్రెస్ సమాజవాది పక్షాన్ని స్థాపించారు.

నెహ్రూ భారతీయ జాతీయ కాంగ్రెస్ 49వ సమావేశానికి అధ్యక్షులైరి కాంగ్రెస్ అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సామ్రాజ్యాధికార యుద్ధం వలన దూరంగా ఉండాలని చాటినారు. చరక మరియు "హరిజన" ఉద్యమాలు అంతగా పరిణామకారి కాదని వీరు వాదించారు. ఈ సమావేశంలో మహాత్మాగాంధీ ఆలోచనలకు దూరంగా ఉండాలని వీరు తెలుసుకొన్నారు.

50వ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో నెహ్రూ తమ సమాజవాది మరియు కమ్యూనిష్టు విషయాల గురించి మెత్తటి ధోరణులను వదిలేశారు. నేడు కాంగ్రెస్ భారతదేశంలో సంపూర్ణ ప్రజాప్రభుత్వం కొరకు నిలబడింది. అలాగే ప్రజా ప్రభుత్వంకొరకే పోరాడుతున్నదే మినహా సమాజవాదానికికాదు అన్నారు.

**కార్యాచరణం:**

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా రూపించిన విదేశాంగ నీతి గురించి, ఎక్కువ వివరాలు చదవండి.

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పారిశ్రామికీకరణం మరియు నవభారత శిల్పియై భారత దేశ మొదటి ప్రధాన మంత్రియైన నెహ్రూను మనం చదివాం. ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందిన మొదటి హోంమంత్రియైన సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారతదేశంలోని చాలా దేశీయ సంస్థానాల విలీనానికి నెహ్రూ కారణమయ్యారు. తరువాత భాషల వారిగా ప్రాంతాల నిర్మాణం ద్వారా భారతదేశానికి ప్రజాప్రభుత్వ పునాది వేశారు. పెట్టుబడి మరియు సమాజవాది తత్వాలతో కూడిన మిశ్రమ ఆర్థిక నీతి నెహ్రూగారి ఆధునిక భారతదేశ మైలురాయి అయింది. బృహత్ పారిశ్రామికీకరణం వలన దేశాభివృద్ధి సాధ్యమని వారు బలంగా నమ్మారు. స్వాతంత్ర్యానంతరం పంచవార్షిక ప్రణాళికల ద్వారా దేశాభివృద్ధికి కలగన్నారు. వీటికి బాధ్యతగా మనం నెహ్రూను చూడవచ్చు. విదేశాంగ నీతికి సంబంధించి భారత దేశం గుంపుల ధృవీకృత వ్యవస్థనుండి విముక్తి చెంది, అలీన విధానాన్ని ప్రతిపాదించారు. పంచశీల తత్వాల ఆధారంగా శక్తి రాజకారణాలకు దూరంగా మిగిలి, శాంతి సహజీవన సూత్రాలను అమల్లోకి తేవడానికి కారణమైనారు. 1964లో వీరు మరణించారు.

**మహ్మద్ ఆలి జిన్నా:** 1906లో మహ్మద్ ఆలి జిన్నా భారతీయ కాంగ్రెస్‌లో చేరినారు. అలాగే దాదాబాయి నౌరోజి ప్రైవేట్ కార్యదర్శిగా పని చేశారు. తిలక్‌కు వ్యతిరేకంగా ప్రచోదనకు సంబంధించిన వ్యాజ్యాల సందర్భంలో పరం వహించడం వలన అది జిన్నాకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. వీరు హోంరూల్ లీగ్‌లో చేరారు. 1916లో అనేక సమావేశాలలో హిందూ మరియు ముస్లింల మధ్య ఐక్యతా అవసరాలు తెలిపారు. ముస్లింల పరంగా రాజకారిణిగా ప్రతిచెందించడం వలన ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని జిన్నా వ్యతిరేకించారు. రౌలత్ చట్టాన్ని వ్యతిరేకించి. తమ కేంద్ర శాసన సలహా సమితికి రాజీనామా చేశారు. రౌండ్ టేబుల్ సమితులలో జిన్నా తానొక జాతీయవాద ముసల్మానుడిగా ప్రకటించుకున్నారు. 1937లో ఎన్నికల తరువాత కాంగ్రెస్ మరియు లీగ్ సంకీర్ణ ప్రభుత్వం రూపించడంలో విఫలమైనప్పుడు జిన్నా తన కార్యతంత్రాలను మార్చుకొన్నారు. జిన్నా ఆంగ్లేయులు స్వాతంత్ర్యం ఇచ్చే సందర్భం దగ్గరయ్యేటప్పటికి పాకిస్తాన్ కోరికను వివిధ రీతులలో తీవ్రంచేశాడు. ఆంగ్లేయుల నుండి స్వాతంత్ర్యం పొందు సమయంలో దేశాన్ని విభజించి, పాకిస్తాన్‌ను పొందారు.



జిన్నా మరియు గాంధీజీ

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భారతదేశ విభజన:** స్వాతంత్ర్యోద్యమం పొడవునా భారత జాతీయ కాంగ్రెస్ అఖండ దేశ కల్పనను కల్గియుండేది. అయితే, మహ్మద్ ఆలి జిన్నా ముస్లింలకు దేశం అవసరమని నివేదిస్తూనే ఉండేవారు. 1940లో జరిగిన ముస్లింలీగ్ లాహోర్ సమావేశంలో జిన్నా హిందువులు మరియు ముస్లింలు ఒక దేశం కావడానికి సాధ్యం కాదని ప్రకటించారు. రెండవ ప్రపంచయుద్ధం ముగిసి బ్రిటన్‌లో లేబర్ పక్షం అధికారంలోనికి వచ్చింది. ఇది భారతదేశంలోని రాజకీయ సమస్యలను పరిష్కరించడానికి చర్య చేపట్టింది. ఇది క్యాబినెట్ కమిషన్‌ను భారతదేశంలో స్వయం అధికారాన్నిచ్చుట గురించి పంపబడింది. ఈ కమిషన్ కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌తో చర్చించింది. భారత దేశానికి ఫెడరల్ మాదరి ప్రభుత్వాన్ని సూచించింది. రాజ్యాంగ నిర్మాణ సభ పిలవడానికి మరియు మధ్యంతర జాతీయ ప్రభుత్వ స్థాపించడానికి శిఫారస్సు చేసింది. అయితే, కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ మధ్య మధ్యంతర ప్రభుత్వం నిర్మించు విషయంలో భిన్నత్వం ఏర్పడింది. ముస్లింలకు ప్రత్యేక దేశం కొరకు 16-08-1946న నేరుగా కార్యాచరణ (Direct Action Day) రోజుకు పిలుపు నిచ్చింది. దీనివలన దేశమంతటా మత ఘర్షణలు జరిగాయి. బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన చేరిన రాజ్యాంగ సభ ముస్లిం లీగ్ పాల్గొనలేదు. హిందూ మరియు ముస్లిం విభజనను సృష్టించు ఆసక్తిని ఆంగ్లేయులు పొందియుండిరి. బెంగాల్ విభజన, 1909 నాటి చట్టం అమలు సందర్భంలో ఆంగ్లేయులు తమ రాజకీయ హితాసక్తిని కాపాడుకొను ప్రయత్నాలను ఇక్కడ చూడవచ్చు. వేసిన విభజన వేర్లు దేశ విభజనలో పర్యాయ స్థానం అయింది.

కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ సంబంధం తీవ్రంగా దెబ్బతినింది. ఆ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం త్వరగా అధికారాన్ని హస్తాంతరం చేయమని తెలిపి, 1946 మార్చ్‌లో లార్డ్ మౌంట్ బ్యాటన్ భారత దేశాన్ని విభజించు ప్రణాళికను రూపించారు. 1947 జులైలో భారత స్వాతంత్ర్య శాసనం చట్ట రూపాన్ని పొందింది చట్టం ప్రకారం 15-08-1947 న భారత దేశం మరియు పాకిస్తాన్ అను రెండు ప్రత్యేక దేశాలు అవతరించాయి. ర్యాడ్ క్లిఫ్ కమిషన్ ఈ దేశాల సరిహద్దులను గుర్తించింది. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు.

30.01.1948న ప్రార్థనా సభకు నడుచుకొని వెళ్తున్న హిందూ-ముస్లిం సమైక్యతా పరిష్కర్త మహాత్మాగాంధీజీని నాథూరామ్ గాడ్సె అనునతడు హత్య చేశాడు. భౌతికంగా గాంధీగారిని అంతం చెందించినప్పటికీ వారి సమానత్వ ఆశయాలు, మానవీయ సంవేదనలు, సమైక్యతా స్వప్నాలు మానవకుల ఆదర్శాలుగా రక్షించబడ్డాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను సరైన జవాబులతో పూరించండి.**

1. గాంధీగారు ____________ లో జన్మించారు.
2. జలియన్ వాలాభాగ్ హత్యాకాండ ____________ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట పరిణామం.
3. అలి సోదరులు జరిపిన ఉద్యమం ____________.
4. ముస్లింల కొరకు ప్రత్యేక దేశ అవసరాన్ని ____________ గారు నివేదించారు.
5. 1929 నాటి లాహోర్‌లో జరిగిన భారతీయ జాతీయ కాంగ్రెస్ సమావేశపు అధ్యక్షులు ____________.
6. మహద్ మరియు కాలరాం దేవాలయ ఉద్యమాన్ని స్థాపించినవారు ____________.
7. భారతీయ జాతీయ సీనయొక్క ఝాన్సి రెజిమెంట్ నేతృత్వాన్ని ____________ వహించుకున్నారు.
8. ఉప్పు సత్యాగ్రహాన్ని గాంధీగారు ____________ అనుచోట చేశారు.
9. క్విట్ ఇండియా ఉద్యమం ____________ లో జరిగింది.

**II. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను ఇచ్చిన ఎంపికలలో సరైన దానిని ఎన్నుకొని పూరించండి.**

1. మొదటి రౌండ్ టేబల్ పరిషత్ సమావేశం ____________ లో జరిగింది.
   (a) 1930 (b) 1932 (c) 1931 (d) 1942
2. స్వరాజ్ పక్షం స్థాపించబడిన సంవత్సరం ____________.
   (a) 1924 (b) 1922 (c) 1929 (d) 1906
3. భారతీయ జాతీయ కాంగ్రెస్ యొక్క హరిపురం సమావేశపు అధ్యక్షులు ____________.
   (a) సర్దార్ వల్లభాయ్ పటేల్ (b) డా.బి.ఆర్. అంబేడ్కర్
   (c) లాలా లజపత్ రాయ్ (d) సుభాష్ చంద్రబోస్
4. భారతదేశ ఉక్కు మనిషిగా ప్రసిద్ధికెక్కినవారు ____________.
   (a) భగత్ సింగ్ (b) చంద్రశేఖర్ ఆజాద్
   (c) అబ్దుల్ కలాం ఆజాద్ (d) సర్దార్ వల్లభాయ్ పటేల్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. గాంధీగారి పోరాటపు అంతఃసత్వపు సాధనలేవి?
2. సహాయ నిరాకరణోద్యమ కార్యక్రమాలను పట్టీ చేయండి.
3. బెంగాల్ విభజనను వాపసు పొందడానికి కారణాలేవి?
4. చౌరి చౌరి ఘటనను వివరించండి.
5. ఉప్పు సత్యాగ్రహమును వివరించండి.
6. క్విట్ ఇండియా ఉద్యమం విఫలం కావడానికి కారణాలేవి?
7. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యంగా కనబడు అతివాదుల పేర్లు రాయండి.
8. రెండవ రౌండ్ టేబల్ పరిషత్ సమావేశపు ఫలితాలేవి?
9. స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్ సాధనలు వివరించండి.
10. భారతీయ స్వాతంత్ర్యోదమంలో గిరిజన వర్గాల తిరుగుబాట్లను వివరించండి.
11. నెహ్రూగారు ప్రధానమంత్రి అయిన తరువాత దేశానికి చేసిన ముఖ్య సేవలు వివరించండి.

**IV. కార్యాచరణాలు.**

1. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు సేకరించి, ఆల్బమ్ తయారుచేయండి.
2. అంతర్జాలంలో జలియన్‌వాలాబాగ్, దండి ఉప్పు సత్యాగ్రహానికి సంబంధించిన చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.
3. గాంధీగారి సత్యాగ్రహం మరియు అహింస గురించి ఉపన్యాసాలు ఏర్పరచండి.
4. భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్ర బోస్ అభిప్రాయాలను వ్యాసరూపంలో రాయండి.

**V. కార్యయోజనం.**

1. స్వాతంత్ర్యోద్యమానికి పూరకమైన నాటకం, చర్చా పోటీలను ఏర్పరచండి

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-9

# స్వాతంత్ర్యా నంతర భారతదేశం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ విభజన పరిణామాలు.
- ప్రభుత్వ నిర్మాణ సమస్య.
- సంస్థానాల విలీనం.
- నిరాశ్రయుల సమస్య.
- రాష్ట్రాల పునర్విభజన.

1947 ఆగస్టు 15 భారతదేశానికి వేడుకతోపాటు సంకష్ట సందర్భం కూడా అయింది. స్వాతంత్ర్యం అనునది అసంఖ్యాక ప్రాణత్యాగం మరియు బలిదానాల ఫలంగా దేశ విభజన క్రొత్త సవాళ్ళను సృష్టించింది. ఈ సవాళ్ళను క్రొత్త ప్రభుత్వం ఎలా ఎదుర్కొన్నదో తెలుసుకోవడానికి ముందు అది సృష్టించిన పరిణామాలను అవలోకించాలి.

మొదటిది దేశ విభజన క్రొత్త సంకష్టాలను మరియు సవాళ్ళను సృష్టించింది. దేశం మత ఘర్షణల వలన నలిగిపోయింది. రెండు క్రొత్త దేశాలో మిలియన్ల కొద్దీ ప్రజలు తమ క్రొత్త జీవన భరోసా కొరకు తమదేశాలను ఎన్నుకోవడం ప్రారంభించారు. భారతదేశానికి వచ్చిన నిరాశ్రితులకు భోజనం మరియు వారికి కావలసిన ప్రాథమిక అవసరరాలను ఒదిగించడమే పెద్ద సమస్యగా పరిణమించింది

రెండవది దేశీయ సంస్థానాల విలీనం చాలా పెద్ద సమస్యగా వుండేది. సుమారు 565 దేశీయ సంస్థానాలలో చాలా సంస్థానాలు ప్రారంభంలో వెనకేటువేయడంతోపాటు తప్పనిసరి పరిస్థితులలో భారతదేశ కూటమిలో చేరవలసి వచ్చింది. అయితే, ఉత్తరంలో కాశ్మీర్, జునాగఢ్ మరియు దక్షిణంలో హైదారాబాద్ సంస్థానాలు విలీన ప్రక్రియకు సులభంగా లోను కాలేదు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దానిని సవాలుగా స్వీకరించి విజయం పొందాడు. దాని ద్వారా దేశ ఆంతరిక సుభద్రత కాపాడబడింది. దానితోపాటు జాతీయ సమైక్యతను సాధించు క్రొత్త ప్రక్రియ మొదలైంది.

మూడవది విభజన భారతీయ ఆర్థిక వ్యవస్థ మీద గంభీరమైన పరిణామాలు ఏర్పరచింది. వ్యవసాయం, పరిశ్రమలు మరియు వాణిజ్య రంగాలను పునర్ పరిశీలించి, వాటికి స్థిరత్వం తెచ్చిపెట్టాల్సి వచ్చింది. ఈ రంగాల మీద ఆదారపడ్డ సమాజాలకు క్రొత్త నియమాలు జారీ చేయడం ద్వారా భరోసా సృష్టించాల్సి వచ్చింది. ఎందు కనగా వలసపాలిత శక్తి సుమారు రెండున్నత శతాబ్దాల కాలంలో భారతీయ వనరులను నిరంతరం శోషించింది. దాదాబాయి నౌరోజి తమ "కారిపోయే సిద్ధాం తం"లో ఈ విషయాలను కూలంకషంగా చర్చించాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నాల్గవది భారతదేశం తన రాజ్యాంగాన్ని క్రొత్తగా తయారు చేసుకోవడం మరొక సవాలుగా ఉండేది. రాజకీయంగా, పలిపాలనా పరంగా చట్టాలకులోబడి భారతదేశం స్థిరత్వం కనుగొవడంతోపాటు ఒక ప్రజాసత్తాత్మక గణతంత్ర రాజ్యంగా అవతరించవలసి వచ్చింది. డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి అధ్యక్షతన నిర్మాణమైన శుద్ధ సమితి భారతదేశానికి విశిష్ట రాజ్యాంగాన్ని తయారు చేసి ఇచ్చింది. దాని ద్వారా కార్యాంగం, శాసనాంగం, మరియు న్యాయాంగ సంస్థలు బల పడటానికి కారణమైంది.

ఐదవది భారతదేశం సుధీర్ఘ పోరాటం ద్వారా పొందిన స్వాతంత్ర్యాన్ని పొరుగు శత్రువులనుండి కాపాడుకోవాల్సివుంది. ఈ నేపథ్యంలో తన రక్షణా వ్యవస్థను బలపరచుకోవడానికి కావలసిన మార్గాలను కనుగొనవలసి వచ్చింది. అది భారతీయ మిలటరి శక్తి ప్రపంచంలోని ఏమిలటరి శక్తికి తక్కువకాదు. అడుగులను అవసరమని మనం గుర్తుంచుకోవాలి.

ఆరవది భారతదేశం కుల మరియు లింగ సంబంధ స్వరూప అసమానతల సమాజం అయినందున, వాటికి సమానత్వ ఆశయాలపాదిలో సబలీకరణపు క్రొత్త విదేశాంగ విధాన స్వరూపం మొదలగు గురుతర స్వరూప సలాళ్ళను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సవాళ్ళన్నింటిని క్రొత్తగా అవతరించిన భారతదేశం ముఖాముఖిగా, ప్రపంచంలోని చాలా పెద్ద ప్రజాప్రభుత్వాన్ని క్రమేణ నిర్మాణం చేసుకొంది.

## మత ఘర్షణలు

ప్రపంచ చరిత్రలో యుద్ధాలలో ప్రాణాలు పోగొట్టున్న వారికంటే ఎక్కువ మంది మత ఘర్షణలలో పోగొట్టుకున్నారు. అనుమానంవుంది. ఇప్పుడు కూడా ధార్మిక స్థళాలలో జరుగు సంఘర్షణలు అన్ని సమాజాలలో కూడా నిరంతర సంకష్టాలను సృష్టిస్తున్నది. చరిత్రపరంగా భారతదేశ అనుభవం దీనికంటే భిన్నంగా లేదు.

భారతదేశం బహుమతాల దేశం. వేర్వేరు కాలాలలో ఉన్న రాజకీయ కారణాల వలన విదేశీయుల ఆక్రమణలకు లోనైన కారణంగా బహుమతస్థుల దేశం కావలసిన చరిత్రాత్మక అనివార్యత భారత దేశానికి వచ్చింది. ఈ భిన్నత్వాలు ఆంగ్లేయుల పాలనా కాలంలో వారు అనుసరించిన ''విభజించిపాలించు విధానం'' వలన సార్వజనిక రంగంలో ప్రవేశించి రాజకీయ రంగులు పొందాయి' మత ఘర్షణల విత్తనాలు చివరకు మతవాదాన్ని సృష్టించాయి. ఇలా సృష్టి జరిగిన సంఘర్షణలలో అనేక హత్యాకాండలు సృష్టించాయి స్వాతంత్ర్య పోరాట కాలంలో 'హిందూ మరియు 'ముస్లిం' అను ప్రత్యేక అస్మితలు పుట్టి పెరగడం ప్రారంభించాయి. దాని పరిణామంగా 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు. విశేషంగా ఉత్తర భారతదేశాన్ని గతంలో ఎన్నడూ చూడని మత ఘర్షణలకు సాక్ష్యమయింది లక్షలాదిమంది హిందువులు మరియు ముస్లింలు ఈ మతంయాయం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

లో కాలి బూడిద అయియూరు. కొన్ని నెలల్లోనే ఐదు లక్షల మంది హత్య కాబడ్డారు. వేలాది కోటలు, ఆస్తి-పాస్తులు నష్టపోయాయి. భారతదేశం పొందిన స్వాతంత్ర్యాన్ని 15-08-1947 న ఢిల్లీలో ఆచరించి వేడుక చేసుకుంటున్న సమయంలో మహాత్మాగాంధి, నౌకాలి మొదలగు ఘర్షణలకు లోనైన క్షత గాత్రులను పరామర్శించి వారికి సానుభూతి తెల్పడంలో నిమగ్నమైనారు.

స్వాతంత్ర్యా నంతరం భారతదేశ మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూగారికి ఇదొక పెద్ద సవాలుగా మారింది. నెహ్రూ ప్రాధాన్యతమేరకు తమ అన్ని పరిపాలనాత్మక మరియు రాజకీయ శక్తిని ఉపయోగించి కొన్ని నెలల్లోనే మత ఘర్షణలను నియంత్రణలోనికి తెచ్చాడు. మలకలహాలలోని భయానక దృష్యాలు నెహ్రూగారిని లౌకిక రాజ్య నిర్మాణానికి ప్రేరేపించాయి. భారతదేశం లౌకిక ధేశంగా తన రాజ్యాంగ పరమైన ఆశయాలను అలవరచుకోవడానికి ఈ నేపథ్యానికి చాలావరకు కారణమైంది. ప్రత్యేక దేశంగా పాకిస్తాన్ అవతరణను ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, మౌలానా అబ్దుల్ కలాం మొదలగువారు వ్యతిరేకించినప్పటికీ దానిని ఆపడం సాధ్యంకాలేదు.

ఇప్పుడు కూడా మతకలహాలు కొనసాగుతున్నాయి. మత ఘర్షణలకు అంతర్జాతీయ శక్తులు ఉన్నాయి. భారతదేశ రాజ్యాంగం మాతాన్ని ప్రతి వ్యక్తి ప్రైవేట్ విషయంగా భావించింది. మత నిరపేక్షితా పాదిలో (దిశలో) దేశం వృద్ధిచెందాలి అలాగే ముందుకెళ్ళాలి అనునదే భారతదేశ రాజ్యాంగ ఆశయం. ఈ ఆశయాన్ని భారతీయులందరు తెలుసుకొని బ్రతకవలసిన అవసరం ఉంది.

## నిరాశ్రయుల సమస్యలు

దేశ విభజన కాలం నుండి నిరాశ్రయుల సమస్య చాలా పెద్ద సమస్యగా పరిణమించింది 1947లో స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలోనే అనేక మిలియన్ల మంది భారతదేశం మరియు పాకిస్తాన్‌ల మధ్య తమ భవిష్యత్ జీవన స్థళాలను కనుగొను ప్రయత్నం చేశారు. తమ తమ పుట్టి పెరిగిన ఊర్లు వదిలి చాలామంది తమ సమాజం వారే బహుసంఖ్యాకులుగల దేశం వైపు ముఖంపెట్టారు. భారతదేశానికి వచ్చిన నిరాశ్రయుల సంఖ్య 6 లక్షల మిలియన్లు. నిరాశ్రయుల సమస్య భారతదేశ చరిత్రలో గంభీరమైన సమస్యగా పెరిగిపోతూ వెళ్ళింది. పశ్చిమ పాకిస్తాన్‌నుండి వచ్చిన నిరాశ్రయుల సమస్యలను చాలామటుకు 1951 నాటికి పరిష్కరించబడ్డాయి.

అయితే, తూర్పు పాకిస్తాన్‌నుండి (ఇప్పటి బాంగ్లాదేశ్) వచ్చిన నిరాశ్రయులు చాలా సంవత్సరాల కాలం కొనసాగింది. బెంగాల్ ప్రాంతానికి అనుకొనియున్న తూర్పు పాకిస్తాన్ స్వాతంత్ర్యానంతరం మత వాదాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దాని పరిణామంగా 1971వరకు నిరాశ్రయులు వలసలు వచ్చేవారు 1971లో బాంగ్లాదేశ్ విమోచనా యుద్ధం పరిణామంగా సుమారు 10 లక్షల నిరాశ్రయులు భారతదేశానికి వచ్చారు. భారత ప్రభుత్వం మరియు పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘాలయా మరియు త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిరాశ్రయులకు అవసరమైన ప్రయోజనాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కల్పించడం ద్వారా చాలామంది నిరాశ్రయులకు బెంగాలి బాష మాత్రమే పరిచయం ఉండటం వలన బెంగాల్‌లో మాత్రమే స్థిరపడటానికి ప్రయత్నించారు. దాని పరిణామంగా పశ్చిమ బెంగాల్ ప్రదేశాలు ఎక్కువ జనాభా ఒత్తిడికిలోనైనాయి. భారతదేశం 1960వ దశ ఉత్తరార్ధం మరియు 1970వ దశకం మొదటి అర్ధంలో తానే నిరాశ్రయుల సమస్యలను మానవతా దృష్టితో చూసి పరిష్కారాలు ఇవ్వడమైనది. నిరాశ్రయులు ఎక్కువమంది మరియు సమస్యలు భారత దేశ ఆర్థిక వ్యవస్థ మీద నేత్యాత్మక (తట్టుకోలేని) పరిణామాలు ఏర్పడినప్పటికీ భారతదేశం మానవీయతను వదలలేదు.

నెహ్రూగారి కాలం నుండే టిబెట్ నుండి చాలామంది నిరాశ్రయులుగా భారతదేశానికి వచ్చారు. అందాజు ప్రకారం సుమారు లక్షా ఇరవై వేల మంది టిబెటియన్ నిరాశ్రయులు భారతదేశంలో ఉన్నారు. 1960 దశకంలో అప్పటి మైసూరు ప్రభుత్వం మైసూరు జిల్లాలోని బైలకుప్పె అనుచోట టిబెటియన్ నిరాశ్రయులకొరకు సుమారు 3000 ఎకాల భూమిని మంజూరు చేసింది ప్రస్తుతం అదే ఊరు టిబెటియన్ల ప్రముఖ కేంద్రంగా వృద్ధిచెందింది. ఇన్ని సమస్యల మధ్యలో కూడా వారురావడం వలన భాష మరియు ప్రదేశాలను మీరిన సాంస్కృతిక బహుత్వం మరింత విస్తృతంగా వృద్ధిచెందింది.

## స్వాతంత్ర్యా నంతరం నూతన ప్రభుత్వ నిర్మాణం

15.8.1947 న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్మాణమయింది. మౌంట్ బ్యాటన్ భారతదేశ గవర్నర్ జనరల్ అయ్యారు. జవహర్ లాల్ నెహ్రూ మొదటి ప్రధాన మంత్రియై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 26.01.1950న భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ ముసాయిదా రచనా సమితి అధ్యక్షతను డా.బి.ఆర్.ఆంబేడ్కర్ వహించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత డా.బాబు రాజేంద్ర ప్రసాద్ భారతదేశ మొదటి రాష్ట్రపతి అయ్యారు. రాజ్యాంగం భారతదేశాన్ని సార్వభౌమ, ప్రజాసత్తాత్మక, గణ తంత్ర రాజ్యంగా ప్రకటించింది. ఆ తరువాత రాజ్యాంగంలో 42వ సవరణ చేసి లౌకిక మరియు సమాజవాదిగా చేర్చబడింది. దీని ఆధారంగా భారత ప్రభుత్వం స్వతంత్ర విదేశాంగ అలీన విధానం అనుసరించింది. భారతదేశం పార్లమెంటు ప్రజాప్రభుత్వాన్ని అలవరచుకొంది.

**మీకిది తెలిసుండనీ:**

**పార్లమెంటు ప్రజాప్రభుత్వం:** ప్రపంచంలోని చాలా రాజ్యాంగాలను మరియు అనుభవాలను అధ్యయనం జరిపిన రాజ్యాంగ నిర్మాణ సమితి ప్రజలనుండి ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులతో కూడిన పార్లమెంటు శ్రేష్టం మరియు అంతిమంగా ఉండాలని అభిప్రాయపడి పార్లమెంటు ప్రజాప్రభుత్వాన్ని అమల్లోకి తెచ్చింది. అధ్యక్షుల మాదరీని తిరస్కరించింది.




©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## దేశీయ సంస్థానాల విలీనం


వల్లభాయ్ పటేల్

ఆంగ్లేయులు భారతదేశం వదిలి వెళ్ళునప్పుడు దేశంలో 562 సంస్థానాలుండేవి. ఆంగ్లేయులు దేశ విభజనను చేసిన జతలోనే ఈ సంస్థానాల ముందు మూడు అవకాశాలు తెరచి ఉంచారు. ఒకటి భారతదేశ కూటమిలో చేరవచ్చు. రెండవది పాకిస్తాన్‌లో చేరవచ్చు. మూడవది ఏ దేశంలో చేరకుండా స్వతంత్రగా ఉండవచ్చు. ఈ నేపథ్యంలో 1947లో విలీన చట్టం ప్రకారం భారత ప్రభుత్వం దేశీయ సంస్థానాలన్నింటిని భారతదేశ కూటమిలో చేరడానికి ఆహ్వానించింది. ఈ విధంగా విలీనం చెందిన వారికి ప్రతిఫలంగా రాజ్యాదాయం ఆధారంగా రాజధనాన్ని నిర్దిష్ట పరచడమైంది. దీనికి తోడు మరికొన్ని సౌకర్యాలు మరియు హోదాలు ఇవ్వడమైంది. అనంతరం 1969లో ఈ రాజధనం మరియు ఇతర హోదాలను ప్రభుత్వం రద్దు చేసింది. సంస్థానాలు విలీనం చెందు ప్రక్రియలో జునాగఢ్, హైదరాబాద్, జమ్ము మరియు కాశ్మీర్ ఈ మూడు సంస్థానాలు తీవ్ర వ్యతిరేకతను చూపాయి. ఈ సమస్యలన్నింటిని ఉక్కు మనిషిగా ప్రసిద్ధికెక్కివన భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారతీయ దేశీయ సంస్థానాలను విలీనం చేయు కార్యభారాన్ని విజయవంతంగా నిర్వహించడమైంది.

**హైదరాబాద్ సంస్థానం:** ఈ సంస్థానం నిజాము ఆధీనంలో ఉండేది. ఇతడు స్వతంత్రంగా ఉండాలనే ఉద్దేశంతో భారతదేశంలో కలపడానికి నిరాకరించాడు. అదే సమయంలో కమ్యూనిస్టుల నేతృత్వంలో తెలంగాణ రైతుల సాయుధ పోరాటం నిజామ్ మరియు జమీన్దార్లకు వ్యతిరేకంగా జరుగుచుండేవి. నిజామ్ క్రూరమైన దళం రజాకారులకు వ్యతిరేకంగా ప్రజలలో విస్తారమైన ప్రతిరోధకం ఉండేది. అప్పట్లో భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపి నిజామ్‌ను ఓడించి, హైదరాబాద్ సంస్థానాన్ని 1948లో భారతదేశంలో విలీనం చేసుకోవడమైంది.

**జునాగఢ్ సంస్థానం:** దీని రాజు తన సంస్థానాన్ని పాకిస్తాన్‌లో కలపడానికి సుముఖత వ్యక్తం చేశారు. అప్పుడు ప్రజలు రాజుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. దీనిని ఎదిరించలేని రాజు సంస్థానం వదిలి పలాయనం చెందాడు. అక్కడి దివాన్ భారత ప్రభుత్వం చేసిన మనవి ఆధారంగా సైన్యాన్ని పంపి శాంతి స్థాపన చేయబడింది. చివరకు 1949లో జునాగఢ్ సంస్థానం భారతదేశ కూటమి (యూనియన్)లో విలీనమైంది.

**జమ్ము – కాశ్మీర్:** భారతదేశం మరియు పాకిస్తాన్‌ల మధ్యగల జమ్ము–కాశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉండాలని నిర్ణయించాడు. జమ్ము–కాశ్మీర్ భారతదేశంలో విలీనం చేయకూడదని పాకిస్తాన్ కాశ్మీర్ లోయలోని ముస్లిం బుడకట్టు ప్రజలను దాడి చేయునట్లు ప్రేరేపించింది. కాశ్మీర్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్వాతంత్ర్యం కొరకు శ్రమించిన షేక్ అబ్దుల్లా యొక్క నేషనల్ కాన్ఫెరెన్స్, ధార్మిక రాజ్యాంగ కల్గియున్న పాకిస్తాన్ కంటే ప్రజాప్రభుత్వ గణరాజ్య రాజ్యాంగం కల్గియున్న భారతదేశంలో గుర్తించుకోవడమే ఉత్తమమని పోరాటం జరిగింది. ఇలాంటి దొక ఒత్తిడి వలన మహరాజా హరిసింగ్ భారత ప్రభుత్వ సహాయం కోరినాడు. పాకిస్తాన్ ఉద్దేశం విఫలమై కాశ్మీర్ కొన్ని షరతులతో భారతదేశంలో విలీనమైంది. కాశ్మీర్‌లోని ఒక భాగం పాకిస్తాన్ ఆక్రమణలో ఉండిపోయింది. దీనికి వ్యతిరేకంగా భారతదేశం ప్రపంచ సంస్థకు ఫిర్యాదు చేసింది. 1949 జనవరి 1న ప్రపంచ సంస్థ యుద్ధ విరామ ఆదేశం ఇచ్చింది. కాశ్మీర్‌లోని వాయువ్య భాగంలో పాకిస్తాన్ ఆక్రమించిన ప్రదేశాన్ని పాక్ ఆక్రమిత ప్రదేశంగా ఇప్పుడు కూడా పిలువ బడుతోంది. వేరే సంస్థాలన్నింటి కంటే కాశ్మీర్ సంస్థానం విలీనం విశిష్టమైనది.

**పాండిచ్చేరి:** స్వాతంత్ర్యానంతరంలో ఫ్రెంచ్ వర్తక స్థావర పాలకులు పాండిచ్చేరి, కారైకల్, మాహె మరియు చంద్రనగర్‌లపైన పట్టును కొనసాగించారు. ఇవి భారతదేశంలో కలపాలని కాంగ్రెస్, కమ్యూనిస్టు మరియు ఇతర సంస్థల నేతృత్వంలో జరిగిన పోరాటాల ఫలితంగా 1954లో ఈ ప్రదేశాలు భారతదేశంలో విలీన మైనాయి. 1963 లో పాండిచ్చేరి భారతదేశ కేంద్రపాలిత ప్రాంతం అయింది.

**గోవా:** పోర్చుగీసుల వర్తక స్థావర పరిపాలనలో కొనసాగిన గోవా భారతదేశంలో కలపాలని నిరంతర ఉద్యమం జరిగింది. గోవా విముక్తి చేయాలని ఆదేశించినప్పటికీ తలవంచని పోర్చు గీసులు, ఆఫ్రికా మరియు యూరోప్‌నుండి ఎక్కువ సైన్యాన్ని తెప్పించుకొని ఉద్యమాన్ని అణిచివేసి, అధికారం బలపరచు కోవడానికి ప్రయత్నించారు. 1955 లో భారతదేశ వివిధ భాగాలనుండి సత్యాగ్రహులు వచ్చి గోవానుండి వర్తక స్థావర పాలకులు తొలగి పోవాలని విమోచనా పోరాటం ప్రారంభించారు. 1961లో భారతీయ సైన్యం మధ్యకు ప్రవేశించి గోవాను వశపరచుకొంది 1987 వరకు కేంద్ర పాలిత ప్రాంతంగాఉన్న గోవా అనంతరం రాష్ట్రం అయింది.

## భాషా ప్రతిపదికన రాష్ట్రాల నిర్మాణం

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత లేచివచ్చిన ప్రముఖమైన ప్రజాసత్తాత్మక ఉద్యమం అనగా భాషల ప్రాతిపదికన రాష్ట్రాలకు పోరాటం. ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించడానికి ప్రజల భాష ఆధారంగా భోగోళిక సరిహద్దులను గుర్తించాలని తీవ్ర ఒత్తిడి పెరిగింది. బ్రిటిష్ మరియు దేశీయ సంస్థానాలు రెండింటిలో కూడా ప్రజలు మాట్లాడు భాషలో పరిపాలన సమర్థవంతంగా ఉండేది కాదు. ఈ నేపథ్యంలో దేశమంతటా భాషల వారిగా రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే పిలువు తీవ్రమైంది. విశాలాంధ్ర నిర్మించాలని ఆంధ్రమహాసభ నేతృత్వంలో 1952లో పొట్టి శ్రీరాములు 58 రోజులు ఉపవాస సత్యాగ్రహం చేసి, అసువులు బాసిన తరువాత ఆకోరిక తీవ్ర స్వరూపం దాల్చింది. 1953 లో ప్రభుత్వం రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనిలో ఫజల్ అలి అధ్యక్షులుగా, కెం.యం. పణిక్కర్ మరియు హెచ్.ఎన్. కుంజ్రు సభ్యులుగా ఉండిరి. మొదటి భాషా ప్రాతిపదిక రాష్ట్రంగా 1953లో ఆంధ్రప్రదేశ్ నిర్మాణమైంది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం 1956 లో రాష్ట్రాల



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం దేశంలో 14 రాష్ట్రాలు మరియు 6 కేంద్రపాలిత ప్రదేశాలు నిర్మాణమయ్యాయి.

కన్నడ మాట్లాడు ప్రదేశాలు చాలా సంస్థానాలలో ప్రవహించి పంచబడ్డాయి. వీటన్నింటిని ఏకీకరణ అవసరాన్ని ఉంచి ''అఖిల కర్నాటక రాష్ట్ర నిర్మాణ పరిషత్తు'' నేతృత్వంలో ఉద్యమం జరిగింది. చివరిగా 01.11.1956 న బెంగళూరులో జరిగిన వేడుకలో రాష్ట్రపతి డా.బాబు రాజేంద్ర ప్రసాద్ 'మైసూరు రాష్ట్రం' ఉనికిలోనికి వచ్చింది ఆ తరువాత 1973లో 'కర్నాటక' అని పునర్నామకరణం చేయబడింది. నేడు భారతదేశంలో మొత్తం 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి.

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థలాలను సరైన జవాబులతో పూరించండి.**

1. కంపెని చివరి గవర్నర్ జనరల్ ____________.
2. భారతదేశ మొదటి హోం మంత్రి ____________.
3. భారతదేశ మొదటి రాష్ట్రపతి ____________.
4. పాండిచ్చేరి భారతదేశ కేంద్రపాలిత ప్రాంతంగా ____________ లో చేరింది.
5. రాష్ట్ర పునర్విభజన చట్టం ____________ లో అమల్లోకి వచ్చింది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో ఎదుర్కొన్న సమస్యలేవి?
2. నిరాశ్రయుల సమస్యను దేశం ఎలా ఎదుర్కొంది?
3. పాండిచ్చేరిని ఫ్రెంచివారినుండి విముక్తి చేసిన విధానాన్ని వివరించండి.
4. గోవా పోర్చుగీసువారి నుండి ఎలా విముక్తి చేయబడింది.
5. భాషా ప్రాతిపదికన ప్రాంత్యాల విభజనా విధానం గురించి రాయండి.

**III. కార్యాచరణం.**

1. భారతదేశ భూపటం గీచి, రాష్ట్రాలను గుర్తించండి.

**IV. కార్యయోజనం.**

1. భారతదేశంలోగల ప్రతి రాష్ట్రాల మాతృభాష, రాజధానుల పట్టీ తయారు చేయండి.
2. మన పొరుగు రాష్ట్రాల సాంస్కృతిక విశేషాల గురించి, ఉపాధ్యాయులు మరియు అంతర్జాలం సహాయంతో నివేదిక తయారు చేయండి.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం– 10
# 20వ శతాబ్ధంలో రాజకీయ పరిణామాలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మొదటి ప్రపంచ యుద్ధం.
- సర్వాధికారుల ఆవిర్భావం.
- చైనా విప్లవం.
- అమెరికా అవతరణ.
- రష్యా విప్లవం.
- రెండవ ప్రపంచ యుద్ధం.
- శీతల సమరం.

## మొదటి ప్రపంచ యుద్ధం

1914 కంటే ముందు బ్రిటన్, జర్మని, ఫ్రాన్స్, ఇటలి, ఆస్ట్రో–హంగేరి, యన్ సామ్రాజ్యం మరియు రష్యా వర్తక స్థావరాలపైన పట్టు సాధించడానికి నిరంతర ఘర్షణలు, అడ్డంకులు సంభవిస్తూనే ఉండేవి. పారిశ్రామిక విప్లవం మరియు నూతన ఆవిష్కరణలు యూరప్ దేశాలలో తీవ్రమైన పైపోటి సృష్టించాయి. భారతదేశంతో కలిపి ప్రపంచంలోని వందలాది దేశాల మార్కెట్లు మరియు అక్కడ వనరులను కబళించాలనే ఉద్దేశ్యంతో యూరోపియన్ దేశాల మధ్య పైపోటీకి శతాబ్దాల చరిత్ర ఉంది. ఈ ప్రక్రియలో ఏర్పడిన సంకీర్ణ ఒప్పందాలు భౌగోళిక సరిహద్దుల సమస్యలను జీవంగా ఉంచాయి. ఇది యూరప్‌లోని బలమైన దేశాల మధ్య శక్తి సమతూలనాన్ని హెచ్చు తగ్గులు చేస్తుండేది.

దీనివలన ప్రతి బలమైన దేశం కూడా అతియైన మిలిటరీకరణాన్ని చేశాయి. చాలా మైత్రి కూటములు ఏర్పడ్డాయి. అతియైన జాతీయత అక్కడక్కడ పెరిగింది. సామ్రాజ్యవాద నీతులు బలపడ్డాయి. మొదటి ప్రపంచ యుద్ధం ఈ దేశాలను రెండు విరుద్ధ గుంపులుగా విభజించింది. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా యుద్ధం బాంధవ్యత్రయం (Triple Entente) మైత్రి కూటములను ఏర్పరచుకోగా జర్మని, ఆస్ట్రియా– హంగేరి మరియు ఇటలీ దేశాలు యుద్ధ సౌహార్దత్రయ (Triple Alliance) మైత్రికూటములను నిర్మించుకున్నాయి. స్వల్పకాలంలోనే ఇటలీ వ్యతిరేక గుంపులో చేరింది. యుద్ధం పెరిగేకొద్దీ గుంపులలో మార్పులు చెందాయి.

మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుండి 1918 వరకు జరిగింది. యుద్ధం ప్రారంభం కావడానికి తక్షణ కారణం– జులై 28 న ఆస్ట్రియా రాజకుమారుడు అర్క్‌డ్యూక్ ఫ్రాన్జ్ ఫర్డినెండ్ హత్య జరిగింది. ఈ ఘటన రెండుదేశాల మధ్య వెంటనే అడ్డంకులు సృష్టించింది.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

యుద్ధం ప్రారంభంలో అమెరికా తటస్థంగా ఉండేది. రష్యా జర్మనీకి వ్యతిరేకంగా ఉండేది. యుద్ధం చివరిదశకు చేరినప్పుడు పరిస్థితి మారింది. అమెరికా, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ జతలో చేరింది. క్రీ.శ. 1917 నవంబర్‌లో రష్యాలో సమాజవాది విప్లవం సంభవించి జర్మనీతో యుద్ధం నుండి వెనుకకు వెళ్ళింది. మైత్రి గుంపు దాడులతో దద్దరిల్లిన జర్మని యుద్ధాన్ని కొనసాగించలేక ఓటమిని అంగీకరించింది.

మైత్రికూటమి క్రీ.శ. 1919 లో అత్యంత అవమానకరమైన వర్సైల్స్ ఒప్పందానికి సంతకం చేసింది. ఆస్ట్రో-హంగేరి మరియు ఆటోమాన్ (టర్కి) సామ్రాజ్యాలు తమ ఉనికి పోగొట్టుకున్నాయి జర్మని తన అధిక ప్రదేశాలను పోగొట్టుకుంది. యూరప్ భూపటమే మార్పుచెందింది. చాలా చిన్న స్వతంత్ర దేశాలు వెలుగులోకి వచ్చాయి. అనంతరరోజులలో సంభవనీయ యుద్ధాలను అరికట్టు దృష్టితో జాతీయ సంఘం (లీగ్ అఫ్ నేషన్స్) నిర్మాణమయింది. ఓడిన దేశాలలో పెరిగిన అవమానకర భావనలు తీవ్ర జాతీయతకు కారణమైమంది. జర్మనీపైన అపారమైన యుద్ధ నష్ట పరిహారం మరియు ఇతర నిర్ణయాలు ప్రజలపైన పరిణామం చూపాయి. నిరుద్యోగం, పేదరికం, అభివృద్ధి కుంటుపడటంతో ఏర్పడిన అసంతృప్తిని జర్మనీపైన అపారమైన యుద్ధ నష్ట పరిహారం మరియు ఇతర నిర్ణయాలు ప్రజలపైన పరిణామం చూపాయి. నిరుద్యోగం, పేదరికం, అభివృద్ధి కుంటుపడటంతో ఏర్పడిన అసంతృప్తిని జర్మన్ పారిశ్రామిక వేత్తలు తమ లాభంకొరకు ఉపయోగించుకున్నారు. రెండవ ప్రపంచయుద్ధానికి కారణమైన హిట్లర్ లాంటి సర్వాధికారి పెరుగుదలకు ఇది సహాయపడింది. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మని మరియు అమెరికాకు చెందిన శస్త్రాస్త్రాలు తయారుచేయు వ్యాపారస్థులు అధిక ప్రమాణంలో లాభాలు సంపాదించారు.

**మీకిది తెలిసుండనీ:** మొదటి ప్రపంచ యుద్ధంలో రెండు గుంపుల పౌరులు, సైనికులతో కలిపి సుమారు 1,00,00,000 మంది ప్రాణాలు పోగొట్టు కున్నారు. 2,00,00,000 మంది గాయాల పాలయ్యారు. 35,00,000 మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. ఏదైనా యుద్ధ విధానంలో మొదటి ప్రపంచ యుద్ధం కూడా కొందరి లాభాల కొరకు పైపోటీతో జరిగాయి. అయితే, అపారమైన మరణాలు, గాయాలు సంభవించాయి.

## రష్యా విప్లవం


ప్రపంచంలోని మిగిలిన దేశాల కంటే రష్యా వైశాల్యంలో పెద్దది. 19 వ శతాబ్దంలో రష్యాను ఝార్ రాజులు (దొరలు) పాలిస్తుండేవారు. వారి తమ కింది కూలీలు, జమీన్దారులు, రైతులు మరియు పేదలను తీవ్రంగా శోషించేవారు. చిన్నగా పెరుగుతున్న పెట్టుబడి దారులు కార్మికులను మరియు ఇతరులను పీడించేవారు. ఝార్ చక్రవర్తుల పాలనవలన ప్రజలు చాలా విసిగిపోయారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఝార్ అధికారాన్ని జాతీయతల జైలు అని పిలిచేవారు. క్రీ.శ. 1905 లో జపాన్ లాంటి చిన్న దేశం రష్యాను ఓడించి, దేశంలోపల ఝార్ దొరలకు వ్యతిరేకంగా విస్తారమైన వ్యతిరేకత ఏర్పడింది. దీనివలన అనేక తిరుగుబాట్లు జరిగాయి. కర్మాగారాల కార్మికులు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చారు. కర్మాగారాల కార్మికులు మరియు గ్రామాల రైతులు శస్త్రాలను పట్టుకొని పోరాడినారు. దీనిని ఝార్ సైన్యం నిర్దాక్షిణ్యంగా అణచివేసింది. దీని అనుభవంతో అనంతరం వి.ఐ.లెనిన్ రైతులు మరియు కార్మికులకు విప్లవాత్మక మార్గదర్శనాలు ఇచ్చారు. దీనివలన శ్రమించే ప్రజలు పోరాటాలలో ఎక్కువగా పాల్గొన్నారు. అదే సమయంలో లెనిన్ దేశ బహిష్కృతుడైనాడు. సమ్మెల తీవ్రత ఎక్కువై రష్యాకు చెందిన చివరి దొర రెండవ నికోలస్ దేశం వదిలి పారిపోయాడు. దీనిని క్రీ.శ. 1917 నాటి ఫిబ్రవరి విప్లవం అంటారు. అధికారాన్ని ఉదార వాదియైన మెన్శవిక్ పొందాడు. వీరు రష్యాను ప్రజా ప్రభుత్వ గణ రాజ్యంగా ప్రకటించాడు.


లెనిన్

ఆ కాలంలో దేశ బహిష్కృతుడైన లెనిన్ రష్యాకు వాపసు వచ్చి ప్రజలకు సరళమైన "శాంతి, ఆహారం, భూమి" అను జనప్రియ ప్రకటనలు ఇచ్చాడు. దీనికి కార్మికులు, గ్రామీణ పేదలు విస్తారంగా స్పందించారు. శ్రామికుల పక్షంవారైన బొల్శవిక్ నేతృత్వంలో క్రీ.శ. 1917 అక్టోబర్‌లో విప్లవం జరిగింది. లెనిన్ విప్లవ దళంలో చేరి నవంబర్ 7 వ రష్యాను సమాజవాది గణరాజ్యంగా ప్రకటించాడు. దీనినే రష్యా యొక్క అక్టోబర్ విప్లవం అంటారు. లెనిన్ రష్యా ప్రభుత్వ అధ్యక్షులైరి.

లెనిన్ అధ్యక్షుడైన వెంటనే భూమి అంతయు రైతులకు చేరుతుందని ప్రకటించాడు. రష్యన్లం దరికీ ఉచిత విద్య, క్రీడలు, ఆరోగ్యం, వసతి ఇచ్చేటటువంటి ఆర్థిక మరియు రాజకీయ చట్టాలను అమలు చేశాడు, కార్ల్‌మార్క్స్ యొక్క వైజ్ఞానిక సమాజవాద ఆలోచనలను ప్రయోగాత్మకంగా మొదటిసారి లెనిన్ జారీచేశాడు. ఇది మానవకుల చరిత్రలో కనిపించని సామాజిక పద్ధతిగా నిలిచింది. దీనిని అభివృద్ధి చేసే దశలోనే 1924 లో లెనిన్ మరణించాడు.

ఆ తరువాత రష్యాకు అధ్యక్షుడైన జోసెఫ్ స్టాలిన్ రష్యాను అమెరికా సవాలుగా నిర్మాణం చేయడంలో ప్రముఖపాత్ర వహించాడు. ఇతడు జారీచేసిన పంచవార్షిక ప్రణాళికలు రష్యా అభివృద్ధి మార్గాన్నే మార్చేసింది. రష్యా బాహ్యాకాశ (అంతరిక్ష) విజ్ఞానంలో ప్రపంచంలోని మొదటి మానవరహిత ఉపగ్రహాన్ని ప్రయోగించింది. యూరిగగారిన్ ప్రపంచ మొదటి గగన యాత్రికుడయ్యాడు. భారతదేశం స్వాతంత్ర్యానంతరం పంచవార్షిక ప్రణాళిక మాదరిని రష్యానుండి పొందింది. రెండవ ప్రపంచ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

యుద్ధం తరువాత రష్యా సమాజవాద దేశాల గుంపుకు నాయకత్వం వహించింది. ఆసియా, ఆఫ్రికా, మరియు దక్షిణ అమెరికా దేశాల విమోచనా పోరాటాలకు మద్ధతునిచ్చింది రష్యాను బలమైన దేశం గా రూపించు ప్రక్రియలో స్టాలిన్ చాలా తప్పులు చేశారు. సమాజవాద ప్రజాప్రభుత్వాన్ని భద్రపరిచే పని సమర్థవంతంగా కాలేదు. దీని పరిణామంగా విప్లవానికి వ్యతిరేక శక్తులు బలపడుతూ వచ్చాయి. 1985 లో గ్లాస్‌నోస్ట్ (Glasnost)– ప్రభుత్వ విధానాలు) మరియు 1987 లో పెరెస్ట్రోయిక (Perestoroika – పునర్నిర్మాణం) అను పేరుతో సంస్కరణలను గోర్బచెవ్ జారీ చేసిన తరువాత రష్యాలో సమాజవాద వ్యవస్థ కుసించి సోవియట్ కూటమి నాశనమయింది.

**మీకిది తెలిసుండనీ:**

**పెరె స్ట్రోయికా మరియు గ్లాస్ నోస్ట్:** సోవియట్ కమ్యూనిస్ట్ పక్షం నివేదించిన సమగ్ర సంస్కణలు, దేశాభివృద్ధి మరియు ప్రజా ప్రభుత్వ ఆలోచనలు గోర్బచెవ్ ప్రజల దగ్గరకు తీసుకెళ్ళడానికి రెండు పదాలు ఉపయోగించారు. ఆ పదాలే పెరె స్ట్రోయికా మరియు గ్లాస్ నోస్ట్,

పెరె స్ట్రోయికా– పునర్ నిర్మాణం అని అర్థం.

గ్లాస్ నోస్ట్ – ప్రభుత్వ విధానాలు లేదా ముక్తత అని అర్థం.

## సర్వాధికారులు

**హిట్లర్:** మొదటి ప్రపంచ యుద్ధానంతరణం ఏర్పడిన పరిస్థితి జర్మనీలో హిట్లర్ మరియు ఇటలీలో ముసోలిని సర్వాధికారులను ఉనికిలోనికి తెచ్చింది. హిట్లర్ జర్మనీలో చాన్సులర్ అయ్యాడు. ఆ తరువాత జర్మనీ అధ్యక్షుడు హిండెన్‌బర్గ్ మరణానంతరం సర్వాధికారి అయ్యాడు హిట్లర్ ఫ్యూహ్‌రర్ అయ్యాడు. హిట్లర్ ప్రాబల్యం పొందేనాటికి జర్మన్ పారిశ్రామిక వేత్తల సంపూర్ణ సహాయం పొంది, హిట్లర్ వారిని శిక్షించాడు. కార్మిక సంఘాలను రద్దు చేశాడు. రాజకీయ పక్షాలను నిషేదించాడు. నాజి పక్షం ఏకైక రాజకీయ పక్షంగా ప్రకటించాడు.



హిట్లర్

యెహోవాదులు ప్రపంచాన్ని నియంత్రిస్తున్నారనే భయం మరియు ఊహాజనిత విషయాలను ప్రచారంచేసి ప్రజలను భయపెట్టించాడు ప్రపంచంలో జర్మన్ ఆర్య కులస్థులే శ్రేష్టులు అనెడి విషయాలను ముందుంచి ప్రబలంగా పెరిగాడు. వీటన్నింటిని చేయడానికి హిట్లర్ నాజి వాదం అనుసరించాడు. దీనిసారాంశం ఏమిటనగా– ప్రపంచంలో ఉన్నత కులుస్థులే ఆర్య జర్మన్ కులస్థులు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రపంచాన్ని పరిపాలించడానికి కేవలం జర్మన్లు మాత్రమే యోగ్యులు. మిగిలిన వారు కేవలం వినడానికి మాత్రమే యోగ్యులు. జర్మన్ల సమస్యలన్నింటికి యెహోవాదులే కారణల. వీరితోపాటు కమ్యూనిష్టులు, క్యాథోలిక్కులు, సోషలిస్టులు కూడా కారణమే. వీరు జీవించడానికి యోగ్యులుకాదు ఈవిధంగా రూపుగొన్న తీవ్ర జాతీయవాదం అత్యంత అమానుషంగా అమల్లోకి వచ్చింది. కులాల ద్వేషాన్ని ప్రచారం చేయడానికి "గోబెల్స్" అను విశేషమైన మంత్రిని పుట్టించడానికి "బూడిద రం గు చొక్కాలు" (Brown Shirts) అను శౌర్యదళం నిర్మించాడు.

ఈ దిశలో హిట్లర్ జరిపిన సామూహిక హత్యలు మరియు నరమేధాలు చరిత్రలో అత్యంత కుఖ్యాతి పొందాయి. ఒక అందాజు ప్రకారం 6 మిలియన్ యెహోదులను, కోటికంటే ఎక్కువ మంది ఇతరులను హతమార్చాడు. ఇతని సామూహిక భయంకర హత్యలను హోలోకాస్ట్ (Holocaust) అని పిలువబడింది. క్రి.శ. 1935 లో న్యూరెంబర్గ్ చట్టాలను హిట్లర్ అమలు చేశాడు. భోజనం, నీరు ఏదీ ఇవ్వకుండా గులాముల (జీతగాళ్ళ) విధానంలో పనిచేయించు కొను కాన్సెంట్రేషన్ క్యాంప్స్ (Concentration Camps), గాలి-వెలుగు లేని ఛేంబర్లలో ప్రజలను వేసి విషగాలి వదిలి చంపే గ్యాస్ ఛేంబర్లలో మరియు సామూహికంగా తుపాకులు పేల్చి (Mass Shootings) చంపడం. ఈ విధంగా చాలా రకాలుగా నరమేధం చేయడంలో. ఈ విధంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు అని చూడ కుండా అందరినీ సామూహికంగా చంపడానికి విశేష దళాలను రూపించాడు, మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని నరమేధం జరపడానికి ఉపయోగించాడు. ప్రపంచాన్నే గెలవాలని మరియు జర్మన్లలోని ఆర్య కులస్థుల గొప్పతనాన్ని జారీచేయాలనీ మహత్వాకాంక్షే రెండవ ప్రపంచ యుద్ధ ముఖ్య కారణాలలో ఒకటి అయింది. హిట్లర్ కులస్తుల ద్వేష అధ్యాయం యుద్ధంలో అతని మరణంతోనే అంతమైంది.

**ముసోలిని:** 20వ శతాబ్ద ప్రారంభంలో యూరప్‌లో పుట్టు కొచ్చిన సామాజిక ఉద్యమాలు, మొదటి ప్రపంచ యుద్ధ దుష్పరిణామలు మరియు రష్యన్ విప్లవ నేపథ్యంలో ప్రతివాదం రాజకీయంగా మసోలిని యొక్క ఫ్యాసిస్ట్ వాదం వృద్ధిచెందసాగింది. తీవ్ర జాతీయవాదం, విదేశీ, శక్తుల నాశనం, హింసయొక్క వైభవీకరణం, కులగొప్పతనం, సామ్రాజ్యవాద విస్తరణ, సరమేధాలకు మద్ధతు మొదలగునవి ఫ్యాసిస్ట్ వాదం లక్షణాలు.

1922 నుండి 1943 వరకు ఇటలీ ప్రధానియైన ముసోలిని జాతీయ ఫ్యాసిస్ట్ పక్షం స్థాపకుడు. 1925 లో ఇటలీలో ప్రజాప్రభుత్వాన్ని విసర్జించి చట్టపరంగానే సర్వాధికారం పొందాడు. తన గుప్త పోలీసుల ద్వారా రాజకీయ విరోధులందరిని నాశనం చేశాడు. కార్మికుల సమ్మెలను నిషేధించాడు. ఏకపక్ష సర్వాధికారం స్థాపించాడు. హిట్లర్‌తో కలిపి రెండవ ప్రపంచ యుద్ధంలో లక్షలాదిమంది మరణానికి కారణమయ్యాడు. 1945 లో ఇతను హత్య చేయబడ్డాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## రెండవ ప్రపంచ యుద్ధం

మొదటి ప్రపంచ యుద్ధ హత్యాకాండను చావులు–గాయాలు మరచిపోకముండే రెండవ ప్రపంచ యుద్ధం 01–09–1939న నాజి జర్మని కూడా పోలెండ్‌పైన దాడి చేయడంతో ప్రారంభమయింది. రెండవ ప్రపంచ యుద్ధం బహుశః మానవ చరిత్రలో జరిగిన యుద్ధాలలో అత్యంత పెద్దది మరియు అనాగరికమైనది. 30 కంటే ఎక్కువ దేశాలు ఈ యుద్ధంలో నేరుగా పాల్గొన్నాయి. ఇది 1939 నుండి 1945 వరకు జరిగింది. ధనిక దేశాల వినాశకర నీతుల పరిణామంగా 1930 వ దశాబ్దంలో ఏర్పడిన గొప్ప ఆర్థిక క్షీణత (Great Depression) వలన యూరప్ మరియు అమెరికాలలో సంకష్ట పరిస్థితులు నిర్మాణమయ్యాయి. ప్రజల జీవన స్థాయి తీవ్రంగా కుంగిపోయింది. పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి స్తంభించి పోయింది. నిరుద్యోగం విపరీతమైంది. మొదటి ప్రపంచ యుద్ధం ఓటమి, అవమానకర ఒప్పందాలు, అపారమైన నష్టాల నేపథ్యంలో జర్మని మరియు యూరప్‌లోని చాలా దేశాలలో జాతీయ వాదం ఉగ్రరూపం దాల్చింది. జర్మని మరియు యూరప్‌లోని ఇతర దేశాలలో బృహత్ పారిశ్రామిక వేత్తలు తీవ్ర జాతీయతను పెంచడానికి భారీ ప్రమాణంలో డబ్బు ఇచ్చారు. దీనిని ఉపయోగించుకొని చెడు మరియు దురభిమాన ఉద్యమాలు పెరిగాయి. జర్మనీలో హిట్లర్ మరియు ఇటలీలో ముసోలిని వంటి సర్వాధికారులు పెరిగారు. తూర్పు ఆసియాలో తన సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి చైనాపైన జపాన్ దాడులు చేసింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో రెండు విరుద్ధమైన శత్రు గుంపులు (Axis) మరియు మిత్రమ గుంపులు (Allies) తయారయ్యాయి. ఆక్సిస్ గుంపులో బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా మొదలగు దేశాలు ఉండేవి. పోలెండ్‌పైన జర్మనీకి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించింది. అది జర్మని వశమైంది. ఇదే సందర్భంలో రష్యాలో కమ్యూనిష్ట్ వ్యవస్త అమల్లో ఉన్నందున బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా మొదలగు దేశాలు హిట్లర్ రష్యా మీద దాడి చేయాలని కోరుకునేవి. దీనిని గుర్తించిన రష్యా 24–08. 1939 న జర్మనీ జతలో యుద్ధరహిత ఒప్పందం (Molotov–Ribbentrop Pact) చేసుకొనింది. 1941 లో సోవియట్ రష్యా వైపు హిట్లర్ దృష్టి పడింది. దీనివలన రష్యా యుద్ధంలో పాల్గొనాల్సి వచ్చింది అదే సమయంలో జపాన్ హిట్లర్ గుంపులో చేరుకొంది. ఫసిఫిక్ మహా సముద్రం పశ్చిమ భాగంలోగల అమెరికా మరియు యూరోపియన్ ప్రదేశాల పైన దాడి చేసి, కావలసినన్ని ప్రదేశాలను జపాన్ ఆక్రమించుకొనింది.

ఇటలి మరియు జర్మని ఉత్తర ఆఫ్రికాలోని బ్రిటిష్ వర్తక స్థావరాలు మరియు సూయెజ్ కాలువను వశపరచుకోవడానికి ప్రయత్నించాయి. అయితే, ఓటమి కల్గింది. 1942 లో స్టాలిన్ గ్రాడ్ యుద్ధంలో జర్మన్ దళాలను రష్యా ఓడించింది. దీనిలో రష్యా ముఖ్య పాత్ర వహించింది. ఆలీస్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

దళాలు ఇటలీని ఆక్రమించాయి. జపాన్‌ను ఓడించడం ద్వారా పశ్చిమ ఫసిఫిక్ ద్వీపాలను అమెరికా వాపసు పొందింది. రష్యాకుచెందిన ఎరుపు సైనికుల గొప్ప ముందంజ మరియు పశ్చిమ దేశాల దాడితో జర్మని శరణాగతి అయింది. అలాగే బెర్లిన్ పతనమయింది. 1945 లో హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. దీనితో యూరప్‌లో యుద్ధం అంతమొందింది. 1945 లో జపాన్ లోని హిరోషిమా మరియు నాగసాకిపైన ప్రపంచ మొట్ట మొదటి అణుబాంబు వేసింది. దీనివలన లక్షలాదిమంది బూడిదయ్యారు. దీని పరిణామాలను జపాన్ నేటికి కూడా అనుభవిస్తున్నది. 15-08-1945 న మంచూరిన రష్యా విడుదల చేయడంతో జపాన్ పూర్తిగా శరణాగతి అయింది. దీనితో ఆల్లీస్ గుంపు యుద్ధంలో పూర్తిగా విజయం సాధించింది.

మానవ చరిత్రలోనే చాలా ఎక్కువ చావులు-గాయాలు చూసిన రెండవ ప్రపంచ యుద్ధం ప్రపంచ రాజకీయ మరియు సామాజిక నిర్మాణాన్ని మార్చేసింది. లీగ్ ఆఫ్ నేషన్స్ స్థళంలో ప్రపంచ సంస్థ నిర్మాణమైంది. యుద్ధంలో విజేత దేశాలైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ రష్యా, చైనా, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు ప్రపంచ సంస్థలోని రక్షణా మండళిలో శాశ్వత, సభ్యత్వ దేశాలయ్యాలు. సోవియట్ రష్యా మరియు అమెరికా పరస్పరం శక్తివంతమైన శత్రుదేశాలయ్యాయి. ఇది శీతల సమరానికి నాంది అయింది. ఆసియా మరియు ఆఫ్రికాలోని వర్తక స్థావరాలు స్వాతంత్ర్యం పొందడానికి వాతావరణం అనుకూలించింది. బ్రిటన్, ఫ్రాన్స్ మొదలగు దేశాలు తమ పట్టులోనున్న చాలా వర్తక స్థావరాలను పోగొట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశ స్వాతంత్ర్యాన్ని గమనించవచ్చు. అమెరికా అణ్వస్త్రాలు ప్రయోగించినందున బృహత్ దేశాల మధ్య అణ్వస్త్ర పైపోటీకి దారి అయింది.

## చైనా విప్లవం

ప్రపంచంలోని ప్రాచీన నాగరికత మరియు సుధీర్ఘ చరిత్ర కల్గిన దేశాలలో చైనా కూడా ఒకటి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో భారతదేశ రీతిలో చైనా పూర్తిగా వర్తక స్థావర దేశంకాలేదు. పార్శ్వ-వర్తక స్థావర దేశంగా ఉండేది. అనగా కొద్దిభాగం స్వతంత్రంగా ఉండేది. దీనికితోడు ఫ్రెంచివారు, జపానీయులు మొదలగు సామ్రాజ్య అధికారాల ప్రభావాలకులోనై ఉండేది. అనగా దేశంలోపల జమీన్దారులు మరియు యుద్ధ కోరుల నియంత్రణ ఉండేది. భారతదేశంలో మాదరి పరిశ్రమలు వృద్ధి చెందలేదు.


ఈ నేపథ్యంలో జాతీయ ఐక్యత, ప్రజాప్రభుత్వం, జీవన ప్రశ్నలు ముందంజలోనికి వచ్చాయి. 1911లో క్యోమింటాంగ్ పక్షం నాయకుడు సన్-యాత్-సెన్ నేతృత్వంలో సామ్రాజ్యధికార వ్యతిరేక ప్రజాప్రభుత్వ విప్లవం జరిగింది. అయితే అది పూర్తిగా వృద్ధి చెందలేదు. 1925లో చైనాలో కమ్యూనిష్టు పక్షం ప్రారంభమయింది. గ్రామాలలో రైతుల ఉద్యమం నగరాలలో కార్మికుల ఉద్యమాలను ఇది



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పెంచిపోషించింది. ఐక్య చైనా నిర్మించాలని సన్-యాత్-సెన్ మరియు కమ్యూనిష్టు పక్షం ఒకటిగా పనిచేశాయి. సన్-యాత్-సెన్ మరణానంతరం క్యోమింటాంగ్ పక్షం నేతృత్వం షియాంగ్-కై-షేక్ అను ఖైదీచేతికి హస్తాంతరం అయింది. ఇతడు సామ్రాజ్య అధికారులతో కలిసి కమ్యూనిష్టులకు వ్యతిరేకంగా వారి నేలలపైన దాడి చేశాడు, దీనిలో సుమారు 70,000 మంది విప్లవకారులు ప్రాణాలర్పించారు. తమను రక్షించుకోవడానికి మావోత్సె తుంగ నేతృత్వంలో చైనా ఉత్తర భాగంలో చారిత్రాత్మకమైన సుధీర్ఘ పయణం (Long March) జరిగింది. ఇది ప్రపంచ మిలిటరి కార్యవ్యూహం లోనే అత్యంత విశిష్టమైన ప్రయోగం. దీనికి గ్రామీణ రైతులనుండి అపూర్వమైన మద్ధతు లభించింది.




©KTBS Not to be republished

**మీకిది తెలిసుండనీ!**

**సుధీర్ఘ పయణం (Long March):** ఇది చైనాలోని కమ్యూనిస్ట్ విప్లవ కారులపైన చియాంగ్ కై-షేక్ జరిపిన దాడినుండి రక్షించు కోవడానికి చైనా విప్లవ నాయకుడు మావో నిర్వహించిన చారిత్రాత్మక పయణం. ఇది ఆగ్నేయ చైనాలోని యెనాన్‌కు చిట్టచివరన సుమారు 10,000 కి.మీ దూరం వరకు 80,000 మంది విప్లవ సైనికులను స్థళాంతరం చేసిన ఘటన. 1934 అక్టోబర్ నుండి 1935 అక్టోబర్ వరకు జరిగిన బృహత్ పయణంలో అంతిమంగా సుమారు 10,000 మంది మాత్రమే మిగిలినారు. మానవుల సామాజిక విప్లవ చరిత్రలో ఇంత ఎక్కువ మంది ఇంత దూరం నడిచిన మరొక ఘటన లేదు. దీనివలననే దీనిని సుధీర్ఘ పయణంగా పిలువబడింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో చైనా ప్రదేశాలపైన జపాన్ దాడి చేసింది. దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి చైనా కమ్యూనిస్టు పక్షం ముందజలోకి వచ్చింది. 1945 లో జపాన్ యుద్ధంలో ఓడిపోయింది. జపాన్ వెనక్కు వెళ్ళే కొద్దీ ఆ ప్రదేశాలను కమ్యూనిస్ట్ పక్ష జనతా విమోచనా సైన్యం స్వాధీనపరచుకొంది. తమ ఆధీనంలోనికి పొందిన ప్రదేశాలలో భూసంస్కరణ ప్రకటన చేసింది. అనగా ప్రజలకు భూమిని పంపిణీ చేసించి. దీనివలన అపారమైన ప్రజామద్దతు లభించింది. ఈవిధంగా కొన్ని ప్రదేశాలు కమ్యూనిస్ట్ పక్షంలోని జనతా విమోచనా సైన్యం స్వాధీన పరచుకొంది. ఈవిధంగా కొన్ని ప్రదేశాలు షియాంగ్–కై–షేక్ పట్టులో ఉండగా ఎక్కువ ప్రదేశాలను కమ్యూనిస్ట్ పక్షంలోని వశపరచుకొంటూపోయింది. 1949లో అనేక నగరాలు కూడా వీరి ఆధీనంలోనికి వచ్చాయి. షియాంగ్–కై–షేక్ పరాజయం చెంది తైవాన్‌కు పారిపోయాడు. 01.10.1949న జనతా విమోజనా సైన్యం బీజింగ్‌లోనికి ప్రవేశించింది. చైనా జనతా గణతంత్ర స్థాపన జరిగింది. మావోత్సే తుంగ్ దాని అధ్యక్షుడైనారు.

విప్లవానంతరం చైనాలో సామూహిక వ్యవసాయ పద్ధతిని అమలు చేశారు. అందరికి ఉచిత విద్య, ఆరోగ్యం, క్రీడలు ఇచ్చారు. పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానానికి చాలా మత్యాన్నిచ్చారు. "ముందంజలో గొప్పగా దూకడం" (Leap Forward) ప్రణాళికను అమలు చేసింది. ప్రైవేట్ ఆస్తులను సమాజ ఆస్తిగా మార్చారు. ఈవిధంగా చేయునప్పుడు 1966లో అమల్లోకి వచ్చిన "సాంస్కృతిక విప్లవం" (Cultural Revolution) చాలా తప్పులు చేసింది. దీనిని సరి చేయడానికి 1979లో అధికారానికొచ్చిన డెంగ్ షియోపింగ్ చాలారకాల సంస్కరణలకు కారణమైనాడు. ఈ నేపథ్యంలో పెట్టుబడి వాదాన్ని జీర్ణించుకొన్న చైనా కమ్యూనిస్ట్ పక్షం నేతృత్వంలో ప్రపంచ శక్తి ముందుకెళ్తున్నది.

**శీతల సమరం**

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచపరంగా రెండు గుంపుల మధ్య రాజకీయ, ఆర్థిక, మిలిటరి మొదలగు విషయాలలో ఉద్భవించిన భయం, ద్వేషం, అసూయ మరియు ఆటంక పరిస్థితులే శీతల సమరం. అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA) పెట్టుబడి తనం దేశాల గుంపు మరియు సోవియట్ రష్యా (USSR) సమాజవాద దేశాల గుంపుల మధ్య అప్రకటిత యుద్ధమే శీతలసమరం. మానవకుల సమస్యలకు పరిష్కార మార్గం ఏది పెట్టుబడితనమా? లేదా సమాజవాదమా? అనుదాని ఆధారంగా తీవ్రంగా ప్రకటించబడినది రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1989లో సోవియట్ రష్యా సమాజ వాది వ్యవస్థ పతనం చెందేవరకు ఇది ప్రబలంగా ఉండేది. ఈ రెండు గుంపులు మినహాయించి భారతదేశం, ఈజిప్ట్ మొదలైన దేశాల నేతృత్వంలో అలీనోద్యమం ప్రారంభమైంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శీతల సమరం వలన రెండు గుంపుల మధ్య శస్త్రాస్త్రాల పైపోటి తీవ్రం చెందింది. దీనిలో అమెరికా పైచేయి సాధించింది. అమెరికా ప్రపంచమంతటికీ శస్త్రాస్త్రాల అమ్మకానికి విస్తారమైన ఒప్పందాలకు ముందుకొచ్చింది. చాలా ఎక్కువ దేశాలను తమ వ్యాప్తిలో పెట్టుకోవడానికి మిలిటరి మైత్రి కూటముల నిర్మాణం అయింది. అమెరికా నేతృత్వంలో న్యాటో (North Atlantic Treaty Organisation), సియాటో (South East Asian Treaty organisation) మరియు సెంటో (Central East Narth Treaty Organisation) కూటములు నిర్మాణం కాగా, రష్యా నేతృత్వంలో వార్సాకూటమి నిర్మాణమయింది. అమెరికాలోని ప్రతి రాష్ట్రంలోను బృహత్ యుద్ధాస్త్రాల పరిశ్రమలు వృద్ధి చెందాయి. అణ్వస్త్ర పైపోటి పెరిగింది. దీనికితోడు వివిధ దేశాలలో సైనిక స్థావరాల స్థాపన, గూఢచర్యం మరియు ప్రచారం, అంతరిక్ష సమరం (Space War) లాంటి విజ్ఞాన – సాంకేతిక జ్ఞాన పైపోటి మొదలగునవి పెరిగాయి. మొత్తం ప్రపంచమే వివిధ రూపాలలో అగోచర యుద్ధ బెదిరింపులకులోనైంది.

కొరియన్ యుద్ధం, వియత్నాం యుద్ధం, 1956లో సూయెజ్ కాలువ సమస్య 1961లో బెర్లిన్ సమస్య, 1962లో క్యూబన్ క్షిపణి సమస్య, ఈ విధంగా చాలా ఆటంక పరిస్థితులను శీతల సమరం సృష్టించింది. సుమారు 1985 వరకు పరస్పర అత్యంత తీవ్రతను చూసిన శీతల సమరం తరువాత అమెరికా వైపు వాలింది. ప్రపంచలోని వనరులను ఆధీనంలో పెట్టుకోవడంలో అమెరికా విజయం సాధిస్తూ వచ్చింది. రష్యా ఆర్థిక సమస్యలు మరియు ఇంకా ఇతర అంతర్గత సంకష్టాలకు లోనైంది. శస్త్రాస్త్రాల పైపోటి ఏకముఖంగా అమెరికా ప్రపంచంలొ ఏకైక శక్తివంతమైన దేశంగా ఎదిగింది.

### బలమైన దేశంగా అమెరికా అవతరణ

1929 ఆగస్టులో ప్రపంచమంతటా ఏర్పడిన గొప్ప ఆర్థిక పతనం అమెరికాలోని రాజకీయమంతా సరిపడా మార్పులు తెచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా మిత్ర దేశాలకు కావలసిన ఆర్థిక మరియు సైనిక సహాయం చేసి, మిత్ర దేశాల విజయానికి కారణమైంది. 1929లో అమెరికాలో ఆర్థికాభివృద్ధి కుంటుపడింది. దీని పరిణామంగా పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాలలో ఉత్పత్తులు తగ్గాయి. అంతేగాక గనుల పరిశ్రమలు, పడవలనిర్మాణం, వినియోగదారుల వస్తువులైన ఆటోమొబైల్ మరియు గృహోపయోగ వస్తువుల ఉత్పాదనలో వెనుకపడిపోయింది. ఆర్థిక పతనం రాజకీయ మార్పులకు సాక్షిగా నిలిచింది.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ అమెరికాలోని ఓడరేవు పర్ల్ హార్బర్ పైన దాడి జరిపింది. దీనివలన అమెరికా మిత్ర దేశాల పరంగా యుద్ధానికి ప్రవేశించినట్లయింది. ప్రజలను సైన్యంగా రూస్‌వెల్ట్ యుద్ధానికి ప్రవేశించినట్లయింది. ప్రజలను సైన్యంగా రూస్ వెల్ట్ యుద్ధానికి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సన్నద్ధం చేశాడు. మహిళలకు సార్వజనికి క్షేత్రంలో శ్రమించడానికి ప్రోత్సహించాడు. అమెరికా యుద్ధంలో విజయం సాధించింది. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతుండగానే ప్రపంచ సంస్థకు సహకరించి, దాని స్థాపనకు కూడా కారణమైంది. 1945 తరువాత అమెరికా ప్రపంచంలో బలమైన దేశంగా గుర్తించబడింది. శీతలసమరం తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఏకమై బలమైన దేశం గా ఎదిగి నిలబడింది.

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో వదిలిన ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వ స్థాపకుడు ____________.
2. మొదటి ప్రపంచ యుద్ధం ____________ లో అంతమైంది.
3. ఫ్యాసిస్ట్ సర్వాధికారి ____________.
4. రెండవ ప్రపంచ యుద్ధం ____________ సంవత్సరంలో ప్రారంభమైంది.
5. అమెరికా ఓడరేవు ____________ పైన జపాన్ దాడి చేసింది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. రష్యా విప్లవంలో లెనిన్ పాత్రను వివరించండి.
2. మొదటి ప్రపంచయుద్ధానికి తక్షణ కారణాలను వివరించండి.
3. నాజి సిద్ధాంతం జర్మనీని నాశనం చేసింది ఎలాగో వివరించండి.
4. రెండవ ప్రపంచ యుద్ధానికి కారణాలేవి?
5. శీతల సమరం అనగానేమి?
6. చైనా విప్లవ పరిణామాలేవి ?
7. అమెరికా గొప్ప ఆర్థిక పతనంనుండి ఎలా బయట పడిందో వివరించండి.

**III. కార్యాచరణం.**

1. ప్రపంచ స్థాయిలో శాంతి స్థాపన కొరకు భారతదేశం విదేశాలతో జరుపుతున్న ప్రయత్నాల గురించి అంతర్జాలం మరియు వారా పత్రికల సహాయంతో వ్యాసం రాయండి.

**IV. కార్య యోజనం.**

1. ప్రపంచంలోని వివిధ దేశాల జెండా చిత్రాలు సేకరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# రాజనీతి శాస్త్రం

## అధ్యాయం – 4

## ప్రపంచ సమస్యలు – భారతదేశ పాత్ర

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మానవ హక్కుల నిరాకరణ.
- శస్త్రాస్త్రాల పైపోటి
- ఆర్థిక అసమానతలు

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వర్తక స్థావరాల అధికారం, సామ్రాజ్య అధికారం పతనం చెందాయి. పాత ప్రపంచ ఉదరంనుండి నూతన ప్రపంచం పుట్టుక ప్రారంభమయింది. 1947 లో విశ్వసంస్థ లేదా సంయుక్త దేశ సంస్థ ఆరంభంతో కొత్త శకం ప్రారంభమైంది. అయిననూ ప్రపంచ మంతటా మానవ హక్కులు, శస్త్రాస్త్రాల పైపోటి, ఆర్థిక అసమానతలు, వర్ణ బేధనీతి, భయోత్పాదకం లాంటి చాలా సమస్యలు ఇంకనూ అలాగే మిగిలిపోయాలు. విశ్వ కుటుంబపు ఒక ముందు చూపు గల సభ్యత్వ దేశంగా భారతదేశం ఈ ప్రపంచ సమస్యలన్నింటి పరిష్కారానికి పూరక ప్రయత్నం జరుపుతోంది.

**మానవ హక్కుల నిరాకరణ:** మానవతావాదులు ప్రతియొక్కరి జన్మతః లేదా పుట్టుకతో వచ్చెడి హక్కుల గురించి ప్రతిపాదించారు. అయితే దురదృష్టవశాత్తు ప్రపంచంలోని చాలామంది సుధీర్ఘ కాలావధిలో ఈ మానవ హక్కులను అనుభవించలేదు. మతం, కులం, లింగం, జాతి, వర్ణం, జాతీయత మొదలగు వాటినన్నింటి కారణాలతో, మానవ హక్కుల నిరాకరణ, శోషణను మనం చూడవచ్చు.

> **మీకిది తెలిసుండనీ:**
>
> భారత రాజ్యాంగనుండి భరోసానిచ్చిన లేదా అంతర్జాతీయ ఒడంబడికలలో చేర్చబడిన, భారతదేశంలో అమల్లోకి తెచ్చిన "జీవించు, స్వాతంత్ర్యపు, సమానత్వ మరియు వ్యక్తి ఘనత హక్కులు మానవహక్కులు".

1776 లో అమెరికా స్వాతంత్ర్యయుద్ధం 1789 లో ఫ్రెంచి విప్లవం, 20 వశతాబ్ధ ప్రథమార్థంలో భారత దేశం మరియు ఇతర దేశాల స్వాతంత్ర్య పోరాటాలు మొదలగునవన్ని మానవ హక్కుల పోరాటానికి పుష్టితెచ్చిపెట్టాయి. మానవ హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగా, 1948 డిశెంబర్ 10 న విశ్వసంస్థ మానవ హక్కుల ప్రతిపాధన ఒక ముఖ్య మైలురాయిగా భావించబడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సార్వత్రిక మానవ హక్కులను భారతదేశం నిరంతరం ప్రతిపాదిస్తూ వచ్చింది. భారతదేశం తన రాజ్యాంగంలో కూడా ప్రాథమిక హక్కులను నమోదు చేసింది. ఈ విషయాల గురించి ప్రచారం చేసింది. ప్రపంచ సంస్థ సాధారణ సభలో కూడా ప్రపంచమంతటా మానవ హక్కులు సురక్షితంగా ఉండాలని భారతదేశం సమర్థిస్తూ వచ్చింది. బానిసత్వ పద్ధతి, మానవుల అమ్మకం, పిల్లలసంపాదన, మహిళల శోషణ మొదలగు వాటిని సార్వత్రిక హక్కుల ప్రతిపాదనను నిషేధించింది, జీవించు, స్వాతంత్ర్య హక్కు, స్వరక్షణా హక్కు, ధార్మిక స్వాతంత్ర్యం, సాంస్కృతిక మరియు విద్యాహక్కు మొదలగునవన్ని ప్రజాప్రభుత్వ దేశాలన్ని రాజ్యాంగబద్ధంగా అనుమతిపొందిన హక్కులు. అయితే నిరంకుశ ప్రభుత్వాలలో, ఏక సిద్ధాంత అధికారాలతో ప్రాథమిక హక్కుల నిరాకరణను మనం ఇప్పుడు కూడా గమనించవచ్చు. విశ్వసంస్థ, ఇంకాఇతర ప్రపంచ వేదికల ద్వారా భారతదేశం మానవ హక్కుల సంరక్షణకు ప్రయత్నిస్తోంది.

మానవ హక్కుల శోషణకు సంబంధించి 1966లో ప్రపంచ సంస్థ సభ్యత్వ దేశాలతో సమావేశం జరిపి, ప్రతి దేశం మానవ హక్కుల రక్షణకు బద్ధులు కావాలని సూచించింది. దాని పరిణామంగా మానవ హక్కుల సంరక్షణ కొరకు అమతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల కమిషన్‌ను నిర్మించింది. దానికి పూరకంగా భారతదేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్, జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్, జాతీయ షెడ్యూల్డు తెగల కమిషన్, వెనుక బడిన వర్గాలు మరియు అల్ప సంఖ్యాక వర్గాల జాతీయ కమిషన్లు నిర్మాణం అయ్యాయి. రాష్ట్ర స్థాయిలో మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ మొదలగునవి నిర్మించబడ్డాయి.

**శస్త్రాస్త్రాల పైపోటి:** ఒక ప్రసిద్ధ మాట ఉంది– ''అణ్వస్త్ర యుగంలో మనం యుద్ధాలు అంత మొందించాలి; లేనిచో యుద్ధాలు మనల్ని అంతమొందిస్తాయి''. విస్తారమైన ప్రపంచంలో శస్త్రాస్త్రాల పైపోటి ఒక భయానక విషయంగా కనబడుతోంది. నిశ్శస్త్రీకరణ ప్రపంచంలో ప్రస్తుత మరియు తరువాతి రక్షణకు అత్యంత అవసరం. శస్త్రాస్త్రాల తీవ్ర పైపోటిని నిలపడానికి నిశ్శస్త్రీకరణ ఒకటే ప్రముఖ సాధనంగా పనిచేస్తుంది.

నిశ్శస్త్రీకరణ అనగా నిర్దిష్ట లేదా శస్త్రాస్త్రాలన్ని తక్కువ చేయు లేదా సంపూర్ణంగా లేకుండా చేయడం నేరు ప్రక్రియ. శస్త్రాస్త్రాల పోటీతో ప్రపంచమంతటా భయం, అస్థిత్వం, కొట్లాటలు, యుద్ధాలు సంభవిస్తాయి. ఈ నష్టాలన్నింటినీ దూరం చేయు దృష్టితో నిశ్శస్త్రీకరణ ప్రపంచమంతటా అవసరమని భావించబడుతోంది. అదే విధంగా శస్త్రాస్త్రాలు, మందు గుండ్లు ఆర్థికంగా కూడా ఒక అనవసర నష్టదాయకాలుగా భావించబడుతోంది. అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవర్ ఒకసారి ఇలా ఉపన్యసించాడు. ''శస్త్రాస్త్రాలు కలిగిన ఈ ప్రపంచం కేవలం డబ్బును మాత్రమే పోగొట్టుకోదు, దానికి బదులుగా కార్మికుల చెమట, విజ్ఞానుల బుద్ధివంతం, పిల్లల ఆశలు వ్యయమవుతున్నాయి''.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అణ్వాస్త్రాలు లేదా న్యూక్లియర్ బాంబుల తయారీతో నిశ్శస్త్రీకరణ లేదా శస్త్ర నియంత్రణ ప్రశ్నతీవ్ర గంభీరంగా పరిగణించబడింది. భారతదేశం ఒక శాంతిప్రియ దేశమయినందున యుద్ధాల నివారణ చాలా అవసరం. 1963 తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ రష్యా చాలా రకాల ద్విపక్ష ఒప్పందాలు చేసుకొన్నాయి. నిర్ణయాత్మక శస్త్ర నియంత్రణ ఒప్పందం (సాల్ట్) పాక్షిక ప్రయోగ నిషేధ ఒప్పందం సమగ్ర నిషేద ఒప్పందం (సిటిబిటి), ఫలికా నిషేధ ఒప్పందం మొదల గునవి అణుశస్త్రాలు అరికట్టడంలో కొన్ని మహత్వ విశ్వస్థాయి సంధులుగా పరిగణించవచ్చు. ఇలా ''పరస్పర నిశ్చిత నాశనానికి'' వ్యతిరేకంగా భారత దేశంతో పాటు దేశాలన్ని ప్రయత్నించాల్సిన అవ సరం ఉంది.

**ఆర్థిక అసమానతలు:** విశ్వ కుటుంబ సభ్యులలో పరస్పర ఆర్థిక అసమానతలు ఒక ముఖ్య సమస్య. ఇవి వర్తక స్థావర అధికారం, సామ్రాజ్య (రాజరిక) అధికారం ఒక చారిత్రాత్మక బహుమతిగా భావించబడింది. యూరప్ దేశాలు ఆఫ్రికా, ఆసియా, ల్యాటిన్ అమెరికా దేశాలలో తమ వర్తక స్థావ రాలు స్థాపించాయి. ఈ రాజరిక అధికారంలో ఉన్నాటువంటి దేశాలు ఆర్థికంగా చాలా వెనుకబడిఉం డేవి. 20వ శతాబ్దం పూర్వం వరకు వారి ప్రగతి తీరా కుంఠితంగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం ఆసి యా, ఆఫ్రికా దేశాలు అభివృద్ధి సాధించడానికి ప్రయత్నించాయి. అయితే వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, సంపర్కం, విజ్ఞానం, విద్య, ఆరోగ్యం మొదలగు అన్ని క్షేత్రాలలో ప్రగతి సాధించడానికి ఆర్థిక అడ్డంకులు తలెత్తాయి. అందువల్ల విదేశీ ఆర్థిక సహకారం వాటికి చాలాఅవసరమనియింది.

ఆర్థికంగా వెనుక బడిన దేశాలకు 1945 తరువాత రాజకీయ ధ్రువీకరణ ఆధారంగా అమెరికా, సోవియట్ రష్యా గుంపులు సహాయం చేయడం ప్రారంభించాయి. అయితే ఈ దేశాల పేదరికం, కొన సాగిన దేశాల రాజకీయ స్వార్థం సాధనకు పూరకంగా పరిణమించింది.

తరువాతి కాలంలో భారతదేశ అలీన విధానం ప్రపంచంలో కొనసాగింది. ఎటువంటి షర తులు లేకుండా కొనసాగిన దేశాలు పేద దేశాలకు ఆర్థిక సహాయం చేయాలనే నీతిని భారతదేశం ప్రతిపాదించింది. తద్వారా వెనుకబడిన దేశాల ఆత్మగౌరవాన్ని భారతదేశం ఎత్తి చూపడానికి సహకరించింది. దానితోపాటు శ్రీమంత (ధనిక) దేశాల పెట్టుబడులు కూడా పేదదేశాలకు ప్రవహించి వచ్చునట్లు ప్రయత్నించింది. ''తృతీయ జగత్తు'' అను విషయమే 'పేదదేశాలు' అను అంశాన్ని ఎత్తి చూపుతోంది. ఈ దేశాలు ఆహారం, పెట్టుబడి, సాంకేతికత, ఆరోగ్యం, ఉపకరణాలు, ఉన్నత అభ్యాస అవకాశాలు మొదలగు కొరతలనుండి బయటపడటానికి ప్రయత్నిస్తున్నాయి. అదేవిధంగా విదేశాల లోని అనవసర ఖర్చులు, ముక్త (ఓపన్) వ్యాపారం, అసమర్థవంతమైన పైపోటి, ప్రపంచీకరణం మొద లగు విషయాలు పేద దేశాలపైన చాలాసార్లు దుష్పరిణామాలు చూపాయి. వీటన్నింటిని నెగ్గడంలో విశ్వసంస్థ, అభివృద్ధిచెందిన దేశాలు పూరకంగా ప్రయత్నించాలి భారతదేశం ఒక ప్రగతిపర దేశమై, విశ్వ కుటుంబంలోని దేశాలన్నింటి మధ్య ఆర్థిక న్యాయం, సమానత్వాన్ని ప్రతిపాదించింది.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో వదిలిన స్థలాలను సరైన జవాబులతో.**

1. మానవ హక్కుల దినోత్సవాన్ని ____________ న ఆచరిస్తాం.
2. భారతదేశం నిరంతరంగా ____________ మానవ హక్కులను ప్రతిపాదిస్తూ వచ్చింది.
3. ఆఫ్రికాలో వర్ణబేధ నీతికి వ్యతిరేకంగా పోరాడిన వారు ____________.
4. మానవ హక్కు అనునది ____________ సమానత్వాన్ని కలిగియుండి.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఎదురైన ముఖ్యసమస్యలేవి?
2. మానవ హక్కుల ప్రతిపాదనకు భారతదేశం జరుపుతున్న పోరాటాలను వివరించండి.
3. ''శస్త్రాస్త్రాల పైపోటి ప్రపంచ నాశనానికి నాంది'' ఈ నేపథ్యంలో శస్త్రాస్త్రాల పైపోటినుండి కలిగే పరిణామాలేవి?
4. ఆర్థికంగా వెనుకబడిన దేశాల లక్షణాలేవి? ఈ విధంగా వెనుక బాటు తనానికి కారణాలేవి?
5. అర్థిక అసమానతల నివారణకు భారతదేశం చేపట్టిన సంసర్కణా విధానాలేవి?
6. వర్ణబేధనీతి మానవతావాదానికి వ్యతిరేకం. దీనిని మీ దృష్టి కోణంలో సమర్థించండి.

**III. కార్యాచరణాలు.**

1. మానవ హక్కులను రక్షించడానికి నియమించిన కమిషన్ గురించి వివరాలు సేకరించండి.
2. కర్నాటక ప్రభుత్వం రాష్ట్ర పేద ప్రజలకొరకు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు పట్టీ చేయండి.

**IV. కార్య యోజనం.**

1. వర్ణబేధ నీతికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల జీవిత చరిత్రలు చదవండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం – 5


# ప్రపంచ సంస్థలు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- విశ్వసంస్థ స్థాపన.
- విశ్వసంస్థ ఉద్దేశాలు.
- విశ్వసంస్థ అంగసంస్థలు.
- విశ్వసంస్థ సాధనలు.
- విశ్వసంస్థ ఆశ్రయంలోగల వివిధ సంఘ సంస్థలు.

## ప్రపంచసంస్థ (యు.ఎన్.ఓ)

20 వ శతాబ్దం రెండు ప్రపంచ యుద్ధాలను సాక్షీకరించింది. మొదటి ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచశాంతి కొరకు "లీగ్ ఆఫ్ నేషన్" అను సంస్థ ప్రారంభమయింది. అయితే 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే నాటికి ఈ సంస్థ పతనమయింది. ఈ రెండవ ప్రపంచ యుద్ధం భీకరంగా జరుగుతుండగానే, ప్రపంచ వ్యాప్తంగా శాశ్వత శాంతి స్థాపన ప్రయత్నం కూడా ప్రారంభమైంది. ప్రపంచ స్థాయిలో ఇంగ్లాండుకు చెందిన విన్‌స్టన్ చర్చిల్, రష్యాకు చెందిన జోసెఫ్ స్టాలిన్, అమెరికాకు చెందిన ప్రాంక్లిన్ డి రూస్ వెల్ట్ ప్రపంచ స్థాయి సంస్థ స్థాపనకు ముందు కొచ్చారు. 'ప్రపంచ సంస్థ' (యునైటెడ్ నేషన్స్) అను శబ్దాన్ని అమెరికా అధ్యక్షుడు ప్రాంక్లిన్ డి రూస్ వెల్ట్ అమల్లోకి తెచ్చారు. 01.01.1942 న 26 దేశాలు ఒక ఒప్పందానికి సంతకం చేస్తుండగానే మొదటిసారి ఈ విశ్వసంస్థ కార్యాలయ సమ్మేళనలో శాంతి స్థాపనకు 51 దేశాల ప్రతినిధులు సంతకం చేశారు ఇలా తరువాత 24.10.1945 న ప్రపంచ సంస్థ ఉద్భవించింది. ఇది ఇప్పుడు సుమారు 193 దేశాలు విశ్వసంస్థ సభ్యత్వం పొందడానికి అవకాశం పొందాయి. దీని ప్రధాన కార్యాలయం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉంది. శాంతి ప్రియ దేశాలన్నింటికి దీని సభ్యత్వం పొందడానికి ముక్త అవకాశం ఉంది.



ప్రపంచ సంస్థ **(UNO)**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రపంచ సంస్థ ఉద్దేశాలు

విశ్వ సంస్థ చిన్నది. ఈ ప్రపంచ సంస్థ ప్రధాన నమోదు అనిపించుకొంది. దీనిలో 19 అధ్యాయాలుండి, 111 విధులను కల్గియుంది. ''విశ్వసంస్థ ప్రజాసముదాయం అనిపించుకొన్న మనం .............'' అను వాక్యంతో విశ్వ సంస్థ ప్రస్తావన ప్రారంభమైంది.

**విశ్వ సంస్థ ధ్యేయోద్దేశ్యాలు కింది విధంగా ఉన్నాయి:**

(1) అంతర్జాతీయ శాంతి, భద్రతను కాపాడటం.

(2) దేశాల మధ్య పరస్పరం మైత్రిని పెంచడం.

(3) మానవుల ప్రాథమిక హక్కుల గురించి నమ్మకాలు పెంచడం

(4) అంతర్జాతీయ స్థాయి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక లేదా మానవీయ దృక్పద సమస్యలకు అంతర్జాతీయ సహకారంతో పరిష్కారం కనుగొనడం.


(5) అంతర్జాతీయ స్థాయి న్యాయ, ఒడంబడికల షరతులకు సహకారం ఒదిగించడం.

(6) దేశాల మధ్య పరస్పర సౌహార్దతల కేంద్రంగా కార్యం నిర్వహించడం.

## విశ్వసంస్థ అంగ సంస్థలు

విశ్వసంస్థ స్థాపన ప్రకారం మొత్తం ఆరు ప్రధాన అంగ(ఆధీన) సంస్థలకు అవకాశం కల్పించబడినవి. అవి –

**1. సాధారణ సభ:** సభ్యత్వ దేశాలన్నింటి ప్రతినిధులతో కూడిన అంగసంస్థ. ప్రతి సభ్యత్వ దేశం 5 మంది సభ్యులను దీనికి పంపుతుంది. అయితే ప్రతి సభ్యత్వ దేశానికి ఒక ఓటుహక్కు మాత్రమే ఉంటుంది. ఈ సాధారణ సభ తన మొదట సమావేశంలోనే ఒక సంవత్సరం అవధికి ఒక అధ్యక్షుణి ఎన్నుకొంటుంది. అదే విధంగా 17 మంది ఉపాధ్యక్షులను, 7 స్థాయి సమితులకు, ఏడుమంది అధ్య




©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

క్షులను ఇక్కడ ఎన్నుకోబడుతుంది. ఈ సాధారణ సభ యొక్క సమావేశం సాధారణంగా సెప్టెంబర్ నెలలో ప్రారంభమై, డిశెంబర్ మధ్య భాగం వరకు జరుగుతుంది. అన్ని ఎక్కువ ముఖ్య నిర్ణయాలకు మూడింట రెండు భాగాల సభ్యులు సభలో సమ్మతి పొందాల్సి ఉంటుంది. ఏవైనా అత్యవసర విషయాలు చర్చ జరగాలంటే విశేష సమావేశం పిలవాలి. ప్రపంచ పార్లమెంటు విధానంలో ప్రపంచంలోని అన్ని ముఖ్య విషయాల చర్చలో ఇది ప్రధాన పాత్ర వహిస్తుంది.

**2. భద్రతా సమితి:** ఇది విశ్వసంస్థ యొక్క మంత్రి మండళి మాదరిలో ఉండి, అత్యంత ప్రభావిత అంగం. దీనిలో 15 మంది సభ్యులుంటారు, వారిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ మరియు చైనా శాశ్వత సభ్యత్వం పొందిన దేశాలు మిగిలిన 10 మంది తాత్కాలిక సభ్యులను 2 సంవత్సరాల కాలానికి సాధారణ సభ ఎన్నుకొంటుంది. వీరు ప్రపంచంలోని వివిధ భౌగోళికి ప్రదేశాలను ప్రతినిధిస్తారు. ప్రతి సభ్యునికీ ఒక ఓటు వేయు హక్కు ఉంటుంది. అయితే శాశ్వత సభ్యులందరి సమ్మతి ప్రతి ముఖ్య నిర్ణయానికి అవసరం ఉంది. భారతదేశం కూడా దీని శాశ్వత ప్రాతినిధ్యానికి ప్రయత్నిస్తోంది.

ప్రపంచ సమస్యలకు శాంతియుత పరిష్కారం కొరకు భద్రతా మండళి ప్రయత్నిస్తోంది. అవసరమైతే విశ్వసంస్థ సువ్యవస్థలకు నియోజిస్తుంది. అంతర్జాతీయ శాంతి మరియు సువ్యవస్థలకు నియోజిస్తుంది. అంతర్జాతీయ న్యాయాలయ న్యాయాధీశులను ఇది నియమిస్తుంది. విశ్వసంస్థ యొక్క ప్రధాన కార్యదర్శి అభ్యర్థిత్వానికి పేరు సూచిస్తుంది.

**3. ఆర్థిక, సామాజిక సమితి:** ఈ సమితిలో 54 మంది సభ్యులుంటారు. వీరిలో 18 మంది 3 సంవత్సరాలకొకసారి ఎన్నుకోబడుతారు. తమ సభ్యులలో ఒకరిని అధ్యక్షుడుగా ఎన్నుకొంటారు. ఈ సమితి ముఖ్య కార్యాలు కిందివిధంగా ఉంటాయి.

i) అంతర్జాతీయ వలయపు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య మరియు ఇంకా ఇతర సంబంధించిన విషయాల అధ్యయనం, నివేదన చేయడం.

ii) నిరాశ్రితుల గురించి, మహిళల హోదా, వసతిసమస్యలు మొదలగు చాలా విషయాలు ఈ సమితి కార్యవ్యాప్తిలోపలికి వస్తాయి.

iii) మానవ హక్కులు, మూలభూత స్వాతంత్ర్యాల గురించి ఈ సమితి శిఫారస్సు చేస్తుంది.

iv) మానవ వనరులు, సంస్కృతి, విద్య మొదలగు విషయాల గురించి అంతర్జాతీయ సమ్మేళనాలను నిర్వహిస్తుంది.

v) విశేష ప్రావీణ్యంగల అంగ సంస్థలైన అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) ఆహారం మరియు వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ. హెచ్. ఓ) మొదలగువాటి కార్యాలను సమన్వయం చేయడం. ఇవన్నియు ఆర్థిక, సామాజిక సమితి యొక్క ముఖ్యసంస్థలు.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**4. ధర్మ కర్తృత్వ మండలి (ట్రస్టీషిప్ కౌన్సిల్):** ఈ సంస్థ వాస్తవంగా సాధారణ సభకు ఉప సంస్థ లేదా సహాయక సంస్థగా కార్యం నిర్వహిస్తుంది. ట్రస్ట్ ఆశ్రయిత ప్రదేశాల సంఖ్య తక్కువవుతూ వచ్చింది. స్వతంత్ర రాజ్యస్థాయికి పెరిగిన దేశాల పర్యవేక్షణను ఈ సమిక కల్గియుంది.

**5. అంతర్జాతీయ న్యాయాలయం:** ఇది విశ్వసంస్థ యొక్క ఒక ప్రధాన అంగ సంస్థ. సభ్యత్వ దేశాలన్ని ఈ న్యాయాలయ పరిధిలో తమ మద్ధతునివ్వడానికి బద్ధులైవుంటారు. ఈ న్యాయాలయం లో 15 మంది న్యాయమూర్తులుంటారు. వీరి అవధి తొమ్మిది సంవత్సరాలు. వీరు పునర్నియామకానికి అర్హులైఉంటారు. నెదర్లాండ్‌లోని హేగ్ అనుచోట ఈ న్యాయాలయం స్థాపించబడింది. మూడు సం వత్సరాల అవధికి ఒక అధ్యక్షుడు ఉపాధ్యాక్షున్ని ఈ న్యాయాలయవు న్యాయమూర్తులే ఎన్నుకొం టారు. మెజారిటీ (బహుమత) ఆధారంగా దీని నిర్ణయాలు చేపట్టబడుతాయి న్యాయ తీర్పులతో బాటు చట్ట విషయాలలో ఇది సుయోగ్య సలహాలిస్తుంది.

అయితే ఈ న్యాయాలయ తీర్పు ఖచ్చితంగా ఏ దేశానికీ అన్వయించరాదు. ఈ సమితుల (మండళ్ళు) న్నింటి మధ్య అంతర్జాతీయ శాంతి, సుభద్రతకు అంతర్జాతీయ న్యాయాలయం తనదే అయిన సేవలు చేసింది.

**6. సచివాలయం (సెక్రెటేరియట్):** ప్రధాన కార్యదర్శి మరియు విశ్వసంస్థ సిబ్బంధి వర్గం. ఈ అంగ సంస్థకు చెందినవారు. ప్రధాన కార్యదర్శి ఈ కార్యాంగ ముఖ్యస్థులు. వీరిని భద్రతా మండళి శిఫారస్సు మేరకు సాధారణ సభ 5 సంవత్సరాల కాలానికి ఎన్నుకొంటుంది. దీని ప్రధాన కార్యాల యం న్యూయార్క్‌లో ఉంది. జెనీవా, వియన్నా, నైరోబిలలో దీని శాఖలున్నాయి. దిననిత్య పరిపాల నాత్మక కార్యయోజనం, సంస్థ కార్యాలు ఈ సచివాలయ వ్యాప్తిలో కలుపబడినవి.

**మీకివి తెలిసుండనీ:**

**విశ్వ సంస్థ ప్రధాన కార్యదర్శులు:**

| | | | |
|---|---|---|---|
| 1. | ట్రిగ్వేలీ | (1946–1952) | నార్వే |
| 2. | ఢాగ్ హ్యామర్ శిల్డ్ | (1953–1961) | స్వీడన్ |
| 3. | యు.థాంట్ | (1961–1971) | బర్మా |
| 4. | కర్ట్ వాల్డ్ హేమ్ | (1972–1981) | ఆస్ట్రేలియా |
| 5. | జేవియర్ పేరుజ్ దే కుయెల్లార్ | (1982–1991) | పెరు |
| 6. | భౌత్రోస్ ఘాలి | (1992–1996) | ఈజిప్ట్ |
| 7. | కోఫి ఎ.అన్నన్ | (1997–2006) | ఘానా |
| 8. | బాన్–కి–మూన్ | (2007–2017) | కొరియా |
| 9. | అంటోనియో గటెరెస్ | (2017 నుండి) | పోర్చుగల్ |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విశ్వసంస్థ సాధనలు

**1. శాంతి స్థాపనా కార్యాలు:** విశ్వసంస్థ చాలా రకాల రాజాకీయ సంఘర్షణలను నివారించింది. అయితే భద్రతా మండళి శాశ్వత సభ్యుల సమ్మతి కొరత మరియు ప్రపంచ విషయాల సంకీర్ణంతో విశ్వ సంస్థ సాధన మిశ్రమ రూపంతో కూడిందనవచ్చు. దీని కార్యాచరణ చాలా యుద్ధ స్తంభన రేఖలోని వీక్షకులు లేదా శాంతి దళాల ద్వారా జరుగుతుంది. భారతీయ విశ్వశాంతి, మానవ హక్కుల రక్షణ గురించి, దాని కార్యాచరణాలలో పూర్తిగా సహకరిస్తుంది.

సూయెజ్ కాలువ సమస్య, ఇరాన్ సంఘర్షణ, ఇండోనేషియా, గ్రీస్, కాశ్మీర్, పాలస్తీనా, కొరియా, హంగేరి, కాంగో, సైప్రెస్, అరబ్ – ఇస్రాయిల్, నమీబియా, ఆఫ్ఘనిస్తాన్ మొదలగు వివాదాల పరిష్కారానికి విశ్వసంస్థ శ్రమించింది. అణ్వస్త్రాలు, సాంప్రదాయక నిశ్శస్త్రీకరణ దృష్టితో కూడా విశ్వ సంస్థ నిరంతర ప్రయత్నం చేస్తోంది. ఇది ఇప్పుడు శీతల యుద్ధ కాల ఘట్టం ముగిసింది, విశ్వ శాంతి

దృక్పథంతో విశ్వసంస్థ ప్రభావ కార్యాలకు ఉత్తమ వలయం నిర్మాణమయింది.

**2. ఆర్థిక, ధన సాధన:** విశ్వసంస్థ తన ప్రస్తావనలో ఈ సంస్థ "సామాజిక ప్రగతి, ఉన్నత జీవన స్థాయికి ప్రయత్నించాలి" అని ప్రతిపాదించింది. ఆర్థిక, సామాజిక సమితి, పర్యవేక్షణలో ఈ కార్యం సాధించాల్సి ఉంది, ఆర్థిక, ధన క్షేత్రంలో 'General agriment on terifs and trade' (సుంక మరియు వ్యాపారపు సామాన్య ఒప్పందం) అయి ఉంది. ఉదాహరణ : విశ్వ సంస్థ యొక్క ప్రగతి ప్రణాళిక (డి యునైటెడ్ నేషన్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాం) కూడా ఈ క్షేత్రవు ఒక ఉల్లేఖనార్హ సాధన. ప్రపంచ బ్యాంక్, ఐ. యం. ఎఫ్ లాంటి ధనసంస్థలు విశ్వసంస్థ భాగస్వామ్యంలో ఉత్తమ సాధన చేస్తున్నాయి.

**3. సామాజిక సాధనలు:** ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునెస్కో, యునిసెఫ్, ప్రపంచ నిరాశ్రితుల కమిషన్ మొదలగునవి విశ్వ సంస్థ యొక్క సామాజిక విధేయ సేవాసంస్థలు. 1948 లో సార్వత్రిక మానవ హక్కుల ప్రతిపాదన కూడా ఒక ఉత్తమ సాధన. వర్ణ బేధనీతిని నిర్మూలించడంలో సామ్రాజ్యాధికారం, వర్తక స్థావరాల అధికారం మొదలగు వాటిని లేకుండా చేయడంలో కూడా విశ్వసంస్థ పాత్ర గమనించదగినది.

> **మీకిది తెలిసుండనీ:**
>
> విశ్వసంస్థలో చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్ భాషలు పరినాలనా భాషలుగా గుర్తించబడ్డాయి.

## విశ్వ సంస్థ ఆశ్రయంలోని వివిధ సంఘ సంస్థలు

**ఎ)ఆహారం మరియు వ్యవసాయ సంస్థ FAO - (Food and Agricultural):** ప్రపంచమంతటా పేదరికం, ఆకలి, పౌష్టికలోపాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆహారం, వ్యవసాయ సంస్థ 1945లో అవతరించింది. దీని ప్రధాన 3లోపలి భాగాలనగా: i) సమ్మేళనం, ii) సమితి, iii)

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రధాన నిర్దేశకులు ఈ సంస్థ ప్రముఖ ఉద్దేశాలేవనగా: ఎ) వ్యవసాయ క్షేత్రం అభివృద్ధి (బి) పౌష్టి కాహారం ఒదిగించడం; (సి) ప్రపంచ ప్రజాసముదాయాన్ని ఆకలినుండి విముక్తిచేయడం, (డి) గ్రామీణ ప్రదేశాల ప్రజల జీవన స్థాయి సంస్కరణ ఈ సంస్థ ప్రధాన కార్యాలయం రోమ్‌లో ఉంది.

**బి) విశ్వ ఆరోగ్య సంస్థ WHO - (World Health Organisation):** ప్రపంచం లోని మానవుల ఆరోగ్యం బాగుచేయడానికి 1948 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థ కలరా, ప్లేగ్, మలేరియా, పోలియో మొదలగు రోగాలను సంపూర్ణంగా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నది. పోలియో రోగాన్ని సమగ్రంగా నివారించడంలో ఈ సంస్థ విజయం సాధించింది, జనాభాపెరుగుదల, పర్యావరణ సంరక్షణ, ఆకలి, పౌష్టికాహారలోపం మొదలగు విషయాలు, ఈ సంస్థ కార్యసూచికలో ఉన్నాయి. ఈ క్షేత్రాలన్నింటిలో విశ్వ ఆరోగ్య సంస్థ సేవ ఉల్లేఖించబడింది. దీని ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది.

**సి) యునెస్కో (UNESCO) (United Nations Educational Scientific and Cultural Organisation):** ఇది 1946లో స్థాపించబడింది. దీని ప్రధాన కేంద్రం ప్యారిస్‌లో ఉంది. ఇది ప్రపంచమంతటా విజ్ఞానం, విద్య, సంస్కృతి మొదలగువాటిని ప్రోత్సహించడానికి ఉద్దేసించిన ప్రావీణ్యతా సంస్థ, సాంకేతిక విద్య, మాధ్యమ తంత్రాలు నిర్మాణాత్మక చింతన, సాంస్కృతిక విషయాలు, పరిసరాల విజ్ఞానం గురించి ఇది కార్యోన్ముఖం అవుతుంది. ప్రపంచమంతటా విద్య, జ్ఞాన ప్రసార దృష్టిలో ఇది ప్రభుత్వాలకు, ప్రభుత్వేతర స్వయం సేవా సంస్థలకు సహాయం చేస్తుంది.

**డి) యునిసెఫ్ (UNICEF) (United Nations international Emergency Fund):** ఈ సంస్థ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పిల్లల సంక్షేమం కొరకు 1946లో స్థాపించబడింది. తరువాత 1957లో ఇదొక శాశ్వత సంస్థ అయింది. ఈ సంస్థలో 30 మంది సభ్యులుంటారు. మహిళలు, పిల్లల అభివృద్ధికి పూరకమైన పరిసరాలను ఒదిగించడమే ఈ సంస్థమూల ఉద్దేశం. ఈ ఉద్దేశం పూరించడానికి అవసరమైన దేశాలన్నింటికి ఇది సహాయపడుతుంది. 1965లో యునిసెఫ్ నోబెల్ బహుమానం పొందింది. శుభాశయ పత్రాల ద్వారా ఈ సంస్థ సంపాదించు డబ్బును పిల్లల యోగ క్షేమాలకు వినియోగిస్తుంది. ఈవిధంగా ఈ సంస్థ మానవీయ దృష్టి కోనం పొందిన సంస్థ అయింది.

**ఇ) ఐ.యం.ఎఫ్ (IMF) (International Monetary Fund):** 1945లో ప్రారంభమైన ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థ 1947 తరువాత పూర్తి ప్రమాణంలో కార్యం ప్రారంభించింది. దీని ప్రధాన కార్యాలయం అమెరికాలోని వాషింగ్‌టన్‌లో ఉంది. ఇది అంతర్జాతీయ స్థాయి ఆర్థిక సమ

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నది. విశ్వ వాణిజ్య వ్యవహార పెరుగుదలకు, ఆర్థిక స్థిరత్వం, ఉత్తమ విదేశీ జమల సమతూలనాన్ని కాపాడుకోవడానికి ఇది సహకరిస్తుంది. దీనిలో పరిపాలనా మండళి, కార్య నిర్వహణ నిర్దేశనామండళి, పరిపాలనా నిర్దేశకులు కార్యం నిర్వహిస్తారు దీని కార్యం నిర్వహణా నాణ్యతాస్థాయి, పారదర్శకత కావలసిన గుర్తింపు పొందింది. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులకు ఇదొక కేంద్ర బ్యాంకుగా పిలువబడింది. ఆర్థికంగా కొనసాగిన, వెనుక బడిన దేశాల పరస్పర సంబంధాలు పెంచడంలో ఇది పూరక పాత్ర వహిస్తున్నది.

**ఎఫ్) ఐ.బి.ఆర్.డి (International Bank of reconstruction and Development):** ప్రపంచ బ్యాంకు అనిపిలువబడుతున్న ఈ సంస్థ 1947 లో ప్రారంభమైంది. దీని ప్రధాన కార్యాలయం వాషింగ్‌టన్‌లో ఉంది. రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఆర్థిక పునశ్చేతనకు ఈ బ్యాంకు స్థాపించబడింది. వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, సంపర్కం అభివృద్ధికి అవసరమైన సభ్యత్వదేశాలన్నింటికి ఈ బ్యాంకు అపారమైన మొత్తంలో అప్పు ఇస్తున్నది. ఇది వ్యాపారం, విదేశీ వినిమయం జమల సమతూలనానికి సహాయం చేస్తుంది. ఈ బ్యాంకు అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ ఆర్థికాభివృద్ధికి చాలా ఎక్కువ సహాయం చేస్తుంది, దీనిలో పరిపాలనా మండళి, కార్యక్రమ మండళి, అధ్యక్షుడు కార్యం నిర్వహిస్తారు. దీని చేతిలోపల రెండు సహాయ సంస్థలు (అంగాలు) ఉన్నాయి. అవి ఏవనగా (ఎ) అంతర్జాతీయ అభివృద్ధి కూటమి మరియు (బి) అంతర్జాతీయ ఆర్థిక సంస్థ.

**జి) అంతర్జాతీయ కార్మిక సంఘం (International Labour Organisations):** ఈ సంస్థ పేరులో సూచించినట్లుగా ఇది కార్మికుల సంక్షేమం కొరకు ప్రారంభమైన సంస్థ. దీని ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది. ప్రతి సభ్యత్వ దేశం ఇద్దరు ప్రతినిధులను ఈ సంస్థకు పంపుతారు. అందులో ఒకరు కార్మిక ప్రతినిధి, మరొకరు పరిపాలన జరుపు ప్రతినిధి. కార్మిక వర్గపు సామాజిక, భద్రత, ఆరోగ్యం, సంరక్షణ, ఉత్తమ జీవనస్థాయి మొదలగు విషయాలు ఈ సంస్థ కార్యవ్యాప్తికి చెందుతాయి. మహిళా కార్మికుల ప్రసూతి సౌకర్యం, కనిష్టవేతనం అమలు, వసతి నిర్మాణం మొదలగు విషయాలు ఈ సంస్థ పరిధిలోపల ఉంటాయి. ఈ సంస్థ నిర్ణయాలు కేవలం సలహాల రూపంలో ఉన్ననూ, సభ్యత్వ దేశాలు వాటికి ప్రాముఖ్యత నిస్తాయి. దేని సామాన్య సమ్మేళనం కార్మిక వర్గపు ప్రపంచ పార్లమెంట్‌లాగనే ఉండి, వారి హితాసక్తులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నది.

**హెచ్) అంక్టాడ్ (విశ్వ సంస్థయొక్క వ్యాపార మరియు వాణిజ్య అభివృద్ధి మండళి):** ఈ సంస్థ ప్రధానంగా ప్రపంచ స్థాయి వ్యాపారం, వాణిజ్య విషయాల అభివృద్ధికి ప్రయత్నిసున్నది. అంతర్జాతీయ వ్యాపారాభివృద్ధికి కావలసిన సాంకేతిక సహకారం ఈ సంస్థ కల్పిస్తుంది. ప్రపంచ



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్థాయిలో ఏదైనా చెడు ధోరణాత్మక ఇబ్బందులను ఇది నివారించి, తద్వారా అంతర్జాతీయ వ్యాపారం, వాణిజ్యం అభివృద్ధికి ఇది సహకరిస్తుంది. ఈ విధంగా విశ్వకుటుంబంలో ఆర్థికాభివృద్ధికి పూరకంగా పనిచేస్తుంది.

**ఐ) ప్రపంచ వ్యాపార సంస్థ (World Trade Organisation):** ఈ సంస్థ 01.01.1995 న అవతరించింది. దీని సభ్యత్వ దేశాలన్ని "సాధారణ వ్యాపారం, సుంక ఒప్పందం" (గ్యాట్)కు ఒప్పందం సూచించాయి. అంతర్జాతీయ స్థాయి వాణిజ్యం, వ్యాపార తొడకుల నివారణకు ఇది ప్రయత్నిస్తున్నది. ఇది ప్రపంచ బ్యాంకుతో అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల ధోరణులు రూపించడంలో సహాయపడుతుంది. ముక్తవాణిజ్య ధోరణులు రూపించడంలో సహాయపడుతుంది. ముక్త వాణిజ్య ధోరణులలో ప్రవర్ధమానం వైపుకు సాగే దేశాలు కొన్ని సమస్యలు అనుభవించాల్సి ఉంటుంది ఇది ఐ.బి.ఆర్.డి.సంస్థలతో తృతీయ ఆర్థిక ఆధారస్థంభంగా పిలువబడింది.

**ప్రాంతీయ (ప్రాదేశిక) సహకారం:** విస్తారమైన ప్రపంచంలో చాలా ప్రాదేశిక సంస్థలు ఉండటం మన గమనించాల్సి ఉంది. ఇవి సభ్యత్వదేశాల పరస్పర సహకారం, జ్ఞానాన్ని బలపరుస్తాయి. ఇలాంటి ప్రాదేశిక సంస్థలలో కిందివి ముఖ్యమైనవి.

**1) కామన్‌వెల్త్ దేశ సంఘం (Common Wealth of Nations):** దీనిని గతంలో "బ్రిటిష్ కామన్ వెల్త్ ఆఫ్ నేషన్స్" అని పిలిచేవారు ఆ తరువాత "బ్రిటిష్" అను శబ్దాన్ని తీసేశారు. ఈ సంస్థ 1926 లో స్థాపించ బడింది. తరువాత భారతదేశం కూడా కలిసి స్వాతంత్ర్యం పొందిన చాలా దేశాలు దీని సభ్యత్వం స్వఇచ్ఛతో పొందాయి. దీనికి సాంకేతికంగా బ్రిటన్ రాజు పెద్దరికం ఉంది. ప్రస్తుత ఈ కామన్‌వెల్త్ సంస్థలో 54 సభ్యత్వ దేశాలున్నాయి. దీని ప్రధాన కార్యాలయం బ్రిటన్‌కు చెందిన లండన్‌లో ఉంది. దీని కార్యకలాపాలలో సభ్యత్వదేశాల ప్రధానమంత్రులు, ఆర్థిక మంత్రులు మరియు విదేశాంగ మంత్రులు పాల్గొంటారు. ప్రజా తంత్రాలను ఎత్తి చూపడం, స్వాతంత్ర్య సంరక్షణ, పేదరిక నిర్మూలన, విశ్వశాంతిని నెలకొల్పడం, క్రీడలు, విజ్ఞానం, కళల అభివృద్ధికి, వాటి గురించిన సంబంధాలవృద్ధి మొదలగునవి ఈ సంస్థయొక్క సభ్యత్వ దేశాల పరస్పర మైత్రిని ఈ సంస్థ బలపరుస్తుంది.

**2) సార్క్ (SAARC) (South Asian Association of Regional Co-operation):** ఈ సంస్థ 1985లో స్థాపించబడింది ఇప్పుడిది భారతదేశం, బాంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్, మాలీవులు, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్ – ఈ దేశాలు సార్క్ సభ్యత్వం పొందాయి ఆర్థిక సంబంధాల అభివృద్ధి, సామాజిక ప్రగతి, సాంస్కృతిక పెరుగుదలను పరస్పర సహకారంతో సాధించడం సంస్థ మూల ఉద్దేశం. ఈ లక్ష్య సాధనకొరకు చాలా సాంకేతిక సమితులు, కార్యాచ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రణ దళాలు, స్థాయి సమితులు నిర్మాణమయ్యాయి. అయితే సభ్యత్వదేశాల పరస్పర అపనమ్మకాలు, వివాదాలు ఈ సంస్థ ప్రగతికి అడ్డంకి అయ్యాయి. నిర్ణయాలన్ని సభ్యత్వదేశాల వ్యతిరేక రహితంగా ఉండాలి. అను సూత్రం కూడా ఈ సంస్థ ప్రగతికి ఒక అడ్డంకిగా పరిణమించింది. తమ తమలో గల వివాదాలే ఈ సభ్యత్వదేశాల మధ్య కావలసినన్ని ఉన్నాయి. అయిననూ నియమకాలిక సమావేశాలు పరస్పర శాంతియుత పరిష్కారానికి అనువు కల్పిస్తున్నాయి. విజ్ఞానం, సాంకేతికత్వం వ్యవసాయం మొదలగు విషయాల గురించి సభ్యత్వ దేశాల ప్రతినిధుల కృత్యాలు, తర్ఫీదు కార్యాగారాలు జంటగా జరుగుతున్నాయి. 'సార్క్' కార్యాచరణాలలో భారతదేశం సక్రమపాత్ర వహిస్తున్నది.

**3) యూరోపియన్ యూనియన్:** ఈ సంస్థ 27 యూరప్ సభ్యత్వ దేశాలతో కూడిన సంస్థ. మ్యాస్ట్రిచ్ అనుచోట యూరోపియన్ యూనియన్ ఒప్పందానికనుగుణంగా 1992లో ఇది స్థాపించబడింది. దీని సభ్యత్వ దేశాల మధ్య సమాన ఏక మార్కెట్, ఒకే చలామణి కరెన్సి, సమాన వ్యవసాయం మరియు వ్యాపార ధోరణులు మొదలగువాటికి అవకాశం కల్పిస్తున్నది. దీనిలోని ముఖ్య అంగ సంస్థలనగా (1) మండళి (2) కమిషన్ (ఆయోగం) (3) యూరప్ పార్లమెంటు, (4) యూరప్ న్యాయాలయం. ఈ యూరోపియన్ యూనియన్ ఒక సంయుక్త రాజ్యాన్ని పోలి ఉంటుంది. దీని ప్రతిపాదకులు చెప్పినట్లుగా ఈ సంస్థ శాంతి, ప్రజా తంత్రాల కొరకు పనిచేస్తుంది. ఈ యూరోపియన్ యూనియన్ వెనుకటి యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటి (ఇ.ఇ.సి) వారసత్వ సంస్థ. దీని సభ్యత్వ దేశాలు స్వయం ఇచ్ఛతో తమ సార్వ భౌమాధికారం గమనించ దగ్గ అంశాలు ఈ సంస్థకిచ్చారు.

**4) ఆసియన్ (Association of South East Asian Nations):** ఈ సంస్థ 1967లో ప్రారంభమైంది. దీని స్థాపక దేశాలు సింగపూర్, మలేషియా, ఇండోనేషియా, పిలిప్పైన్, థాయ్‌ల్యాండ్. ప్రస్తుతం దీనిలో 10 దేశాలు సభ్యత్వం కల్గియున్నాయి దీని ముఖ్య ఉద్దేశాలేవనగా ఈ ప్రదేశపు ఆర్థికాభివృద్ధికి, సామాజిక పెరుగుదలకు ప్రయత్నం, సాంస్కృతిక ప్రగతి సాధించడం మరియు ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక, వైజ్ఞానిక, పరిపాలనాత్మక మొదలగు క్షేత్రాలలో పరస్పర సహాయం భాగస్వామ్యం పొందుకోవడం.

ఈ ఆసియన్ ఒక మిలిటరి కూటమి కాదు. భారతదేశం ఈ సంస్థ గురించి ఉదారనీతి కల్గిననూ, దాని సభ్యత్వం పొందలేదు. దీనిలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో 9 శాతం మంది ఉన్నారు.

**5) ది ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటి:** ఈ ఆఫ్రికన్ కూటమి సంస్థ 1963లో స్థాపించబడింది. స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్ దేశాలు తమతమలో చాలా ప్రాంతీయ సంస్థలను నిర్మించుకున్నాయి. తరువాత అవన్నియు ఒకటిగా ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటి అను కొత్త సంస్థను



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

స్థాపించుకొన్నాయి. అన్ని స్వతంత్ర దేశాల స్వయం నిర్ధార హక్కులను ఈ సంస్థ ప్రతిపాదిస్తున్నది. ఇది స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయం, ఐకమత్యాన్ని ఆఫ్రికన్ దేశాలలో నెలకొల్ప డానికి శ్రమిస్తు న్నది. ''నూతన వర్తక స్థావర అధికారానికి వ్యతిరేకంగా ధ్వని ఎత్తడానికి సంస్థ సభ్యులు బద్ధులైనారు. దీని సమ్మతికి ఒప్పుకొన్న ఆఫ్రికన్ దేశాలన్ని ఈ సంస్థ సభ్యులుకావడానికి అర్హులవుతారు.

ఈ సంస్థలో (1) సభ్యత్వదేశాలు ముఖ్యులు మరియు అక్కడి ప్రభుత్వ ముఖ్యుల సభ, (2) మంత్రి మండళి (3) మధ్యస్థ ఒప్పందం మరియు రాజీపంచాయతి సమితి ఉంటాయి. వర్తకస్థావ రాల అధికారం, వర్ణబేధనీతి, సామ్రాజ్యాధికారం (రాజరికం) మొదలగువాటికి వ్యతిరేకంగా ఈ సం స్థ ఉత్తమ పాత్ర వహించింది.

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో వదిలిన ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. ప్రపంచ సంస్థ ప్రారంభమైన సంవత్సరం ____________.
2. ప్రపంచ సంస్థ ప్రధాన కార్యాలయం ____________ నగరంలో ఉంది.
3. ప్రపంచ సంస్థ మంత్రి మండళి అనెడి మాదరిలోగల అంగ సంస్థ ____________.
4. అంతర్జాతీయ న్యాయాలయ న్యాయమూర్తుల అధికారావధి ____________ సంవత్స రాలు.
5. అంతర్జాతీయ న్యాయాలయం ____________ లో ఉంది.
6. ప్రపంచ సంస్థ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి పేరు ____________.
7. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించ బడినసంవత్సరం ____________.
8. సార్క్ ____________ సంవత్సరంలో స్థాపించబడింది.

**II కింది ప్రశ్నలకు ప్రతిదానికి గుంపులో చర్చించి రెండు–మూడు వాక్యాలలో సమాధానా లివ్వండి.**

1. విశ్వసంస్థ స్థాపనకు కారకులైన వారి పేర్లు తెల్పండి.
2. విశ్వ సంస్థయొక్క అంగ సంస్థ లేవి?
3. భద్రతామండళిలోని శాశ్వత సభ్యత్వ దేశాలేవి?
4. విశ్వ ఆరోగ్య సంస్థ కార్య సూచికలోని విషయాలేవి?
5. అంతర్జాతీయ కార్మిక సంఘం కార్యాలను పట్టీ చేయండి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

6. SAARC ను విస్తరించి రాయండి.

**III కింది ప్రతి ప్రశ్న గుంపులో చర్చించి, వాటినుండి పది వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1. ప్రపంచసంస్థ ఉద్దేశాలను పట్టీ చేయండి.
2. సాధారణ సభ నిర్మాణాన్ని వివరించండి?
3. ఆర్థిక, సామాజిక సమితి కార్యాలేవి?
4. ప్రపంచ స్థాయిలో శాంతిని స్థాపించడంలో ప్రపంచ సంస్థ పాత్ర మహత్తరమైనది. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించండి?
5. యునెస్కో కార్యాలేవి ?
6. ప్రపంచ స్థాయిలో ఆర్థిక సమస్యలు పరిష్కరించడంలో ఐ.యం.ఎఫ్ పాత్రను విశ్లేషించండి.
7. కామన్‌వెల్త్ దేశాల సంఘ ఉద్దేశాలను పట్టీ చేయండి.
8. యూరోపియన్ యూనియన్ సంస్థ గురించి వివరించండి.

**IV కార్యాచరణం:**

1. కర్నాటకలో యునెస్కో వారు గుర్తించిన చారిత్రాత్మక స్మారకాల చిత్రాలు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి.

**V యోజనాకార్యం:**

1. ప్రపంచ స్థాయిలో ప్రపంచ సంస్థ నిర్వహించిన శాంతి ప్రక్రియలకు సంబంధించి వృత్త పత్రికలలో వచ్చిన వివరాలు సేకరించండి.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# సమాజ శాస్త్రం

## అధ్యాయం-3

## సామాజిక ఉద్యమాలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- సామాజిక ఉద్యమాల అర్థం మరియు స్వరూపం, పుట్టుక మరియు వికాసం
- పర్యావరణ ఉద్యమాలు
- మహిళా ఉద్యమాలు
- మద్యపాన నిషేధ ఉద్యమం
- రైతు ఉద్యమాలు
- కార్మిక ఉద్యమాలు
- అ స్పృశ్యతా ఆచరణకు వ్యతిరేక ఉద్యమం

### సామాజిక ఉద్యమాల అర్థం మరియు స్వరూపం

సామాజిక ఉద్యమం అనగా మానవ సమాజపు చలనం, మార్పులు మరియు రూపాంతరాలకు సంబంధించి జరుగు ఒక క్రమబద్ధమైన సహజ ప్రతిరోధక సామాజిక ప్రతిక్రియ. క్రమ బద్ధమైన అనగా ప్రతి ఉద్యమం వెనుక ఒక ఉద్దేశం / గురి. ప్రణాళిక మరియు కార్యక్రమం ఉంటుంది. సహజం గా, మానవ సమాజం లేదా మానవ వికాసం వలన వివిధ దశలలో ఇలాంటి ఉద్యమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఏదైనా జీవి తన ఉనికికి ప్రమాదం కలిగినప్పుడు, దానికి వ్యతిరేకంగా సహజం గా ప్రతిరోధకం వ్యక్త పరుస్తుంది. ప్రతిరోధకానికి మానవ జీవి మరియు సమాజం మినహాయిం పుకాదు. వాటిని మనం సహజ ప్రతిక్రియ అని భావిస్తాం. మానవ సమాజంలో జరిగిన మరియు జరుగుతున్న శోషణలకు వ్యతిరేకంగా వ్యక్తిగత దశలో మరియు వ్యక్తిగత స్థావరంలో ప్రతిఘటనలు జరుగుచున్నాయి. వ్యక్తిగత స్థావరంలో జరుగు ప్రతిరోధకాలను మనం సామాజిక ఉద్యమం అని పిలువలేము. ఎందుకనగా సామాజిక ఉద్యమం అనునది ప్రజలు సామూహికంగా జరుగు క్రియ.

మానవ సమాజంలో విశిష్ట సమాజపు క్రియలలో సామాజిక ఉద్యమం మహత్తరమైనది మరియు విశిష్టమైనది. దీనిని తెలుగులో ప్రతిఘటన, ఆందోళన, పోరాటం, క్రాంతి, సంఘర్షణ మొదలగు పదాల వినియోగం ద్వారా గుర్తించబడుతుంది. విద్యారంగంలో ఇంగ్లీష్‌లోని 'మూవ్‌మెంట్' (Movement) అను పదానికి సమాంతర పదంగా, దీనిని ఉపయోగించబడుతుంది.

సామాజిక ఉద్యమాలు ప్రజా సమాజానికి అవసరమైన ఆశా – ఆకాంక్షలను వ్యక్తపరచడానికి ఉన్న ఒక సామాజిక వేదిక, సామాజిక ఉద్యమాల వేదికలలో పాల్గొనువారు ఉద్యమాలు ఎక్కువ బలపడేకొద్దీ తీసుకొను పూర్వ నియోజితంకాని మలుపులనుండి, వివిధ సంఘర్షణ ప్రభావాలకు లోబడి, క్రొత్త మనోభావనలు మరియు క్రొత్త సామాజిక ప్రవృత్తులను పెంచుకోవచ్చు. దీనికి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉదాహరణ అనగా మహాత్మాగాంధిగారు మొట్టమొదట 'దేవుడే సత్యం' అని చెప్పేరారు. తరువాత జాతీయోద్యమంలో డా.బి. ఆర్ అంబేడ్కర్ జతలో సంవాదంతో కలిపి అనేక సంఘ సంస్కర్తల జతలో పరదాట మహాత్మాగాంధీ ని ''సత్యమేదేవుడు'' అనేవరకు తెచ్చి నిలిపింది. అది మహాత్మా గాంధీగారు వివిధ సామాజిక ఉద్యమాలతో కలసిపోయిన సామాజిక అనుభవాల ఫలితం. అందువలన ప్రతి సామాజిక ఉద్యమం కూడా నూతన సామాజిక వర్తనా మాదరీలను రూపిస్తూనే ఉంటాయి.

19వ శతాబ్దం కంటే ముందు సహజ సంపద చాలావరకు సర్వజనులు ఉపయోగించు సంపదగా ఉండేది. పారిశ్రామికీకరణ తరువాత సహజ సంపదల మీద ప్రభుత్వాలు మరియు పెట్టుబడిదారులు పట్టు సాధించడానికి ప్రారంభించబడ్డాయి. అప్పుడు వాటిమీద నియంత్రణ సాధించడానికి చట్టపరమైన విధానాలు అమల్లోకి వచ్చాయి. సహజ వనరు అయిన వంటచెరకు మీద నిర్బంధం విధించబడింది. ఆదివాసీలు తాము నివసించు పరిసరంలో వారే ఉపయోగించడానికి కావలసిన అవసరమైన వంటచెరకు పొందడానికి అవకాశం లభించినట్లయింది. దీని గురించి అనేక సంస్కర్తలు ఎత్తి చూపారు. ఈ నేపథ్యంలోనే సామాజిక ఉద్యమం, పర్యావరణ ఉద్యమం, మహిళా ఉద్యమం మరియు రైతు ఉద్యమాలను అర్థం చేసుకోవలసి ఉంటుంది.

సామాజిక ఉద్యమాలు అన్ని కాలాలు, దేశాలలో ఏదో ఒక విధానంలో జరుగుతుంటాయి. కొన్ని ఉద్యమాలు శాశ్వత సామాజిక పరిణామాలను తెచ్చాయి. ఉదాహరణకు భారతదేశ స్వాతంత్ర్య పోరాటాలు రాజకీయ స్వాతంత్ర్యంతో కలిపి, చాలా శాశ్వత పరిణామాలను మన సమాజంలో తెచ్చాయి. కొన్ని ఉద్యమాలు ప్రముఖ పరిణామాలను చూపి, ఉండకపోవచ్చు. భారతదేశ చరిత్రను గమనించినచో మళ్ళీ మళ్ళీ కనబడు ధార్మిక ఉద్యమాలు లేదా భక్తిమార్గ ఉద్యమాలు భారతదేశ సామాజిక వ్యవస్థ స్వరూపాన్ని తెరచి ఉంటాయి. మతం – కులం ఆధారిత బెదరింపులు, దౌర్జన్యాలు, కర్మ సిద్ధాంతపు పరంపర, జమీన్దారులు – సామంతుల దౌర్జన్యం మరియు అసమానాలకు వ్యతిరేకంగా బుద్ధుడు, మహావీరుడు, బసవణ్ణ, అంబేడ్కర్, శరణులు, దాసులు, సూఫీలు మొదలగువారు జరిపిన ఉద్యమాలు కులం అవమానం మరియు దౌర్జన్యాలకు లోనైన ప్రజలలో వెలుగును తెచ్చాయి. అవి సామాజిక పైముఖ చలనాలకు తగినన్ని అవకాశాలిచ్చాయి.

## ఉద్యమపు పుట్టుక మరియు వికాసం

మన నిత్యజీవనంలో సామాన్యంగా మనకు తెలియకుండానే ఎన్నో చిన్న చిన్న ఘర్షణలు, ఘటనలు సామాజిక గుంపులలో జరుగుతుంటాయి. అవి ఆ క్షణంలో మాత్రమే ఉద్భవించి మాయమవుతుంటాయి. అవి చాలా పరిమిత ఉద్దేశ్యం కొరకు తాత్కాలిక సమయంలో సంచలనాలను కల్గిస్తుంటాయి. అవి ఉద్యమాల ప్రారంభ దశలుగా గుర్తిస్తుంటాం. వాటిలో జనం గుమిగూడటం. గలాటాలు ముఖ్యమైనవి. అయితే, గలాటాలు సకారాత్మక కారణాలు పొందకుండా జరుగుతుంటాయి. అలాంటి వాటిని ఉద్యమం యొక్క ప్రారంభ దశ అనబడుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రజలు గుమిగూడటం / జనం మంద

ప్రజలు ఆకస్మిక కారణాలవలన ఎక్కువ సంఖ్యలో కలిసి తాత్కాలికంగా జరుపు ఆలోచనలు, భావనలు మరియు వర్తనలను సామూహిక వర్తన అనవచ్చు. ఉదాహరణకు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే అక్కడ ఎక్కువమంది కలిసి జరుపు వర్తన. దీనిని జనంమంద యొక్క వర్తన అనవచ్చు. ఇలాంటి మూలాలు ఏదో ఒకరోజు సామాజిక ఉద్యమాల కొరకు రూపుగొనవచ్చు. ఏదైనా పూర్వ ప్రణాళిక లేకుండా అనిశ్చితంగా ఒక ఆసక్తి చుట్టూ ఏర్పడిన జనరాశియే జనమంద ఉదాహరణకు చలనచిత్రమందిరం దగ్గర టికెట్ పొందడానికి ముట్టడి వేయగానే కలిసే జనరద్దీ. రోడ్డు ప్రమాదాలు వీక్షించడానికి చేరిన ప్రజల గుంపు మొదలగునవి.

జనుమందలోగల ప్రజల అనియంత్రిత నడవడిక ఎన్నోసార్లు సమాజంలోని లోపదోషాలను సూచిస్తుంటాయి. అవి కొన్నిసార్లు సంఘ సంస్థల కార్యవిధానం గురించిన ప్రజల అసంతృప్తిని ప్రకటించడమేగాక ప్రభుత్వ ప్రణాళికలు, ధోరణులు మరియు నిర్దిష్ట కార్యక్రమాల గురించిన ప్రజల అసమాధానాలను వెలివేయబడుతుంది.

**గలాటాలు (వివాదాలు):** వివాదం అనునది జనంమంద వర్తనయొక్క మరొక మాదరి. హింసాత్మక మరియు వినాశనాత్మక స్వరూపపు జనంమంద వర్తను వివాదం అని అంటారు. జనంమందలో కనబడు కనిష్ట స్థాయి ఉద్దేశం, ఐక్యత కూడా వివాదం ఉండదు. వివాదాలలో వివిధ సమాజ ఘాతకగుంపులు తమ హిలాసక్తులను ఉపయోగించుకొను ఉద్దేశం వల్లనే సర్వజన ఆస్తి-పాస్తులను నాశనం చేస్తూ ముందుకెళ్తుంటాయి. వివాదాలు ముందుగా గడిబిడి సృష్టిస్తాయి. దానిద్వారా అపప్రచారాలను జరిపి నివాదాలు సృష్టిస్తాయి. ఒక్కొక్కసారి వివాదాలు అపారమైన ప్రాణహాని కల్గిస్తాయి.

అందువలన వివాదాలలో పాల్గొన్న వర్తనకు నిశ్చితమైన గురి ఉండదు. వివాదాలు చట్టం మరియు సువ్యవస్థకు గంభీరమైన సవాళ్ళయ్యాయి. దీనికి ఉదాహరణ మతకలహాలు, కుల కలహాలు, జాతికలహాలు, రాజకీయ గుంపుల మధ్య ఘర్షణ మొదలగునవి. సామాన్యంగా నగరాలు, పట్టణాలలో ఎక్కువ కేంద్రీకృతమై జరుగుతున్న వివాదాలు ఇటీవల గ్రామీణ ప్రదేశాలకు కూడా విస్తరించబడ్డాయి. కులలం, భూమి మరియు రాజకీయ కారణాలతోపాటు చాలా ప్రచోదక సన్నివేశాలు వివాదాలను పెంచాయి. ఇలాంటి అనియంత్రిత వర్తన వలన సమాజ ఘాతుక కార్యాచరణాలు పెరుగుచున్నాయి. వివాదాలకు ముఖ్యమైన కారణం పర మరియు విరుద్ధ ద్వేషం అను మనోభావం ఉండదు.

వివాదాలు దీర్ఘకాలం జరగలేవు. ఒక దశలో అవి అంతమవుతాయి. అధికారుల సమయ ప్రజ్ఞ, పోలీస్, రక్షణా దళం మరియు చట్టాలు మొదలగు సాధనల ద్వారా వివాదాలను నియంత్రించవచ్చు.

## పర్యావరణ ఉద్యమాలు

పర్యావరణ ఉద్యమం అనగా, పరిసరంలోగల జీవ ప్రపంచ సంరక్షణను ప్రతిపాదించు శాస్త్రీయ, సామాజిక మరియు రాజకీయ ఉద్యమం. అనగా, మన చుట్టు ప్రక్కలగల భూమి, గాలి, నీటితోపాటు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మొత్తం జీవమండలాన్ని నాశనం చేస్తుండుట మరియు కలుషితం చేస్తుండుటను శాస్త్రీయంగా ప్రతిఘటించు ఉద్యమమే పర్యావరణ ఉద్యమం పర్యావరణ ఉద్యమం ఉన్నట్లుండి కనబడు సాం ఘిక ఉద్యమంకాదు. చాలా సంవత్సరాల పరిసరాలు మరియు పరిసరాలు నివాసస్థుల మీద జరిగిన దౌర్జన్యాలు ఈ ప్రతిరోధకంలో దాగియున్నాయి ఉదాహరణకు జార్ఖండ్ ముక్తి మోర్చా 1973లో ప్రారంభమయినప్పటికీ సుమారు 1930 కంటే ముందే విద్యావంత ఆదివాసులు జార్ఖండ్ ప్రదేశం నుండి ఉక్కుతో కలిపి అనేక సహజవనరులను బయటి పెట్టుబడిదారి పరిశ్రమలు పట్టు సాధించి, స్థానికులను నిర్గతీకరణకు లోబరచడాన్ని వ్యతిరేకించారు. ఇలాంటి శోషణలకు వ్యతిరేకంగా ప్రారం భమైన ప్రముఖ ఉద్యమాలలో జార్ఖండ్ ముక్తి మోర్చా ఒకటి.

ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత సామాజిక అటవీకరణకు వ్యతిరేకంగా జరిగిన భయంకర ఉద్యమం అనగా 'జంగిల్ కటావో' ఉద్యమం. ప్రపంచ ఉష్ణోగ్రలో పెరుగుదల, జలవనరుల మీద జరుగుతున్న దౌర్జన్యం మొదలగువాటిని వ్యతిరేకించి జరుగుతున్న ఉద్యమాలన్నియు పర్యావరణ ఉద్యమాలు జీవ ప్రపంచపు మహత్వం గురించి విద్యారంగం మరియు బుద్ధిజీవులు, సామాజిక కార్యకర్తలు స్థానిక ప్రజలతో కలిసి పర్యావరణ సంరక్షణ కొరకు సామూహిక ప్రతిఘటనలు చేస్తున్నారు. వాటిలో ప్రముఖ ఉద్యమాలను సంక్షిప్తంగా పరిచయం చేసుకుందాం.

> **మీకిది తెలిసుండనీ:**
>
> జార్ఖండ్ ముక్తి మోర్చా మొదట పర్యావరణ ఉద్యమంగా ప్రారంభమయింది. తరువాత రాజకీయ ఉద్యమం అయింది.

**చిప్కో ఉద్యమం:** ఉత్తర ప్రదేశ్‌కు చెందిన తెహ్రి-ఘర్వాల్ జిల్లాలోని రెన్ని గ్రామంలో 2500 చెట్లు నరకడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది. దానివలన అడవి నాశనమవుతుంది, పర్యావరణం నాశనం అవుతుందని తెలుసుకొని, అక్కడి మహిళలే ముందుకొచ్చి ఎటువంటి బెదిరింపులకు లొంగకుండా చెట్లను కౌగిలించుకొని 'అప్పికో' (చిప్కో) ఉద్యమాన్ని ప్రారంభించారు 1974లో జరిగిన ఈ ఉద్యమం ఒక మహిళ యొక్క సమయ స్ఫూర్తి అయినప్పటికీ దాని పరిణామం దూరదృష్టి అయినటువంటిది. ఈ ఉద్యమం పరిణామంగా చెట్లు నరకడానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతి రద్దుఅయింది.



**కర్నాటకఅప్పికో ఉద్యమం:** కర్నాటకకుచెందినఉత్తరకన్నడ జిల్లాలోని సర్స్యాని గ్రామరైతులు 1983లో ఉప్పికో ఉద్యమం చేశారు. కలసె అని పిలువబడు అరణ్యంలో కంట్రాక్టర్లు చెట్లు నరకడానికి వచ్చినప్పుడు దానిని ఆపడానికి స్థానిక ప్రజలు చెట్లను కౌగిలించుకోవడం ద్వారా ప్రతిఘటించారు. చెట్ల దొం గరవాణా తప్పించడం, వృక్షజాలాన్ని పెంచడం మరియు పరిసరాల గొప్పతనం గురించి సామాన్య ప్రజలకు జాగృతి కల్గించడం అక్కడ స్థానిక రైతుల ఉద్దేశం.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**నర్మదా బచావో ఆందోళన:** గుజరాత్ రాష్ట్రంలోని సర్దార్ సరోవర యోజనలో నర్మదా నదికి కట్టిన ఆనకట్ట నిర్మాణం అక్కడి స్థానిక ప్రజలు మరియు ఆదివాసీలను నిర్గతీకరణకు లోబరిచింది అడవి నాశనం, పరిసర నాశనం, జీవజాతులకు సమస్య ఏర్పడుతుందనేది శాస్త్రీయంగా తెలుసుకొని వాటిని సంరక్షించాలనే ఆశయంతో పర్యావరణ ప్రేమికురాలు మేధాపాట్కర్ గారి నేతృత్వంలో ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా చాలా ధీర్ఘకాలం చాలాపెద్ద ఉద్యమాన్ని నర్మదానది చుట్టుప్రక్కల జరుగుతోంది. అదే 'నర్మదా బచావో ఆందోళన.

**మౌనలోయ ఉద్యమం:** కేరళలోని పాల్ఘాట్ తాలూకాలోగల మౌనలోయలో స్థాపించడానికి ఉద్దేశించబడిన ఆనకట్ట నిర్మాణం వలన పర్యావరణం నాశనంతోపాటు అనేక జీవజాతులు జీవించడానికి సమస్య ఏర్పడుతుంది. అందువలన కేరళ శాస్త్రీయ సాహిత్య పరిషత్తు మరియు వన్యమృగ ప్రేమికులు ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. ఈ ఉద్యమం అనేక జీవజాతులను సంరక్షించడంలో విజయం చేకూరింది.

**కర్నాటక కోస్తా (తీరప్రాంతం) పర్యావరణ ఉద్యమం:** కర్నాటకకు చెందిన తీరప్రాంతం మంగళూరులో స్థాపించబడుతున్న తైల కర్మాగారం నుండి విడుదలయ్యే రసాయనిక అంశాల వలన పర్యావరణ నాశనం అవుతుందని తెలుసుకొన్న పర్యావరణ ప్రేమికులు "మంగళూరు రిఫైనరీస్ మరియు పెట్రోకెమికల్స్ లిమిటెడ్" (MRPL) కువ్యతిరేకంగా ఉద్యమం చేశారు. ఉడుపి సమీపంలోని నందికూరు ఉష్ణ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా మరియు మంగళూరు ప్రత్యేక ఆర్థిక రంగ ఉద్దేశానికి వ్యవసాయ భూమి పొందెడి దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు ముఖ్యమైనవి.

**కైగా అణుకేంద్రానికి వ్యతిరేకోద్యమం:** కర్నాటకకు చెందిన కారవార జిల్లాలోని కైగాలో అణువిద్యుత్ ఉత్పాదనా కేంద్రాన్ని స్థాపించడానికి వ్యతిరేకంగా శివరామ కారంత నాయకత్వంలో ఉద్యమం ప్రారంభించబడింది. కైగా అణుశక్తి కేంద్ర స్థాపన వలన అటవీనాశనం, అణువికిరణాల వలన పర్యావరణ కాలుష్యం మొదలగు దుష్పరిణామాల వలన జీవజాతుల మీద హాని కల్గుతుంది. అందువలన దానిని స్థాపించకూడదని కైగా వ్యతిరేకోద్యమం జరుపబడింది.

మేధా పాట్కర్, సుందర్లాల్ బహుగుణ గార్లు తమ ఉద్యమ ఉద్దేశం సాధించడానికి చాలా సుధీర్ఘ కాలం ఉపవాస సత్యాగ్రహాలు చేశారు. స్వాతంత్ర్యానంతరం సామూహిక పితాసక్తి కొరకు ఇంత ధీర్ఘకాల ఉపవాస సత్యాగ్రహాలు జరగడం పర్యావరణ ఉద్యమంలో వదిలితే వేరే నిదర్శనాతీలేవు. పర్యావరణవాదం అనునది ప్రత్యేక అధ్యయన అవసరంలేదు అది మానవ బ్రతుకుతోపాటు సమీకరణమవుతుంది.

**మహిళా ఉద్యమాలు:** 1980 దశాబ్ధంలో పార్టీల కతీతంగా జరిగిన సామూహిక ఉద్యమాలలో మహిళా విమోచనా ఉద్యమం మహత్తరమైనది. పురుష ప్రాధాన్య అసమానతల యొక్క దృష్టికోణాలు, మహిళల మీద పురుష ప్రాధాన్య సంస్కృతి జరిపిన బెదరింపులు, శోషణ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మహిళలు జరిపిన ప్రతిఘటనే మహిళా ఉద్యమం. అందులోను సాహిత్య లోకంలో మహిళల శోషణకు వ్యతిరేకంగా పరికల్పనల ద్వారా మహిళా సమానత్వం గురించి వైచారిక గ్రంథాలు మరియు సృజనశీల గ్రంథాలు విడుదల అయ్యాయి.

అనేక ప్రతిఘటనల మధ్య నేడు కూడా వరకట్నం కారణంగా దౌర్జన్యాలకు లోనవుతున్న వారి సంఖ్య అనంతం. స్వతంత్ర భారతదేశంలో మహిళల మీద జరుగుతున్న అసమానతల ఆధారం గా దౌర్జన్యాలు రూపాంతరం చెందుతాయి. మహిళలను, సేవ కులుగా చూచెడి పురుష ప్రధాన సమాజపు 'సిద్ధాంతం' ఆడపిల్లలు మరియు మహిళలను అసమానతల దృష్టిలోనే చూస్తోంది.

ఇలాంటి అసమానతలతోపాటు స్త్రీ శారీరక మరియు మానసిక వేధింపులు, వరకట్న వేధింపులు, అత్యాచారం, దౌర్జన్యం మొదలగునవి జరుగుతున్నాయి. నిందలు, అవాచ్య పదాల వినియోగం, వివిధ రూపాలలో హింసాచారాలు కుటుంబంలోపల మరియు బయట స్త్రీ స్వాతంత్ర్యం మరియు గౌరవానికి ఆటంకం కల్గిస్తున్నాయి. వీటితోపాటు స్త్రీలమీద యాసిడ్‌దాడి ఆడపిల్లలు మరియు మహిళల దొంగ రవాణా మరియు అమ్మకం రోజు–రోజుకూ విచిత్ర స్వరూపం పొందు తుండటాన్ని మనం మాధ్యమాలలో ప్రతిరోజు చూస్తుంటాం. గతంలోనున్న కుల గౌరవపు హత్యలు, మర్యాద హత్యల పేరుకు రూపాంతరం చెందాయి. మన రాజ్యాంగంలోని 14, 15, 16, 39 విధులలో తెలిపిన సమానావకాశలు మరియు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే దానితో పాటు ఎటువం టి హక్కులు మహిళలందరికీ దొరకలేదు.

ఇలాంటి అసమానతలు మరియు దౌర్జన్యాల వివిధ రూపాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులను ప్రతిపాదించు ఉద్యమమే మహిళా ఉద్యమం. వాటిలో ముఖ్యమైనవాటిని ఇక్కడ తెలుసుకుందాం.

**మద్యపాన నిషేధ ఉద్యమం:** మహిళలు రూపించిన ప్రముఖ ఉద్యమాలలో మద్యపాన నిషేధ ఉద్యమం ముఖ్యమైనది. ఈ ఉద్యమం విభిన్నమైనది. ఎందుకనగా మద్యపాన నిషేధ సమయంలో మహిళలు ఐకమత్యంగా సంఘటితులయ్యారు.

మద్యపాన నిషేధం స్వాతంత్ర్యోద్యమంలో భాగం. గాంధీగారు మద్యపానం నిషేధించు విషయం ప్రతిపాదించారు. మహిళల మద్యపాన నిషేధ ఉద్యమం చిప్కో ఉద్యమంలో భాగంగా రూపుగొంది. కర్నాటకలో పర్యావరణ ఉద్యమంలో భాగంగా కోస్తా (తీరప్రాంతం) మరియు కనుమల ప్రదేశంలో (మలెనాడు) మద్యపాన నిషేధ ఉద్యమం ప్రారంభమైంది. కుసుమా సొరబ గారితోపాటు చాలామంది ఈ ఉద్యమంలో తమ జీవితాన్ని పోగొట్టుకున్నారు. ఇదేగాక హాసన,

> **కార్యాచరణం:**
>
> పాఠశాల గది మరియు సామాజిక పరిసరాలలంలో ఆడపిల్లలు మరియు స్త్రీలు ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి హెచ్చరికలు కల్గించు చిన్న రూపకాలను పిల్లల ద్వారా చేయించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కోలారు, మండ్య చామరాజ నగర మొదలగు జిల్లాల మహిళలు మద్యపాన అమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. మద్యపానం సంఘ సంస్థలలో మరియు వ్యక్తిగత జీవితాలలో చాలారకాల సమస్యలు సృష్టించింది. మహిళలు అందులోను గ్రామీణ పేద మహిళల బ్రతుకులో అనేక గండాం తరాలను సృష్టించింది. కూలివారు తమ అత్యల్ప సంపాదనను త్రాగడానికి వేయడం ద్వారా తమ అలవాట్లకు చిన్న పిల్లలను కూలికి పంపడంతోపాటు భార్య శ్రమతో వచ్చెడి డబ్బును లాక్కొని మద్యపానానికి దాసులయ్యారు. ఇదేవిధంగా మద్యపానం ఏర్పరచిన పరిణామాలను సహించలేక మద్యపాన నిషేధ ఉద్యమాలను మహిళలే నిర్వహించారు.

## రైతుల ఉద్యమాలు




సహాయ నిరాకరణ ద్వారా ప్రారంభమయిన రైతుల ప్రతిఘటనలు, కర్షకులను ఆవరించిన ఆర్థిక సంక్షోభాలకు వ్యతిరేకంగా 20వ శతాబ్దపు డెబ్బైఎనభైయవ దశాబ్ధాలలో అనేక ప్రజాం దోళనలు జరిగాయి. దేశమంతటా అనేక రైతు ఉద్యమాలు ప్రారంభమై, 80వ శతాబ్ధంలో ఎక్కువ దృష్టిపెట్టిన సామాజిక ఉద్యమాలలో రైతు ఉద్యమం ముఖ్యమైనది.

కర్నాటకలో 20వ శదశాబ్ధంలో అధికారానికి వచ్చిన డి. దేవరాజ అరసు చాలాపెద్ద విధానంలో సామాజిక పరివర్తనకు నాందిపలికారు కుల వ్యవస్థకు బంధీలైన సామాజిక బలహీనుల విమోచనకు పూరకమైన చట్టాలను అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేశారు. కౌలుదారులను భూయజమానుల ఆధీనంనుండి విడుదల, జీతం పద్ధతి రద్దు, పేదలకు ఋణ సహాయం, అప్పటి మంత్రియైన శ్రీ బసవలింగప్ప గారి ఆశయాలతో కూడిన తలమీద మలం ఎత్తెడి అమానవీయ రూఢి నిర్మూలన లతోపాటు అనేక విప్లవాత్మక కార్యక్రమాలను జారీచేశారు.

ఆ తరువాత రోజులలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టిసారించడానికి ప్రతిఘటన జరుపబడింది. ఈ విధంగా రైతులు మరియు ప్రజలు నడిపెడి ప్రతిఘటనలన్నీ రాజకీయమైనాయి అని తెలుసుకొని, ప్రజా ఉద్యమాన్ని అణగదొక్కడానికి లాఠిచార్జి మరియు గోలీబార్ జరుగుతోంది. ఇలాంటి నియమాలను ఖండించి 1980 జూన్ నెలలో ధారవాడ జిల్లాలోని నరగుందలో రైతుల తిరుగుబాటు జరిగింది. నరగుంద రైతుల తిరుగుబాటు కేవలం ప్రభుత్వం జరిపిన దౌర్జన్యానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుకాదు. అది మొత్తానికి రైతుపరమైన ఉద్యమం.

నరగుంద తిరుగుబాటు తరువాత ప్రజాపర ఉద్యమకారులు సమాజవాది ప్రా.యం.డి. నంజాం డస్వామి గారి నాయకత్వంలో కర్నాటక రాష్ట్ర రైతు సంఘం స్థాపించారు. అది శివమొగ్గకు చెందిన

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

గాంధేయవాది హెచ్. ఎస్. రుద్రప్పగారి అధ్యక్ష తన ఉనికి పొందింది. ప్రొ. నంజుండస్వామి సంచాల కులుగా, ఎన్.డి. సుందరేష్ కార్యదర్శిగా విశాలమైన సిద్ధాంత పాదిలో రైతు సంఘాన్ని కర్నాటకలో ప్రారంభించబడింది. శాస్త్రీయమైన దరలు నిర్దిష్టంకాని కారణంగా రైతులు అప్పుల సుడిగుండం లో దొరికిపోయారు. గ్రామాల ప్రాథమిక సౌకర్యాలు అభివృద్ధి కాలేదు. వాటిని అభివృద్ధి పరచాలి. రైతు ఆత్మాభిమానం స్వాతంత్ర్యానికి మచ్చతెచ్చింది జప్తు కార్యక్రమాలు నిలపాలి. స్థానిక సహజ వనరులలో స్థానిక గ్రామాలకు భాగం లభించాలి. లెవి పద్ధతి నిలిపాలి మొదలగు గ్రామీణ ప్రజల పరమైన ప్రజా సత్తాత్మక కోరికలను నివేదిస్తూనే కర్నాటక రైతు ఉద్యమం జరుగుతోంది.

రైతులు ఇప్పటికీ సంఘటితులై ఉద్యమాలు చేస్తున్నారు ఇటీవల కర్నాటకలో మహాధాయి మరియు కావేరి నది నీటి పంపకాలకు సంబంధించి ప్రభుత్వాలు మరియు కోర్టులు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా రైతులు మహత్తరమైన ఆత్మాభిమాన ఉద్యమాలు చేసిన వాటిని స్మరించుకోవాలి.

**కార్యాచరణం:**

స్థానికంగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించి రైతులతో సంవాదం, గుంపు చర్చ జరుగునట్లు పిల్లలను ప్రేరేపించి, దానికి అవకాశమివ్వండి.

## కార్మిక ఉద్యమాలు

'కార్మిక ఉద్యమం' లేదా 'కార్మిక సంఘం' అనునది సామాన్యంగా శ్రమించు ప్రజలను ప్రతినిధించు సంస్థ. ఉత్తమ శ్రమించు వాతావరణం, గౌరవాన్విత నడవడికలు, కార్మికులు మరియు ఉద్యోగ చట్టాల అమలుకు ప్రభుత్వాలను ఒత్తిడి చేసి కార్మిక సంస్థల ద్వారా జరుగు ఉద్యమాన్ని కార్మిక ఉద్యమం అని పిలువబడుతుంది. కొన్ని దేశాలలో కార్మిక ఉద్యమాలు, రాజకీయ పక్షాలు కూడా సం సంస్థలయ్యాయి. పారిశ్రామిక పెట్టుబడిదారి శోషణకు వ్యతిరేకంగా సమకాలీన కార్మికపర సిద్ధాంతాలు పెరుగుతూ వచ్చాయి.

యూరప్ దేశాలలో పారిశ్రామిక విప్లవం వలన వ్యవసాయ రంగంలో ఉద్యోగావకాశాలు క్రుసించి, పారిశ్రామిక రంగాలవైపు కార్మికుల ప్రయాణం ఎక్కువైంది. ఆ సమయంలో విశ్రాంతి లేకుండా కార్మికులను పనిచేయించుకొను మనోభావం పెరిగింది. దానిని ఖండించి, కార్మికులు సంఘటితులైనారు. 19వ శతాబ్దంలో ప్రపంచమంతటా పారిశ్రామికీకరణం చెందిన ప్రదేశాలలో కార్మిక పక్షాలు మరియు ట్రేడ్ యూనియన్లు కార్మికులను సంఘటింప జేశాయి. The International Working Men's Association. అనునది 1864లో లండన్‌లో ప్రారంభమైన మొదటి కార్మికుల సంస్థ. ఈ సంస్థ / సంఘం ప్రముఖ ఉద్దేశం కార్మికుల హితాసక్తిని కాపాడటం. శ్రమను రోజుకు 8 గంటలు మాత్రమే చేయాలి. అను చట్టం అమల్లోకి తీవడం. ఆ విధంగా ప్రారంభమైన కార్మిక ఉద్యమం 19వ శతాబ్దం మధ్యభాగం తరువాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కార్మికుల సామాజిక భద్రతకు సంబంధించి 1923లో అప్పటి ప్రభుత్వం భారతీయ కార్మిక చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం వలన కార్మిక సంఘాలకు ప్రయోజనం జరిగింది. 1923 నాటి కార్మిక చట్టం ప్రకారం సంస్థ / సంఘాలకు చట్టపరమైన గుర్తింపు లభించింది. తరువాత అనేక కార్మిక సంఘాలు ప్రారంభమై ఇప్పటికీ కార్మిక హితాసక్తులకు ఇబ్బంది కల్గినప్పుడు, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ దేశంలో అనేక కార్మిక సంఘాలు ఉనికిలో ఉండి, తమ పోరాటాలను కొనసాగిస్తున్నాయి.

## అస్పృశ్యతా ఆచరణకు వ్యతిరేకంగా ఉద్యమం

శ్రేణీకృత కుల వ్యవస్థలో అస్పృశ్యత అనునది మానవ వ్యతిరేక నడవడిక అయింది. రాజ్యాంగాన్ని అంగీకరించడానికి ముందు అస్పృశ్యులను తాకరాదు, సమీపించరాదు మరియు చూడకూడదు అనే భావన బలంగా ఉండేది.

అస్పృశ్యతా ఆధారిత సామాజిక ఆచరణ అస్పృశ్యులు అను కారణానికి దళితుల మీద జరుగు ఏవైనా దాడులను మానవీయ మరియు సమసమాజ స్థాపనలో, కులాధారిత సామాజిక దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమమే అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమం. అస్పృశ్యత అనుభవించి సమాజాలు తమ సామాజిక స్థితి-గతులలో మార్పులు కనుగొనడానికి నిరంతరమైన సంఘర్షణలో పాల్గొంటూ వచ్చాయి. వాటి చిరు చరిత్రను చూద్దాం.

**అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమ చరిత్ర:** అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమ చరిత్రను 19వ శతాబ్ధంనుండి గుర్తింపవచ్చు. మహారాష్ట్రకు చెందిన జ్యోతి బాపులెగారు అస్పృశ్యులు మరియు వెనుక బడిన వర్గాలతో కూడిన ఉద్యమం ప్రారంభించారు. "చాతుర్వర్ణ ఆధారిత మానవ వ్యతిరేక ఆచరణలు మరియు వాటి ప్రాబల్యాన్ని అరికట్టడం ఈ ఉద్యమ ఉద్దేశం. ఆ ఆశయంతోనే తరువాత 1917లో తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇతర భాగాలలో అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. 1925లో పెరియార్ రామస్వామి నాయ్కర్ గారు ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించారు.

డా. బి.ఆర్. అంబేట్కర్ గారి ఆలోచనలు మరియు పోరాటంతో అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమం తీవ్ర స్వరూపం పొందినది. 1930 నాటి రౌండ్ టేబుల్ పరిషత్‌లో అంబేడ్కర్ మనం పరిపాలించు వర్గం కావాలని అస్పృశ్యులకు పిలుపునిచ్చారు అంబేడ్కర్‌గారు నిరంతరం దళితుల అన్నిరకాల హక్కుల కొరకు పోరాడుతూనే వచ్చారు.

డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు తమ రాజకీయ కార్యాచరణాల పొడవునా సామాజికంగా దౌర్జన్యాలకు లోనైన అస్పృశ్యులు మరియు మహిళల హక్కుల ప్రతిపాదన చేశారు. అప్పుడు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అస్పృశ్య దళితుల హితాసక్తులపరంగా ఏ పత్రిక కూడా రాయనందున "మూక నాయక" అను పత్రికను ప్రారంభించి, అస్పృశ్యతా ఆచరణకు వ్యతిరేకంగా చాలాపెద్ద ఉద్యమం రూపించడానికి కారకులయ్యారు. గాంధీగారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేక ఉద్యమాన్ని ప్రధానంగా పరిగణించినప్పటికీ అస్పృశ్యతా నివారణ చేయాలని సంస్కర్త అయ్యారు ఇప్పటికీ అస్పృశ్యత ఆచరణ వ్యతిరేక ఉద్యమాలను వివిధ సంఘాలు జరుపుతూనే ఉన్నాయి.

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను సరైన జవాబులతో పూరించండి.**

1. పర్యావరణ ఉద్యమం అనగా ____________.
2. "నర్మదా ఆందోళనకు" ____________ గారు నేతృత్వం వహించారు.
3. డా. శివరామ కారంత ____________ లో అణువిద్యుత్ కేంద్ర స్థాపనను వ్యతిరేకించారు.
4. మహిళా ఉద్యమం అనగా ____________.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. సమూహ వర్తనల సమూనాలేవి?
2. మహిళా ఉద్యమం అనగానేమి? ఉదాహరణమివ్వండి.
3. జనమంద యొక్క స్వరూపాన్ని తెల్పండి.
4. పర్యావరణ ఉద్యమం అర్థం మరియు స్వరూపాలను తెల్పండి.

**III. కార్యాచరణాలు.**

1. మీ ఊరిలో మహిళా / పర్యావరణ / దళిత మొదలగు ఉద్యమాలలో పాల్గొన్న ప్రజలను సందర్శించి, ఇలాంటి సంఘాల ముఖ్య ఉద్దేశాలతో రూపుగొన్న కార్యక్రమాలను సేకరించండి.
2. మహిళా ఉద్యమం మహిళల్లో సామాజిక మనోభావాలను, వారి ఆత్మబలాన్ని ఎలా వృద్ధి చేసిందో మహిళల జతలో చర్చించండి.

**IV. కార్యయోజనం.**

1. కార్నాటకలో పర్యావరణ మరియు అరణ్య రక్షణ కొరకు జరుగుతున్న ఉద్యమ పోరాటాల గురించి వార్తా పత్రికలలో వస్తున్న సమాచారాలను సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-4

# సామాజిక సమస్యలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- బాల కార్మికులు.
- స్త్రీభ్రూణ హత్యలు.
- లింగ తారతమ్యాలు.
- పిల్లల రవాణా మరియు అమ్మకం.
- పిల్లల మీద లైంగిక వేధింపులు.
- ఆకలి మరియు పౌష్టికాహారలోపం.
- బాల్య వివాహాలు.
- విముక్తి కొరకు కొన్నిచర్యలు.

©KTBS Not to be republished

## బాల కార్మికులు

సామాన్యంగా అప్రాప్త వయస్సు పిల్లల శ్రమను "బాల కార్మికతనం అని అంటారు. భారతదేశ రాజ్యాంగం ప్రకారం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల పిల్లలు ఆర్థిక సంపాదనా ఉద్దేశంతో పనిచేస్తున్నచో, అలాంటి వారిని "బాల కార్మికులు" అని అంటారు.

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో పిల్లల దుర్వినియోగం మరియు శ్రమ ఒక సామాజిక సమస్య. 2011నాటి జనాభాలెక్కల ప్రకారం భారతదేశంలో ఇప్పటికీ 12-6 మిలియన్లనుండి పిల్లలు ఇండ్లు, వీధులు, కర్మాగారాలు మరియు వ్యవసాయ రంగాలలో బలవంతపు శ్రమకు గురియగుచున్నారు. అదేవిధంగా మొత్తం ప్రపంచంలో 215 మిలియన్లమంది పిల్లలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారు. పిల్లల శ్రమవలన వారి శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యం కుంటుబడుతుంది. పిల్లలు విద్యకు వంచితులై వారి నైపుణ్యం వికాసం చెందడానికి ముందే నశిస్తున్నది.

బాల కార్మికులు అనగా ఎవరు? 14 సంవత్సరాల లోపలి ఏ పిల్లలు పాఠశాలకు వెలుపల ఉన్నారో (బడిలో చదవలేదో) వారందరూ బాల కార్మికులు వారు పని చేసినా పని చేయకున్నా ఉండని, ఇంట్లో ఉన్నా, బయట పాఠశాలలో నమోదు కాబడి నిత్యం పాఠశాలకు వెళ్ళనిచో వారందరూ బాలకార్మికులు అనిపించుకొంటారు. అలాగయితే, 15 సంవత్సరాలపైన సంపాదించడానికి, పనిచేయడానికి వెళ్ళవచ్చా? లేదు 2016లో చట్టం సవరించబడి శ్రమ నిషేధాన్ని అమల్లోకి తెచ్చింది. బాలకార్మిక పద్ధతి నిషేధం మరియు నియంత్రణా చట్టం - 1986 ను సవరించి 14 సంవత్సరాలలోపలి ఏ పిల్లలు లేదా యుక్త వయస్సుకురానివారు ఎటువంటి ప్రమాదకర రంగాలలో పనిచేయ కూడదు ఎవరు కూడా 14 సంవత్సరాలలో పరివారిని సంపాదనకు / పనికి / జీతానికి / వేతనానికి / కూలికి పెట్టుకోరాదు. అది శిక్షతో కూడిన నేరం. ఆ చట్టం ఏది? అనుదానిని చూద్దాం.

బాలకార్మిక, కౌమార దశ వారి శ్రమపద్ధతి నిషేధ మరియు నియంత్రణ చట్టం - 1986. 2016 నాటి సవరణ ప్రకారం:-




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

[Child and Adolescent Labour Prohibition and Regulation Act-1986 (As Amended in July 2016)].

1. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు ఏ పిల్లలను, ఏ కారణానికి, ఏ రంగంలోనైనా, ఎక్కడ కూడా పని చేయరాదు పనికి పెట్టుకోరాదు. ఈ చట్టంలోని 14వ ఆర్టికల్ ప్రకారం పిల్లలను పనిలో పెట్టుకొనే వారికి, 2 సంవత్సరాల వరకు జైలు మరియు రూ. 50,000/– వరకు జరిమానా విధించబడుతుంది.
2. ఏ కుటుంబంవారు కూడా పొలం, చేను, వ్యాపారాలు వారి 14 సంవత్సరాలలోపు వారి స్వంత పిల్లలను కూడా 'పాఠశాల' అవధిలో పనికి పెట్టుకోరాదు. ఒకవేళ పెట్టుకున్నచో పిల్లల తల్లిదండ్రులు లేదా కుంటుంబీకులే యజమానులై నేరస్థులవుతారు. వారికి రూ. 10,000/– జరిమానా విధించ బడుతుంది.
3. ఈ చట్టం 15 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలను కౌమార దశవారుగా చెప్పబడుతోంది. 15 నుండి 18 సంవత్సరాలలోపుగల ఏ పిల్లలను ప్రమాదకర రంగంలో పనిచేయించుకోకూడదు. ఒకవేళ పనిచేస్తే రెండు సంవత్సరాల జైలు, రూ. 50,000/– జరిమానా విధించబడుతుంది.



ఈ చట్టం 1948నాటి పారిశ్రామిక చట్టంలో గుర్తించిన 29 రంగాలతోపాటు 2 రంగాలు చేర్చి మొత్తల 31 రంగాలను ప్రమాదకరంగా గుర్తించండి. ఉదాహరణకు గనులు, ప్రేలుడు వస్తువుల

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

తయారీ, మండెడి సామగ్రుల ఉత్పాదనా కేంద్రం, ఇనుము మరియు ఉక్కు తయారీ కేంద్రం, మోటార్ సైకిల్ మరియు వాహనాల మరమ్మతు, సిమెంట్, రబ్బర్, రసాయన పదార్థాల ఉత్పాదనా కేంద్రాలలో 18 సంవత్సరాలలోపు ఏ పిల్లలను పనికి పెట్టుకోరాదు. ఒకవేళ పెట్టుకున్నచో అది శిక్షార్హనేరం.

**పిల్లల శ్రమ లేదా బాలకార్మిక తనానికి కారణాలు:**

1. పిల్ల హక్కులను గౌరవించడానికి, వాటిని రక్షించడానికి అత్యవసరంగా కావలసిన సామాజిక పరిసరాలు లేకుండుట, పిల్లల శ్రమ, బాల్యవివాహాలు, పిల్లల సరఫరా మరియు అమ్మడం ప్రముఖ కారణాలు. తక్కువ కూలికి, ఎక్కువ శ్రమ పనిని కోరు యాజమాన్య వర్గపు స్వార్థ లాభం కోరుతనం పిల్లల శ్రమను పెంచడానికి కారణమైంది. హోటల్, చిన్న పరిశ్రమలు, టపాకాయల తయారీ కేంద్రాలు, అసంఘటిత శ్రమ రంగం, కరువుతో ఏర్పడు వ్యవసాయ రంగ సంక్షోభాలు, వలసలు, తల్లి దండ్రుల దురలవాట్లు పిల్లల శ్రమ పెరగడానికి కారణమయ్యాయి.
2. ఉచిత మరియు నిర్భంద విద్యాహక్కులు పరిణామ క్రమంగా అమలు కాకపోవడం పిల్లలందరికీ 10వ తరగతి వరకు విద్య పూర్తిగా ఉచితంగా లభించకపోవడం, పిల్లల శ్రమను పెంచింది. కుటుంబ ఆర్థిక స్థితి, కనిష్ట కూలీ, భూసంస్కరణా చట్టం యొక్క అమలులో కొరతలు కూడా బాలకార్మికులను ఎక్కువ చేశాయి.

**పిల్లల శ్రమ యొక్క దుష్పరిణామాలు:**

1. బాలకార్మికతనం పిల్లల శారీరక మరియు మానసిక పెరుగుదల మీద అత్యంత గంభీరమైన పరిణామాలను కల్గిస్తుంది. బాల కార్మికులై శ్రమించు పిల్లలు యువకులైనప్పుడు అనేక శారీరక మరియు మానసిక రుగ్మతలకు లోనవుతారు.
2. చిన్న వయస్సులోనే పాల్గొనడం వలన అభ్యసగా వయస్సులో విద్యకు వంచితులై నిరక్షరాస్యులవుతారు. అది వారి హక్కులను, స్వాతంత్ర్యాన్ని పోగొట్టుతుంది.
3. పిల్లల శ్రమ కుటుంబాల సామాజిక చలనం, ఆర్థిక చలనం క్రుంగునట్లు చేస్తుంది. అలాంటి కుటుంబాలలో పిల్లలు మళ్ళీ మళ్ళీ శ్రమకు, దౌర్జన్యానికి, శోషణకు లోనగుతారు. ఇలాంటి సంక్షోభాలు బాల్యవివాహం పిల్లల అమ్మకం మరియు సరఫరాచేయు సంఘ విద్రోహ కార్యాచరణాలకు అవకాశం కల్పిస్తున్నాయి. దీని పరిణామంగా పిల్లలు చిన్న వయస్సులో అందులోను ఆడపిల్లలు దౌర్జన్యం హింస, లైంగిక వేధింపులకు బలియగు అవకాశం పెరుగుతోంది. చిన్న వయస్సులో వివిధ రోగాలకు లోనై వికలాంగులయ్యే అవకాశాలు పెరుగుతున్నాయి.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బాలకార్మిక పద్ధతి నిర్మూలనకు నేరు, స్పష్ట మరియు మొదటి పరిష్కారం అనగా 18 సంవత్సరాలలోపు పిల్లలందరు 100% పాఠశాలలో నమోదు చేయబడి 18 సంవత్సరాల వరకు నిరంతరం పాఠశాల విద్యను పూరించడం మరియు దానికి సమగ్రంగా అందరి సహకారం, భాగస్వామ్యం, సమన్వయం మరియు పాల్గొనడమే పరిష్కారం.

**కార్యాచరణం:**

మీ స్నేహితులు ఎవరైనా బాల కార్మికతనానికిలోనైనచో, బడికి వెలుపల ఉన్నచో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురండి.

1. అన్ని సందర్భాలలో లింగ సమానత్వాన్ని కాపాడటం మరియు తేవడం.
2. నిస్సహాయ కుటుంబాలు బ్రతకడానికి వలసలు వెళ్ళడాన్ని అరికట్టడం.
3. బాల్యవివాహాలు, పిల్లల రవాణా / అమ్మకాలు ఆపడం గురించి జాగృతి పెంచడం.
4. పిల్లల రక్షణాత్మక హక్కులను పంచాయతీలు బాధ్యతతో నిర్వహించడం.

**గమనించండి:**

2011 జనాభాలెక్కల ప్రకారం భారత దేశంలో నేటికీ 12.6 మిలియన్లమంది పిల్లలు ఇండ్లు వీధులు, కర్మాగారాలు మరియు వ్యవసాయ క్షేత్రాలలో బాల కార్మికులై బలవంతపు శ్రమకు గురియైనారు ఇదే విధంగా మొత్తం ప్రపంచంలో 215 మిలియన్ల మంచి పిల్లలు వివిధ రంగాలలో శ్రమకు లోనైనారు.

## పిల్లల మీద లైంగిక వేధింపులు

ఇటీవలి రోజులలో పిల్లలమీద పాఠశాలలు, కుటుంబాలు, సార్వజనిక స్థళాలలో పెరుగుతులన్న లైంగిక వేధింపులను అరికట్టు దిశలో "లైంగిక నేరస్థుల నుండి పిల్లల రక్షణా చట్టం – 2012". (Protection of Children from offences Act-2012) జూన్, 19–2012లో భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.

**ఈ చట్టంలోని ప్రముఖ అంశాలు**

1. లైంగిక దౌర్జన్యాలు.
2. బలత్కారం / దురుపయోగపు / తీవ్రంగా వెంటాడి లైంకిక దౌర్జన్యం.
3. లైంగిక దాడి.
4. తీవ్ర స్వరూపంలో లైంగిక దాడి.
5. లైంగిక వేధింపులు
6. అశ్లీల చిత్ర సేకరణ.
7. అశ్లీల చిత్ర తయారీకి పిల్లల వినియోగం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పైన ప్రస్తావించిన ఏ విధమైన లైంగిక వేధింపులను పిల్లల మీద జరిపినచో దాడి స్వరూపం ఆధారంగా శిక్ష విధించడానికి ఈ చట్టం అవకాశం కల్పించింది.

## ఆడ (స్త్రీ) భ్రూణహత్యలు

సహజంగా తల్లి గర్భంలో పెరిగిన ఆడ భ్రూణాన్ని పెరగకుండా ఆపడం లేదా చట్టాన్ని మీరి హత్యచేయడం ఆడ భ్రూణహత్యగా పిలువబడుతుంది. ఇటీవల మన సంఘజీవనాన్ని ఎక్కువగా పీడిస్తున్న ఆడ భ్రూణ హత్యల గురించి నిఖరమైన వివరాలు లభించడం కష్ట సాధ్యం. అయితే, ఆడ భ్రూణ హత్యలను, సూచించు అంశాలు మనకు లభిస్తున్నాయి. (ఆడ భ్రూణ హత్యలు ఎలా జరుగుతాయో అర్థం చేసుకోవడానికి ఈ అంశాలు చాలా ముఖ్యం.

భారతదేశ జనాభా లెక్కల నివేదిక ప్రకారం 1961లో 0-6 వయస్సు పిల్లల గుంపుకు చెందిన లింగ నిష్పత్తి 1980 తరువాత ఆడపిల్లల సంఖ్య తక్కువై మగపిల్లల సంఖ్య పెరగడం కనబడుతోంది. 2011నాటి జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీలు 933 మంది ఉన్నారు. 2012లో ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీలు 940 మంది ఉండేవారు. అయితే 0-06 వయస్సుగల పిల్లలలో లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది మగపిల్లలకు 914 మంది ఆడ పిల్ల ప్రమాణం లో ఉంది. భారతదేశంలో ప్రతి రోజు 1600 మంది ఆడ పిల్లలు కనుమరుగు అవుతున్నారు. ప్రతి సంవత్సరం ఆరు లక్షల మంది ఆడ పిల్లలు కనుమరుగు అవుతున్నారని యు.ఎన్. యొక్క జనాభా లెక్కలు తెలిపాయి. ఇదివరకు భారతదేశంలో ఉన్న మొత్తం జనాభాలో 100 మిలియన్ల మహిళలు కనుమరుగు అయ్యారని కొన్ని సమీక్షలు తెలిపాయి.

కర్నాటకలో 1991 జనాభా లెక్కల ప్రకారంవెయ్యిమంది పురుషులకు 960మంది మహిళలు ఉండగా, 2001 జనాభా లెక్కల ప్రకారం అది 965 పెరిగింది. సంఖ్యా దృష్టిలో అది పెరిగినట్లు కనపడుతుంది. అదే సమయంలో 0-06 వయస్సుగుంపు వారిలో లింగ నిష్పత్తి గమనించినచో, ఆటం కమవుతోంది. కర్నాటకలో 1991 జనాభాలెక్కల ప్రకారం 0-06 వయస్సు గుంపులో వెయ్యిమంది మగ పిల్లలకు 960 మంది ఆడపిల్ల ఉండగా, అది 2001లో 949కు తగింది.

ప్రాంతీయంగా చూస్తే, నగర ప్రదేశంలో 80 శాతం మంది మరియు గ్రామీణ ప్రదేశంలో 69 శాతం మంది నవజాత శిశువుల మరణాలయ్యాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్షి -3 ప్రకారం వెనుకటి పది సంవత్సరాలలో నవజాతి శిశువుల మరణాలలో మగ శిశువుల మరణ ప్రమాణం 53.6 శాతం ఉండగా ఆడశిశువుల మరణ ప్రమాణం 34.6 శాతం ఉంది. అదేవిధంగా జననానంతర శిశువుల మరణ ప్రమాణం మగశిశువులలో 16.5 శాతం ఉండగా, ఆడశిశువులలో 19.3 శాతానికి పెరిగింది. అది మనకు ఆడపిల్లల గురించి గల అసహనాన్ని సూచిస్తున్నది.

పురుషుల కంటే మహిళల జీవితకాలం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఆడపిల్లం మరణాలరేటు మగ పిల్లల కంటే ఎక్కువగా ఉంది. మనం కిందిస్థాయిలో రూపించిన ఆరోగ్య కార్యక్రమాలు మరియు



Downloaded from https:// www.studiestoday.com

©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

ప్రజలకు నిర్దిష్ట సమయంలో నిర్దిష్ట ప్రమాణంలో పౌష్టికాహారం లభించకపోవడం దీనికి ప్రముఖ కారణమని చెప్పుతున్నారు.

ఆడ భ్రూణ హత్యలను అణచివేయడానికి మహిళలకు సమాన అవకాశాలివ్వడం ముఖ్యమవుతుంది. సమానత్వ మనోధర్మానికి మహత్వం ఇవ్వలసి ఉంటుంది. మరొకవైపు క్రుంగిపోతున్న లింగ నిష్పత్తిని గుర్తించి, ఆడ భ్రూణ హత్యలను 1994లో అమల్లోకి తెచ్చిన (Perceneption and Pre-Natal Diagnostic Techniques Act (PC PNDT-1994) చట్టంద్వారా ఆరికట్టడానికి ప్రయత్నించబడుతోంది.

అయినాకూడా సామాజిక – సాంస్కృతిక అంశాలు ఆడ భ్రూణ హత్యలను నిర్బంధించడంలో పూర్తిస్థాయిలో సఫలం కాలేదు. మన సామాజిక సందర్భంలో మధ్యమ వర్గాలు, ఉన్నతవర్గాలు మరియు శిక్షితులలో ఆడ భ్రూణహత్యలు ఎక్కువగా కనబడటం చాలాపెద్ద సవాలు అయింది. సామాజికంగా, ఆర్థికంగా కొనసాగిన సామాజిక గుంపు మరియు వర్గాలలో ఆడ భ్రూణహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే, ఈ పిడుగు యొక్క మూల వేర్లను వివాహం మరియు ఆస్తుల వంశపారం పర్యంలో మనం చూడవచ్చు. కూతురి వివాహం ఖర్చు, వరకట్నం, ఆమె భర్త ఇంటివారి నిరంతరశోషణ, లైంగిక శోషణ మరియు వేధింపులు, సార్వజనిక స్థళాలలోనే ఆడపిల్లల మీద జరుగుతున్న వేధింపులు, మొదలగునవి ఒక ప్రక్క అయితే, మరొక ప్రక్క వంశ పారంపర్యంగా వచ్చిన ఆస్తి హక్కుదారుడు కుమారుడే కావలసినది మరొక కారణంగా పైమాట కనబడుతోంది. అవి పురుష ప్రాధాన్యత ఆడ భ్రూణహత్యలను పెంచడానికి మరియు మహిళల గురించి వున్న తారతమ్యాలను విస్తరించు కారణాలయ్యాయి.

**కార్యాచరణం:**

ఆడపిల్లల గురించి అసమానతల భావనలు మీ పరిసరంలో కనబడినచో వారికి తెలియజేయు ప్రయత్నం చేయండి.

## ఆకలి మరియు పౌష్టికాహారలోపం

ఆహారం మరియు వ్యవసాయ సంస్థ ఒక వ్యక్తికి ప్రతిరోజుకు ఖచ్చితంగా కావలసినంత క్యాలొరి సరఫరా ప్రమాణాన్ని తెలిపింది. అంతేగాక ప్రతి వ్యక్తి వయస్సు, పని, నివసించు ప్రదేశం, వాతావరణం మొదలగువాటి ఆధారంగా జీవించడానికి కనిష్ఠ శక్తినిచ్చు ఆహార అవసరాలను వైద్య, సమాజ శాస్త్ర అధ్యయనాలు నిర్దిష్టపరచాయి.

నిర్దిష్టమైన ఆహారం ఒక వ్యక్తికి వరుసగా లభించనిచో అది ఆకలి. మనకు ఆరోగ్యంగా ఉండటానికి కార్బోహైడ్రేట్‌లు (పిష్టా), క్రొవ్వులు, విటమిన్‌లు మరియు లవణాలు మొదలగు పోషకాంశాలు తగిన ప్రమాణంలో లభించాలి. పోషకాంశాల కొరతను 'కనబడని ఆకలి' అంటారు పేదలు ఎక్కువగా క్యాలరి మరియు పోషకాంశం రెండింటినుండి వంచితులవుతున్నారు. ఎఫ్. ఎ. ఓ ప్రకారం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారతదేశంలో సరాసరి రోజుకు కనీసం 1820 క్యాలరీలు ఖచ్చితంగా కావాలి. కనిష్ట అవసరం కంటే అనగా 1632 కంటే తక్కువ క్యాలరీలుగల ఆహారం పొందువారు ఆకలి మరియు పోషకాంశాల నుండి అలమటిస్తున్న వారిగా నిర్ధారించబడుతుంది.

## ఆకలి సూచకం

ఆకలికి చాలా ముఖాలున్నాయి. ఒకటి జీవించడానికి ఖచ్చితంగా తగినంత ఆహారం లభించకపోవడం. మరొకటి వరుస ఆహారపు మరియు పోషకాంశాల కొరత వలన నిశ్శక్తి, తీవ్ర అనారోగ్యం, అంగవైకల్యం, అకాల మరణాలు ఆకలి సూచకాలు ఈ ముఖాలన్నింటిని కల్గియుంటుంది. అకాల మరణాలు కనిష్ట పోషకాంశాల కొరత మరియు వాటి పరిణామాలను ప్రతిబింబిస్తుంది. అందువలన ఇదివరకే లభించిన అంకె – సంఖ్యల ఆధారంగా ఆ కలి సూచకాన్ని రూపించబడుతోంది.

ఆకలి సూచకాన్ని కింది మూడు ప్రముఖ అంశాల సరాసరి నుండి తెలుసుకోవచ్చు. కింది మూడు అంశాలను, కూడి మూడుతో భాగించినచో వచ్చెడి సంఖ్యే ఆకలి సూచకం.

1. కనిష్ట క్యాలరీలు లభించని ఆహారం సేవించువారి శాత ప్రమాణం.
2. సరాసరి బరువుకంటే తక్కువ బరువుగల 5 సంవత్సరాలలోపు పిల్లల ప్రమాణం శాతం
3. 5 సంవత్సరాల వరకుగల పిల్లల మరణాల ప్రమాణ శాతం ఈ సూచకాలను ఆధారంగా పెట్టుకొని ప్రపంచబ్యాంక్ గుర్తించినట్లుగా భారతదేశంలో ప్రపంచంలోనే ఎక్కువ పిల్లలు ఆకలి మరియు పౌష్టికాహార లోపం వలన నలిగిపోతున్నారు. అదేవిధంగా తక్కువ బరువుగల పిల్లలు భారతదేశంలో ఉన్నారు ఎక్కువ సంఖ్యలో. అది శిశు మరణాలు పిల్లల చలనాలు, ప్రత్యుత్పత్తి మరియు ఆర్థికాభివృద్ధితో కూడా సంబంధం కలిగియుంది 2015లో ప్రకటించబడిన ప్రపంచ ఆకలి సూచ్యాంతం ప్రకారం భారతదేశం 20వ ర్యాంకులో ఉంది. అది భారత దేశంలోగల ఆకలి గంభీరతను సూచిస్తున్నది.

## పౌష్టికాహారలోపం

2011 జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్ష–4 (హెచ్. ఎఫ్. హెచ్. ఎస్–4) ప్రకారం కర్నాటకలోని గ్రామీణ ప్రదేశాలలో 24.3 శాతం మంది మహిళలు మరియు నగర ప్రదేశంలో 16.2 మహిళల బాడిమాస్ సూచిక (బి.యం.ఐ) కనిష్ట స్థాయి కంటే తక్కువ బరువు కలిగియున్నారు. 06నుండి 56 నెలల పిల్లలలో 60.9 శాతం రక్తహీనతలో బాధ పడుతున్నారు గర్భిణీలలో 45.2 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుచున్నారు. వివాహమైన మహిళలు 80.4 శాతం మంది చాలా తక్కువగా కుటుంబ నిర్ణయాలలో పాల్గొంటుండగా, 79.5 శాతం మంది మహిళలు తమ భర్తలనుండే హింసకు లోనగుతున్నారని హెచ్.ఎఫ్.హెచ్. ఎస్–4 నివేదిక తెలుపుతోంది.

33 శాతం మంది మహిళలు మరియు 28 శాతం మంది పురుషలు బాడి మాస్ సూచిక (బి.యం.ఐ) నిర్దిష్ట కనిష్ట స్థాయికంటే తక్కువ ఉంది. 15–35 నెలల వయస్సు వారు 79శాతం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మంది పిల్లలు, 15-49 వయస్సు వారు 56 శాతం మంది మహిళలు, ఇదే వయస్సుకు చెందిన 24 శాతం మంది పురుషులు మరియు 58 శాతం గర్భిణీలు ఆహారపుకొరత మరియు పౌష్టికాహారలోపం వలన బాధపడుతున్నారు. ఇటీవల విడుదలైన జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్ష 2015-16 (ఎన్.హెచ్.ఎస్. ఎఫ్. నివేదిక-2015-16) కర్నాటకలో 06-35నెలల వయస్సువారు మొత్తం పిల్లలలో70.4 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు.

ఈ విధంగా రక్తహీనతతో బాధపడుచున్నవారు చాలామటుకు పిల్లలు దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబ వర్గాలకు చెందినవారు. వారికి ఆహార భద్రత నివ్వడానికి కర్నాటకలో సార్వజనిక చౌక దుకాణం వ్యవస్థ ద్వారా దారిద్ర్యరేఖకంటే దిగువనున్న కుటుంబాలకు ఆహార పదార్థాలను వితరణ చేయబడుతుంది. మొత్తానికి పౌష్టికాహార లోపం దేశంలోని పెద్ద సమస్యలలో ఒకట్టై, దానిని సరిచేయు దిశలో ప్రతివ్యక్తి, ప్రతి సంస్థ మరియు ప్రతి ప్రభుత్వం కూడా ఆలోచన చేయాల్సి ఉంది.

## లింగ తారతమ్యం

జెండర్ లేదా లింగత్వం అనునది మహిళలు మరియు పురుషులు అని గుర్తించుకోవడానికి గల పరికల్పన అవుతుమది. లింగ అనన్యత ఒక వ్యక్తి ఆడ లేదా మగ అని గుర్తించుకొను ప్రజ్ఞ, నడవడిక, శారీరక లక్షణం మరియు వ్యక్తి జీవనపు ఇతర అంశాలతోని నిర్ధారణ అవుతుందే తప్ప కేవలం జీవపరంగా కాదు. అది స్త్రీ-పురుషులిద్దరికీ మరియు ఒకరికొకరికి సంబంధించి వారివారి హోదాను సూచిస్తుంది.

అయితే, అది లింగ సంబంధం అనగానే కేవలం మహిళగా భావించబడింది. అభివృద్ధి సిద్ధాం తాలలో లింగ పరికల్పనను సాధారణంగా మహిళల విషయాలను అధ్యయనం చేయడానికి ఉపయోగిం చబడుతుంది. ఎందుకనగా అభివృద్ధి ప్రక్రియ వలన ఎక్కువ సంఖ్యలో బయట మిగిలినవారు ఎక్కువ పిల్లలు మరియు మహిళలే. ఇలా ఉండటానికి అభివృద్ధిని లింగ సంబంధ దృష్టితో అర్థంచేసుకోవడం కొన్ని కారణాల కొరకు ముఖ్యమైనది.

## లింగ తారతమ్య విధానాలు

ప్రపంచంలోని అన్ని భాగాలలో లింగతారతమ్యం ఉంది. అయితే, అది అన్నివైపుల ఒకే విధం గాలేదు. అది అనేక రూపాలలో ఉంటుంది. లింగ సంబంధ అసమానత అనునది ఏక స్వరూప విషయం కాదు. అది సామాజిక సంబంధాలతో కూడి కిందివిధంగా మొత్తం అవుతుంది. స్త్రీ-పురుషుల మధ్యగల స్థూలమైన అసమానతలను అమర్త్య సేన్ కింది విధంగా గుర్తించారు.

**జనన ప్రమాణంలో అసమానతలు:** పురుష ప్రధాన సమాజంలో ఆడపిల్లల కంటే మగపిల్లలకు ప్రాధాన్యత ఎక్కువ. దీనివలన లింగాధారిత భ్రూణహత్యలు అనేక దేశాలలో సామాన్యం. అది ముఖ్యంగా తూర్పు మరియు దక్షిణాసియా, చైనా, దక్షిణ కొరియా, సింగపూర్ మరియు తైవాన్ దేశాలలో ఎక్కువగా కనబడుతోంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ప్రాథమిక సౌకర్యాలలో అసమానతలు:** ఒక్కొక్కసారి జనాభా లక్షణాలు మహిళలకు వ్యతిరేకంగా లేనప్పటికీ అది వేరే రీతిలో వ్యక్తమవుతుంది. ఆసియా, ఆఫ్రికా మరియు ల్యాటిన్ అమెరికాకు చెందిన అనేక దేశాలలో బాలురతో పోల్చినచో బాలికలకు పాఠశాలకు వెళ్ళేడి అవకాశాలు తక్కువ. అంతేగాక సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడానికి కూడా ఆడపిల్లలకు అవకాశాలు ఉండవు.

**అవకాశాలలో అసమానతలు:** ప్రాథమిక అవసరమైన పాఠశాల విద్యలో అంతగా అసమానతలు కనబడనప్పటికీ ఉన్నత విద్యలో అవకాశాలు బాలురతో పోల్చినప్పుడు ఆడపిల్లలకు తక్కువ. ఉన్నత విద్య మరియు వృత్తి తర్ఫీదులలోగల అనమానతలను యూరప్ మరియు ఉత్తర అమెరికాలోని కొన్ని దేశాలలో చూడవచ్చు.

**యాజమాన్యతలో అసమానతలు:** సమాజంలో ఆస్తి యాజమాన్యంలో స్త్రీ–పురుషుల మధ్య అసమానతలను చూడవచ్చు' ప్రాథమిక ఆస్తి (సొత్తు) అయిన ఇళ్ళు మరియు భూయాజమాన్యం లో కూడా లింగ అసమానతలున్నాయి. దీనివలన మహిళలు వాణిజ్య, ఆర్థిక కార్యాచరణాలే కాకుం డా కొన్ని సామాజిక కార్యాచరణాలలో కొనసాగడానికి సమస్య ఏర్పడుతుంది. ఈ అసమానతలు ప్రపంచమంతటా వ్యాపించినసూ స్థానిక తకనుగుణంగా మారుతుంది. ఉదాహరణకు భారతదేశం లో పిత్రార్జిత ఆస్తి హక్కు మగపిల్లల పరంగా ఉంది. అయితే, కేరళకు చెందిన నాయర్ సముదాయం లో పిత్రార్జిత ఆస్తికి బదులు మాతృ సంస్కృతి యొక్క (Matrilineal) ఆస్తి హక్కు ఉండటం చూడవచ్చు. ఇటీవల న్యాయాలయాల తీర్పుల ప్రకారం పత్రార్జిత ఆస్తిలో భారతీయ మహిళలు కూడా భాగం పొందవచ్చు.

**కుటుంబ అసమానతలు:** సామాన్యంగా కుటుంబాలలో లింగ సంబంధ అసమానతలు ఉండటం చూడవచ్చు. అది అనేక రూపాలను పొందియుంటుంది. కొన్ని కుటుంబాలలో లింగ పక్షపాతపు ఏదైనా గుర్తు లేకపోవడం. అనగా, మరణరేటులో, మగపిల్లల ప్రేమ, విద్య, ఉద్యోగం, మొదలగు వాటిలో అసమానతలు లేనప్పటికీ ఇంటి పనుల భారం మరియు పిల్లల పోషణ మహిళలకీ కేటాయించడాన్ని చూడవచ్చు.

> **కార్యాచరణం:**
>
> లింగ తారతమ్య పరిణామాలను గురించి పిల్లలతో సంవాదం చేయండి. రూపకం మరియు నాటకాలను పిల్లల ద్వారా చేయించండి.

**బాల్య వివాహాలు**

బాల్య వివాహాలు మన సమాజాన్ని తరతరాలుగా పీడిస్తున్న ఒక సామాజిక సమస్య అలాగయితే, బాల్యవివాహం అనగానేమో తెలుసుకుందాం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చట్ట ప్రకారం బాల్యవివాహం అనగా 18 సంవత్సరాలలోపు స్త్రీకి (బాలిక) లేదా 21 సంవత్సరాలలోపు బాలునికి పెళ్ళిచేస్తే దానిని ''బాల్య వివాహం'' అంటారు. ఇద్దరిలో ఎవరైనా ఒకరు చట్టం చెప్పేదానికంటే చిన్నవయస్సువారున్నచో అది బాల్యవివాహం. బాలునికి 21 సంవత్సరాలు నిండివుండాలి. లేదా బాలికకు 18 సంవత్సరాలు నిండివుండాలి. లేనట్లయితే అలాంటి వివాహం బాల్యవివాహం అవుతుంది. దీనికితోడు 18 సంవత్సరాలలోపు బాలికను ఎవరైనా పెద్దవారు పెళ్ళి చేసుకున్నచో అది బాల్యవివాహం అవుతుంది. బాలికకు పెళ్ళికావడానికి 18 సంవత్సరాలు పూర్తిగా నిండివుండాలి. అలాంటి పెళ్ళి మాత్రమే చట్ట బద్ధం. ఆవయస్సులోపల ఎవరికైనా పెళ్ళి జరిగినచో అది చట్టవ్యతిరేకం మరియు నేరం.

బాల్యవివాహం ఎందుకు చేయకూడదు అనగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్ళి చేస్తే అది చట్ట ప్రకారం నేరం. ఏదైనా స్త్రీకి 'పెళ్ళి' అను పద్ధతికిలోను కావాలంటే ఆమె శరీరం, మనస్సు, గర్భకోశం, మానసిక, బౌద్ధిక, మొత్తానికి శారీరక సామర్థ్యం పెరగడానికి 18 సంవత్సరాలు కావాలి. మానవ సమాజంలో వివాహం ప్రత్యుత్పత్తి ప్రక్రియ ప్రముఖ భాగం. దీనివలన స్త్రీ పెళ్ళి తరువాత 'గర్భం, ధరించడం 'శిశువును' పొందడం సహజం. ఆడపిల్లలు 'గర్భం' ధరించడం 'శిశువును' పొందడం సహజం. ఆడపిల్లలు 'గర్భం' ధరించడానికి వారి శారీరక మరియు మానసిక అభివృద్ధికి చాలా ముఖ్యం. వైద్య పరిశోధనల ప్రకారమే ఆడపిల్లలకు 'గర్భం' ధరించడానికి అనగా, గర్భకోశం సమర్థవంతంగా పెరగడానికి 18 సంవత్సరాలు కావాలి. అప్పుడు మాత్రమే అది భ్రూణమును 9 నెలలు సమర్థవంతంగా పెరగడానికి సాధ్యం. లేనట్లయితే, భ్రూణాని (శిశువు)కి సమస్య ఏర్పడి రక్తస్రావమై, భ్రూణం చనపోవు అవకాశాలే ఎక్కువ. చిన్న వయస్సులో 'గర్భం' ధరించడం వలన ప్రసూతి సమయంలో తల్లి మరణానికి లోనగు అవకాశాలు ఎక్కువ. దీని కారణంగా ఖచ్చితంగా స్త్రీకి 18 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్ళి చేయాలి. అని చట్టం చేయబడింది. దానికొరకు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్ళి చేయాలి.

పిల్లల శారీరక మరియు మానసిక పెరుగుదలకు ముందు చేయు వివాహాన్ని బాల్య వివాహం అని చట్టంలో పరిగణించి, శిక్షతో కూడిన నేరమని చెప్పబడింది. శారీరక మరియు మానసిక అభివృద్ధి లేకుండా, వారికి పుట్టే పిల్లల శారీరక పెరుగుదలతో కలిపి అన్నియు క్రుంగిపోతాయి. దాని కొరకు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చట్టంలో బాల్య వివాహాలను నిషేధించబడింది. దానిని అరికట్టడానికి ఏ చట్టంవుందో తరువాత చర్చిద్దాం. దాని కంటే ముందు బాల్య వివాహాలకు కారణాలు చర్చిద్దాం.

### బాల్య వివాహాలకు కారణాలు

1. బాల్య వివాహాలకు ప్రముఖ కారణం 'లింగ తారతమ్యం' స్త్రీ వేరే వాళ్ళ ఇంటికి వెళ్ళునది. ఆమెను త్వరగా పెళ్ళిచేసి పంపాలి. అను నమ్మకం 'ఆడ' మరియు 'మగ' పిల్లల మధ్యగల బేధభావాలు ప్రస్తుతం ఎక్కువగా బాల్యవివాహాలకు కారణమయ్యాయి. విశేషం ఏమనగా వ గతంలో బాల్యవివాహాలకు లోనైన వారందరూ వెనుకటి కుటుంబ విధానంలాగా దానినే వారందరూ వెనుకటి కుటుంబ విధానంలాగా దానినే కొనసాగిస్తున్నారు. 'బాల్యవివాహానికి' ప్రముఖ కారణం 'విద్య లేకపోవడం', బాలకార్మికతనం, పిల్లల సరఫరా మరియు అమ్మకం. చిన్న వయస్సులో 'పాఠశాల'కు వెళ్ళకుండా 'బాలకార్మికులు' అయినచో తరువాత నిరక్షరాస్యులై 'బాల్య వివాహం' లాంటి సమస్యకు లోనగుతారు. ఉదాహరణకు, 8వ తరగతి లేదా 10వ తరగతి వరకు చదివిన లేదా విద్యపొందిన పేద కుటుంబాలు తమ పిల్లలను 18–21 సం వత్సరాల లోపు పెళ్ళి చేయరు' అందువలన 18 సంవత్సరాల వరకు 'విద్య' ఎంత ముఖ్యమో తెలుసుకోవాలి.
2. చట్టం కనిష్ట స్థాయిలో అమలు మరియు వినియోగకొరత, విద్యా వ్యవస్థలో చట్టాల అమలు కొరత, విద్యకు సమాజం / సముదాయం / సర్వజనుల సహాయ నిరాకరణ, పిల్లల హక్కులు మరియు పిల్లల అభివృద్ధి కార్యక్రమాల దోష పూరితమైన అమలు.

### బాల్యవివాహ నిషేధ చట్టం – 2006

భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికి ఈ చట్టం వర్తిస్తుంది. కొన్ని సవరణల ద్వారా 2006లో బాల్య వివాహ నిషేధ చట్టం అమల్లోకి వచ్చింది. ఇంతకు ముందు 1929 మరియు 1986లో ఉండేది. అయితే భారతదేశ పిల్లల హక్కుల ఒడంబడికకు 1992 డిశంబర్ 11న సంతకం చేశాక, కొన్ని పిల్లల పర (స్నేహ) మార్పులతో క్రొత్త చట్టం అమల్లోకి తేవడమైంది.

స్త్రీ లేదా పురుషునిలో ఎవరైనా ఒకరు లేదా ఇద్దరూ చిన్నవారైనా అది నేరం. ఏదైనా చిన్న బాలికను ఎవరైనా పెద్దవారు పెళ్ళి చేసుకున్నచో, వారు శిక్షకు అర్హులు. ఇలాంటి బాల్య వివాహం జరిగినచో (పిల్లలను వదిలి) పెళ్ళి చేసిన, చేయించిన, కుమ్మక్కు నిచ్చిన, సహాయపడిన, పాల్గొన్న వారందరూ 2 సంవత్సరాల జైలు, 1 లక్ష జరిమానా, శిక్ష అనుభవించవలసి ఉంటుంది. ఈ చట్టంలో ఉన్న కాలం–9, 10, 11ల ప్రకారం బాల్యవివాహం చేయించిన పూజారి, వంటవారు, శామియానావారు, పోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్, వాద్య కారులు, వాహన చోదకులు మరియు పెళ్ళిలో పాల్గొన్న అందరూ నేరస్తులవుతారు.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ముఖ్యంగా పెళ్ళి చేసిన బాలుడు / బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు మరియు పెళ్ళిమంటపం ముఖ్యస్థులు కూడా నేరస్థులే. ఈ చట్టంలో పెళ్ళి పత్రిక టైప్ చేసిన, ముద్రించిన, ముద్రణాకారులు కూడా నేరస్థులేనని చెప్పుతోంది ఎందుకనగా 'బాల్యవివాహం' పిల్లల హక్కుల ఉల్లంఘన దానికి ఎవరైనా సహకరించినవారు లేదా దానిని ప్రశ్నించకుండా పాల్గొన్నచో లేదా మన సామాజిక బాధ్యతలను మరచిపోయినచో అది పిల్లల హక్కులు మరియు మానవ హక్కుల ఉల్లంఘన. అందువలన వారందరూ నేరస్థులే. ఈ దేశ ప్రజలు తనుసామాజిక బాధ్యత మరియు జవాబ్దారిని ఎవరూ మరచిపోకూడదని ఈ చట్టం స్పష్టం చేస్తోంది.

## బాల్యవివాహపు దుష్పరిణామాలు

పిల్లల సర్వతో ముఖాభివృద్ధి కుంఠితమై, వారు ప్రశ్నించు స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకుంటారు. దీని పరిణామంగా పిల్లల మీద అతిగా వేధింపులు, నిర్లక్షం, హింస, శోషణ, మరియు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి. పిల్లల అన్ని హక్కుల ఉల్లంఘన-బాల్యతనం, విద్య, వినోదం, మిత్రుల తిరుగాటకు భంగం, పౌష్టికాహారలోపం, రక్తహీనత, అనారోగ్యం, గర్భస్రావం, శిశుమరణాలు, తల్లిమరణాలకు కారణమవుతాయి. విశేషంగా ఆడపిల్లలు చిన్న వయస్సులో వితంతువు అయ్యే అవకాశం ఎక్కువ. ఆడపిల్లలు ఏ సామాజిక భద్రత లేకుండా అప్పుడప్పుడు వేధింపులకు లోనగు సందర్భాలు ఎక్కువ.

## బాల్య వివాహాలను అరికట్టడం ఎలా?

కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం సుమారు 47 వివిధ దశల అధికారులను "బాల్యవివాహ నిషేధాధి కారులు" అని నిర్దిష్టపరచింది. అందువలన ఎక్కడైనా బాల్యవిదాహం జరిగినప్పుడు మనం ఫిర్యాదు చేయవచ్చు. మొట్టమొదటిసారిగా పిల్లల సహాయవాణి 1098కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసేవారి ఫిర్యాదు చెప్పకుండా కూడ ఉండవచ్చు. స్థానికంగా మీ ఇంటి ప్రక్క ఏదైనా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, గ్రామ కార్యదర్శులకు, పంచాయితి అభివృద్ధి అధికారులకు, నగరంలో ఆరోగ్య పర్యవేక్షకులకు లేదా ఆ వ్యాప్తిలోని పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. వారం దరూ బాల్య వివాహ నిషేధాధికారులు. అనగా 'బాల్యవివాహం' జరుగకుండా చూచుకునేవారు. ఒకవేళ బాల్యవివాహం జరిగినచో, దానికి వ్యతిరేకంగా చర్యచేపట్టడానికి పోలీస్ స్టేషన్‌కు చట్టరీత్యా ఫిర్యాదు లేదా ప్రకరణ నమోదు చేయులవారు అవుతారు. దానితోపాటు తాలూకా / జిల్లాస్థాయి అధికారులందరూ బాల్యవివాహ నిషేధా ఢికారులవుతారు. వారికి ఏ సమయంలోనైనా బాల్య వివాహం గురించి ఫిర్యాదు చేయవచ్చు.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## బాల్య వివాహాలకు పరిష్కారాలు

**కార్యాచరణం:**

మీ స్నేహితులు ఎవరైనా బాల్యవివాహం అయ్యే పరిస్థితి కనబడితే వెంటనే పిల్లల హక్కుల రక్షణా సమితికి మరియు దాని సభ్యుల దృష్టికి తీసుకెళ్ళండి.

1. 18 సంవత్సరాల వరకు ఏ పిల్లలు పాఠశాల / కళాశాల విడచి పెట్టకుండా విద్యాభివృద్ధి కార్యక్రమాల అమలు అనగా 100% పిల్లలందరు పాఠశాలలో నమోదుకావాలి. హాజరాతితోపాటు 100% జనన నమోదు మరియు జనన ప్రమాణ పత్రాలు పొందడం నిర్బంధం చేయడం.
2. ఆడపిల్లల విద్యకు ఎక్కువ ప్రాధాన్యత, బాలికల బలవర్ధనం మరియు సబలీకరణ ప్రాధాన్యత, ఎక్కడైనా సరే బాల్యవివాహం జరిగిననూ తప్పకుండా ఫిర్యాదు చేయడం, ఖండించడం, ప్రశ్నించడం.

## పిల్లల సరఫరా మరియు అమ్మకం

ప్రస్తుతం, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సమాజంలో అంతేవేగంగా మంచి మరియు చెండు అంశాలు పెరుగుతున్నాయి. అందులో మానవ సమాజానికి చాలా పెద్ద సవాలైన ప్రపంచపు చాలాపెద్ద వేధింపు / దౌర్జన్యం మరియు శోషణ అనగా మానవ దొంగ రవాణా (Human Trafficking) ప్రస్తుతం ప్రపంచంలో శస్త్రాస్త్రాల దొంగ వ్యవహారం తరువాత రెండవ అత్యంత పెద్ద వ్యవహారం లేదా అమ్మకం అనగా 'మానవ దొంగ రవాణా'. మానవ దొంగ రవాణాలో 70 శాతం మంది మహిళలు మరియు పిల్లలే బలిపశువులు అవుతారు. ప్రతి సంవత్సరం రూ. 32 బిలియన్లత మానవ దొంగ రవాణాలో వ్యవహారం జరుగుతోంది. అని 2012-13లో ప్రపంచ సంస్థ అందాజు వేసింది.

భారతదేశంలో దేవదాసిలాంటి చెడ్డ పద్ధతికి పిల్లలను లోను చేయడం, బాల్యవివాహం చేయడం తరువాత వారిని లైంగిక జీతానికి పెట్టడం. మొదలగునవి కొన్ని పేద కుటుంబాలలో తల్లిదండ్రులకు తెలిసిన ప్రకరణలు. అయితే, కొన్ని ప్రకరణలలో ఊరిలో తిరుగుచున్న పిల్లలను అపహరించేవారు, బంధువుల మగపిల్లలు, ఆడ పిల్లలను ప్రేమిస్తునట్లు నాటకమాడి, పని ఇప్పించే భరోసానిచ్చి, పిలుచుకొనిపోయి, వ్యభిచార గృహాలకు అమ్ముతున్న ప్రకరణలు ఉన్నాయి. కన్నడ విశ్వవిద్యాలయ అభివృద్ధి అధ్యన పరిశోధనకు లోబడిన కొంతమంది యువతులు చెప్పి నట్లు, ముంబైలో ఘరవాలి కులైన (స్వంత లేదా బాడుగ) మహిళల తమ్ముళ్ళు, మగపిల్లలు ఊరిలో అపహరణ (కిడ్నాప్) పని చేస్తున్నారని చెప్పారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వారు చుట్టుప్రక్కల గ్రామాలలో తిరుగుతూ, ఆడ పిల్లలు ఉండి, సమస్యలున్న ఇండ్లను గమనిస్తూ, వారికి కొలత డబ్బులిచ్చి, వారి ఆడపిల్లలను సాగించుకొని వెళ్తారు. కొన్ని ప్రకరణలలో బాలికలనే నేరుగా పురమాయించి పిలుచుకొని వచ్చి వ్యభిచార గృహాలలో చేర్చిన ఉదాహరణలున్నాయి. ఇటీవల చిన్న బాలికలకు చాక్లెట్లతోపాటు ఏమేమో కొని ఇచ్చెడి, జాతరలు చూపెడి, సినిమా చూపెడి, క్రొత్త బట్టలు కొనిచ్చెడి ఆశలుచూపి పిలుచు కొనివెళ్ళి వ్యభిచార గృహాలకు అమ్మిన ప్రకరణలు కనబడుతున్నాయి. అభివృద్ధి అధ్యయన విభాగం పరిశోధనకు లోను చేసిన దేవదాసివారిలో 4 శాతం ప్రకరణలు చిన్న వయస్సులో సరఫలా అయినవారే. వాటి గురించి మనం ఎక్కువ జాగ్రత్తిగా ఉండాలి. అంతేగాక మన పాఠశాల చుట్టుప్రక్కల అపరిచితులు మనతో వ్యవహరించేటప్పుడు వారి నడవడికలను చాలా జాగ్రత్తగా గమనించాలి. వారి గురించి అనుమానం వచ్చినచో వెంటనే ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు తెలపాలి.

పిల్లల సరఫరా అనగానేమి? 18 సంవత్సరాల లోపు ఏదైనా వ్యక్తి (దేశం లోపల లేదా దేశం బయట) నియామకం, సరఫరా, ఆశ్రయం, రవాణాచేయడం, స్వాధీనపరబడం లేదా శోషణ ఉద్దేశం కొరకు జరుగు కృత్యాలను పిల్లల సరఫరా' అని అంటారు. సరఫరాకులో బడిన వారిలో 27 శాతం బల వంతపు శ్రమలో ఉన్నవారే. 27 శాతం ఇంటిపనులు, 46 శాతం లైంగిక శోషణ / లైంగిక వేధింపులకు లోనైనారు. బలవంతపు శ్రమకులోనైన పిల్లలను బిక్షాటనకు పంపడమైనది.

## పిల్లల సరఫరాకు / సాగించడానికి కారణాలు

బాల కార్మికతనం, బాల్యవివాహం, పాఠశాల వదిలేయడం, పేదరికం, కుటుంబాలలో పిల్లల గురించి నిర్లక్షం, జీత పద్ధతి, ప్రముఖ కారణాలు. అనిర్దిష్టవలసలు మరియు స్థళాంతరం. పెరుగుతున్న సంపర్క సాంకేతిక జ్ఞానం మరియు ఇంటర్ నెట్ వినియోగం, సామాజిక అసమానతలు, లింగ అసమానతలు, తారతమ్యాలు, నైపుణ్యాల కొరత, పెరుగుతున్న అప్పుల భారం, అసమాన వ్యాపార సంబంధాలు మొదలగునవి కారణాలవుతాయి.

**దుష్పరిణామాలు:** పిల్లల పర్వతోముఖాభివృద్ధికి ప్రమాదం, శారీరక మరియు లైంగిక శోషణకు బలి, పిల్లల మరణాలు మరియు గంభీరమైన రోగాల ప్రమాదం / హెచ్. ఐ.వి. / లైంగిక వ్యాధులు, అనవసర గర్భధారణలు, బలవంతపు గర్భధారణలు, హత్యలు, మాదక ద్రవ్యా లకు బలి మొదలగునవి మొత్తం సమాజ స్వార్థానికి కళంకం తెచ్చెడి సామాజిక సవాళ్ళు అయినాయి,

అనైతిక మానవ దొంగ రవాణా నిషేధ చట్టం – 1956ను సవరణ ఏదైనా శిశువు, మహిళ, మానవుడు దొంగ రవాణాను నిషేధిస్తుంది. దాని ప్రకారం ఏ పిల్లలను / మహిళలను డబ్బు లేదా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇతర ఏదైనా ఆశలకు ఒత్తిడిచేసి, చట్టవ్యతిరేకంగా ఒక స్థళం నుండి మరొక స్థళానికి ఏదోవిధంగా పిలుచుకొని వెళ్ళినచో అది పిల్లల / మహిళల సరఫరా అవుతుంది. అలాంటి వారిమీద ఐ.పి.సి – 370 ప్రకారం ప్రకరణ నమోదు చేసి, వారికి 10 సంవత్సరాలు లేదా జీవితకాల శిక్షకు గురిచేయడానికి అవకాశాలున్నాయి.

## కొన్ని పరిష్కార మార్గాలు

పిల్లల హక్కుల అమలు కొరకు మరియు బాల కార్మికత, బాల్యవివాహాలు, పిల్లల సరఫరా, పిల్లల మీద లైంగిక వేధింపులు ఇంకా ఇతర శోషణ నుండి విముక్తికొరకు కొన్ని చర్యలు చేపట్టవచ్చు.

1. అన్ని ప్రభుత్వ / అనుధానిత / అనుదాన రహిత పాఠశాలల్లో ఖచ్చితంగా "పిల్లల హక్కుల క్లబ్" నిర్మాణం చేసి అమలుకు లేవడం.
2. అన్ని ప్రభుత్వ / అనుదానిత / అనుదాన రహిత పాఠశాలల్లో ఖచ్చితంగా "పిల్లల సంరక్షణా సమితి" నిర్మాణం చేసి, అమల్లోకి లేవడం.
3. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతిసంవత్సరం ఖచ్చితంగా "పిల్లల గ్రామసభ"లను జరిపి ఆ గ్రామ పంచాయతి వ్యాప్తిలో 18 సంవత్సరాలలోపు పిల్లలందరి సమస్యల పరిష్కారానికి చర్య చేపట్టడం.
4. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, తాలూకా స్థాయి మరియు జిల్లా స్థాయిలో "పిల్లల హక్కుల రక్షణా సమితి" నిర్మాణం చేసి, ప్రతి రెండు నెలలకొకసారి సభ జరిపి, 18 సంవత్సరాలలోపు పిల్లలందరి సమస్యల పరిష్కారానికి చర్యలు.
5. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, తాలూకా స్థాయి మరియు జిల్లా స్థాయిలో ఖచ్చితంగా "మహిళలు మరియు పిల్లల సరఫరా మరియు అమ్మకాలనిలుపుదల" సమితి నిర్మాణం చేసి, ప్రతి రెండు నెలలకొకసారి మహిళలు మరియు పిల్లల సరఫరా సంఘటనలు జరగకుండా పరిశీలించడం. అందరు మహిళలు, పిల్లలకు సురక్షిత గ్రామ / తాలూకా / జిల్లాలుగా చేసి పంచాయతీలను బాలకార్మిక బాల్యవివాహం, పిల్లలు మరియు మహిళల సరఫరా ముక్త (రంగిత) పంచాయ తీరుగా చేయడం.
6. రాష్ట్రంలోని ప్రతి అంగనవాడి కేంద్రంలో ఒక "బాలికా సంఘుం" ప్రారంభించి అందులో 11–18 సంవత్సరాల ఆ కేంద్ర వ్యాప్తిలోని బాలికలందరిని కలిపి, సంఘటించి వారిలో లింగత్వం, లింగతారతమ్యం, లింగసమానత్వం, బాలకార్మికత, బాల్య వివాహం, పిల్లల సరఫరా,

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

లైంగిక వేధింపులు, సురక్షిత మరియు అసురక్షిత స్పర్శ, జీవన ప్రమాణ పత్రం, పాఠశాల విద్య మహత్వం, సూది మందులు, కౌమార దశవారికి పెరుగుదల, ఆరోగ్య విషయం, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ సమాచారం, పౌష్టికాహారం, మరుగుదొడ్ల వినియోగం, స్వచ్ఛత, పిల్లల హక్కులు, పిల్లల చట్టాలు, శాఖాపరమైన సౌకర్యాలు, శాఖలు మరియు ఇంకా ఇతర వివరాలిచ్చి బాలికలను సబలీకరించాలి.

పై ప్రముఖ అంశాలు ఇదివరకే ప్రభుత్వ ప్రకటనలూ ఆదేశాలు, ఆశయాలుగా ఉన్నాయి. వాటిని పిల్లలందరు, పెద్దలు, తల్లిదండ్రులు, శాఖలు, అధికారులు ఒకటిగా అమలు చేయాలి.

## అభ్యాసాలు

**I. కింది వాక్యాలలో ఖాళీ వదిలిన స్థళాలను సరైన జవాబులతో పూరించండి.**

1. రాజ్యాంగంలోని ____________ విధి పిల్లలను శ్రమపనికి గురిచేయడం చట్ట వ్యతిరేకంగా ప్రకటించింది.
2. "బాల్య వివాహ నిషేధ చట్టం" ____________ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది.
3. బాలకార్మికుల సంక్షేమం కొరకు ____________ లో "జాతీయ చట్టం / నీతి అమల్లోకి వచ్చింది.
4. ఆడ భ్రూణ హత్యలను నిషేధించిన చట్టలం ____________ లో అమల్లోకి వచ్చింది.
5. లైంగిక నేరస్థుల వలన "పిల్లల రక్షణా చట్టం" ____________ లో అమల్లోకి వచ్చింది.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులివ్వండి.**

1. భారతదేశ ఏవైనా రెండు సామాజిక సమస్యలను పేర్కొనండి.
2. బాల కార్మికులు అవగా ఎవరు?
3. ఆడ భ్రూణ హత్య అనగానేమి?
4. బాల్య వివాహం అనగానేమి?
5. లింగ తారతమ్యం అనగానేమి?
6. పిల్లల అమ్మకం మరియు సరఫరా అనగానేమి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**III.** **కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

1. బాలకార్మిక సమస్యకు కారణాలేవి? తెల్పండి.
2. బాల్యవివాహ పరిణామాలు ఏవి?
3. బాలకార్మిక సమస్య నిర్మూలనా విధానాలేవి? వివరించండి.
4. ఆడ భ్రూ హత్యల దుష్పరిణామాలేవి?
5. లింగతారతమ్య రకాలేవి?
6. ఆకలి యొక్క దుష్పరిణామాలను వివరించండి.

**IV.** **కార్యాచరణం.**

1. మీ ఊరి సామాజిక సమస్యలను పట్టీ చేసి వాటికి పరిష్కార మార్గాలను రాయండి.

**V.** **కార్యయోజనం.**

1. మీ పాఠశాలకు న్యాయ నిపుణులను ఆహ్వానించి / పిలిచి, బాల కార్మిక తనం బాల్యవివాహం, ఆడభ్రూణహత్యలు, లింగతారతమ్యం మొదలగు సామాజిక సమస్యల గురించి ఉపన్యాసం మరియు సంవాదాలు ఏర్పరచండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# భూగోళ శాస్త్రం

## అధ్యాయం-8

## భారతదేశ ఖనిజాలు మరియు శక్తి వనరులు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ఖనిజాల అర్థం మరియు ప్రాముఖ్యత.
- భారతదేశ ప్రముఖ ఖనిజాలు-వాటి ఉత్పత్తి, వ్యాపకం (పంపకం) మరియు ఉత్పాదన.
- శక్తి వనరులు-అర్థం మరియు ప్రాముఖ్యత.
- సాంప్రదాయ శక్తి మూలాలు-నేలబొగ్గు. పెట్రోలియం మరియు పరమాణు శక్తి.
- భారత దేశంలో విద్యుచ్ఛక్తి కొరత మరియు పరిష్కారాలు.

©KTBS Not to be republished

### ఖనిజాల అర్థం మరియు ప్రాముఖ్యత

ఖనిజం ఒక సహజ అజైవిక మూల మూలకం. అది నిర్దిష్ట రసాయనిక సంయోజనం మరియు భౌతిక ధర్మాలు కలిగియుంటుంది. ఉదా: ఇనుప ఖనిజం, మ్యాంగనీస్, బాక్సైట్ మొదలగునవి ఖనిజాలను భూమిలోపలనుండి బయటకు తీయు కార్యాన్ని ''గనుల పరిశ్రమ'' అంటారు.

ఖనిజాలు ప్రకృతి సేవ. ఒకదేశ సమృద్ధిలో వాటి పాత్ర మహత్తరమైనది. అవి పరిశ్రమలు, నిర్మాణకార్యాలు, రవాణా సంపర్కాల ప్రగతి, వ్యాపారం మరియు వాణిజ్యాల ప్రగతికి చాలా ఉపయోగకరం. కొన్ని ఖనిజాలు ఆర్థిక విలువతోకూడినవి. ఉదా: బంగారం, వజ్రాలు మొదలగునవి. భారతదేశం వివిధరకాల ఖనిజ వనరులు కల్గియుంది.

### ప్రముఖ ఖనిజాలు

**ఇనుప ఖనిజం:** ఇదొక ఇనుపాంశంగల లోహ ఖనిజం ఉక్కుపరిశ్రమలకు చాలా ప్రముఖ ముడి పదార్థం. భారతదేశంలో అపారమైన ఇనుప ఖనిజ నిక్షేపాలున్నాయి. అవి అనేక రాష్ట్రాలలో ఉన్నాయి. అయితే, కొన్ని రాష్ట్రాలలో సమృద్ధిగా వ్యాపించాయి. ఉదా: ఒడిశా, కర్నాటక, చత్తీస్ఘఢ్, జార్ఖండ్, తెలం

> **మీకివి తెలుసా?**
>
> **ముడిపదార్థం:** ఏ నిక్షేపం నుండి ఖనిజాన్ని పొందవచ్చో అదేముడిపదార్థం.
>
> **ఖనిజశాస్త్రం:** ఖనిజాలను గురించిన శాస్త్రీయ అధ్యయనం.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


గాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మరియు రాజస్తాన్. అవి ప్రముఖ ఇనుప ఖనిజం ఉత్పత్తి చేయు రాష్ట్రాలు.

ఒడిశా భారతదేశంలో అత్యధిక ఇనుప ఖనిజం ఉత్పత్తిచేయు రాష్ట్రం. ఈ రాష్ట్ర ఇనుప ఖనిజ నిక్షేపాలు ఎక్కువగా మయూర్భంజ్, కియోంజార్, సుందర్‌గడ్ మరియు కటక్ జిల్లాలలో లభిస్తాయి. ఛత్తీస్ గర్‌లోని బస్తార్, దుర్గ్ మరియు జబల్పూర్, జార్ఖండ్‌లోని సింగభూమ్, పలమావు, ధన్బాద్ మరియు హజారీబాగ్, కర్నాటకలోని సండూరు, హోసపేటె, కెమ్మణ్ణు గుండి మరియు కుదురేముఖ ప్రాంతాలు. ఇతర ప్రముఖ ఇనుప ఖనిజ నిక్షేపాలు గోవా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తర ప్రదేశ్‌లలో కూడా ఇనుప ఖనిజం లభిస్తుంది.




భారతదేశం ప్రపంచంలోని 4వ ప్రముఖ ఇనుప ఖనిజం ఉత్పత్తి చేయుదేశం. ఇది తన మొత్తం ఉత్పాదనలో 35 శాతం తన ఇనుము మరియు ఉక్కు పరిశ్రమల కొరకు ఉపయోగించు కుంటుంది. మిగిలిన ఖనిజాన్ని ఎగుమతి చేస్తుంది.

**మ్యాంగనీస్ ఖనిజం:** ఇది అత్యంత ప్రముఖమైన మిశ్రమలోహ ఖనిజం. దానిని ఎక్కువగా ఉక్కు తయారు చేయడానికి ఉపయోగించ బడుతుంది. అంతేగాక బ్యాటరీరంగులు, గాజు,




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


పింగాణి వస్తువులు మరియు క్యాలికో ప్రింటింగ్ కొరకు కూడా వినియోగించబడుతుంది. ప్రపంచంలో మ్యాంగనీస్ ఉత్పత్తి చేయు మరియు ఎగుమతి చేయు దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మరియు కర్నాటకలు భారతదేశ ప్రముఖ మ్యాంగ నీస్ ఉత్పత్తి చేయు రాష్ట్రాలు. వాటిలో ఒడిశా దేశంలోనే అధిక ప్రమాణం లో మ్యాంగనీస్ నిక్షేపాలు కల్గియున్న మరియు ఉత్పత్తి చేయురాష్ట్రం. ఈ రాష్ట్రంలోని సుందర్‌గడ్, కాలహండి మరియు కోరాపుట్ జిల్లాలలో ఉన్నత శ్రేణి మ్యాంగనీస్ నిక్షేపం లభిస్తున్నది.

**మీకివి తెలిసుండనీ?**

**బాక్సైట్:** ఈ శబ్దం లెస్‌బాక్స్ (Les Baux) పదంనుండి వచ్చింది. లెస్‌బాక్స్ స్థళం ఫ్రాన్స్‌లోని ఆర్లెస్ సమీపంలో ఉంది. అక్కడ మొట్ట మొదటిసారి బాక్సైట్ ముడిపదార్థం కనుగొనబడింది.

**అల్యూమినియం:** దీనిని "20వ శతాబ్దపు అద్భుత లోహం" అంటారు. ఎందు కనగా దానిని చాలా ఉద్దేశాల కొరకు ఉపయోగిస్తారు.

మహారాష్ట్రలోని నాగపూర్, భండార్, రత్నగిరి, మధ్య ప్రదేశ్‌లోని బాల్ఘాట్, చింద్వార, జబుల్పూర్ మరియు దివాస్. కర్నాటలోని ఉత్తర కన్నడ, శివమొగ్గ, బళ్ళారి, చిత్రదుర్గ మరియు తుమతూరు జిల్లాలు భారతదేశంలోని ఇతర ముఖ్య మ్యాంగనీస్ ఉత్పత్తి చేయు ప్రాంతాలు. తెలంగాణ, రాజస్తాన్, గుజరాత్, జార్ఖండ్ మరియు బిహార్ రాష్ట్రాలలో కూడా మ్యాంగనీస్ ఉత్పత్తి అవుతుంది.




ప్రపంచంలో భారతదేశం 5వ ప్రముఖ మ్యాంగనీస్ ఉత్పత్తి చేయుదేశం. భారతదేశం తన మిగులు మ్యాంగనీస్‌ను జపాన్, బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు బెల్జియం దేశాలకు ఎగుమతి చేస్తుంది.


**బాక్సైట్:** ఇది అల్యూమినియం విశాఖపట్టణ లోహతయారీకి అవసరమైన ముఖ్య ముడి పదార్థం. భారత దేశంలో విస్తారమైన బాక్సైట్ నిక్షేపాలున్నాయి. అవి ఎక్కువగా ఒడిశా, గుజరాత్, జార్ఖండ్ మహారాష్ట్ర, చతీస్‌ఘడ్, తమిళనాడు మరియు మధ్యప్రదేశ్‌లలో వ్యాపించాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




ఒడిశా భారతదేశంలోనే అత్యధిక బాక్సైట్ నిక్షేపాలు మరియు ఉత్పాదన రెండింటిలోను ప్రథమ స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో బాక్సైట్ నిక్షేపాలు ఎక్కువగా కాలహండి, కోరాపుట్, సుందరగడ్ మరియు సాంబల్పూర్ జిల్లాలలో వ్యాపించాయి ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్పూర్, దుర్గ్, సుర్గుజ, రాయపూర్ మహారాష్ట్రలోని రత్నగిరి, కొల్హాపూర్, థాణె మరియు సతార జార్ఖండ్‌లోని రాంచి, లోహర్దాగ్ మరియు పలమావు గుజరాత్‌లోని జామనగర్ జునాగఢ్, ఖేడ్ మరియు బావనగర్ మధ్యప్రదేశ్‌లోని శాహదోల్, మండల్ మరియు బాల్ఘాట్ ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి మరియు విశాఖపట్టణం తమిళనాడులోని సేలం మరియు నీలగిరి కర్నాటకలోని ఉత్తర కన్నడ, బెళగావి మరియు చిక్కమగళూరు జిల్లాలలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి.

**అభ్రకం:** ఇది ప్రముఖ అలోహ ఖనిజం. దీనిని చాలా పలుచటి రేకులుగా విభజించవచ్చు. అవి పారదర్శకం మరియు ఉష్ణ నిరోధక లక్షణం కలిగియుంటాయి. వాటిని ఎక్కువగా విద్యుత్ ఉపకరణ పరిశ్రమలు, టెలిఫోన్, విమానాల తయారి, స్వయం చోదక వాహన పరిశ్రమలు మరియు నిస్తంతు (wireless) సంపర్క మాధ్యమాలలో వినియోగించబడుతుంది. అభ్రక నిక్షేపాలు విస్తారంగా ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, జార్ఖండ్ మరియు బిహార్ రాష్ట్రాలలో వ్యాపించాయి. ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే ఎక్కువ అభ్రకం ఉత్పత్తి చేయు రాష్ట్రం. ఈ రాష్ట్ర ముఖ్య అభ్రకం లభించు ప్రాంతాలు నెల్లూరు, కృష్ణ, విశాఖ పట్టణం, గోదావరి మరియు అనంతపురం జిల్లాలు.

**మీకివి తెలిసుండనీ?**

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో లభించు అభ్రక నిక్షేపం లేత పచ్చరంగులో ఉంటుంది. దానిని హనిమైకా (Honey Mica) అని అంటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజస్థాన్ భారతదేశ రెండవ ముఖ్య అభ్రకం ఉత్పత్తి చేయు రాష్ట్రం. అక్కడ అభ్రకం జైపూర్, అజ్మీర్, బిల్వార్ మరియు ఉదయపూర్ జిల్లాలలో లభిస్తుంది. జార్ఖండ్‌లోని హజారిబాగ్, ధన్బార్, పలమావు, రాంచి మరియు సింగభూమ్ం బిహార్‌లోని గయా, ముంగైర్ మరియు బాగల్పూర్ జిల్లాలు ఇతర ప్రముఖ అభ్రకం నిక్షేపాలు గల ప్రాంతాలు. కొద్ది స్థాయిలో గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, కర్నాటక, తమిళనాడు మరియు ఛత్తీస్‌ఘడ్‌లలో కూడా అభ్రకం లభిస్తుంది.

భారతదేశం ప్రపంచంలోనే చాలా ఎక్కువ అభ్రకం ఉత్పత్తిచేయు మరియు ఎగుమతి చేయు దేశం. చాలా దేశాలలో కృత్రిమ అభ్రకం ఉత్పత్తి చేసుకోవడం వలన ఇటీవం అభ్రకం ఎగుమతి ప్రమాణం తక్కువ అయింది.

## 8.3 శక్తి వనరులు

**అర్థం మరియు ప్రాముఖ్యత:** విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అవసరమైన వనరులను శక్తి వనరులు అని అంటారు.

ఒక దేశ ఆర్థికాభివృద్ధి మరియు ప్రజల జీవన స్థాయి సంస్కరణకు శక్తివనరులు, చాలా అవసరం. పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం, రవాణా-సంపర్కం మొదలగువాటి ప్రగతిలో శక్తి వనరుల పాత్ర ముఖ్యమైనది.

శక్తి వనరులను వాటి స్వరూపాలాధారంగా సాంప్రదాయ మరియు అసంప్రదాయ శక్తివనరులుగా విభజించవచ్చు. సాంప్రదాయక శక్తి వనరులు నేలబొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మొదలగునవి. వాటిలో చాలామటుకు ముగిసిపోయేవి. అసంప్రదాయ శక్తివనరులు-సౌరశక్తి, పవనశక్తి, ఉబ్బు పెరుగుదల శక్తి, భూగర్భశక్తి, జైవిక వాయువు మొదలైనవి. భారతదేశానికితన విద్యుత్ కొరత సమస్య నివారణకు అసంప్రదాయ శక్తి వనరుల వినియోగం మరియు అభివృద్ధి అవసరం.

**నేలబొగ్గు:** నేలబొగ్గు వృక్షావశేషాలుగల ఇంధన ఖనిజం. వేలాది సంవత్సరాల క్రిందట భూగర్భంలో కలిసిపోయిన వృక్షావశేషాలు అధిక ఉష్ణోగ్రత మరియు పీడనం వలన నేలబొగ్గుగా పరివర్తన చెందింది. అందువలన నేలబొగ్గులో ఎక్కువగా కార్బన్ సంయోజనం చెందివుంటుంది.


**ప్రాముఖ్యత:** నేలబొగ్గు భారతదేశ ప్రముఖ శక్తివనరు. దేశంలో వినియోగించు మొత్తం విద్యుచ్ఛక్తిలో 67 శాతం నేలబొగ్గు మూలంవుండి, నేలబొగ్గు నుండి అనేక ఉపవస్తువులు కూడా లభిస్తాయి. ఉదా: అమోనియం, కోల్‌తార్, కోల్‌గ్యాస్, బెంజాల్, న్యాప్తలీన్, సేఫిర్ మొదలగునవి. వాటిని వివిధ పరిశ్రమల ముడి పదార్థాలుగా వినియోగిస్తారు. ఉదా: రంగులు, ప్లాస్టిక్, కృత్రిమ నార, కృత్రిమ రబ్బర్ మొదలగునవి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




భారత దేశంలో నేలబొగ్గు నిక్షేపాలు రెండు యుగాలకు సంబంధించినది. అందువలన గోండ్వాన మరియు టర్షియా నేలబొగ్గు నిక్షేపాలుగా విభజించబడింది. అనగా, గోండ్వాన నేలబొగ్గు నిక్షేపాలుగల ప్రదేశం విశాలమైనది మరియు ప్రముఖమైనది.

**వ్యాపకం (వంపకం) మరియు ఉత్పాదన:** భారతదేశంలో నేలబొగ్గు నిక్షేపాలు ఎక్కువగా కొన్ని రాష్ట్రాలలో వ్యాపించాయి. ఉదా: జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్. ఈ రాష్ట్రాలు భారతదేశ మొత్తం నేలబొగ్గు నిక్షేపాలలో 96 శాతం కల్గియున్నాయి. అస్సాం, మేఘాలయ, మరియు నాగాల్యాండ్‌లలో కూడా నేలబొగ్గు నిక్షేపాలు లభిస్తున్నాయి. ప్రపంచంలో నేలబొగ్గు ఉత్పత్తి చేయు ముఖ్య దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది.

**మీకివి తెలిసుండనీ?**

వివిధ ఉపయోగాలాధారంగా నేలబొగ్గును 'నల్లబంగారం' అంటారు.

## పెట్రోలియం

పెట్రోలియం ముఖ్యంగా హైడ్రోకార్బన్‌లగల ఖనిజతైలం. ఇదొక చాలా ప్రముఖ ఇంధనం చాలా పరిశ్రమలకు ముడి పదార్థాలను ఒదిగించు మూలం. వాణిజ్య దృష్టిలో ముఖ్య శక్తిమూలం మరియు దీనిని ఎక్కువగా రవాణాలో వినియోగించబడుతుంది. కృత్రిమ రబ్బర్, కృతిమ పట్టు, ఔషధాలు, రసాయనిక ఎరువులు, రంగుల తయారీమొదలైన పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలను ఒదిగిస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### పెట్రోలియం వ్యాపకం (వంపకం):


భారత దేశంలో పెట్రోలియం నిక్షేపాలు ఎక్కువగా బాంబేహై, గుజరాత్, అస్సాం, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో వ్యాపించాయి.

బాంబెహై తైల ప్రదేశంలో విస్తారమైన తైలనిక్షేపం ఉంది. ఇది భారతదేశంలోనే ఎక్కువ ముడి తైలం ఉత్పత్తి చేయు ప్రదేశం రెండవ ప్రముఖ తైలం ఉత్పత్తిచేయు ప్రదేశం గుజరాత్‌లో ఉంది.

**మీకివి తెలుసా?**

- 'Petra' మరియు 'Oleum' అను రెండు ల్యాటిన్ శబ్దాలనుండి 'Petroleum' పదం రూపించబడినది. 'Petra' అనగా 'రాయి' 'Oleum' అనగా తైలం అని అర్థం. అందువలన పెట్రోలియమ్‌ను రాతినూనె అని కూడ పిలువవచ్చు.
- వినియోగం మరియు విలువ ఆధారంగా పెట్రోలియమ్‌ను 'ద్రవబంగారం' అని కూడా అంటారు.

**దాని ముఖ్య తైల ప్రదేశాలు:** అంకలేశ్వర్, క్యాంబె, కలోల్, నేగాం, మహ్సేన. భారతదేశంలో పెట్రోలియం నిక్షేపాన్ని మొట్టమొదట అస్సాంలోని 'మాకుం' అనుచోట కనుగొనబడింది. అందువలన ప్రారంభంలో పెట్రోలియం ఉత్పాదనలో అస్సాం మొదటి స్థానంలో ఉండేది. ప్రస్తుతం మూడవ స్థానంలోనికి వచ్చింది. అక్కడి ప్రముఖతైల ప్రదేశాలు. దిగ్బాయ్, నహర్కాతియా, మోరాన్, హుగ్రిజన్, సిబ్సాగర్ మరియు రుద్రసాగర్‌లు. దేశంలోని ఇతర తైలప్రదేశాలు. గోదావరి, కృష్ణా మరియు కావేరి నదీలోయలు మరియు ముఖజ భూములలో ఉన్నాయి.




పెట్రోలియం ఉత్పాదనలో భారతదేశం మహత్వం పొందలేదు. అందువలన తన అపారమైన అవసరాలు తీర్చుకోవడానికి పెద్ద మొత్తంలో పెట్రోలియంను దిగుమతి చేసుకుంటుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**జల విద్యుచ్ఛక్తి:** దుమికే నీటి వేగంనుండి ఉత్పత్తిచేయు విద్యుత్‌ను 'జల విద్యుచ్ఛక్తి' అంటారు. అది నవీకరించగల, చౌకదరకు లభించు, నేలబొగ్గు అలాగే పెట్రోలియంల కంటే అధిక ఉష్ణం మరియు శక్తి నిచ్చేడివంటిది. దానిని వినియోగించడం వలన యంత్రాలు శుభ్రంగా ఉంటాయి. దాని ప్రసరణ కూడా సులభం.

భారతదేశం తగిన ప్రమాణంలో నేలబొగ్గు, పెట్రోలియం మరియు సహజవాయువులు లాంటి శిలాజ ఇంధనాలు కల్గిలేదు. అందువలన జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదనాభివృద్ధి చాలా అవసరం దానితో పాటు దేశంలో జలవిద్యుచ్ఛక్తి అభివృద్ధికి అవసరమైన అంశాలు అనుకూలంగా ఉన్నాయి.

భారతదేశంలో మొట్టమొదట (1897) జలవిద్యుచ్ఛక్తి తయారీ కేంద్రం పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో స్థాపించబడింది. అయితే, వాస్తవ జలవిద్యుత్ ఉత్పాదన కావేరినదికి శివనసముద్రంలో (1902) నిర్మించిన జల విద్యుదాగారంతో ప్రారంభమైంది. భారతదేశంలోని ప్రముఖ జలవిద్యుచ్ఛక్తి తయారీ కేంద్రాలు

**కర్నాటక** : శివన సముద్రం, శరావతి, లింగనమక్కి, ఆల మట్టి, కాళి మరియు భద్రా.

**తమిళనాడు:** మెట్టూరు, పైకార, పాపనాశం, పెరియూర్, మొయార్, కుందా మరియు కొడయార్.

**మహారాష్ట్ర** : ఖోపోలి, భీవ్‌పురి మరియు భీరా జల విద్యుత్ కేంద్రాలు.

**ఒడిశా** : హిరాకుడ్, భీమ్‌కుండ్, బాలిమెల మరియు రిగాలి.

**ఆంధ్రప్రదేశ్:** శ్రీ శైలం మరియు రామపాద సాగరం.

**తెలంగాణ** : నిజామ్ సాగర్, నాగార్జున సాగర్ మరియు సీలేరు.

**కేరళ** : ఇడక్కి, సబల్‌గిరి, పల్లివాసల్ మరియు పరాంబి కులం.

**ఇతరం** : గుజరాత్‌లోని యుక్తై, కాడన జార్ఖండ్‌లోని సువర్ణరేఖా, మైథాన్, తిలైయా, పంచత్‌హిల్ పంజాబ్‌లోని భాక్రా–నంగల్, బిహార్‌లోని కోసి, మధ్య ప్రదేశ్‌లోని గాంధిసాగర్.

## పరమాణు శక్తి

పరమాణు కణాలతో తయారుచేయు విద్యుచ్ఛక్తిని పరమాణు శక్తి అంటారు. భారతదేశంలో విద్యుచ్ఛక్తి అవసరం పెరిగింది. ఈ అవసరాన్ని ఒదిగించు విద్యుత్ ఉత్పాదన కావడంలేదు. అందువలన భారతదేశం పరమాణుశక్తిని ఉత్పత్తిచేయు పథకాలు చేపట్టింది.

భారతదేశంలో విస్తారమైన పరమాణు ఖనిజాలున్నాయి. ఉదా: యురేనియం మరియు థోరియం. అవి పరమాణు విద్యుత్ తయారీకి కావాలి. అలాగే భారతదేశంలో అవసరమైన సాంకేతిక

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

జ్ఞాన సౌకర్యముంది భారతదేశ మొట్టమొదటి ఎరమాణు విద్యుత్ తయారీ కేంద్రం తారాపురం అనుచోట (1969) స్థాపించబడింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 7 పరమాణు విద్యుత్ కేంద్రాలున్నాయి. అవి: (1) మహారాష్ట్రలోని తారాపురం, ముంబాయి సమీపం, (2) రాజస్తాన్‌లోని కోటాసమీపంలోని రాణాప్రతాప్ సాగర్, (3) తమిళనాడులోని చెన్నై సమీపంలోని కల్పాకం, (4) ఉత్తరప్రదేశ్‌లోని నరోరా, (5) గుజరాత్‌లోని కాక్రపార, (6) కర్నాటకలో కారవార సమీపంలోని కైగా మరియు (7) తమిళనాడులోని కుందన్ కులం.

> **మీకిది తెలిసుండనీ!**
>
> **శిలాజ ఇంధనాలు:** సస్యాలు మరియు జంతువుల అవశేషాలు శిథిలీకరణం (క్రుళ్ళడం) వలన fossilized సృష్టియైన ఏదైనా ఇంధనం శిలాజ ఇంధనం అవుతుంది.

**అసంప్రదాయ శక్తి వనరుల అవసరం:** భారతదేశంలో అపరిమితమైన అసంప్రదాయ శక్తి మూలాలు లభిస్తున్నాయి. అవి నవీకరించవచ్చు. కాలుష్య రహితమైనవి మరియు పర్యావరణ మిత్రులులాంటివి. వాటిని సులభంగా నగర మరియు గ్రామీణ ప్రదేశాలకు సరఫరాచేయవచ్చు. వాటి ఉత్పాదనతో దేశ విద్యుత్ కొరతను తీర్చుకోవచ్చు. భారతదేశంలో ఇటీవల విద్యుచ్ఛక్తి వినియోగ ప్రమాణం పెరిగింది. అందువలన అత్యవసరంగా పర్యాయ శక్తి వనరులను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది.

**విద్యుచ్ఛక్తి కొరత:** ఇటీవలి రోజులలో భారతదేశం ఎదుర్కొంటున్న చాలా సమస్యలలో విద్యుత్ కొరత కూడా ఒకటి. దీనికి ముందు ప్రస్తావించినట్లుగా అవసరాలకు తగ్గట్టు విద్యుత్ ఉత్పాదనకావడంలేదు. దీనివలన విద్యుత్ కొరత ఏర్పడింది. దానివలన దేశంలోని పరిశ్రమలు, వ్యవసాయం, రవాణా, వ్యాపారం మొదలైన వాటిమీద ప్రతికూల పరిణామాలు ఏర్పడుతున్నాయి.

**కారణాలు:** భారతదేశ విద్యుత్ కొరతకు ప్రముఖ కారణాలు: (i) దేశంలో తక్కువ పెట్రోలియం నిక్షేపాలు మరియు తైలంకొరత, (ii) తక్కువ శ్రేణి నేలబొగ్గు, (iii) అకాల వర్షం మరియు జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి నీటి కొరత. (iv) ప్రసరణ ప్రక్రియలలో జరిగే విద్యుత్ నష్టం, (iv) అసంపదా శక్తి వనరులు తక్కువగా వినియోగించడం.

**పరిష్కారాలు:** విద్యుచ్ఛక్తి పరిష్కారాలేవనగా: (i) నేలబొగ్గు మరియు పెట్రోలియంల ఉత్పాదన పెంచడం (ii) నేలబొగ్గు మరియు పెట్రోలియలంలకు బదులుగా ఇతర పర్యాయ శక్తి మూలాలు వినియోగానికి చర్యలు చేపట్టడం (iii) జల విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఎక్కువగా ప్రాముఖ్యతనివ్వడం (iv) అసంప్రదాయ శక్తి వనురులను ఎక్కువగా వినియోగించడం.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. వదిలిన ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. అత్యంత ప్రముఖ మిశ్రమలోహం ______________.
2. అల్యూమినియం యొక్క ప్రముఖ ముడి పదార్థం ______________.
3. అత్యంత ప్రముఖ అలోహ ఖనిజం .
4. వృక్షావశేష ఇంధనం ______________.
5. శివనసముద్రం జల విద్యుత్ కేంద్రం ______________ రాష్ట్రంలో ఉంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

1. ఖనిజాలు మరియు గనుల పరిశ్రమకు నిర్వచనాలివ్వండి.
2. మ్యాంగనీస్ ఖనిజ ప్రముఖ ఉపయోగాలేవి?
3. భారతదేశంలో బాక్సైట్ ఉత్పత్తిచేయు ప్రముఖ రాష్ట్రాలను పేర్కొనండి.
4. శక్తి వనరుల అర్థం మరియు భారతదేశంలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించండి.
5. భారతదేశంలో పెట్రోలియం వ్యాపకం (పంపకం) గురించి వివరించండి.
6. భారతదేశ పరమాణు విద్యుత్ తయారీ కేంద్రాలను పేర్కొనండి.
7. తమిళనాడులోని ప్రముఖ జలవిద్యుత్ కేంద్రాలను తెల్పండి.

**III. కార్యాచరణాలు**

1. భారతదేశ భూపటం గీచి, అందులో పెట్రోలియం మరియు పరమాణు విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలను గుర్తించి, పేర్కొనండి.
2. భారతదేశ భూపటం గీచి, అందులో ప్రముఖ జలవిద్యుత్ కేంద్రాలను గుర్తించండి.

**V. కార్యయోజనం**

1. భారతదేశంలో లభించు జనిజాల నమూనా (శాంపిల్) లను సేకరించి, వాటి గురించి టిప్పణి రాయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-9

# భారతదేశ రవాణా మరియు సంపర్కం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- రవాణా అర్థం మరియు ప్రాముఖ్యత.
- భారతదేశంలో రవాణా విధానాలు.
  1) భూరవాణా మరియు రకాలు.
  2) జలరవాణా మరియు రకాలు.
  3) వాయు రవాణా మరియు రకాలు.
- సంపర్క మాధ్యమం: అర్థం, ప్రాముఖ్యత మరియు రకాలు.

©KTBS Not to be republished

## రవాణా అర్థం మరియు ప్రాముఖ్యత

**అర్థం:** సరుకులు, సేవలు మరియు ద్వితీయ, తృతీయ రంగ మానవ కార్యాచరణాల పరిస్థితులన్నింటి అభివృద్ధిలో రవాణా వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తుంది. అందువలన "ఒక జాతీయ వ్యవస్థలో వ్యవసాయం మరియు పరిశ్రమల శరీరం మరియు అస్థిపంజరాలైతే రవాణా మరియు సంపర్క మాధ్యమ జాలం రక్తనాళాలున్నట్లు" అను జాతీయం ఉంది.

సమర్థనీయ మరియు చౌకదర రవాణా సౌకర్యం వనరులు మరియు వ్యవసాయాభివృద్ధికి సహాయపడుతుంది. ఇది పారిశ్రామిక ప్రగతికి ఉత్తేజనం, మార్కెట్ విస్తరణ, దేశీయ మరియు విదేశీ వ్యాపారాభివృద్ధి, ఉద్యోగ సృష్టి, ప్రజల ఆదాయం మరియు జీవన స్థాయిల సంస్కరణలు, పర్యాటకానికి ప్రోత్సాహం మరియు రక్షణా దళాలకు సహాయపడుతుంది.

## రవాణా రకాలు

భారతదేశ వివిధ రవాణా సౌకర్యాలు (మాధ్యమాలు) తెలుసుకోవడానికి కింది చార్టు సహాయపడుతుంది.

**రవాణా**

**భూమార్గాలు**
(i) రోడ్డు మార్గాలు
(ii) రైలు మార్గాలు
(iii) పైపు మార్గాలు

**జలమార్గాలు**
(i) లోపలి ప్రాంత మార్గాలు
(ii) సముద్ర మార్గాలు

**వాయుమార్గాలు**
(i) జాతీయ మార్గాలు
(ii) అంతర్జాతీయ మార్గాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 1. భూమార్గాలు

**(i) రోడ్డు మార్గాలు (రోడ్డు రవాణా):** రోడ్లు చాలా ప్రాచీన మరియు సార్వత్రిక రవాణా మాధ్యమాలు. అవి ఒక దేశ ఆర్థికాభివృద్ధిలో మహత్తరమైన పాత్ర వహిస్తాయి. భారతదేశం గ్రామ ప్రధానదేశం మరియు వ్యవసాయ ప్రధాన దేశం. దేశంలోని వ్యవసాయం మరియు గ్రామీణ పరిశ్రమల ప్రగతికొరకు రోడ్లు చాలా సరైనవి.

రోడ్లను అడవులు మరియు గుట్టలు–కొండలలో కూడా నిర్మించవచ్చు. అవి చాలాదూరపు లేదా ఎక్కడో ఉన్న స్థళాలను పట్టణాలు మరియు నగరాలకు సంపర్కం కల్పిస్తాయి. ఇంటింటికి సేవలు కల్పిస్తాయి. రైలు సంచారం, ఓడరేవు మరియు విమానాశ్రయాలకు సంపర్కం కల్పిస్తాయి. అవి పర్యాటక, వ్యాపారం, మరియు వాణిజ్యం అలాగే పారిశ్రామికాభివృద్ధికి ఎక్కువ సహాయపడుతాయి. ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. రక్షణ శాఖలో, అందులోను సరిహద్దు ప్రదేశాలలో రోడ్లు ఎక్కువగా ఉపయోగపడుతాయి.

### రోడ్ల రకాలు

1. **రోడ్లు నిర్మాణ రకాలాధారంగా రెండు విధాలుగా విభజించవచ్చు. అవి:-**
   (i) పక్కారోడ్లు: ఇవి సిమెంట్ కాంక్రీట్ లేదా డాంబర్‌తో నిర్మించబడుతాయి.
   (ii) కచ్చారోడ్లు: ఇవి కంకర మరియు మట్టితో నిర్మించిన రోడ్లు. అవి ఎక్కువగా గ్రామీణ ప్రదేశాలలో ఉన్నాయి. వాటిని ఆధునీకరించడానికి చాలా చర్యలు చేపట్టబడ్డాయి. ఈ దిశలో ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన'ను చేపట్టడమైంది.

2. **నిర్మాణం మరియు నిర్వహాశాలాధారంగా రోడ్లను కింది విధంగా ఐదు రకాలు విభజించబడినవి:**
   (i) సువర్ణ చతుష్కోన మరియు సూపర్ రహదారులు
   (ii) జాతీయ రహదారులు
   (iii) రాష్ట్ర రహదారులు
   (iv) జిల్లా రోడ్లు
   (v) గ్రామీణ రోడ్లు

**(i) సువర్ణ చతుష్కోన మరియు సూపర్ రహదారులు:** నాలుగు నుండి ఆరు పథాలుగల ఉత్తమ రోడ్ల నిర్మాణ పథకం. ఇది 1999లో ప్రారంభమైంది. ఈ రహదారి జాలం దేశంలోని ప్రముఖ నగరాలు, సాంస్కృతిక మరియు పారిశ్రామిక కేంద్రాలను సంపర్కిస్తాయి. ఇవి ఢిల్లీ – జైపూర్ – అహ్మదాబాద్ – సూరత్ – ముంబాయి – పూణె – బెంగళూరు – చైన్నై – విశాఖపట్టణం –



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

భువనేశ్వర్ – కోల్కత్తా – అలహాబాద్ – కాన్పూర్ – ఢిల్లీలతో సంపర్కం కల్పించడం.

సూరపర్ రహదారి రెండు భాగాలుగా విభజించబడింది. (ఎ) ఉత్తర–దక్షిణ కారిడార్: ఇది శ్రీనగర్ నుండి కన్యాకుమారివరకు వ్యాపించింది. (బి) తూర్పు–పశ్చిమకారిడార్: ఇది అస్సామ్‌లోని సిల్చార్‌నుండి గుజరాత్‌లోని పోరుబందర్‌వరకు వ్యాపించింది. ఇవి అనేక ముఖ్య నగరాలు, పారిశ్రామిక కేంద్రాలు మరియు ఓడరేవులను సంపర్కిస్తాయి.

ఈ రహదారుల నిర్మాణం మరియు నిర్వహణా కార్యం భారతీయ జాతీయ రహదారుల ప్రాధికారానికి (మండళి) చెందుతుంది.

**(ii) జాతీయ రహదారులు:** ఈ ప్రముఖ రోడ్లు రాజధానినుండి ప్రముఖ ఓడరేవులు, జాతీయ ప్రాముఖ్యతగల ముఖ్య నగరాలు, పట్టణాలతో సంపర్కం కల్పిస్తాయి. వాటి నిర్మాణం మరియు నిర్వహణ కేంద్ర ప్రజాపనుల శాఖకు సంబంధించినది.




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(iii) రాష్ట్ర రహదారులు:** ఇవి రాష్ట్ర రాజధానులతో జిల్లా కేంద్రాలు మరియు జాతీయ రహదారులకు సంపర్కం కల్పిస్తాయి వాటి నిర్మాణం మరియు నిర్వహణ రాష్ట్ర ప్రజాపనుల శాఖకు (PWD) చెందుతుంది.

**(vi) జిల్లా రోడ్లు:** వాటి నిర్వహణ జిల్లాపంచాయతీకి చెందుతుంది అవి తాలూకా కేంద్రాలను, రాష్ట్ర రహదారులు, రైలు రవాణా మొదలగువాటితో సంపర్కిస్తాయి.

**(v) గ్రామీణ రోడ్లు:** ఇవి ప్రతిగ్రామాన్ని పరస్పరం సంపర్కించడమేగాక, పట్టణాలు మరియు మార్కెట్ కేంద్రాలతో సంపర్కం కల్పిస్తాయి. వాటిలో చాలామటుకు కచ్చా రోడ్లు ఉండి, వర్షా కాలంలో సంచారానికి కష్టం. పక్కా వాటిని రోడ్లుగా పరివర్తించు ప్రయత్నం జరిగింది.

> **మీకివి తెలుసా?**
> - నెం:7 జాతీయ రహదారి భారతదేశంలోనే చాలా పొడవైనది.
> - మనాలి–లేహ్ రోడ్డు ప్రపంచంలోనే చాలా ఎత్తులోగల రోడ్డు.

**సరిహద్దు రోడ్లు:** దేశ సరిహద్దు ప్రదేశంలో రక్షణాదళాల వినియోగానికి నిర్మించిన రోడ్లను 'సరిహద్దు రోడ్లు' అంటారు. అవి పాకిస్తాన్, నేపాల్, భూటాన్, బాంగ్లాదేశ్ మరియు మయన్మార్‌లను పొందుకున్న భారతదేశ సరిహద్దు పొడవునా కనబడుతాయి. వాటి నిర్మాణం–నిర్వహణ 'సరిహద్దు రోడ్ల అభివృద్ధి మండళి'కి చెందుతుంది.

**(ii) రైలు మార్గాలు (రైలు రవాణా):** రైలు మార్గాలు భారతదేశ మరొక ప్రముఖ భూరవాణా మాధ్యమం అవి భారమైన సరుకులు మరియు పెద్ద మొత్తంలో ప్రయాణికులను దూర ప్రాంతాలకు సాగించడానికి చాలా ఉపయోగకరమైనవి. అవి వ్యవసాయం, పరిశ్రమలు మరియు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో ప్రముఖ పాత్రవహిస్తున్నాయి. అంతేగాక దేశ వ్యాపారం మరియు పర్యాటకాభివృద్ధికి కూడా సహాయపడుతున్నాయి.

భారతదేశంలో రైలు మార్గాల నిర్మాణం ఆంగ్లేయుల కాలంలో ప్రారంభమైంది. కరువు పీడిత ప్రాంతాలకు ఆహారధాన్యాలు, మేత మరియు సేనా దళాలను ఒకచోటనుండి మరొకచోటకు తీసుకెళ్ళడానికి రైలు మార్గాల నిర్మాణ ఉద్దేశ్యంగా ఉండేది. భారతదేశ మొదటి రైలు మార్గం 1853లో బాంబె మరియు థాణె మధ్య నిర్మాణమయింది. తరువాత కోల్కతా–రాణిగంజ్ (1854) చెన్నై–అరక్కోణం ప్రాంతాలలో నిర్మాణమయ్యాయి.

రైలు మార్గాలు భారతదేశ చాలాపెద్ద సార్వజనిక పరిశ్రమ ప్రస్తుతం దేశంలో 64,015 కి.మీ. పొడవు రైలు మార్గాలుండి. సుమారు 7031 రైల్వేస్టేషన్‌లు ఉన్నాయి. సమర్థనీయమైన పరిపాలనా వ్యవస్థ కొరకు భారతీయ రైల్వేను 16 మండలాలుగా విభజించబడింది. సురక్షత మరియు సుఖకరమైన రైలు ప్రయాణం కొరకు చాలా చర్యలు చేపట్టబడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

> **మీకిది తెలుసా!**
>
> హజిరా-విజయపురం-జగదీశపురం (HBJ) వాయువు పైపు మార్గం భారతదేశం లోనే పొడవైనది (2300 కి.మీ)

**(iii) పైపు మార్గాలు:** క్రొత్త భూమార్గ విధానం పైపు మార్గాలను నేలలోపల వేయబడివుంటుంది. విశేషంగా ముడితైలాన్ని తైలశుద్ధీకరణ కేంద్రాలకు, సహజ వాయువు మరియు ముద్ద రూపంలో ఖనిజాలు సాగించడానికి పైపు మార్గాలు వినియోగించబడుతాయి. భారతదేశ మొత్తం 35,676 కి.మీ. పొడవుగల పైపు మార్గాలున్నాయి.

సముద్రయాన దేశాలలో భారతదేశం కూడా ఒకటి జలసంచారం పడవలు మరియు తెడ్డులతో నౌకాయాన సౌకర్యం కల్పిస్తుంది. జలమార్గాలను రెండు రకాలుగా విభజించవచ్చు.

(i) లోపలి ప్రాంత జలమార్గం (ii) సముద్ర జలమార్గం.

**(i) లోపలి ప్రాంత జలమార్గం:** లోపలిప్రాంత జలసంచారం నదులు, సరోవరాలు, వెనుకనీరు మరియు కాలువల ద్వారా సాగుతుంది. వెనుకటి కాలంలో లోపలి ప్రాంత జల రవాణా భారతదేశ రవాణా మధ్యలో ప్రాముఖ్యత కల్గియుండేది. ప్రస్తుతం రోడ్లు మరియు రైలు మార్గాల ప్రగతి వలన దాని మహత్వం తక్కువ అయింది. భారతదేశంలోలోపలి ప్రాంత జలమార్గం ముఖ్యంగా కొన్ని సరుకులు మరియు ప్రయాణికులను సాగించడానికి సంబంధించినది. అది ఎక్కువగా ఉత్తర భారతదేశ గంగా, బ్రహ్మపుత్ర మరియు వాటి ఉపనదుల ద్వారా సాగుతుంది. దక్షిణ భారతదేశ నదుల ముఖజ భాగాలకు నేకాయానం పరిమితమయింది.

**(ii) సముద్ర జల మార్గాలు (రవాణా):** సముద్రాలు మరియు మహా సముద్రాల ద్వారా ఏర్పడు నౌకాయానమే సముద్ర జలమార్గం. భారతదేశం పొడవైన సముద్ర తీరం మరియు కొన్ని ఓడరేవులతోపాటు దేశం తూర్పు అర్ధగోళం మధ్యలో వెలిసింది. దేశ-విదేశీ వ్యాపారంలో 85 శాతం సముద్ర మార్గం ద్వారా సాగుతుంది. ఈ అంశాలన్నియు దేశ సముద్ర జల మార్గాలకు అనుకూలంగా ఉన్నాయి.


**ఓడరేవులు:** సరుకులు నింపడానికి మరియు ఖాళీ చేయడానికి నిలబడు స్థళమే ఓడరేవు. అవి భూమార్గం మరియు సముద్ర మార్గాలు కలిసే స్థళం. భారతదేశంలో చాలా ఓడరేవులున్నాయి. వాటిని ప్రముఖ, మధ్యమ మరియు చిన్న ప్రమాణ ఓడరేవులుగా విభజించబడినవి. ప్రధాన ఓడరేవులు అవసరమైన సౌకర్యాలైన పెద్ద పడవలు నిలయాలకు లంగరుస్థళం, ఓడరేవు కట్టలు మరియు సరుకులను నింపు మరియు ఖాళీచేయు ఆధునిక సౌకర్యాలు కలిగియున్నాయి. భారతదేశంలో 13 ప్రధాన ఓడరేవులున్నాయి. వాటిలో 6 పశ్చిమ తీరంలో మరియు మిగిలిన 7 తూర్పు తీరంలో వెలిశాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

## పశ్చిమ తీర ప్రధాన ఓడరేవులు

**కాండ్లా:** ఇది గుజరాత్‌లోని కచ్ ఖాతం శిరోభాగంలో ఉంది.

**ముంబాయి:** ఇది పెద్ద ప్రమాణంలో. విశాల స్థళావకాశంగల మరియు ఉత్తమ నిలయ స్థళం గల ఓడరేవు మహారాష్ట్రలో ఉంది. దానిని ''భారతీయ ముఖద్వారం'' అని అంటారు.

**జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు:** గతంలో దీనిని 'నవశేవా ఓడరేవు' అని పిలిచేవారు. ఇది ముంబాయికి 10 కి.మీ. దూరంలోగల ఎలిఫెంటా గుహల సమీపంలో ఉంది. ముంబాయి ఓడరేవు ఒత్తిడిని తగ్గించడానికి ఈ ఓడరేవు నిర్మాణమైంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మర్మగోవా:** ఇది గోవాలోని జువారి నదీ ఖాతం అంచులో ఉంది.

**నవ మంగళూరు:** ఇది 'కర్నాటక ముఖద్వారం' అని పిలువబడింది.

**కొచ్చిన్:** ఇది కేరళ తీరంలో ఉంది. ఇది 'అరేబియా సముద్ర రాణి' అని పిలుబడింది.

**తూర్పు తీర ప్రముఖ ఓడరేవులు**

**తుతుకుడి:** తమిళనాడు ఆగ్నేయ ప్రాంతంలో ఉంది.

**చెన్నై:** ఇది తమిళనాడులోని చాలా పురాతన ఓడరేవు. ఇదొక కృత్రిమ ఓడరేవు.

**ఎన్నోర్:** చెన్నై ఓడరేవు ఒత్తిడిని తగ్గించు ఉద్దేశంతో అది నిర్మించబడింది. ఇది చైన్నై ఓడరేవుకు ఉత్తరాన ఉంది.

**విశాఖ పట్టణం:** ఇదొక భూభాగంనుండి ఆవరించిన లోతైన మరియు సంరక్షిత ఓడరేవు. ఆంధ్రప్రదేశ్ తీరంలో ఉంది.

**పారాదీప్:** ఇది ఒడిశాలోని మహానది ముఖ భాగంలోగల ఓడరేవు

**హాల్దియా:** ఇది హుగ్లి మరియు హాల్ద నదుల సంగమ స్థళంలో వెలిసింది. (పశ్చిమ బెంగాల్) కోల్కత్తా ఓడరేవుకు ప్రవేశించలేని పెద్ద ప్రమాణ పడవలు ఈ ఓడరేవులో ప్రవేశించగలవు.

**కోల్కత్తా:** ఇది హుగ్లినదికి ఎడమ ఒడ్డున ఉంది. భారతదేశ నదీ ఒడ్డు ఓడరేవు. భారతదేశ రెండవ పెద్ద ఓడరేవు. సముద్రయానంలో జరుగు వ్యాపార కార్యం నిర్వహించు ఆగ్నేయ ఆసియాలోని పెద్ద ఓడరేవు. హుగ్లి నదిలో అప్పుడప్పుడు పూడిక నిండిపోవడం వలన పడవల ప్రయాణానికి ఇబ్బంది కల్గుతుంది. అందువలన పూడిక తీయవలసిన కార్యం అవసరం ఉంది.

**3. వాయు మార్గాలు (వాయు రవాణా):** ఇది అత్యంత వేగయుత రవాణా మార్గం. ప్రయాణికులు మరియు తపాలా సాగించడాని చాలా సమర్థవంతమైన రవాణా సౌకర్యం. యుద్ధాలు, వరదలు భూకంపాలులాంటి అత్యవసర పరిస్థితులలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. భారతదేశం విశాలమైన దేశమైయుండి, వాయు మార్గాల అభివృద్ధికి అవసరమైన అన్ని పూరక అంశాలు కల్గియుంది.

ప్రస్తుతం భారతదేశంలో రెండు ప్రధాన వాయు సంచార సంస్థలున్నాయి. అవి:–

(i) ఎయిర్ ఇండియా నేషనల్, ఇది భారత దేశం మరియు ప్రపంచంలోని అనేక దేశాలతో వాయు సంచార సౌకర్యం కల్పిస్తుంది. (ii) ఇండియన్ ఎయిర్లైన్స్: ఇది దేశంలోపల వాయు సంచారం కల్పించడంతోపాటు ఇరుగు పొరుగు (సరిహద్దు) దేశాలకు కూడా సంపర్కం కల్పిస్తున్నది.



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

ఇటీవలి వరకు భారత దేశ వాయు మార్గం సార్వజనిక రంగానికి చెందియుండేది. అయితే, ఇప్పుడు నియమిత అనుమతి పొందిన ప్రైవేట్ సంస్థలు వాయు సంచార సేవలు చేస్తున్నాయి.

ఉదా: జెట్ ఎయిర్‌వేస్, సహారా, ప్యారామౌంట్ వాయుయాన సంస్థ మొదలగునవి.

**విమానాశ్రయాలు:** భారతదేశంలో 141 విమానాశ్రయాలున్నాయి. వాటిలో 28 అంతర్జాతీయ, 88 దేశీయ మరియు 25 వాయు సేనకు చెందిన సరిహద్దు భద్రతా విమానాశ్రయాలున్నాయి. కొన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు కింది విధంగా ఉన్నాయి.

1. ఇందిరాగాంధి అంతర్జాతీయ విమానాశ్రయం – ఢిల్లీ
2. ఛత్రపతి శివాజి అంతర్జాతీయ విమానాశ్రయం – ముంబాయి
3. నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం – కోల్కత్తా
4. కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం – బెంగళూరు
5. అణ్ణా అంతర్జాతీయ విమానాశ్రయం – చెన్నై




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

6. రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయం – హైదరాబాద్
7. శ్రీ గురు రామదాస్‌జీ అంతర్జాతీయ విమానాశ్రయం – అమృత్ నగర్
8. లోకప్రియ గోపినాథ్ బోర్డోలోయి అంతర్జాతీయ విమానాశ్రయం – గువహతి (గౌహతి)
9. బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయం – భువనేశ్వర్
10. సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం – అహ్మదాబాద్
11. వీరసావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం – పోర్ట్ బ్లెయిర్
12. డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం నాగ్‌పూర్
13. జారుకి అంతర్జాతీయ విమానాశ్రయం–షిల్లాంగ్
14. లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం – వారణాసి.

## సంపర్క మాధ్యమం

ఒకరినుండి మరొకరికి లేదా ఒక స్థళం నుండి మరోచోటికి సమాచారాన్ని వినిమయం చేసుకోవడాన్ని సంపర్క మాధ్యమం అంటారు. మానవులకు ఇదొక క్రొత్త కొలత. ప్రాచీన కాలంలో సమాచార రవాణాకు పక్షులు లేదా జంతువులను వినియోగించబడేవి.

**ప్రాముఖ్యత:** ప్రభుత్వ నీతినియమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్వజనులలో చైతన్య పరచడంలో సంపర్క మాధ్యమం సహాయపడుతుంది. ఇది ప్రకృతి విపత్తులు మరియు విన్యాసాలు, వాతావరణ మున్సూచనలను మనం తెలుసుకోవడానికి సహాయపడుతాయి. వ్యాపార–వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయం మొదలగు వాటి అభివృద్ధికి కూడా సహాయపడుతాయి. వినోదం, ప్రపంచ నిత్య వివరాలు ఒదిగించడంతోపాటు దేశ ఐక్యత మరియు సమగ్రత నిర్వహణకు కూడా సహాయపడుతుంది.

ప్రస్తుతం భారత దేశంలో వివిధరకాల సంపర్క మాధ్యమాలు రూఢీలో ఉన్నాయి. వాటిని రెండు ప్రముఖ వర్గాలుగా విభజించవచ్చు. అవి:

(i) వ్యక్తిగత సంపర్క మాధ్యమం మరియు. (ii) సమాజ మాధ్యమం తపాలా, టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఫ్యాక్స్, ఈ మెయిల్, అంతర్జాలం, సెమినార్ మొదలగునవి వ్యక్తిగత మాధ్యమాలు. వార్తాపత్రికలు మరియు మేగజైన్‌లు (వార, పక్ష, మాస, వార్షిక పత్రికలు) ఆకాశవాణి, దూరదర్శన్, పుస్తకాలు సమాజ సంపర్క మాధ్యమాలు.

**తపాలా సేవలు:** భారతదేశంలో పురాతన కాలం నుండి కూడా రూఢీలోగల ముఖ్య మాధ్యమాలలో తపాలా సేవ ఒకటి. తపాలా కార్యాలయాలు చాలా సేవలు ఒదిగిస్తున్నాయి. ఉదా:



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

జాబులు, పార్శిళ్ళు, ప్యాకెట్‌లు, మనీఆర్డర్‌లు మొదలగు వాటిని ఒకచోటనుండి మరోచోటకి పంపుతాయి. అలాగే చిన్న పొదుపు ఖాతాలు, జాతీయ పొదుపు పత్రాలు మొదలగు సేవలు చేస్తున్నాయి.

**దూరవాణి సంపర్కం:** ఇది టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఫ్యాక్స్ మొదలగు సేవలు, కేబుళ్ళ ద్వారా చేస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో దూరవాణి సంపర్క జాల వ్యవస్థ ప్రతి దూరపు స్థళాలకు కూడా లభిస్తుతన్నది. టెలిఫోన్ మరియు మొబైల్ సౌకర్యం టెలిగ్రాఫిక్ సేవకు ప్రత్యామ్నాయ వ్యవస్థగా చాలా విస్తారంగా వినియోగంలో ఉంది.

**ఆకాశవాణి మరియు దూరదర్శన్:** సమాజ సంపర్క మాధ్యమంలో ఆకాశవాణి మరియు దూరదర్శన్‌ల పాత్ర మహత్వమైనది. భారతదేశ ఏదైనా దూరపు స్థళంలో నివసించు ప్రజలు కూడా ఆకాశవాణినుండి మనగ్రామీణ ప్రదేశాలకు ఎక్కువ ఉపయోగకరం. ఎందుకనగా మన రైతులు వ్యవసాయ సమస్యలు, వ్యవసాయ ఉత్పత్తుల దరలు, వాతావరణ తాజా వార్తలు పొందుతారు. అంతేగాక అవి విద్య, వినోదం మరియు సమాచార ఆధారాల్లాంటి వివిధ కార్యక్రమాల గురించి వార్తలు ప్రసారంచేస్తాయి. 1936లో "ఆల్ ఇండియా రేడియో" అని పిలువబడింది. టెలివిజన్ ప్రసారాలు 1959లో డిల్లీనుండి "దూరదర్శన్" (ఆఆ) అను పేరుతో ప్రారంభమైంది.

**వార్తా పత్రికలు:** ఇవి ముద్రణ సంపర్క మాధ్యమానికి చెందిన చాలా ప్రముఖ మరియు ప్రపంచ సంపర్క సాధనాలు, భారతదేశంలో ఒక లక్షకంటే ఎక్కువ దిన పత్రికలు మరియు మేగజైన్‌లు వివిధ భాషలలో నమోదు అయ్యాయి. వాటిలో 41 వార్తా పత్రికలు 100 సంవత్సరాల కంటే ఎక్కువ చరిత్ర కల్గియున్నాయి. గుజరాతి భాషలోని బాంబె సమాచార్ అనునది భారతదేశ అత్యంత పాత పత్రికనుండి ఇప్పుడు కూడా ఉనికిని కాపాడుకొన్న వార్తా పత్రిక. ఇది 1922 నుండి తన ప్రసారం ప్రారంభించింది.

**ఉపగ్రహాలు మరియు కంప్యూటర్ జాలం:** ఎలెక్ట్రానిక్ సాంకేతిక జ్ఞానం మరియు బాహ్యాకాశ విజ్ఞానాల అభివృద్ధి సంపర్క మాధ్యమం (ఇంటర్‌నెట్), ఈ-మెయిల్ సేవ, ఫ్యాక్స్ మొదలగు సౌకర్యాలు కల్పిస్తున్నది. కృత్రిమ ఉపగ్రహాల విహారం ప్రపంచ సంపర్క మాధ్యమపు చరిత్రలో క్రొత్త శకాన్ని సృష్టించింది. భారతదేశమంతటా ఆకాశవాణి మరియు దూరదర్శన్‌ల ప్రసారానికి ఉపగ్రహ సాంకేతిక జ్ఞానం ఎక్కువ సహాయ పడింది.

భౌగోళిక సమాచార వ్యవస్థ (GIS), ప్రపంచ ఉనికి నిర్ణయ వ్యవస్థ (GPS) మరియు దూరసంవేది (RS) సాంకేతిక జ్ఞానాలు భారతదేశంలో అభివృద్ధి చెందాయి. భోగోళిక సమాచార వ్యవస్త పృథ్వి పైభాగపు వివరణా స్థళాల సమాచారం సేకరించు మరియు తెలిపే ఒక కంప్యూటర్ వ్యవస్థ. భౌగోళిక ఉనికి వ్యవస్థ సంకేతాధారితమైయుండి, పృథ్విపైన చర, స్థిర వస్తువులు లేదా వ్యక్తుల



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉనికి నిర్ణయించు వ్యవస్థ. ఇందులో అక్షాంశాలు, రేఖాంశాలు మరియు సముద్ర మట్టం నుండి ఎత్తులాధారంగా స్థళం నిర్ణయిస్తుంది. దూర సంవేది సాంకేతిక జ్ఞానం పృధ్వీమీద సమాచారాలను సంవేదన ద్వారా సేకరిస్తుంది. ఇది ఒక వస్తువు, స్థళం లేదా లక్షణాలను నేరుగా సంపర్కం పొందకుం డా వివరాలు సేకరించు మాధ్యమం. దూర సంవేది ద్వారా బాహ్య మరియు ఉపగ్రహ ఛాయాచిత్రాలు తీసుకోవచ్చు.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. భారతీయ గ్రామాలు మరియు వ్యవసాయాభివృద్ధికి చాలా అవసరమైన రవాణా మార్గం __________.
2. భారతదేశంలో మొట్ట మొదటి రైలుమార్గం __________ మరియు __________ ల మధ్య నిర్మించబడింది.
3. భారతీయ ముఖద్వారం అని పిలువబడు ఓడరేవు __________.
4. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి __________ అను పేరు పెట్టడమైనది .
5. బాంబె సమాచార్ వార్తా పత్రిక __________లో ప్రారంభమైంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

1. రవాణా మరియు సంపర్కం అనగానేమి?
2. సువర్ణ చతుష్కోన మరియు సూపర్ రహదారులను వివరించండి.
3. భారతీయ రైలు మార్గాలను గురించి వివరించండి.
4. జలమార్గాలు, వాయు మార్గాల గురించి వివరించండి.
5. భారతీయ రోడ్డు మార్గాల గురించి వివరించండి.
6. భారతదేశంలో వివిధ సంపర్క మాధ్యమాలను తెల్పండి.

**III. కార్యాచరణాలు**

1. భారతదేశ బాహ్య భూపటం (Mapoutline) గీచి, ప్రముఖ జాతీయ రహదారులు గుర్తించి, పేర్కొనండి.

**V. కార్యయోజనం**

1. భారతదేశంలో విహరించిన (ఎగురవేసిన) ఉపగ్రహాల ఛాయా చిత్రాలు సేకరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం-10

# భారతదేశ పరిశ్రమలు

ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.

- పరిశ్రమల – అర్థం మరియు ప్రాముఖ్యత.
- పరిశ్రమల స్థానికీ కరణం.
- భారతదేశంలో ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు.
- భారతీయ ప్రముఖ పరిశ్రమలు ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు, అల్యూమినియం, ప్రత్తిబట్టలు, చక్కెర, కాగితం మరియు జ్ఞానాధారిత పరిశ్రమలు.

©KTBS Not to be republished

## పరిశ్రమల అర్థం మరియు ప్రాముఖ్యత

అనేక సహజ వనరులు మరియు ముడి పదార్థాలను నేరుగా ఉపయోగించుకోలేము. వాటిని ప్రక్రియలు లేదా శుద్ధీకరించాలి. ఉదా: చెరుకును చక్కెరగా, ఇనుప ఖనిజాన్ని ఉక్కుగా, ప్రత్తిని బట్టలుగా, చెట్ల గుజ్జును కాగితాలుగా పరివర్తన చేయడం. అందువలన ముడి పదార్థాలను ఎక్కువ ఉపయుక్త వస్తువులుగా పరివర్తన చేయుటను పరిశ్రమ అంటారు.

పరిశ్రమలు మన ఆర్థికాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. వాటి అభివృద్ధి చెందిన ప్రాథమిక సరకులాధారంగా అది తక్కువ అవుతోంది. జాతీయాదాయం మరియు తలసరి ఆదాయం పెరుగుతోంది. విదేశీ వినిమయం పొందడంలో వృద్ధి, ఉద్యోగావకాశాలు, జిడిపి మరియు ప్రజల జీవన స్థాయిలో సంస్కరణలు జరగడం.

## పరిశ్రమల స్థానికీకరణం

పరిశ్రమల స్థానికీకరణం మరియు అభివృద్ధిని చాలా అంశాలు నిర్ణయిస్తాయి. పరిశ్రమల స్థానికీ కరణాన్ని నిర్ణయించు ప్రముఖ అంశాలు: (1) ముడి పదార్థాల సరఫరా (2) శక్తి వనరులు ఒదిగించడం (3) రవాణా మరియు సంపర్క వ్యవస్థ (4) మార్కెట్ సౌకర్యం (5) పెట్టుబడి (6) కార్మికులు మరియు నీటి లభ్యత (7) సరైన శీతోష్ణస్థితి (8) ప్రభుత్వనీతి-నియమాలు.

## ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు

ఒకేరకం లేదా వివిధ రకాల పరిశ్రమలు అధిక సంఖ్యలో కేంద్రీకృతం చెందిన ప్రదేశాన్ని 'పారిశ్రామిక ప్రదేశం' అంటారు. పరిశ్రమలు మరియు పారిశ్రామిక కార్యాచరణాలు ఎక్కువగా కనబడు ప్రదేశం. సామాన్యంగా అది నగర ప్రదేశం అయి ఉంటుంది. అవి పారిశ్రామిక స్థానీక కరణ అంశాలు పూరకంగా నున్న వైపు కనబడుతాయి.

భారత దేశంలో 8 ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు గుర్తించబడ్డాయి. అవి: (1) హుగ్లి-కోల్కత్తా ప్రదేశం, (2) ముంబాయి పూనా – ప్రదేశం, (3) అహ్మదాబాద్ – వడోదర ప్రదేశం (4)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మధురై–కోయంబత్తూరు–బెంగళూరు ప్రదేశం, (5) చోటా నాగ్‌పూర్ పీఠభూమి ప్రదేశం, (6) ఢిల్లీ–మీరట్ ప్రదేశం, (7) విశాఖ పట్టణం–గుంటూరు ప్రదేశం (8) కొల్లం–తిరువనంతపురం ప్రదేశం.

## భారతీయ ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు

### ప్రముఖ పరిశ్రమలు

ఇవి ఇతర పరిశ్రమలన్నింటికీ మూల పరిశ్రమ ఇంజనీరింగ్, రైల్వే ఇంజిన్, యంత్రోపకరణాలు, స్వయంచోదక వాహనాలు, వ్యవసాయ ఉపకరణాలు మొదలగు పరిశ్రమలు ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలను ఆధారపడియుంటుంది. భారత దేశం చాలా ముఖ్య లోహ ఆధారిత పరిశ్రమలు, ఇనుప ఖనిజం కరిగించు మరియు ఇనుమును తయారు చేయు కళ భారతీయులకు ప్రాచీన కాలం నుండి కూడా తెలుసు. దీనికి ఢిల్లీలోని ఇనుపస్తంభం ఉత్తమ ఉదాహరణ.

భారతదేశంలో ప్రథమ ఆధునిక ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ 1874లో పశ్చిమ బెంగాల్‌లోని కుల్మి అనుచోట స్థాపించబడింది. అనే కీర్తి జె.ఎన్. టాటాగారికి చెందుతుంది. వారు 1907లో జార్ఖండ్ రాష్ట్రంలోని సాక్షి (జంషెడ్‌పూర్) దగ్గర టాటా ఇనుము మరియు ఉక్కు కర్మాగారం స్థాపించారు. అదే విధంగా ఈ పరిశ్రమ స్వాతంత్ర్యం తరువాత ఎక్కువ ప్రగతి సాధించింది ఈ పరిశ్రమ ప్రగతి కొరకు పంచవర్ష ప్రణాళికలలో చర్యలు చేపట్టబడ్డాయి.

ఇనుము మరియు ఉక్కు పరిశ్రమల స్థానికీ కరణాలు: (1) మూల ముడి పదార్థమైన ఇనుప ఖనిజం సమకూర్చడం (2) ముఖ్య శక్తి వనరుల కోకింగ్ నేలబొగ్గు మరియు జల విద్యుత్ (3) రైలుమార్గాలు మరియు ఓడరేవుల సౌకర్యం (4) నీటి సరఫరా (5) తక్కువ కూలికి పనిచేయు కార్మికులు (6) పెట్టుబడి మరియు స్థానిక మార్కెట్.

**ఉత్పాదనా కేంద్రాలు:** ప్రస్తుతం భారతదేశంలో 14 సమగ్ర ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలున్నాయి. వాటిలో 4 ప్రైవేట్‌రంగాలు మరియు మిగిలినవి ప్రభుత్వ రంగాలకు చెందినవి. అవి కింది విధంగా ఉన్నాయి.

### ప్రైవేట్ రంగం:

1. టాటా ఇనుము మరియు ఉక్కు కంపెని – (Tisco) జేంషెడ్‌పూర్ (సాక్షి) జార్ఖండ్.
2. జిందాల్ విజయనగర ఉక్కు సంస్థ – (JV SL) తోరణగల్లు బళ్ళారి జిల్లా, కర్నాటక.
3. ఇస్పాత్ ఇనుము ఉక్కు సంస్థ – దోల్వి, రత్నగిరి జిల్లా, మహారాష్ట్ర
4. దుబారి ఉక్కు కేంద్రం (NINL) గోపాల్‌పురం, ఒడిశా.

### ప్రభుత్వ రంగం:

1. ఇండియన్ ఐరన్ మరియు స్టీల్ కంపెని (IISCO) – బర్న్‌పూర్ – పశ్చిమ బెంగాల్.
2. విశ్వేశ్వరయ్య ఐరన్ మరియు స్టీల్ కంపెని – (VISCO) భద్రావతి, కర్నాటక.
3. హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్, బిలాయ్ – దుర్గ్‌జిల్లా, ఛత్తీస్‌ఘడ్.

© KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ – రూర్కెలా, సుందర్ గడ్‌జిల్లా, ఒడిశా.
5. హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ – దుర్గాపూర్, పశ్చిమ బెంగాల్.
6. బొకారో స్టీల్ కేంద్రం – బొకారో, జార్ఖండ్.
7. సేలం ఉక్కు పరిశ్రమ – సేలం, తమిళనాడు.
8. విశాఖ పట్టణం ఉక్కు పరిశ్రమ – విశాఖ పట్టణం, ఆంధ్రప్రదేశ్.
9. దాయితరి, ఉక్కు కర్మాగారం, పారాదీప్ సమీపంలో, ఒడిశా.
10. టాటా ఉక్కు కర్మాగారం, కళింగ నగర్, ఒడిశా.

అవే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలలో 199 కంటే ఎక్కువ మిని ఉక్కు కర్మాగారాలు స్థాపించబడ్డాయి. ప్రపంచంలో ఉక్కు ఉత్పాదించు దేశాలలో భారతదేశం 8వ స్థానం పొందింది.




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. అల్యూమినియం పరిశ్రమ:** అల్యూమినియం ఒక ప్రముఖ ఇనుపయేతర లోహం. ఇది బహు ఉపయోగలోహం. దీనిని విమానాలు, స్వయంచోదక వాహనాలు, పడవలు, రంగుల తయారీ, గృహోపకరణాల తయారీ, వివిధ పరిశ్రమలు, విద్యుత్ కేబల్ తయారీ, మరియు దీని కేక్‌లను ప్యాకింగ్ చేయడానికి మొదలగు ఉద్దేశ్యాలకు ఉపయోగించబడుతుంది. దీనిని ఉక్కు మరియు రాగికి పర్యాయ వస్తువుగా వినియోగించబడుతుంది.

అల్యూమినియం పరిశ్రమల ప్రముఖ స్థానికీకరణాలు: (1) ముడి పదార్థమైన బాక్సైట్ లభ్యత (2) జలవిద్యుచ్ఛక్తి సరఫరా మరియు (3) పెట్టుబడి మరియు విశాలమైన మార్కెట్.

**వ్యాప్తి (పంపకం):** భారతదేశంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమల తరువాత అల్యూమినియం పరిశ్రమ రెండవ ముఖ్య లోహాధారిత పరిశ్రమ. ఇది మొదట పశ్చిమ బెంగాల్‌లోని జయకాయ్‌నగరంలో 1942లో ప్రారంభమయింది ఇది దేశంలో మొత్తం 9 అల్యూమినియం తయారీ కేంద్రాలున్నాయి. అవి: పశ్చిమ బెంగాల్‌లోని జయకాయ్ నగర్, కేరళలోని అలుపురం, తమిళనాడులోని మెట్టూరు. కర్నాటకలోని బెళగావి, ఒడిశాలోని హిరాకుడ్ మరియు దామన్‌జోడి, ఉత్తరప్రదేశ్‌లోని రేనోకూట, ఛత్తీస్‌ఘడ్‌లోని కొరబ మరియు మహారాష్ట్రలోని రత్నగిరి.

ప్రపంచంలో అల్యూమినియం ఉత్పత్తిచేయు దేశాలలో భారతదేశం 11వ స్థానం పొందింది. తన అపార అవసరాలు తీర్చుకోవడానికి భారతదేశం అల్యూమినియంను దిగుమతి చేసుకుంటుంది.

**3. ప్రత్తి బట్టల పరిశ్రమ:** భారతదేశ జవుళి పరిశ్రమలలో ప్రత్తి బట్టల పరిశ్రమ చాలా పెద్ద ప్రముఖ శాఖ. అంతేగాక చాలా ప్రముఖ వ్యవసాయాధారిత పరిశ్రమ. ప్రాచీన కాలంనుండి కూడా భారతీయులకు ప్రత్తి బట్టలు నేయు కళ తెలుసు. అయితే, అది చేతిమగ్గాలతో నేయు ప్రత్తి బట్టలకు పరిమితమైయుండేది. భారతదేశంలో మొట్టమొదట ఆధునిక ప్రత్తి బట్టల పరిశ్రమ ముంబాయిలో స్థాపించిన ప్రత్తి యంత్రంతో 1854 ప్రారంభమైంది. తరువాత అనేక ప్రత్తి యం త్రాలు స్థాపించబడి, ఈ పరిశ్రమ ఎక్కువ అభివృద్ధి చెందింది. ప్రస్తుతం ప్రత్తి బట్టల ఉత్పాదనలో చైనా తరువాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. ప్రత్తి జవుళి వస్తువులను ఎగుమతి చేయడంలో భారతదేశం ద్వితీయ స్థానంలో ఉంది.

ప్రత్తి బట్టల పరిశ్రమను నిర్ణయించు ప్రముఖ స్థానికీకరణాలు మూల ముడి పదార్థమైన ముడిప్రత్తి సరఫరా, విశాలమైన మార్కెట్, విద్యుత్, పెట్టుబడి, నిపుణ కార్మికులను ఒదిగించడం మరియు తేమతో కూడిన శీతోష్ణస్థితి.

**వ్యాప్తి (పంపకం):** భారతదేశ వివిధ భాగాలలోగల 76 కంటే ఎక్కువ నగరాలు మరియు పట్టణాలలో ప్రత్తి బట్టల పరిశ్రమలు వ్యాపించాయి. అయిననూ ఇది ఎక్కువగా ప్రత్తి పండు రాష్ట్రాలలో కేంద్రీకరించబడింది. అవి: మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ మరియు హర్యానా. వాటిలో మొదటి రెండు రాష్ట్రాలు దేశంలోని ప్రత్తి జవుళి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వస్తువుల ఉత్పాదనలో ముందున్నాయి. ముంబాయి ప్రసిద్ధ ప్రత్తి జవుళి ఉత్పాదనా కేంద్రలు. దీనిని ''భారతీయ కాటనోపోలీస్'' మరియు ''భారతదేశ మాంచెస్టర్'' అని పిలుస్తారు.

**4. చక్కెర పరిశ్రమ:** ఇది భారతదేశంలో ప్రత్తిబట్టల పరిశ్రమ తరువాత రెండవ ప్రముఖ వ్యవసాయాధారిత పరిశ్రమ. ప్రాచీన కాలంనుండి కూడా, చక్కెర తయారుచేయుట కొంతమమది భారతీయులకు తెలుసు. అయితే, అది బెల్లం మరియు కల ఖండ (రాతిచక్కెర) తయారు చేసేవారు. ఆధునిక చక్కెర తయారీ 20 చతాశాబ్ధం ఆరంభంలో ప్రారంభమైంది. అయితే, స్వాతంత్ర్యానంతరం ఎక్కువ అభివృద్ధి చెందింది. ఈ పరిశ్రమ స్థానికీకరణను నిర్ణయించు ప్రముఖ అంశాలు: మూలతః ముడి పదార్థమైన చెరకు సరఫరా, చౌకదర మరియు సమర్థవంతమైన రవాణా సౌకర్యం, ప్రభుత్వప్రోత్సాహం, విద్యుత్, పెట్టుబడి మరియు మార్కెట్ సౌకర్యాలు

**వ్యాప్తి (వంపకం):** చక్కెర పరిశ్రమ ముఖ్యంగా చెరకు పండు ప్రదేశాలలో కేంద్రికృతమైంది. అలాంటి ప్రదేశాలలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పంజాబ్, హర్యానా, బిహార్ మరియు ఒడిశా. ప్రపంచంలో చక్కెర ఉత్పత్తిచేయు దేశాలలో బ్రెజిల్ తరువాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది.

**మీకివి తెలుసా?**

**చక్కెర పరిశ్రమల ఉపవస్తువులు**

**కాకంబి** : చెరకు పాలను చక్కెరగా మార్చేడి ప్రక్రియనుండి లభించు పాకం. దీనిని మద్యం తయారీ మరియు ఎరువులుగా ఉపయోగించబడుతుంది.

**చెరకు పిప్పి** : చెరకునుగానుగలో ఆడి దానినుండి రసాన్ని తీసిన తరువాత మిగులునది పిప్పి. దీనిని కాగితం తయారీకి మరియు ఇంధనంగా ఉపయోగించబడుతుంది.

**5. కాగిత పరిశ్రమ:** కాగితం ఒక అవసరమైన ఉపయోగకరవస్తువు. దానిని అనేక ఉద్దేశ్యాలకు ఉపయోగిస్తారు. ఉదా: రాత (లిఖితం), ముద్రణ, ప్యాకింగ్ మొదలైనవి. ఒక దేశ విద్య మరియు అక్షరాస్యతా స్థాయి. ఆదేశంలో వినియోగించు కాగిత ప్రమాణంనుండి తెలుసుకోవచ్చు.

భారతదేశంలో కాగిత తయారీ కళ 10వశతాబ్దంలోనే తెలిసి ఉండేది. అప్పుడు అదొక కుటీర పరిశ్రమగా ఉండేది. దేశంలో ప్రథమ ఆధునిక కాగిత పరిశ్రమ పశ్చిమ బెంగాల్‌లోని సెరాంపురం అనుచోట 1932లో స్థాపించబడింది. అయితే, అది మూతబడింది. అందువలన వాస్తవ విజయవంత కాగిత కర్మాగారం 1870లో కోల్కత్తా సమీపంలోని 'బాలిలో' స్థాపించబడింది. అయితే, ఈ పరిశ్రమ ప్రపంచయుద్ధాల కాలం మరియు స్వాతంత్ర్యానంతరం ఎక్కువ ప్రసిద్ధి చెందింది.

కాగిత పరిశ్రమ అరణ్యాధారిత పరిశ్రమ. ఎందుకనగా ఈ పరిశ్రమకు కావలసిన ముడిపదార్థాలైన వెదురు మరియు చెట్ల గుజ్జులాంటి మృధు వృక్షాల వస్తువులు సబాయి మరియు బాభర్ లాంటి గడ్డి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అడవులో లభిస్తాయి. ఇటీవల అడవులనుండి లభించు ముడి పదార్థాల కొరతవలన వరి, గోధుమ, బార్లి గడ్డి, చెరకు పిప్పి, చినిగిన కాగితాలు, చినిగిన బట్టలు మొదలగునవి ఉపయోగించబడుతున్నాయి.

అవి మాత్రమేగాక, నీరు, విశాలమైన మార్కెట్, కార్మికుల లభ్యత, రవాణా సౌకర్యం, విద్యుత్ మరియు కొన్ని రసాయనాల సమకూర్చడం కాగిత పరిశ్రమకు కావలసిన స్థానికీకరణ అంశాలు.

**వ్యాప్తి (వంపకం):** మొట్టమొదటి భారతదేశ కాగిత పరిశ్రమ పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీనది మైదానంలో అభివృద్ధి చెందింది. అది ఎక్కువగా మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాలలో వ్యాపించింది.

భారతదేశంలో కాగిత ఉత్పాదన తన స్థానిక అవసరాలను తీర్చడానికి చాలవు. అందువలన కాగితం దిగుబడి చేసుకుంటోంది.

**జ్ఞానాధారిత పరిశ్రమలు:** అవి జ్ఞానాధారిత ఉత్పాదన మరియు సేవలతో కూడిన పరిశ్రమ. అనగా, సాంకేతిక మరియు వైజ్ఞానిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి సహాయపడు అధికోత్పాదన క్రియలుగల విశిష్ట పరిశ్రమలు. అవి ఎటువంటి శారీరక బలం మరియు ముడి పదార్థాల కంటే బుద్ధివంత (తెలివి) సామర్థ్యం కావాలి.

జ్ఞానాధారిత పరిశ్రమల అభివృద్ధి సామాజిక-ఆర్థిక మార్పులు ప్రభావంగల సాధనంగా ఉంటుంది. భారతదేశం తగినంత యువ జనాభా మరియు అభివృద్ధి చెందుతున్న సమాచార సాంకేతిక జ్ఞానం కల్గియుంది. తాను జ్ఞానాధారిత పారిశ్రామిక ప్రదేశంగా ప్రసిద్ధిచెందడానికి ఉత్తమ సామర్థ్యం కల్గియుంది. అందువలన ప్రస్తుతం దేశంలో జ్ఞానాధారిత పరిశ్రమలు త్వరితగతిలో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ.

సమాచార సాంకేతిక జ్ఞానం జ్ఞానాధారిత పరిశ్రమకు మహత్వం కల్గియుంది. సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్‌లు దాని ప్రముఖ అంగభాగాలు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రెండింటి ప్రోత్సాహం ఉంది. ఈ పరిశ్రమ ఉత్తేజనం కొరకు దేశంలోని వివిధచోట్ల చాలా సాఫ్ట్‌వేర్ సాంకేతిక జ్ఞాన పార్కులు (STP) స్థాపించబడ్డాయి. (1995.) అయిననూ అది ఎక్కువగా దక్షిణ భారతదేశ రాష్ట్రాలలో అభివృద్ధి చెందింది ఉదా: కర్నాటక మహారాష్ట్ర, తమిళనాడు మరియు తెలంగాణ కర్నాటక రాష్ట్రం సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో అత్యుత్తమ పేరుపొందింది రాష్ట్రంలో చాలా సమాచార సాంకేతిక జ్ఞాన సంస్థలు స్థాపించబడ్డాయి. అవి బెంగళూరు, ముంబాయి, పూణె, చెన్నై, హైదరాబాద్, కోల్కత్తా, డిల్లీ మరియు నోయిడాలలో కేంద్రీకరించబడ్డాయి.

బెంగళూరు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందింది. అది భారతదేశ 'సిలికాన్ వ్యాలి' అని పిలువబడింది. మైసూరు, మంగళూరు, హుబ్బళ్ళి, ఉడుపిలు కర్నాటకలోని ఇతర సాఫ్ట్‌వేర్ పారిశ్రామిక కేంద్రాలు. దానితోపాటు దేశంలో హార్డ్‌వేర్ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది.

భారత దేశంనుండి ఎగుమతి అయ్యే సరుకులతో సాఫ్ట్‌వేర్ ముఖ్యమైనది. దానివలన దేశానికి తగినంత విదేశీ వినిమయం లభిస్తోంది.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. వదిలిన ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. జిందాల్ విజయనగర ఉక్కు కర్మాగారం ____________ రాష్ట్రంలో ఉంది.
2. బాక్సైట్ ఖనిజం ____________ పరిశ్రమకు ప్రముఖ ముడి పదార్థం.
3. భారతదేశ అటవీ ఆధారిత పరిశ్రమ ____________.
4. భారతదేశ ప్రథమ ఆధునిక కాగిత పరిశ్రమ 1932లో ____________ అనుచోట స్థాపించబడింది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

1. పరిశ్రమలనగానేమి? వాటి స్థానికీకరణ అంశాలు తెల్పండి.
2. భారతదేశ ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలను పట్టీ చేయండి.
3. భారతదేశంలో అల్యూమినియం పరిశ్రమ గురించి వివరించండి.
4. భారతదేశంలో ప్రత్తి బట్టల పరిశ్రమ వ్యాప్తి (పంపకం) గురించి వివరించండి.
5. భారతదేశంలో జ్ఞానాధారిత పరిశ్రమల ప్రాముఖ్యత గురించి రాయండి.
6. భారతదేశంలో వివిధ సంపర్క మాధ్యమాలను తెల్పండి.

**III. కింది వాటిని జతపరచండి:**

| 'ఎ' | | 'బి' |
|---|---|---|
| 1. బెంగళూరు | (ఎ) | విశ్వేశ్వరయ్య ఇనుము మరియు ఉక్కు కర్మాగారం |
| 2. ముంబాయి | (బి) | భారతదేశ కాటోనో పోలిస్ |
| 3. భద్రావతి | (సి) | అల్యూమినియం పరిశ్రమ |
| 4. రేనుకూట | (డి) | భారతదేశ సిలికాన్ వ్యాలి |

**IV. కార్యాచరణాలు**

1. భారతదేశ భూపటంలో ఇనుము మరియు ఉక్కు ఉత్పాదనా కేంద్రాలను గుర్తించి, పేర్కొనండి.

**V. కార్యయోజనం**

1. మీకు సమీపంలోని ఏదైనా ఒక కర్మాగారాన్ని సందర్శించి, నివేదిక తయారు చేయండి.
2. కర్నాటకలోగల వివిధ పరిశ్రమలను పట్టీ చేసి, అవి తయారుచేయు ఉత్పత్తులను చార్ట్‌లో గుర్తించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-11

# భారతదేశ ప్రకృతి విపత్తులు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ప్రకృతి విపత్తుల అర్థం.
- భారతదేశంలో (తుఫానులు) వరదలు, భూకుదింపు, సముద్ర కోత, మరియు భూకంప పాలకు కారణాలు, పరిణామాలు మరియు వ్యాప్తి (పంపకం).

**అర్థం:** ప్రకృతి వైపరీత్యాల వలన ఏర్పడు విస్తారమైన వినాశన ఫలితమే ప్రకృతి విపత్తులు విపత్తులలో నైసర్గిక మరియు మానవ నిర్మితాలని రెండు రకాలు. భూకంపాలు, జ్వాలాముఖి, సునామి, భూకుదింపు మరియు హిమపాతాలు భూ అంతర్గత క్రియల వలన సంభవించు ప్రకృతి విపత్తులు. అదేవిధంగా ఆవర్తనా పవనాలు (సైక్లోన్), కరువు, వరదలు మరియు అంటువ్యాధులు వాయు గోళానికి సంబంధించిన ప్రకృతి విపత్తులు. ప్రకృతి విపత్తులలో చాలామటుకు అపురూపం గా మరియు అనిరీక్షతంగా సంభవించునవి. వాటి గురించి మంచి అవగాహనం పొందినచో హానిని తగ్గించుకోవచ్చు.

భారతదేశం విశాలమైన దేశం చాలా ప్రకృతి విపత్తులు ఎదురకొంటోంది. ఉదా: ఆవర్తనా పవనాలు (మఫానులు) వరదలు, భూకుడింపు, సముద్రకోత, భూకంపాలు మొదలగునవి.

## తుఫానులు (Cyclones)

అల్ప పీడనంగల కేంద్రాల వైపుకు పవనాలు (గాలులు) చక్రాకారంలో చలించడమే తుఫాను. ఈ ప్రకృతి విపత్తు వాయుగోళానికి సంబంధించినది. తుఫానులు ఉష్ణమండల మరియు సమశీతోష్ణ మండల తుఫానులు అని రెండు రకాలు. భారతదేశంలో ఎక్కువగా ఉష్ణమండల తుఫానులు సంభవిస్తాయి.

**కారణాలు:** ఉష్ణమండల తుఫానుల ఆవిర్భావం మరియు పెరుగుదలకు సరైన పరిస్థితులు (1) ఉధిక ఉష్ణోగ్రత, (2) ప్రశాంతమైన వాయువు (3) ఎక్కువ లేమతో కూడిన వాయువు (4) ఈ పరిస్థితులు అల్ప పీడన కణం నిర్మిస్తాయి. అల్ప పీడన కణం చుట్టూ సాపేక్షమైన అధిక పీడనం ఉం టుంది. అందువలన అధిక పీడన ప్రదేశంనుండి. అల్ప పీడన ప్రదేశం వైపుకు చక్రాకారంలో పవనాలు వీచడంవలన తుఫానులు లేదా సైక్లోన్‌లు సంభవిస్తాయి. ఇలాంటి పరిస్థితులు సాధారణంగా ఉష్ణమం డల సముద్ర ప్రాంతాలలో కనబడుతాయి.

**పరిణామాలు:** ఉష్ణమండల తుఫానులు చాలా వినాశకారులు. అవి ప్రాణ మరియు ఆస్తులకు హాని కల్గిస్తాయి. నిర్మాణాలకు హాని, రవాణా మరియు సంపర్క మాధ్యమాలను అస్తవ్యస్తం చేస్తాయి. విద్యుత్ సరఫరాకు ఆటకం, పంటలు, సహజ వృక్షజాలం, జంతు జాతులు మొదలగు వాటికి కూడా హాని కల్గిస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**వ్యాప్తి (వంపకం):** భారతదేశంలో ఉష్ణమండల తుఫానులు ఎక్కువగా బంగాళా ఖాతంలో సంభవిస్తాయి. అందువలన దేశ తూర్పు తీర ప్రాంతం తుఫాను పీడిత ప్రదేశంగా పరిణమిస్తుంది. ఇందులో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల తీరాలు ఉన్నాయి. అపురూపంగా కొన్ని తుఫానులు అరేబియా సముద్రంలో సంభవిస్తాయి.

భారతదేశంలో ఉష్ణమండల తుఫానులు ఎక్కువగా ఈశాన్యఋతుపవనాల కాలంలో సంభవిస్తాయి. అందులోను అక్టోబర్ మరియు నవంబర్ నెలల్లో వాటి తీవ్రత ఎక్కువ. ఒక్కొక్కప్పుడు అపురూపంగా మే మరియు జూన్ నెలల్లో సంభవిస్తాయి.

**నియంత్రణా విధానాలు:** తుఫానులు ప్రకృతి విపత్తులు. వాటిని మనం అరికట్టలేము. అయితే, ప్రజలు ముందు జాగ్రత్తల వైపుకు దృష్టిసారించవచ్చు. వారు ఆకాశవాణి, దూరదర్శన్ మరియు ఇతర సంపర్క మాధ్యమాలు ప్రసారం చేయు హెచ్చరికలను గమనించాలి. తుఫానులు సంభవించిన సందర్భంలో ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలి. తుఫానుల ప్రభావం మరియు సముద్ర కోతలను నియంత్రించు మాంగ్రోవ్ అడవులు మరియు వేర్లులోపలికి పెరుగు ఇతర వృక్షాలను సముద్ర తీరంలో పెంచాలి.

**కారణాలు:** వరదలు ప్రకృతి పరిస్థితుల వలన మాత్రమే కాదు. మానవ కృత్యాల వలన కూడా సంభవిస్తాయి. ప్రకృతి పరిస్థితులలో అత్యధిక వర్షం, మంచు (హిమం) కరగుట తుఫానులు, మేఘాల విస్ఫోటనం, నదులు సరాగంగా ప్రవహించడానికి అడ్డంకులు, నదీ పాత్రలలో పూడిక నిండుకోవడం మొదలగునవి. మానవ కృత్యాలలో అడవుల నాశనం, అవైజానిక నీటి పారుదల వ్యవస్థ, వ్యవసాయ పద్ధతులు, ఒడ్డు మరియు ఆనకట్టలు. కొట్టుకొని పోవడం మరియు త్వరితగతి నగరీకరణం.

**పరిణామాలు:** ప్రాణహాని, ఆస్తినష్టం, పంటలు మరియు వృక్ష జాలాలకు హాని, రవాణా–సంపర్కాలు అస్తవ్యవస్థం. మట్టి, ప్రాథమిక సౌకర్యాల వ్యత్యయం మొదలగునవి వరదల వలన కోతకలుగు ప్రముఖ పరిణామాలు

## పీడిత ప్రదేశాలు

(1) గంగా మరియు బ్రహ్మపుత్రా నదుల మైదానాలు. అవి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్ మరియు అస్సాం రాష్ట్రాల ప్రాంతాలు (2) సట్లేజ్, బియాస్, రావి మరియు చీనాబ్ మైదానాలు. అవి జమ్ము కాశ్మీర్ మరియు హిమాచల్ ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలు. (3) ద్వీపకల్పి పీఠభూమి, నదీముఖజ భూములు ఉదా: మహానది, గోదావరి, కృష్ణా, కావేరి నది ముఖజ ప్రాంతాలు. అవి ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘుర్, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లు. ఈ ప్రాంతాలలో వరదలు అపురూపం. అక్కడ ఒక్కొక్కప్పుడు అత్యధిక వర్షం కురిసినప్పుడు వరదలు సంభవిస్తాయి. (4) నర్మదా మరియు తపతి నదుల తగ్గు ప్రాంతాలు ఉదా: గుజరాత్.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## వరదల నియంత్రణా విధానాలు

(1) జలాశయ పరివాహక ప్రదేశాలలో అడవులు పెంచడం మరియు వేగంగా ప్రవహించు నీటిని నియంత్రించడం

(2) ఆనకట్టలు నిర్మించి జలాశయాల్లో నీరు సేకరించి నదుల నీటి ప్రమాణం తక్కువ చేయడం. సేకరించిన నీటిని నీటిపారుదల ఉద్దేశ్యాలకు వినియోగించడం

(3) జనవసతుల ప్రదేశం మరియు వ్యవసాయ భూములను వరదల నుండి రక్షించడానికి ఒడ్డుల నిర్మాణం

(4) వరదల గురించి మున్సూచనలు మరియు సకాలంలో ముందు హెచ్చరికలు ఇవ్వడం. ఇవి ప్రజలు, పశువుల మరణాలు, హాని మరియు ఆస్తులకు కలుగు నష్టాన్ని ఆపడానికి అవసరమైన సకాల చర్యలు.

## భూకుదింపు లేదా భూపాతం (Land Slide):

కొండలు లేదా పర్వతాల చూపైన ఏటవాలు కిందికి జారునటు వంటి భూరాశిని "భూ కుదింపు లేదా భూపాతం" అంటారు. ఇది గురుత్వాకర్షణ శక్తి వలన మట్టి, రాళ్ళు మరియు భగ్నావశేషాలు కింద జారు లేదా జరుగు క్రియలు.

**కారణాలు:** ప్రకృతి మరియు మానవశక్తులు రెండింటి వలన భూపాతానికి కారణమగుతాయి.

**ప్రకృతి (నైసర్గిక) కారణాలు:** సముద్ర చూపైన బండల అడుగు భాగాలను సముద్రపు అలలు హరించుకుపోవడం (కోతకు గురికావడం) వలన ఏటవాలు అడుగు భాగాల కోత, అత్యధిక వర్షాలు మరియు భూకంపాలు.

**మానవ కృత్యాలు:** అడవుల నాశనం, రైలుమార్గాలు, ఆనకట్టలు, జలాశయాలు మరియు విద్యుత్ పథకాల నిర్మాణం, తర్వితగతి గనుల పరిశ్రమ, గ్రానైట్ (రాళ్ళు) గనుల పరిశ్రమ మొదలగునవి.

**పరిణామాలు:** భూపాతాలు కూడా నైసర్గిక వినాశకర విపత్తులు. వాటి వలన కలిగే ముఖ్య పరిణామాలుః రైళ్ళు, రోడ్లకు సమస్యలు, జనవసతులు మరియు వృక్షజాలాలు భూగతం (భూమట్టం) కావడం మరణాలు-నష్టాలు మరియు ఆస్తులకు హాని. వాటిలో అప్పుడప్పుడు రోడ్లకు అడ్డంకులు సర్వ సాధారణం.

**వ్యాప్తి (వంపకం):** భారతదేశంలో భూపాతాలు కొండలు-పర్వతాల రాష్ట్రాలలో సంభవిస్తాయి. జమ్ము-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ మరియు ఈ శాన్య రాష్ట్రాలు.

**నియంత్రణా చర్యలు (విధానాలు):** ఏటవాలులు తగ్గించడం. రహదారుల ప్రక్క, ఇంకా ఇతర ఏటవాల్లులో బండలు పడకుండా అరికట్టడం, చూపైన ఏటవాలు ప్రాంతాలు మరియు జనవసతుల ప్రాంతాలలో గనులు మరియు గ్రానైట్‌గనుల కృత్యాల నియంత్రణ అటవీకరణం మొదలగు విధానాలు భూపాతాల నియంత్రకు అవసరం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## సముద్ర తీర కోత

సముద్ర అలలు నిరంతరం తీరానికి వేగంగా కబళిస్తాయి. ఈ కార్యం నిరంతరం జరగడం వలన తీరాలు క్రమేణ కోతకులోనవుతాయి. అందువలన సముద్ర అలల నిరంతర సంఘర్షణా ప్రక్రియల వలన తీరం కోత మరియు వస్తువులు లాక్కెళ్ళాడన్ని ''సముద్ర తీరకోత'' అంటారు.

**కారణాలు మరియు వ్యాప్తి:** సముద్ర తీర కోతకు సముద్ర అలలు మరియు సముద్ర అలలు మరియు సముద్ర ప్రవాహాలు ముఖ్యకారణాలు. భారత దేశంలో తీరాల కోతకు కింది మూడు ప్రధాన కారణాలు.

**(i) నైరుతి ఋతు పవనాలు:** ఇవి భారతదేశ పశ్చిమ తీర ప్రాంతాన్ని త్వరితగతిలో కోతకు గురిచేస్తాయి. ఈ కాలంలో గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక, కేరళ మరియు తమిళనాడు తీరాలు మహారాష్ట్ర, గోవా, కర్నాటక, కేరళ మరియు తమిళనాడు తీరాలు ఎక్కువగా కోతకులోనవుతాయి.

**(ii) ఉష్ణ మండల తుఫానులు:** అవి ఈశాన్య ఋతుపవనాల కాలంలో బంగాళాఖాతంలో సంభవిస్తాయి. అవి ఎక్కువ వినాశకారులు. భారతదేశ తూర్పు తీర ప్రాంతం తీవ్రంగా కోతకు కారణమవుతాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరాలు కోతకు లోనవుతాయి.

**(iii) సునామి:** సముద్రాల అడుగు భాగంలో సంభవించు భూకంపాల వలన దైత్యాకార అలలను సునామి అంటారు. అవి భారతదేశ తీరాల కోతకు కారణమవుతాయి. అందులోనూ విశేషంగా తూర్పు తీరప్రాంతం మరియు అండమాన్-నికోబార ద్వీపాల తీరం కోతకు ఎక్కువ పరిణామం చూపుతాయి.

కొన్ని మానవ కృత్యాలు కూడా సముద్ర తీరాల కోతకు కారణమవుతాయి. ఉదా: మితిమీరిన ఇసుక మరియు గ్రానైట్ (రాళ్ళు)గనులు, అలలను అడ్డుకొను అద్దంగా నిర్మాణాలు మొదలగునవి.

**పరిణామాలు:** సముద్ర కోత ఒక ప్రకృతి విపత్తు దాని ముఖ్య పరిణామాలు (i) తీరప్రాంత నిర్మాణాలు మరియు వృక్షాలు కొట్టుకొనిపోవడం (ii) తీరంలో ఇసుక మరియు గనులు త్రవ్వడాన్ని నిషేదించడం (iii) సముద్ర ఒడ్డు మరియు ఇసుక దిబ్బలు (రాశులు) రక్షించడానికి మరియు సుస్థిరత కొరకు వృక్షాలు పెంచడం.

> **మీకివి తెలిసుండనీ!**
>
> **సముద్ర అడ్డు గట్టు:** పెద్ద పరిమాణంలో రాళ్ళదిండ్లు లేదా కాంక్రీట్ దిమ్మలను సముద్ర తీరానికి సమానకోణంలో రాశి వేసి, తీరపుకోతను నియంత్రించబడుతుంది.
>
> **సముద్ర అడ్డుగోడ:** సముద్ర అలల కోతనుండి తీరాన్ని రక్షించడానికి సముద్రంబయట నిర్మించుగోడ.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

## భూకంపాలు

భూ పైరలో జరుగు వేగవంతమైన కంపనాన్ని 'భూకంపం' అంటారు. ప్రకృతి విపత్తులలో ఇది కూడా ఒకటి.

**కారణాలు:** భూకంపాలు భూఫలకల చలనం, జ్వాలాముఖి (అగ్నిపర్వతాలు), శిలాపొరల పీడనం మరియు ముడుతలు, భూపాతం, అంతర్గుహల పైకప్పులు కూలడం, మానవ నిర్మిత జలాశయాల నీటి భారం మొదలగు కారణాలవలన సంభవిస్తాయి. భారతదేశంలో ఇప్పటివరకు సంభవించిన భూకంపాలలో చాలామటుకు భూఫలకల చలనం వలన సంభవించాయి.

**కారణాలు:** భూకంపాల ప్రమాదాల వలన కలిగే ప్రముఖ పరిణామాలు: నేలమీదగల బిగుతు నిర్మాణాలు (భవనాలు), రైలు మార్గాలు, రోడ్లు, విద్యుత్ సరఫరా, సంపర్క మాధ్యమాలు, సేతువులు, ఆనకట్టల తాకిడి, కర్మాగారాలకు హాని. మానవులు మరియు పశువుల మరణం మరియు ఆస్తుల హానితోపాటు అగ్ని ప్రమాదాలు, భూగర్భజల స్థాయిలో వ్యత్యాసం, నదుల వ్యవస్థలో విచలనం లేదా అడ్డంకులు మొదలగునవి.




©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**వ్యాప్తి (వంపకం):** భారతదేశంలో కింది మూడు ప్రముఖ భూకంప మండలాలున్నాయి.

**(i) హిమాలయా మండలం:** ఇది భారతదేశంలో ఎక్కువ తీవ్రతగల భూకంప మండలం. ఇది జమ్ము-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, బిహార్‌లతో కూడియుంది. అక్కడ భూఫలకల చలనం కారణంగా భూకంపాలు సంభవిస్తాయి. ఉదా: చామోలి మరియు ఉత్తరకాశి.

**(ii) సింధూ-గంగా వలయం:** ఇది హిమాలయా మండల దక్షిణ భాగంలో ఉంది. ఇందులో రాజస్తాన్, పంజాబ్, హర్యానా ఉత్తర ప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ మైదానాలున్నాయి. ఇదొక మధ్యమ త్రీవ్రతగల భూకంప మండలం.

**(iii) ద్వీప కల్ప మండలం:** ఇది లక్షదీవులు, అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు మరియు కఛ్ ప్రదేశాలతో కూడియుంది. భారతదేశ ద్వీపకల్పం అచంచలమైన భూభాగమని పరిగణించబడింది. ఈ మండలంలో భూకంపాలు తక్కువగా సంభవిస్తాయి. అందువలన ఇటీవల ఈ మండలాన్ని ''కనిష్ట భూకంప తీవ్రతా మండలం'' గా పరిగణించబడింది.

**ముందు జాగ్రత్తా విధానాలు:**

- భూ కంప మండలాలలో జనవసతుల నిర్మాణం నిషేధం.
- భూ కంప నిరోధక భవనాల నిర్మాణాలు అనుసరించడం.
- ఉన్నత శ్రేణి భవన నిర్మాణ వస్తువుల వినియోగం మరియు బహు అంతస్తుల భవన నిర్మాణాలు నిషేధించడం.
- భూగర్భ జలాల కొరకు బావుల లోతుకోతలను నిషేధించడం.
- భూకంప తీవ్రతగల కొండలు-గుట్టల ప్రదేశాలలో నగరాభివృద్ధుల నిర్బంధం.
- చాలా పెద్ద ఆనకట్టలు మరియు జలాశయాల నిర్మాణం నిషేధించడం.
- అడవుల నాశనం మరియు తీవ్రస్వరూప గనుల కృత్యాలను అరికట్టడం.
- అంతేగాక భూకంపాలు సంభవించిన తరువాత చేపట్టవలసిన పరిష్కార విధానాలు కూడా అంతే ముఖ్యం.

**ఉదా:-** ఆహారం ఒదిగించడం, పునర్వసతి వ్యవస్థ, అంటువ్యాధుల నియంత్రణ, వైద్య వ్యవస్థ మొదలగునవి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. అత్యంత వినాశకారి వాయుగోళ విపత్తు ____________.
2. భారతదేశ తూర్పు తీరప్రాంతం ఎక్కువ ____________ పీడిత ప్రదేశం.
3. భారత దేశంలో ద్వీపకల్ప పీఠభూమిలో ____________లు అపురూపంగా సంభవిస్తాయి.
4. భారతదేశంలో అప్పుడప్పుడు ____________ లు కొండలు గుట్టల రాష్ట్రాలలో సంభవిస్తాయి.
5. సముద్ర కోతలు ఎక్కువగా ____________ ల క్రియల వలన సంభవిస్తాయి.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. ప్రకృతి విపత్తులు అనగానేమి?
2. వరదలు అనగానేమి? వాటి ప్రముఖ పరిణామాలు తెల్పండి.
3. తుఫానులు అనగానేమి? వాటి ప్రముఖ పరిణామాలు తెల్పండి.
4. భూపాతాలు (భూకుదింపులు) ఏర్పడుట గురించి మరియు పరిణామాలను వివరించండి.
5. భారతదేశంలో సముద్ర కోతలు ఏర్పడటానికి కారణాలు మరియు వ్యాప్తుల గురించి రాయండి.
6. భూకంపాల వలన కలుగు పరిణామాలు తగ్గించడానికి చేపట్ట వలసిన ముందు జాగ్రత్తలను తెల్పండి.

**III. కార్యాచరణాలు**

1. భారతదేశం భూపటం గీచి, అందులో వరదలు మరియు తుఫాను పీడిత ప్రదేశాలను గుర్తించండి
2. గత 100 సంవత్సరాలలో భారతదేశంలో సంభవించిన అత్యంత వినాశకర భూకంపాల పట్టిక తయారు చేయండి.

**IV. కార్యయోజనం**

1. ప్రకృతి విపత్తుల ఛాయా చిత్రాలు సేకరించి, ఒక ఆల్బమ్ తయారు చేయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అధ్యాయం-12

# భారత దేశ జనాభా


**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ జనాభా పరిమాణం.
- భారత దేశ జనాభా పెరుగుదల.
- జనాభా పెరుగుదలకు కారణాలు.
- జనాభాం విస్తరణ మరియు సాంద్రత.
- జనాభా వ్యాప్తి (పంపకం)ని నిర్ణయించు అంశాలు.

**జనాభా పరిమాణం:** నిర్ణీత ప్రదేశంలో నివసించు ప్రజల మొత్తం ప్రజలను 'జనాభా' అంటారు. ప్రపంచంలో చైనా తరువాత భారతదేశం రెండవ జనాభా కల్గిన దేశం. 2011 జనగణన ప్రకారం భారతదేశమొత్తం జనాభా 121.01 కోట్లు. ప్రపంచ భూ ప్రదేశంలో 2.4 శాతం ఉన్న భారతదేశ జనాభా ప్రపంచ మొత్తం జనాభాలో 17.5 శాతం ఉంది.

**జనాభా పెరుగుదల:** గత శతాబ్ద ప్రారంభంలో అనగా 1901 నుండి 1921 వరకు భారతదేశ జనాభా పెరుగుదల నిదానగతిలో ఉండేది. దీనికి ముఖ్య కారణం అధిక మరణాలు. ప్రాణాంతక వ్యాధులు మరియు వైద్య సౌకర్యాల కొరతవలన మరణాల రేటు ఎక్కువగా ఉండేది. 1921-1951 మధ్య కాలాన్ని సాధారణ జనాభా పెరుగుదల కాలంగా పరిగణించబడింది. దానికి భయంకర వ్యాధుల నియంత్రణ, వైద్య సౌకర్యంలో సంస్కరణలు మరియు నైర్మల్యీకరణ నిర్వహణవలన మరణాల రేటు తగ్గడానికి ముఖ్య కారణం.

1951-1991 అవధిలో జనాభా పెరుగుదల రేటు త్వరిత గతిలో ఉండేది. సుమారు మూడు రెట్లు జనాభా పెరిగింది. దానికి కారణాలు. మరణ రేటులో మరింత తగ్గుదల. అదే సమయంలో జననాల రేటు పెరుగుదల కొనసాగడం. 1981 తరువాత జనాభా పెరుగుదలలో తగ్గుదల ప్రారంభమైంది. అది 1981లో ఉన్న 24.7శాతం నుండి 2011 నాటికి 17.64 శాతానికి తగ్గింది.




**జనాభా పెరుగుదలకు కారణాలు:** భారతదేశ జనాభా పెరుగుదలకు చాలా కారణాలున్నాయి వాటిలో ప్రముఖమైనవి కింది విధంగా ఉన్నాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**(i) అధిక జననాల రేటు:** ప్రస్తుతం భారతదేశంలో జనాభా త్వరితగతిలో పెరగడానికి ముఖ్య అంశాలు-బాల్యవివాహాలు, ధార్మిక మరియు సామాజిక మూఢ నమ్మకాలు, బహు భార్యత్వం, పేదరికం, నిరక్షరాస్యత, ఉష్ణమండల శీతోష్ణస్థితి మొదలగునవి జనన రేటు పెరగడానికి కారణాలు.

**(ii) తక్కువ మరణాల రేటు:** ఇది భారతదేశ జనాభా పెరుగుదలకు మరొక కారణం. వైద్య సౌకర్యంలో సంస్కరణలు, ప్రాణాంతక అంటువ్యాధుల నియంత్రణ, శిశు మరణాల తగ్గుదల, విద్యా ప్రగతి మొదలగువాటి వలన మరణరేటులో తగ్గుదల అవుతూ వచ్చింది.

**జనాభా పెరుగుదల వలన పరిణామాలు:**

జనాభా త్వరిత గతిన పెరుగుదల వలన చాలా సమస్యలు ఉద్భవిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి. నిరుద్యోగం, ఆహార కొరత, అపౌష్టికత, ఎక్కువ సామాజిక బాధ్యత, ప్రాథమిక సౌకర్యాల కొరత, తక్కువ తలసరి ఆదాయం, నిధానగతిలో ఆర్థికాభివృద్ధి, పేదరికం, జీవన స్థాయిలో తగ్గుదల, పరిసరాల కాలుష్యం, రాజకీయ సంక్షోభం మొదలగునవి.

**మీకివి తెలిసుండనీ!**

- **జనగణితి:** జనాభా అధికారిక లెక్కింపు.
- **జననరేటు:** ఒక సంవత్సరంలో ప్రతి వేయిమంది జనాభాకు జన్మించి బ్రతికెడి శిశువుల సంఖ్య.
- **మరణరేటు:** ఒక సంవత్సరంలో ప్రతి వేయిమంది జనాభాకు మరణం చెందినవారి సంఖ్య.

**జనాభా పెరుగుదలను నియంత్రించు విధానాలు:** భారత ప్రభుత్వం దేశ జనాభా పెరుగుదలను నియంత్రించడానికి అనేక చర్యలు చేపట్టింది. వాటిలో ముఖ్యమైనవి కుటుంబ పథకం, మహిళా సంక్షేమ పథకాలు, ప్రచారం మరియు ప్రకటనలు. గ్రామీణ ప్రాంత ప్రజలలో జనాభా సమస్యల గురించి అవగాహన కల్పించడం మొదలగునవి.

**జనాభా విస్తరణ (వంపకం):** భారతదేశంలో జనాభా విస్తరణ సమానంగా లేదు. దానికి వివిధ రకాల భౌగోళిక మరియు సాంస్కృతిక అంశాలు కారణం. రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్ అధిక జనాభాగల రాష్ట్రం. (19.95 కోట్లు). అదేవిధంగా సిక్కంచాలా తక్కువ జనాభాగల రాష్ట్రం (6.1 లక్షలు) కేంద్ర పాలిత ప్రదేశాలలో ఢిల్లీ అత్యధిక జనాభా (1.67కోట్లు) కల్గియుంది. అయితే, లక్షద్వీపం చాలా తక్కువ జనాభా కల్గియున్నాయి.

**భారతదేశంలో తక్కువ జనాభాగల ప్రదేశాలు:** హిమాలయా పర్వత ప్రాంతాలు, మధ్య ఎత్తైన ప్రదేశాలు, థార్ ఎడారి, మరియు ద్వీపాలు (దీవులు) అదేవిధంగా అధిక జనసాంద్రతగల ప్రదేశాలు: గంగానది మైదానం, తీరప్రాంతాలు, పారిశ్రామిక ప్రదేశాలు.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

### జనసాంద్రత

ప్రతి చదరపు కిలో మీటరుకు నివసించు జనాభాను 'జనసాంద్రత' అంటారు. 2011 జనగణన ప్రకారం భారతదేశ సరాసరి జనసాంద్రత ప్రతి చ.కి.మీ.కు 382మంది. బిహార్ రాష్ట్రం చాలా ఎక్కువ జనసాంద్రత కల్గియుంది. ఆ రాష్ట్ర జనసాంద్రత ప్రతి చ.కి.మి.కు 1102మంది. అదేవిధంగా ప్రతి చ.మి.కు 17 మందిగల అరుణాచల్ ప్రదేశ్‌లో చాలా తక్కువ జనసాంద్రత ఉంది కేంద్ర పాలిత ప్రదేశాలలో ప్రతి చ.కి.మీా.కు 11,297 మందిడిల్లీలో అధిక జనసాంద్రతవుంది. అదేవిధంగా అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలలో తక్కువ జనసాంద్రత (463) ఉంది.

జనసాంద్రతాధారంగా భారతదేశాన్ని 3 మండలాలుగా విభజించవచ్చు. (i) అధిక జనసాంద్రతా ప్రదేశాలు, (ii) సాధారణ జనసాంద్రతా ప్రదేశాలు (iii) తక్కువ జనసాంద్రతా ప్రదేశాలు

**(i) అధిక జనసాంద్రత గల ప్రదేశాలు:** ఉత్తర మైదానాలు, పశ్చిమ మరియు తూర్పు తీర ప్రదేశాలు అదిక జనసాంద్రత కలిగియున్నాయి. ఆ ప్రదేశాలలో బిహార్ (1102), పశ్చిమ బెంగాల్ (1030), కేరళ (859), ఉత్తర ప్రదేశ్ (828), హర్యానా (573), పంజాబ్ (550) మరియు తమిళనాడు (555) రాష్ట్రాలు. అక్కడి జనసాంద్రతకు సారవంతమైన మట్టి, నీటి పారుదల, రవాణా-సంపర్కాల అభివృద్ధి ప్రమాన కారణాలు:




©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కేంద్రపాలిత ప్రదేశాలలో ఢిల్లీ, (17,297) చండీగఢ్ (9252), పుదుచ్చేరి (2598), డామన్-డయ్యు (2169), లక్షద్వీపాలు (2113), దాదర్-నాగర్‌హవేలి (700) అధిక జనసాంద్రతగల ప్రాంతాలు. ఈ మండలమేగాక కొన్ని పారిశ్రామిక మరియు వాణిజ్య నగరాలలో కూడా జనసాంద్రత ఎక్కువగా ఉంది. ఉదా: ముంబాయి, బెంగళూరు, చెన్నై, కోల్కత్తా, పూణె మొదలగునవి.

**(ii) సాధారణ జనసాంద్రతగల ప్రదేశాలు:** అవి ప్రతి చ.కి.మీ.కు 251-500 ప్రజలుగల ప్రదేశాలు. అవి చాలావరకు ద్వీపకల్ప పీఠభూమిలో ఉన్నాయి. అవి: జార్ఖండ్ (414), అస్సాం (397), గోవా (394). మహారాష్ట్ర (365), త్రిపుర (350), కర్నాటక (319), ఆంధ్రప్రదేశ్ (308) గుజరాత్ మరియు ఒడిశా (269) రాష్ట్రాలు. అక్కడి సాధారణ జనసాంద్రతకు ఖనిజ సంపద మరియు లోహాధారిత పరిశ్రమల అభివృద్ధి ముఖ్య కారణాలు.

**(iii) తక్కువ జనసాంద్రత గల ప్రదేశాలు:** ప్రతి చ.కి.మీ. 250 కంటే తక్కువ మంది గల ప్రాంతాలు. ఈ మండలంలో ఉన్నాయి ఉదా: మధ్య ప్రదేశ్ (136), రాజస్తాన్ (201), ఉత్తరాంచల్ (189), ఛత్తీస్‌గఢ్ (189), మేఘాలయ (132), హిమాచల్ ప్రదేశ్ (123), మణిపూర్ (122), నాగాల్యాండ్ (119), జమ్ము-కాశ్మీర్ (124), సిక్కిం (86), అండమాన్-నికోబార్ ద్వీపాలు (46) మరియు అరుణాచల్ ప్రదేశ్ (17), పర్వతాలు, కొండలు, గుట్టల ప్రాంతాలు. అరణ్య ప్రదేశం, కనిష్ట ఉష్ణోగ్రతగల లేదా పార్శ్వ ఎడారి శీతోష్ణస్థితులు తక్కువ జనసాంద్రతకు కారణాలు.

**జనాభా విస్తరణను నియంత్రించు అంశాలు:** భౌగోళిక, రాజకీయ, సామాజిక, ఆర్థిక మొదలైన అంశాలు భారతదేశ జనాభావిస్తరణ మీద ప్రభావం చూపుతాయి. వాటిలో కిందివిముఖ్యమైన అంశాలు.

**1. భౌగోళిక లక్షణాలు:** పర్వతాలు, కొండలు, గుట్టల ప్రదేశాలలో జనాభా తక్కువ ఉదా: ఉత్తర పర్వతాలు మరియు ఈ శాన్య కొండగుట్టలు. అయితే, ఉత్తర మైదానాలు మరియు నదీ ముఖజ భూములలో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది.

**2. శీతోష్ణస్థితి:** ఉత్తమ శీతోష్ణస్థితిగల ప్రదేశాలలో జనాభా ఎక్కువ. అదేవిధంగా అతిశీతల మరియు పొడి వాతావరణంగల ప్రాంతాలలో జనాభా తక్కువ ఉదా: హిమాలయాలు మరియు థార్ ఎడారి.

**3. మట్టి:** సారవంతమైన మట్టిగల ప్రాంతాలలో అధిక జనాభాతో కూడియుంటుంది. ఉదా: ఉత్తర భారతదేశ మైదానాలు, పశ్చిమ మరియు తూర్పు తీరప్రాంతాలు, పశ్చిమ మరియు తూర్పు తీర ప్రాంతాలు. అదేవిధంగా నిస్సారవంతమైన ఇసుక భూములలో జనాభా తక్కువ.

**4. వనరులు:** సమృద్ధమైన ఖనిజాలు మరియు శక్తి వనరులు గల ప్రదేశాల జనాభా సమృద్ధిగా ఉంటాయి. ఉదా: పశ్చిమ బెంగాల్, ఒడిశా మొదలగునవి.

**5. పరిశ్రమలు మరియు వాణిజ్యం:** ఎక్కువ పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్యం మరియు నగర కేంద్రాలలో జనాభా ఎక్కువ ఉదా: న్యూఢిల్లీ, బెంగళూరు, ముంబాయి, చెన్నై, కోల్కత్తా, హైదరాబాద్ మొదలగునవి.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నీటి సరఫరా, పర్యాటకాభివృద్ధి, ప్రజలు మరియు ఆస్తులకు లభించు రక్షణ అలాగే భద్రతలు కూడా జనాభా విస్తరణ మీద ప్రభావం చూపుతుంది.

## అభ్యాసాలు

**I. వదిలిన ఖాళీలను సరైన జవాబు పూరించండి.**

1. 2011 జనగణన ప్రకారం భారతదేశమొత్తం జనాభా ____________ కోట్లు.
2. ప్రపంచమొత్తం జనాభాలో ____________ శాతం భారతదేశంలో ఉంది.
3. భారతదేశంలో అధిక జనాభాగల రాష్ట్రం ____________.
4. కేంద్ర పాలిత ప్రదేశాలలో ____________ చాలా తక్కువ జనాభా కల్గియుంది.
5. భారతదేశంలో చాలా తక్కువ జనాభాగల రాష్ట్రం ____________.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. జనాభా అనగానేమి?
2. జనసాంద్రతకు నిర్వచనం ఇవ్వండి.
3. భారతదేశంలో జనాభా పెరుగుదలకు ప్రముఖ కారణాలు తెల్పండి.
4. భారత దేశ జనాభా పెరుగుదల పరిణామాలేవి?
5. భారత దేశ జనాభా విస్తరణను నియంత్రించు ప్రముఖ అంశాలను తెల్పండి.
6. భారత దేశంలో కొన్ని ప్రాంతాలలో తక్కువ జన సాంద్రతకు కారణాల గురించి వివరించండి.

**III. కార్యాచరణాలు**

1. భారతదేశంలో జనాభా అసమాన విస్తరణను నిరూపించడానికి ఒక భూపటం తయారు చేయండి.

**IV. కార్యయోజనం**

1. మీ జిల్లా జనాభాకు సంబంధించిన వివరాలన్ని సేకరించి, లఘు టిప్పణి రాయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# అర్థ శాస్త్రం

## అధ్యాయం-3

# డబ్బు మరియు ఋణం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- డబ్బు అర్థం, పుట్టుక మరియు కార్యాలు.
- బ్యాంకుల మహత్వం.
- భారతీయ రిజర్వు బ్యాంకు కార్యాలు.
- డబ్బు ఒదిగింపు మరియు దాని మాపనం.
- భారతీయ రిజర్వు బ్యాంకు అలవరచుకున్న ఋణ నియంత్రణా విధానాలు.

## డబ్బు అర్థం మరియు మహత్వం

డబ్బు ఒక ప్రాథమిక ఆవిష్కారం. అది మన నిత్య వ్యవహారాలు జరపడాన్ని సుగమం చేసి, సరుకులు-సేవల విలువ నిర్ణయం, విలువ / సంపద సేకరణ మరియు కొనసాగించగల వ్యాపారానికి అనుకూలం చేసి ఇచ్చింది.

ప్రతి విషయం క్రమశిక్షణ, దానిదే అయిన ప్రాథమిక ఆవిష్కారం ఉంది. యంత్రశాస్త్రంలో చక్రం, విజ్ఞానంలో నిప్పు, రాజకీయ శాస్త్రంలో ఓటు మరియు అర్థశాస్త్రంలో డబ్బు మొదలగునవి ప్రాథమిక ఆవిష్కారాలు. మొత్తానికి మానవుని వాణిజ్య జీవనంలో డబ్బు ఒక అవసరమైన పరిశోధన. దాని మీద మిగిలినవన్ని ఆధారపడ్డాయి.

**-జాఫరి క్రేథర్**

డబ్బుతో సరుకులు-సేవలు కొనవచ్చు. అది చెల్లింపు మాధ్యమంగా, విలువ మాపనంగా మరియు సేకరణ మాధ్యమంగా సర్వసాధారణం అయింది. రాబర్ట్సన్ గారి ప్రకారం సరుకులకొరకు చెల్లించడంలో లేదా ఇతర వ్యవహార ఋణాలు తీర్చడంలో విస్తారంగా స్వీకరించబడిన ఏదైనా వస్తువు డబ్బు.

**డబ్బు వికాసం:** మనమందరం ఇప్పుడు కాగితంతో తయారుచేసిన నోట్లు లేదా నాణేలను డబ్బుగా ఉపయోగిస్తున్నాం. అయితే, ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న డబ్బు చాలా సంవత్సరాల కాలంలో వికాసం చెందింది. ఈ వికాస దశలను మనమిప్పుడు అభ్యసిద్దాం.

**వస్తు వినిమయ పద్ధతి:** పురాతన కాలంలో ప్రజలు డబ్బు ఉపయోగించకుండానే సరుకులను పరస్పరం వినిమయం చేసుకునేవారు వస్తు వినిమయం చాలా కష్టమైన వ్యాపార విధానంగా ఉండేది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉదాహరణకు మీ దగ్గర ఆవు ఉండి, దానికి బదులుగా గొర్రె కావాలను కుంటే, అప్పుడు మీరు గొర్రె కల్గియున్న వారిని వెతుకవలసివచ్చేది. అంతేగాక గొర్రె మార్చి ఆవు కావలసిన అవసరంగల వ్యక్తినే వెతకవలసివచ్చేది. చివరకు అలాంటి వ్యక్తిని మీరు వెతికినసూ. అప్పుడు విలువ నిర్ణయిం చడం సవాలు ఎదురమ్యేది. అనగా, ఆవుకు ఎన్ని గొర్రెలు సమానం? ఆవును లేదా గొర్రెలను విభజించడం ఎలా? అందువలన వస్తు వినిమయ పద్ధతి పరస్పర కోరికల (అవసరాల) పొందిక సార్వత్రిక మూల్యాంకనం, సరుకుల విభజన సమస్య, విలువ సేకరణ సమస్యలాంటి చాలారకాల అనానుకూలనలు కల్గియుండేవి.

**వస్తురూపంలో డబ్బు:** మానవ నాగరికత వికాసానంతరపు దశలో నిర్ణయించిన పరిమాణం మరియు ఒక వస్తువు బరువును డబ్బుగా అంగీకరించి, ఆ ప్రమాణంలో వస్తువు ద్వారా ఇతర ప్రతిదానిని కొలవాల్సివుండేది. వివిధ దేశాలలో వివిధ వస్తువులను డబ్బుగా పరిగణించి ఉపయోగిం చేవారు. ఉదాహరణకు, గ్రీస్‌లో పశువులు, రోమ్‌లో గొర్రెలు చైనాలో ధాన్యాలు మొదలగునవి. అయితే, డబ్బు యొక్క ఈ రూపం వస్తు వినిమయ పద్ధతిలోని సమస్యలన్నింటిని పరిష్కరించలేదు.

**లోహపు డబ్బు:** విలువైనలోహాలైనబంగారం, వెండి, రాగి, కంచు డబ్బుగా వినియోగించబడేవి ప్రమాణిత బరువుగల మరియు ప్రత్యేకంగా బంగారం లేదా వెండితో తయారుచేసి, దానిమీద పరిపాలనా ముద్రగల బిళ్ళలను వినిమయ మాధ్యమంగా వినియోగించబడేవి. అవి వివిధ ముఖ విలువలుగలవి అయినందువలన విభజన సులభంగావుండేవి. వాటి సాగించడం మరియు చెల్లింపు కూడా అనుకూలంగా వుండేది.

| | |
|---|---|
| **కార్యాచరణం:** చరిత్రలో వివిధ రాజులు వినియోగిం చిన నాణెములను గురించి తెలుసుకోండి. | |

**కాగితపు డబ్బు:** లోహపు డబ్బును ఒక చోటనుండి మరొక చోటికి సాగించడం సురక్షిం గా లేదు. అందువలన వ్యాపారస్తులు పరిచిత లావాదేవీదారులు ఇస్తున్న లిఖిత దాఖలాలను వారి ఆజ్ఞాపిత డబ్బు ప్రమాణానికి సాక్షిగా తమతోపాటు తీసుకెళ్ళడం ప్రారంభించారు. ఆ లిఖిత దాఖలాలు నిజమైన డబ్బు కాదు. ఆయితే, అవసరాల మీద అవి డబ్బుకు వినిమయం అవుతుం డటం వలన అవి సాంకేతిక డబ్బుగా విస్తృతంగా స్వీకరించబడేవి. క్రమేణ ప్రజలు బ్యాంకులు ఇచ్చిన కాగితపు నోట్లు నిజమైన డబ్బుగా వినియోగించడం ప్రారంభించారు. తదనంతరం ప్రభుత్వాలు ఒక కేంద్ర బ్యాంకును స్థాపించిదానికినోట్లు ముద్రించి, చలామణికి తెచ్చి ఏకస్వామ్య అధికారం ఇచ్చాయి. ఆడబ్బు చట్టబద్ధ డబ్బు అయింది. ఆయా దేశాలలో జరుగు వ్యవహారాలలో ఆ డబ్బును ఎవరు కూడా తిరస్కరించకూడదు. అదేవిధంగా మన దేశంలో రూపాయి, అమెరికాలో డాలర్, ఇంగ్లాం డులో పౌండ్, జపాన్‌లో యెన్, చైనాలో యువాన్ మొదలగు పేర్లతో డబ్బు వినియోగంలో ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**బ్యాంకు డబ్బు:** వ్యాపారం మరియు వాణిజ్యం అభివృద్ధి చెందేకొద్దీ బ్యాంకు డబ్బు ఉనికిలోనికి వచ్చింది. చెక్కులు, డ్రాఫ్టులు, క్రెడిట్ మరియు డెబిట్ కార్డులు వినియోగంలోనికి వచ్చాయి. వాటిని ఉపయోగించి డబ్బులు చెల్లింపులు మరియు మార్పిడి చేయవచ్చు. చెక్కులను సరుకులు మరియు సేవల వ్యవహారంలో ఉపయోగించవచ్చు.

**ప్లాస్టిక్ డబ్బు:** అది ఇటీవల ఆవిష్కారమైంది. బ్యాంకులు తమ వినియోగదారులకు క్రెడిట్ లేదా డెబిట్ కార్డులిచ్చి దాని ద్వారా లావాదేవీలు జరుపు ప్రయోజనం కల్పించాయి. క్రెడిట్ కార్డును ఎలెక్ట్రానిక్ యంత్రం మీద ఒత్తి లాగినప్పుడు కొనేవారి అప్పుఖాతా నుండి అమ్మేవారి ఖాతాలోనికి డబ్బు చెల్లించ బడుతుంది. డెబిట్ కార్డులో డబ్బు కొనేవారి పొదుపు ఖాతానుండి చెల్లించ బడుతుంది. వాటిని ప్లాస్టిక్‌తో చేసినందున వాటిని ప్లాస్టిక్ డబ్బు అంటారు.

## 2. డబ్బుకార్యాలు:

డబ్బు కార్యాలను ముఖ్యంగా మూడు గుంపులుగా వర్గీకరించబడింది అవి‘ ప్రాథమిక లేదా ముఖ్య కార్యాలు; పూరక కార్యాలు మరియు ఇతర కార్యాలు.

**ప్రాథమిక లేదా ముఖ్య కార్యాలు:** డబ్బు యొక్క ప్రాథమిక కార్యాలు కింది విధంగా ఉన్నాయి.

**అ. వినిమయ మాధ్యమం లేదా చెల్లింపు సాధనం:** సరుకుల ఖరీదు మరియు అమ్మకం లో డబ్బును మధ్యవర్తి సాధనంగా ఉపయోగిస్తాం. డబ్బు వినియోగ వ్యవహారాన్ని రెండు భాగాలుగా చేయడం వలన డబ్బు లభిస్తుంది. రెండవది ఆ డబ్బును ఉపయోగించుకోని సరుకులు, సేవలు ఖరీదు చేయ బడుతుంది.

**ఆ. విలువ నిర్ణయం:** డబ్బు వినిమయ పద్ధతి చాలా పెద్ద అనానుకూలాన్ని నిర్మూలించింది. అది అన్ని సరుకులు మరియు సేవల విలువను వెలరూపంలో వ్యక్తవరుస్తుంది. అన్ని సరుకులు, సేవల విలువ డబ్బు రూపంలోని వెలలో (దరలు) వ్యక్తమైనప్పుడు వ్యవహారం సులభంగా జరుగుతుంది.

**పూరక కార్యాలు:** డబ్బు పూరక కార్యాలేవనగా–

**అ. ఆలస్య చెల్లింపు ప్రమాణం:** డబ్బు భవిష్యత్‌లో చెల్లింపులకు కూడా సహాయపడుతుంది ఋణం పొందినవారు నిర్దిష్ట ప్రమాణంతో డబ్బును భవిష్యత్తులో నిర్దిష్ట తేదీన పునర్ చెల్లించు (తిరిగి చెల్లించడం) మీద ఋణం (అప్పు)గా పొందవచ్చు అదేవిధంగా ఒకవ్యక్తి ప్రస్తుతానికి సరుకులు కొని, వాటి డబ్బును తరువాత నిర్ణీత తేదీన చెల్లించవచ్చు.

**ఆ. విలువ లేదా ఖరీదు శాక్తి నిల్వ:** సరుకులు నాశనం చెందు లక్షణం కల్గియుండుటవలన వస్తువినిమయ పద్ధతిలో సంపద పొదుపు లేదా నిల్వ చాలా కష్టంగా ఉండేది. అయితే, డబ్బు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వినియోగం ప్రారంభమైన తరువాత సరుకులను వాటి విలువరూపంలో పొదుపు లేదా నిల్వ చేయడం చాలా సులభమైంది.

**ఇ. విలువ మార్పిడి లేదా ఖరీదు శక్తి మార్పిడి:** డబ్బు ద్వారా సరుకులు–సేవలను ఒక స్థళం నుండి మరొక స్థళానికి మార్పిడి చేసి వినిమయం చేయడం సులభమైంది. ఆదిశలోనే వ్యాపారం వృద్ధిచెందింది. వ్యక్తి–వ్యక్తుల మధ్య మార్పిడి కూడ సులభమైంది.

## 3. బ్యాంకులు

బ్యాంకులు ఆర్థికాభివృద్ధిలో మహత్తర పాత్ర వహిస్తున్నాయి 1949లో భారతీయ బ్యాంకింగ్ నియంత్రణ చట్టం బ్యాంకింగ్ కంపెనీని "భారతదేశంలో బ్యాంకింగ్ వ్యవహారం జరుపు ఏదైన కంపెని బ్యాంకింగ్ కంపెని అనిపించుకుంటుంది." "బ్యాంకింగ్" అనగా అప్పులిచ్చేడి లేదా పెట్టుబడులు పెట్టు ఉద్దేశ్యం కొరకు సర్వజనుల నుండి డబ్బును జమలుగా స్వీకరించి, అవసరాలు లేదా వేరేవాటి ఆధారంగా డబ్బు. పునర్చెల్లించడమేగాక, చెక్కులు, డ్రాఫ్టులు, ఆదేశాలు మొదలగు వాటి ద్వారా డబ్బు వాపసుపొందు ప్రక్రియే బ్యాంకింగ్ అవుతుంది.

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో 29 సార్వజనిక రంగాల బ్యాంకులేగాక (1969 లో 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేయగా, 1980లో తిరిగి 6 బ్యాంకులను జాతీయకరణం చేయబడ్డాయి); ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (1976 లో స్థాపితం): ప్రైవేట్ రంగ బ్యాంకులు, సహకార బ్యాంకులు మరియు భారతీయ రిజర్వు బ్యాంక్‌లో నమోదుచేసుకున్న మరియు దాని నియంత్రణకు లోబడిన ఇతర బ్యాంకులు ఉన్నాయి.

**బ్యాంకుల మహత్వం:** ఆర్థికాభివృద్ధిలో బ్యాంకులు మహత్తర పాత్ర వహిస్తున్నాయి. అవి సార్వజనిక పొదుపు నిల్వలు చేసి, వాటిని పెట్టుబడిదారులకు ఋణాల రూపంలో ఒదిగిస్తాయి. దాని ద్వారా పెట్టుబడుల సేకరణ మరియు సంచయనంలో అవి ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. వివిధ సాధనాల ద్వారా వినియోగదారులకు డబ్బు చెల్లింపులకు అనుకూలకరమైన మార్గాలు ఒదిగించాయి. వాణిజ్య–వ్యవహారాలకు బ్యాంకులు నడుస్తున్న మార్కెట్ వడ్డీరేట్లలో ఋణాలిచ్చి, దాని ద్వారా వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవారంగాల అభివృద్ధికి సహాయపడుతున్నాయి. అంతేగాక బ్యాంకులు బిల్లుల వినిమయా (Bills fo Exchange)లను చేస్తాయి. ఇవి మాత్రమేగాక అవి డ్రాఫ్టులు, క్రెడిట్ మరియు డెబిట్ కార్డులు ఇచ్చి సులభ వ్యవహారాలకు దారి కల్పిస్తునాయి. షేర్లల్లో కూడా పెట్టుబడులు పెడుతాయి.

**4. భారతీయ రిజర్వ్ బ్యాంకు:** భారతదేశ కేంద్రీయ బ్యాంక్‌గా భారతీయ రిజర్వ్ బ్యాంకును (ఆర్‌బిఐ) 1935 ఏప్రిల్ 1న స్థాపించబడింది. అది 01.01.1949న జాతీయకరణం చేయబడింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఆర్.బి.ఐ కార్యాలు

**మీకివి తెలిసుండనీ**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రస్తావనలో దాని కార్యాలను ఈ కిందగా వర్ణించబడింది. "బ్యాంక్ నోట్లు ఇవ్వడాన్ని నియంత్రించడం మరియు భారతదేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడు ఉద్దేశ్యంతో భద్రతలను పెట్టడమేగాక దేశ హితం కాపాడునట్లు డబ్బు మరియు ఋణాల వ్యవస్థను నిర్వహించడం.

**1. నోట్ల చలామణి ఏకస్వామ్యం (అధికారం):** ఆర్‌బిఐకి రూ.1, 2, 5, 10, 20, 50, 100, 500 మరియు 2000 ముఖవిలువగల నోట్లు ముద్రించి, చలామణిలోనికి తెచ్చేడి అధికారం ఉంది ఒకరూపాయి నోటును ప్రభుత్వ పరంగా ఆర్‌బిఐ ముద్రించి చలామణి చేస్తోంది.

**2. ప్రభుత్వ బ్యాంకుగా కార్యనిర్వహణ:** ఆర్‌బిఐ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల జమలను స్వీకరిస్తుంది. అది ప్రభుత్వ పరంగా పన్నులు మరియు ఇతర చెల్లింపులను స్వీకరించి, ప్రభుత్వ ఆదేశం మేరకు డబు చెల్లింపులు కూడా చేస్తుంది ప్రభుత్వ ఋణ పత్రాలు, ఖజానా డ్రాఫ్టులు ఇవ్వడమేగాక ప్రభుత్వ ఆర్థిక సలహాకారునిగా పనిచేస్తుంది. ప్రభుత్వాలకు అవసరంవున్న అల్పావధి ఋణ వ్యవస్తను కూడా ఒదిగిస్తుంది.

**3. బ్యాంకులకు బ్యాంకుగా కార్య నిర్వహణ:** ఆర్‌బిఐ బ్యాంకులకు బ్యాంకుగా పనిచేస్తుంది. దేశంలోగల బ్యాంకులన్నింటిని నియంత్రిస్తుంది. బ్యాంకులన్ని తమ జమల డబ్బు నిర్ణయించిన భాగాన్ని ఆర్‌బిఐకు కేటాయించాలి. బ్యాంకులకు అధిక డబ్బు అవసరమైనప్పుడు వాటికి ఆర్‌బిఐ ఋణం ఒదిగిస్తుంది. అది బ్యాంకుల ఆర్థిక నిర్వహణ గురించి మార్గదర్శకాలిస్తుంది.

**4. జాతీయ చెల్లింపుల కేంద్రంగా కార్య నిర్వహణ:** బ్యాంకుల మధ్య వ్యవహారాలను సరిగ్గా పరిష్కరించడానికి ఆర్‌బిఐ చెల్లింపుల కేంద్రంగా పనిచేస్తుంది.

**5. ఋణ ప్రమాణ నియంత్రణ:** దేశంలో నిరీక్షించిన ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా వాణిజ్య బ్యాంకులు ఇచ్చే ఋణాల ప్రమాణాన్ని ఆర్‌బిఐ నియంత్రిస్తుంది.

**6. విదేశీ వినిమయ నిల్వల పర్యవేక్షణ:** ఆర్‌బిఐ విదేశీ వినిమయ నిల్వల పర్యవేక్ష కుడిగా పనిచేస్తుంది. ఈ కార్యం మన డబ్బు వేరేదేశాల డబ్బుకు మార్పిడి జరుగు వినిమయ రేట్లను నియంత్రించడానికి సహాయపడుతుంది. విదేశీ వినిమయ రేట్లలోని అనపేక్షిత హెచ్చు తగ్గులను తక్కువ చేయడానికి, పరిస్తితుల ఆధారంగా ఆర్‌బిఐ విదేశీ డబ్బును కొనడం మరియు అమ్మడం విధానం చేపడుతుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**7. బ్యాంకింగ్ ఆసక్తిలో అభివృద్ధి:** ప్రజలిలో బ్యాంక్ వ్యవహార ఆసక్తిని అభివృద్ధి చేయడం ద్వారా పొదుపును ఆర్‌బిఐ సాంస్థీకరణ చేసింది. బ్యాంక్ సౌకర్యాలను అన్ని ప్రదేశాలకు విస్తరించు ప్రయత్నం చేసింది.

భారతదేశ ఆర్థికాభివృద్ధిని తీవ్రం చేయడానికి ఆర్‌బిఐ మహత్తర పాత్ర వహించింది. అది అంకి అంశాల (లెక్కింపు) సేకరణ, పరిణామకర పరిశోధన చేపట్టడం మరియు బ్యాంకింగ్ సంబంధ జ్ఞాన పంపకాల సంపన్న పరంపరను కల్గియుంది. దేశం చాలా రకాల ఆర్థిక సంక్షోభాలను సరిగ్గా ఎదుర్కోవడానికి ఆర్‌బిఐ విధానాలు చాలా సహాయపడ్డాయి.

**మీకివి తెలిసుండనీ**

చాలా పురాతన కేంద్ర బ్యాంకు 1668లో స్థాపించబడిన స్వీడన్‌కు చెందిన 'రిక్స్ బ్యాంక్'; బ్రిటన్‌కు చెందిన కేంద్ర 'బ్యాంకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్' 1694లో స్థాపించబడింది అమెరికా కేంద్ర బ్యాంకు 'ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్' 1913లో స్థాపించబడింది.

## 5. డబ్బు సమకూర్చడంలో నియంత్రణ

దేశ ఆర్థిక మండళి ఇచ్చిన కరెన్సి నోట్లు మరియు నాణేలు ఆదేశ డబ్బు ఒదిగించడం అవుతుంది. అంతేగాక దేశ బ్యాంకులలోగల పొదుపు మరియు కరెంట్ (చాల్తి) ఖాతాలలోవున్న నిల్వలను కూడా డబ్బుగా పరిగణించబడుతుంది. ఆ ఖాతాలలోని డబ్బును బ్యాంకుల నుండి అల్పకాల సూచనలిచ్చి లేదా అవసరాలాధారంగా బయటికి తీయవలసివున్నందున వాటిని అవసరాలు లేదా డిమ్యాండ్ జమలు అని పిలుస్తారు. మిగిలిన జమలకు నిర్ణీత కాలావధి ఉన్నందున అవి ముందస్తు జమలుగా ఉంటాయి. అందువలన ఏ సమయంలోనైనా ప్రజల దగ్గరవున్న కరెన్సి మరియు పొదుపు జమల మొత్తాన్ని అప్పటి సమకూర్చడంలోగల మొత్తం డబ్బు ప్రమాణలగా లెక్కించబడుతుంది.

భారతదేశంలో డబ్బు ఒదిగించడంలో నాలుగు పరికల్పనలను వినియోగించబడుతుంది: M1, M2, M3 మరియు M4 వాటిని కింది విధంగా వ్యాఖ్యానించవచ్చు.

M1 = కరెన్సి నోట్లు మరియు నాణెములు + వాణిజ్య బ్యాంకులలోగల నిఖర పొదుపు జమలు.

M2 = M1+ తపాలా కార్యాలయాలలోగల పొదుపు జమలు.

M3 = M1+ వాణిజ్య బ్యాంకులలోగల ముందస్తు జమలు.

M4 = M3+ తపాలా కార్యాలయాలలోగల మొత్తం జమలు.

ఆర్థిక నిర్వహణ దృష్టివలన M1 మరియు M2 చిన్నమొత్తాల డబ్బుగా పరిగణించగా, M3 మరియు M4లను విశాల (పెద్ద మొత్తం) డబ్బుగా పరిగణించబడుతాయి. ఈ డబ్బు ఒదిగించడం తప్ప వాణిజ్య బ్యాంకులు తాము స్వీకరించిన జమల ఆధారంగా ఎన్నోరెట్లు పెద్ద మొత్తంలో ఋణాలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సృష్టించి, వాణిజ్యం మరియు ఇతర ఉద్దేశ్యాలకు ఇస్తాయి. అది కూడా ఆర్థిక వ్యవస్థలో చలామణిలోగల డబ్బు ప్రమాణాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ డబ్బు ఒదిగించడం ఒకవైపు ఉండగా, మరోవైపు సరుకులు–సేవలు సమకూర్చడం దేశంలోని దరల హెచ్చుతగ్గు స్థితిని ప్రభావం చూపుతాయి. డబ్బు సమాకూర్చడం అధికమైనప్పుడు దానికి తగ్గట్లుగా సరుకులు–సేవల ఒదిగించడం లేనప్పుడు దరలు తీవ్రంగా పెరగడం ప్రారంభించి చాలామటుకు సపన్యలు ఉద్భవమవుతాయి.

దరలలో కొద్దిగా పెరుగుదల ప్రమాణం ఆర్థికతకు శక్తిదాయకు అయినప్పటికీ తీవ్ర దరల పెరుగదల ప్రజల ఖరీదు శక్తి మరియు ఆదాయ పంపకాలను తీవ్రంగా బాధించడమేగాక పెట్టుబడిదారుల నిరీక్షలను కూడా తగ్గించి (నాశనంచేసి) ఆర్థికాభివృద్ధికి సమస్య ఏర్పడుతుంది.

ఇలాంటి సందర్భాలలో పరిస్థితికనుగుణంగా ఆర్‌బిఐ డబ్బు ఒదిగించడంలో మార్పులు తెస్తుంది. అయితే, బ్యాంకులు ఋణాలిచ్చేడి సామర్థ్యాన్ని నియంత్రించడానికి అది చాలా రకాల నిర్దిష్ట విధానాలు అనుసరిస్తుంది. ఈ విధానాలు ఋణాల ఖర్చులేగాక ఋణాలిచ్చే ఉద్దేశ్యాలను కూడా పరిణమిస్తాయి. డబ్బు సమకూర్చడం మరియు ఋణాల ప్రమాణంలో నియంత్రణ కొరకు ఉన్న విధానాలను మొత్తానికి 'ఆర్థికనీతి' గా పిలుస్తాం. ఇప్పుడు మనం ఆర్‌బిఐ చేపట్టు ఋణ నియంత్రణా విధానాలను సంక్షిప్తంగా చర్చిద్దాం.

## 6. ఋణం / అప్పు నియంత్రణా విధానాలు

మనం వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు అవి పరిమాణాతాత్మక మరియు గుణాత్మక విధానాలు.

## అ. పరిమాణాత్మక ఋణ నియంత్రణా విధానాలు

ఈ సాధనలు వ్యవహారం మరియు ప్రజలకు లభ్యమయ్యే డబ్బు ప్రమాణాన్ని పరిణమిస్తాయి.

**(i) బ్యాంక్ రేటు:** కేంద్ర బ్యాంకు మిగతా బ్యాంకులకు ఆమోదిత భద్రతల కనుగుణంగా లేదా యోగ్య వినిమయ బిల్లులను విధించు మూల వడ్డీరేటుల కనుగుణంగా లేదా యోగ్య వినిమయ బిల్లులను విధించు మూల వడ్డీరేటు అవుతుంది. అది బ్యాంకులు తమ వినియోగదారులకు విధించు వడ్డీరేటును నిర్ణయించు కిందిస్థాయి రేటు బ్యాంకులు ఇచ్చేడి ఋణ ప్రమాణాన్ని ప్రభావితం చేస్తుంది. బ్యాంక్ రేటు ఎక్కువైనప్పుడు మొత్తానికి ఋణం ఖర్చు పెరిగి ఋణాలివృతం తగ్గుతుంది బ్యాంక్ రేటు తగ్గినప్పుడు ఋణాల ఖర్చు తక్కువ ఋణాలివ్వడం పెరుగుతుంది.

**(ii) స్వతంత్ర మార్కెట్ కార్యాచరణ:** ఆర్థిక మార్కెట్‌లో స్వతంత్రంగా ప్రభుత్వ భద్రతలను కేంద్ర బ్యాంకు కొనెడి మరియు అమ్మకం చేయు విధానమే స్వతంత్ర మార్కెట్ కార్యాచరణం.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రభుత్వ భద్రత అమ్మకం సార్వజనికలు మరియు బ్యాంకులు దగ్గర డబ్బును కేంద్ర బ్యాంకుకు మార్పిడి చేస్తే, భద్రతల ఖరీదు డబ్బును కేంద్ర బ్యాంకునుండి సర్వజనులకు మరియు బ్యాంకులకు మార్పిడి చేస్తుంది. ఈ విధంగా డబ్బు/ఋణ ప్రమాణాన్ని ఆర్‌బిఐ నియంత్రిస్తుంది.

**(iii) కేటాయింపుల నిష్పత్తి అవసరాలను హెచ్చుతగ్గులు చేయడం:** వాణిజ్య మరియు ఇతర బ్యాంకులు ఆర్‌బిఐ సూచనల ప్రకారం రెండు రకాల కేటాయింపులు పొందవలసి వుంటుంది. ఒకటి నగదు కేటాయింపుల నిష్పత్తి కాగా, మరొకటి చట్ట బద్ధ నగదు కేటాయింపుల ద్రవ్య నిష్పత్తి. చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తి బ్యాంకులు తమ మొత్తం జమల నిర్ణయించిన ప్రమాణాన్ని నగదుగా వుంచుకొను చట్టబద్ధ ప్రమాణం నగదు కేటాయింపుల నిష్పత్తి బ్యాంకులు తమ మొత్తం జమల నిర్ణయించిన ప్రమాణాన్ని ఆర్‌బిఐలో జమచేయవలసిన ప్రమాణం ఈ రెండూ నిష్పత్తులను పెంచినప్పుడు బ్యాంకుల దగ్గర నిత్య వ్యవహారాలకు డబ్బు తక్కువగా లభ్యమవుతుంది. వాటిని తగ్గించినప్పుడు డబ్బు ఎక్కువ ప్రమాణంలో లభ్యమవుతుంది.

## ఆ. గుణాత్మక ఋణ నియంత్రణా విధానాలు

గుణాత్మక లేదా ఎంచుకోబడిన ఋణ నియంత్రణా విధానాలు ఋణం పొందు ఉద్దేశ్యం మరియు దాని వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రముఖ గుణాత్మక ఋణ నియంత్రణ విధానాలు ఇలావున్నాయి.

**(i) మార్జిన్ ప్రమాణంలో మార్పు:** ఋణం పొందునప్పుడు బ్యాంకు భద్రత అడుగుతుంది. లేదా ఋణంలో నిర్దిష్ట ప్రమాణాన్ని ఋణ గ్రహీతే మార్జిన్ డబ్బుగా భరించవలసి ఉంటుంది. ఏ ఉద్దేశ్యానికైనా ఋణాలివ్వడాన్ని ఉత్తేజపరచడానికి మార్జిన్ డబ్బు ప్రమాణాన్ని తగ్గించవచ్చు. అదేవిధంగా ఋణాలివ్వడాన్ని నిరుత్తేజపరచడానికి మార్జిన్ డబ్బు ప్రమాణాన్ని పెంచవచ్చు.

**(ii) గరిష్ట ఋణ పరిమితి:** నిర్దిష్ట ఉద్దేశ్యాల కొరకు ఇచ్చే ఏదైనా ఉద్దేశ్యానికి ఎక్కువగా ఋణాలివ్వడం అరికడుతుంది.

**(iii) నైతిక ఒత్తిడి:** మొత్తానికి చాలా ఉద్దేశ్యాలకు అప్పులివ్వడం లేదా చాలా ఉద్దేశ్యాలకు ఋణ ప్రమాణం తగ్గించడానికి ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకుల మీద నియమిత సూచనలు లేదా విజ్ఞాపనల ద్వారా నైతిక ఒత్తిడి పెంచు చర్య.

**(iv) నేరుగా (ప్రత్యక్ష) చర్యలు:** ఎప్పుడైతే మిగలిన విధానాలన్ని నిష్ఫలమవుతాయో అప్పుడు ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలను నేరుగా నియంత్రించు చర్య చేపడుతుంది. అది ఒక శిక్షరూపంలో ఉన్నందున దానిని చిట్టచివరలో ఉపయోగించబడుతుంది.

ఈ విధంగా బ్యాంకులు భారతదేశంలో ఆర్‌బిఐ, చాలా విధానాల ద్వారా డబ్బు ప్రమాణం నియంత్రించి, తద్వారా దరల పరిస్థితి మరియు మొత్తానికి అభివృద్ధి గతిని ప్రభావితం చేస్తాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. ఖాళీ వదిలిన స్థళాలను సరైన జవాబులతో పూరించండి.**

1. వస్తు వినిమయ పద్ధతిలో వస్తువులకు బదులు ____________ వినిమయం చేయబడేవి.
2. చెక్‌లు ____________ డబ్బు సాధానాలు.
3. భారతీయ రిజర్వ్ బ్యాంకు ____________ సంవత్సరంలో స్థాపించబడింది.
4. జపాన్ దేశ డబ్బును ____________ అనిపిలుస్తారు.
5. భారత ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను ____________ లో జాతీయ కరణం చేసింది.
6. చిన్న మొత్తంలో డబ్బు సమకూర్చడాన్ని ____________ మరియు ____________ ద్వారా కొలుస్తాం.
7. దరల హెచ్చుతగ్గులు డబ్బు సమకూర్చడం సరుకులు, సేవలు సమకూర్చడం కంటే ____________ ఉన్నప్పుడు సంభవిస్తుంది.

**II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.**

1. వస్తు వినిమయ పద్ధతి అనగానేమి?
2. డబ్బు అర్థం మరియు కార్యాలు వివరించండి.
3. ఆర్‌బిఐ కార్యాలు వివరించండి.
4. భారతదేశంలో వినియోగిస్తున్న డబ్బును సమకూర్చు వివిధ పరికల్పనలను వివరించండి.
5. ఆర్‌బిఐ ఉపయోగించు ఋణ నియంత్రణా విధానాలు వివరించండి.

**III. కార్యాచరణాలు.**

1. వాణిజ్య బ్యాంకుల కార్యాలు పరిశీలించి, వివరాలివ్వండి.
2. మీకు సమీపంలోని బ్యాంకును సందర్శించి, దాని కార్యాచరణ గురించి నివేదిక తయారుచేయండి.

**IV. కార్యయోజనం.**

1. సరైన చిత్రాలు ఉపయోగించుకొని డబ్బు వికాసాన్ని వివరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం-4

# సర్వజన ద్రవ్యం మరియు ఆదాయ-వ్యయాలు

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- సర్వజన ద్రవ్యం అర్థం మరియు మహత్వం.
- ఆదాయ-వ్యయాలు.
- సర్వజన వ్యయాలు మరియు సర్వజన ఆదాయాలు.
- ద్రవ్యలోటు మరియు నిధుల కొరత.

©KTBS Not to be republished

## పరిచయం

మీకు మీ కుటుంబం ఏఏ మూలాలనుండి ఎంతెంత ఆదాయం పొందుతుందో అను వివరాలున్నాయా? ప్రతి కుటుంబ సభ్యుడు వ్యవసాయం, పరిశ్రమలు లేదా సేవారంగంలో తమను పొందు పరచుకొని (పనిచేసి) ఆదాయం పొందుతారు. వ్యక్తులు ఆదాయాన్ని గుత్తి లేదా అద్దె (భూమి, పొలం మరియు ఇతర ఆస్తులమీద); కూలి (వివిధ ఆర్థిక కృత్యాలలో పాల్గొని తమ శ్రమ నివ్వడం ద్వారా); వడ్డీ (ఆర్థికసంస్థలలో డబ్బు పెట్టడం ద్వారా లేదా ఇంకెవరికైనా అప్పులివ్వడం ద్వారా); మరియు లాభాల (ఒక ఉత్పాదక కృత్యంలో డబ్బు పెట్టడం ద్వారా) రూపంలో ఆదాయం పొందుతారు.

సాధారణంగా ఆదాయాన్ని ఒక సంవత్సరం కాలానికి అందాజు వేయబడుతుంది. ఆ విధంగా పొందు ఆదాయాన్ని వినియోగం మరియు అభివృద్ధి ఉద్దేశ్యాల కొరకు ఖర్చు చేయబడుతుంది. వ్యక్తి లేదా కుటుంబం తన ఆదాయం మరియు ఖర్చును సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అభివృద్ధి సాధించడం ఒక కళ. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువైనప్పుడు ఋణం చేయవలసివస్తుంది. ఇలా వ్యక్తి లేదా కుటుంబ ఆదాయం, వ్యయం మరియు ఋణాల నిర్వహణ గురించి తెలుసుకోవడాన్ని "వ్యక్తిగత ద్రవ్యం" అంటారు అదే విధంగా ప్రభుత్వం తనదే అయిన ద్రవ్యాన్ని నిర్వహిస్తుంది. ఆదే సర్వజనద్రవ్యం. ఈ అధ్యాయంలో ప్రభుత్వం తన ద్రవ్యాన్ని ఎలా నిర్వహిస్తుందో తెలుగుకుందాల.

## సర్వజన ద్రవ్య అర్థం – మహత్వం

సర్వజన ఆదాయం వ్యయం మరియు ఋణాలు నిర్వహణ గురించి అధ్యయనం చేయడమే సర్వజన ద్రవ్యం. ప్రభుత్వ ఆదాయం మరియు ఖర్చుల నిర్వహణ అలాగే వాటిలోని పొందిక చేయు ప్రక్రియ గురించి అభ్యసించడమే సర్వజన ద్రవ్యం అని డాల్టన్ వ్యాఖ్యానించారు. సర్వజన ద్రవ్యం ప్రభుత్వ ఆదాయం, వ్యయం మరియు ఋణాల నిర్వహణ సమగ్ర చిత్రణను ఇస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సర్వజన ద్రవ్య మహత్వం:** ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించు ఉద్దేశ్యంతో ప్రభుత్వం తన ఆదాయం, వ్యయం మరియు ఋణాలకు సంబంధించి కాల-కాలానికి అనుసరించు విధానాన్ని రాజద్రవ్య విధానం లేదా కోశీయ విధానం అంటారు. ఆర్థికాభివృద్ధి మరియు స్థిరత్వం సాధించి, ఆదాయంలో సమాన పంపకాలు సాధించడం రాజద్రవ్య విధానం యొక్క ప్రముఖ ఉద్దేశ్యం.

అభివృద్ధిపర పన్నుల విధానం అలవరచుకొని, ప్రభుత్వం సంపన్నుల ఆదాయం మీద ఎక్కువ పన్నులు విధించి, అలా సేకరించిన ఆదాయాన్ని పేదల సంక్షేమం కొరకు ఖర్చు చేసినప్పుడు దేశం లోని అసమానతలు తక్కువ అవుతాయి. అంతేకాకుండా ఆ ఆదాయాన్ని అభివృద్ధి కార్యాల మీద ఖర్చుచేసినప్పుడు మొత్తానికి అభివృద్ధి స్థాయి పెరిగి, అందరికీ ప్రయోజకరం అవుతుమది. అదే విధంగా ఆర్థిక వెనుకంజ సందర్భాలలో ఖర్చులు పెంచి, ఆర్థికముందడుగ సందర్భాలలో ఖర్చులు తగ్గించి. ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వాన్ని సాధిస్తుంది. ఆదాయం, వ్యయం మరియు వాటి మధ్య పొందికలు వార్షిక ఆదాయ-వ్యయం లేదా ముందస్తు పత్రాల భాగమైనందున, సర్వజన ఆర్థిక అధ్యయనం ఆదాయ-వ్యయాల విశ్లేషణకు కూడా సహాయపడుతుంది.

**ఆదాయ-వ్యయాలు లేదా ముందస్తు పత్రం:** ప్రభుత్వం ప్రతి సంవత్సరం తన ఆర్థిక సంవత్సర ఆదాయ-వ్యయాలను ముందుగానే తయారు చేస్తుంది భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై దాని తరువాత సంవత్సరం మార్చి 31కి ముగుస్తుంది. తరువాత సంవత్సర ఆదాయ-వ్యయాలను ప్రభుత్వం సదరు ఏడాదిలో తయారుచేసి పార్లమెంటు ఆమోదం పొందుతుంది ఆ ఆదాయ-వ్యయాల ద్వారా తన రాజద్రవ్య (కోశీయ విధానం) విధాన ఉద్దేశ్యాలను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అలాగయితే ఆదాయ-వ్యయం అనగానేమి?

ప్రభుత్వ ఒక సంవత్సర ఆదాయం మరియు ఖర్చుల గురించి తయారుచేసిన అంచనా పట్టికను ఆదాయ-వ్యయ పత్రం లేదా ముందస్తు పత్రం అని పిలుస్తారు. అది ప్రభుత్వ ఆదాయం మరియు ఖర్చును తెలుపు ఒక దాఖలా. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ్మదే అయిన ప్రత్యేక ఆదాయ -వ్యయాలను తయారు చేస్తాయి. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ ఆదాయ-వ్యయాలను కేంద్ర ఆర్థిక మల్రతి ఆర్థిక శాఖ సహకారంతో తయారుచేస్తారు. సాధారణంగా ఆర్థిక మంత్రి ప్రతిసంవత్సరం ఫిబ్రవరి లేదా మార్చినెల సమావేశాలలో లోకసభలో కేంద్ర ఆదాయ-వ్యయాలను ప్రవేశ పెట్టుతారు. లోకసభ మరియు రాజ్యసభలు రెండూ ఆదాయ-వ్యయారల పత్రం మీద సుధీర్ఘ చర్చ జరిపి, మార్చి 31 లోపల రెండు సభల ఆమోదం పొందబడుతుంది.

ఆదాయ-వ్యయాల పత్రంలో మూడు రకాలున్నాయి ఆదాయ-వ్యయాల పత్రంలో ప్రభుత్వ ఆదాయం ప్రభుత్వ ఖర్చుకంటే ఎక్కువ వున్నచో, దానిని **పొదుపు ఆదాయ-వ్యయం** అంటారు. ఆదాయ-వ్యయ పత్రంలో ప్రభుత్వ ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నచో దానిని **లోటు ఆదాయ-వ్యయం** (ఆర్థికలోటు) అంటారు. ప్రభుత్వ ఆదాయం మరియు ఖర్చు సమానంగా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉన్నచో, దానిని **సమతోలన ఆదాయ-వ్యయం** అంటారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలాంటి దేశాలలో ప్రభుత్వాలు కొరతగల ఆదాయ-వ్యయాల (ఆర్థికలోటు)ను ప్రవేశపెట్టడం ద్వార తన ఖర్చులు పెంచుకొని, ఆర్థికాభివృద్ధి సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## 2.1 సర్వజన ఖర్చులు

ప్రభుత్వం దేశరక్షణ, పాలనానిర్వహణ, ఆర్థికాభివృద్ధి మరియు ప్రజల యోగక్షేమాల దృష్టితో వివిధ కార్యాచరణల కొరకు డబ్బు ఖర్చు చేస్తుంది. దానిని సర్వజన ఖర్చు (వ్యయం) అంటారు. అనగా, ప్రభుత్వం తన ప్రజల హితదృష్టితో చేయు వ్యయమే సర్వజన ఖర్చు. 20 వ శతాబ్దంలో సంక్షేమ రాష్ట్రాల పుట్టుకతో ఆధునిక ప్రభుత్వాల కార్యక్షేత్రం మరియు పాత్ర విస్తరించబడింది. అందువలన సర్వజన ఖర్చు కూడా పెరిగింది. భారతదేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ్మదే అయిన ఖర్చు బాబ్తులను కలిగియున్నాయి

20 వశతాబ్దంలో ప్రభుత్వ పాత్రల విస్తారం అధికమైనందువలన సర్వజన ఖర్చుకూడా పెరిగింది. సర్వజన ఖర్చు ఆర్థికాభివృద్ధిని పోషించు సౌకర్యాలను సృష్టించి రక్షించాల్సివుంటుంది. అది పెట్టుబడులు పెట్టడానికి గల వాతావరణాన్ని సంస్కరించవలసి వుంటుంది. పొదుపు, పెట్టుబడి మరియు నావీన్యతలకు ఉత్తేజకాలను ఒదిగించవలసి వుంటుంది. అంతేగాక ఆర్థికాభివృద్ధిని తీవ్రం చేసి స్థిరత్వాన్ని ఖచ్చిత పరచవలసివుంటుంది. అనగా, సర్వజన ఖర్చు ప్రముఖ ఉద్దేశాతే వనగా:-

(i) ఆర్థికాభివృద్ధిని తీవ్రంచేయడం (పెంచడం).

(ii) వ్యాపారం, వ్యవహారాలు మరియు వాణిజ్యాలను ప్రోత్సహించడం.

(iii) వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడం.

(iv) సమతోలన ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం.

(v) సామాజిక-ఆర్థిక ప్రాథమిక సౌకర్యాలను నిర్మించడం.

(vi) సామూహికంగా వినియోగించబడు సరుకులను ఒదిగించి.

(vii) సామాజిక సంక్షేమాన్ని ఎక్కువ చేయడం. సంపూర్ణ ఉద్యోగాలు సాధించడం.

## 2.2 సర్వజన ఆదాయం

సర్వజన ఆదాయం వివిధ ఆర్థిక కార్యాచరణాలు మరియు వ్యక్తుల మీద విధించిన పన్నులు ప్రభుత్వ పరిశ్రమల నుండి లభించు ఆదాయం నుండి; అనుదానం మొదలగువాటినుండి లభిస్తుంది. ప్రజల ఆదాయంలో పెరుగుదల వలన మరియు ప్రభుత్వ అవసరాలు కూడా పెరుగుతుండటం వలన, ప్రభుత్వం సేకరిస్తున్న ఆదాయ ప్రమాణం పెరుగుతోంది. రాజ్యాంగల కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలను నిర్ణయిచడంతోపాటు. వాటి ఆదాయ మూలాలను కూడా నిర్ణయిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆదాయ మూలాల గురించి సంక్షిప్తగా తెలుసుకుందాం.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**A.రాబడి ఆదాయం (Revenue Reciepts):** ప్రభుత్వం వివిధ పన్నులు మరియు పన్నులేతర మూలాలనుండి సేకరించు ఆదాయాన్ని రాబడి ఆదాయం అంటారు. అది ప్రభుత్వ వాస్తవ ఆదాయం. రాబడి ఆదాయాన్ని ముఖ్యంగా రెండు రకాలుగా వర్గీకరించబడింది. అవి: పన్నుల ఆదాయం మరియు పన్నులేతర ఆదాయం.

**(i)పన్నుల ఆదాయం (Tax Revenue):** ప్రజలు ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రభుత్వానికి ఇవ్వవలసిన నిర్బంధ భాగాన్ని పన్ను అంటారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మీద నానారకాల పన్నులను విధించి ఆదాయం సేకరిస్తుంది. పన్నులు ప్రభుత్వ చాలాముఖ్య ఆదాయ మూలాలు. ప్రభుత్వం పన్నులు విధించునప్పుడు అధికాదాయంగల వారిమీద ఎక్కువ పన్నులు, తక్కువ ఆదాయంగలవారి మీద తక్కువ పన్నులు విధిస్తుంది. పేదలకు ఆదాయం పన్నులో రిబేటు ఇచ్చింది. అదే విధంగా సంపన్నులు ఉపయోగించు సరుకులు సేవల మీద ఎక్కువ పన్నులు మరియు సామాన్య ప్రజలు ఉపయోగించు సరుకులు-సేవలమీద తక్కువ పన్నులు విధిస్తుంది. ప్రభుత్వం పన్నులు విధించడంలో అనుసరించు ఈ విధానాన్ని **ప్రగతిపర పన్నుల విధానం** అంటారు.

కేంద్ర ప్రభుత్వం విధించు పన్నులలో ముఖ్యంగా రెండు రకాలు ఉన్నాయి అవి:

(అ) ప్రత్యక్ష పన్నులు, (ఆ) పరోక్ష పన్నులు

**అ.ప్రత్యక్ష పన్నులు (Direct Taxes):** ప్రభుత్వం ఎవరిమీద పన్నులు విధిస్తుందో, వారే ఆ పన్నులు చెల్లించినచో, అలాంటి, పన్నులను ప్రత్యక్ష పన్నులు అంటారు. ఈ పన్నులను ఇతరులకు మార్చడానికి కాదు. సాధారణంగా వ్యక్తులు మరియు సంస్థలు సంపాదించు ఆదాయం మరియు సంపద మీద విధించు పన్నులు ప్రత్యక్షపన్నులు అవుతాయి. సంపాదనా (ఆదాయ) పన్నులు కంపెని పన్నులు, సంపద పన్నులు, స్టాంపు పన్నులు, స్టాంపు పన్నులు మొదలగునవి ప్రత్యక్ష పన్నులు.

**ఆ.పరోక్ష పన్నులు (Indirect Taxes):** ప్రభుత్వం విధించు పన్నులను ఇతరుల మీద మార్చడానికి వీలున్నచో, అలాంటి పన్నులను పరోక్ష పన్నులు అంటారు. సాధారణంగా పరోక్ష పన్నులు సరుకులు మరియు సేవల మీద విధించబడుతుంది ఉదా:- ప్రభుత్వం సరుకులు-సేవల ఉత్పాదనా సందర్భాలలో ఉత్పాదకుల మీద పన్నులు విధిస్తుంది. ఉత్పాదకులు ఈ పన్నులను అమ్మకందారులకు మార్పుచేస్తారు. అమ్మకందారులు అంతిమంగా పన్నుల భారాన్ని వినియోగదారుని మీదకు మార్పుచేస్తాడు. అనగా, ప్రభుత్వం ఉత్పాదకుని మీద పన్నులు విధించినచో దాని భారం మోసేవాడు వినియోగదారుడు అవుతాడు. కేంద్ర ప్రభుత్వం విధించు ప్రముఖ పరోక్ష పన్నులు-అబకారి పన్ను, దిగుమతి-ఎగుమితి సుంకాలు, సేవాపన్నులు మొదలగునవి. 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి ప్రభుత్వం అన్ని పరోక్ష పన్నులకు బదులుగా ఒకే సరుకులు మరియు సేవా పన్నులను (GST) విధించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సరుకులు మరియు సేవా పన్నులు (Goods and Services Tax, GST):**

జిఎస్‌టి భారతదేశమంతటా విధించబడు ఉత్పాదన, అమ్మకం మనియు వినియోగం మీద ఒక సమగ్ర పరోక్షపన్ను. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం విధిస్తున్న అన్ని పరోక్ష పన్నులకు బదులుగా అమల్లోకి వస్తుంది. దానిని సరుకు–సేవల అమ్మకం లేదా ఖరీదులోని అన్ని దశలలో విధించబడుతుంది. అయితే, ఉత్పాదకుడు లేదా అమ్మకం దారుడు సదరు సరుకులు లేదా సేవలకు ఇంతకుముందు ఇచ్చిన పన్నుల ప్రమాణాన్ని తొలగించు వ్యవస్థ ఉంటుంది. జిఎస్‌టి జారీ పరోక్ష పన్నుల సంస్కరణలలో ఒక మహత్తర అడుగు బహు విధ పన్నుమూలాలు మరియు దాని పరిణామాలను అరికట్టి దేశమంతటా ఒకే సాధరణ మార్కెట్ స్థాపించడానికి సహాయపడుతుంది. పన్నుల సరళీకరణం వలన దాని పాలన మరియు జారి సులభమవుతుంది. వినియోగదారుల దృష్టితో చూస్తే, అత్యంత ప్రముఖ ప్రయోజనం పన్నుల భారం తగ్గుతుంది సరుకులు స్వేచ్ఛగా ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సాగించబడుతాయి. కావలసినంత దాఖలీకరణ భారం తక్కువ అవుతుంది.

**(ii) పన్ను లేతర ఆదాయం (Non-Tax Revenue):** ప్రభుత్వం పన్నులు మినహాయించి ఇతర మూలాల నుండి కూడా ఆదాయం సేకరిస్తుంది. దానిని పన్నులేతర ఆదాయం అంటారు. కేంద్ర ప్రభుత్వం సేకరించు ప్రముఖ పన్నులేతర ఆదాయాలు ఏవనగా:

1. భారతీయ రిజర్వ్ బ్యాంకు పొందు నిఖర లాభం.
2. భారతీయ రైల్వే ముందు నిఖర లాభం.
3. తపాలా మరియు దూరవాణి సేవలనుండి వచ్చు ఆదాయం.
4. సర్వజన పరిశ్రమలు పొందు ఆదాయం.
5. నాణెములు మరియు టంకశాలనుండి వచ్చు ఆదాయం.
6. వివిధ రకాల శుల్కములు జరిమానాలు మొదలగునవి.

**B. పెట్టుబడుల ఆదాయం (Capital Reciepts):** ఈ మూలపు ఆదాయం ప్రభుత్వానికి భారం అవుతుంది. లేదా దాని ఆస్తులను తక్కువ చేస్తుంది ఉదాహరణకు ప్రభుత్వం చేయు ఋణాలు దాని భారాన్ని పెంచితే, సర్వజన పరిశ్రమ షేర్ల అమ్మకంవలన దాని ఆస్తుల ప్రమాణం పెరుగుతుంది. వాటిని పెట్టుబడుల ఆదాయం అంటారు.

## 2.3 సర్వజన ఋణాలు

ప్రభుత్వం పెట్టుబడుల ఆదామాన్ని ఆంతరిక మరియు విదేశీ మూలాలనుండి ఋణాలు చేయడం ద్వారా సేకరిస్తుంది. దేశంలోని ప్రజలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, పారిశ్రామిక సంస్థలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

మొదలగు వాటినుండి సేకరించు ఋణాలను ఆంతరిక ఋణాలు అంటారు. విదేశి ప్రభుత్వాలు, విదేశీ ఆర్థిక సంస్థలు మరియు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుండి పొందు ఋణాలను విదేశీ ఋణాలు అంటారు.


ప్రభుత్వం ఋణాలేకాకుండా ఇతర మూలాల నుండి కూడా పెట్టుబడుల ఆదాయం సేకరిస్తుంది. అది సర్వజన పరిశ్రమలలో పెట్టిన తన పెట్టుబడులను వాపస్సు పొందుతుంది. దానిని పెట్టుబడి వాపస్సు తీసుకోవడం అంటారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన ఋణం మరియు ఆర్థిక సహాయాన్ని కాల-కాలానికి తిరిగి చెల్లిస్తుంటాయి. ఇలా పెట్టుబడి వాపస్సు తీసుకోవడం మరియు ఋణాలు తిరిగి చెల్లించడం వలన సేకరణ అగు డబ్బును ఋణాలేతర పెట్టుబడి ఆదాయం అంటారు.

కింది చిత్రం భారత ప్రభుత్వ 2014-15 వసంవత్సర ఆదాయ-వ్యయాల వివరాలను చూపుతున్నది.

రూపాయి రాబడి (పైసలలో)




రూపాయి పోక (పైసలలో)




**కార్యాచరణం:** పై చిత్రం అధ్యయనం చేసి, దాని అర్థాలు రాయండి.

### 3. ఆర్థికలోటు (Dificit Financing)

ఇంతకుముందు తెలిపినట్లుగా ప్రభుత్వం మొదట తన ఖర్చులను అందాజు చేసి, దానికి తగినట్లుగా ఆదాయం సమకూర్చుకుంటుంది ఇలా చేయునప్పుడు సాధారణంగా తన ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేస్తుంది. అది దేశ అభివృద్ధి దృష్టిలో ఉత్తమమైనది. ప్రభుత్వం తన ఆదాయం మరియు వ్యయాల మధ్య అంతరాన్ని భారతీయ రిజర్వ్ బాంక్‌లో తాను కల్గియున్న నగదు నిల్వలను వాపస్సు పొందడం, అంతరిక మరియు విదేశీ మూలాలనుండి సేకరించడం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ నుండి ఋణం పొందడం మొదలగు విధానాల ద్వారా నింపుకొంటుంది అవసరమున్నచో పెద్ద



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మొత్తంలో నోట్ల ముద్రించడం ఇందులో చేరుకుంది. ఇలా ఆర్థికలోటు అనగా భారతీయరిజర్వ్ బ్యాంక్‌నుండి ఋణంపొందడం మరియు క్రొత్త డబ్బు సృష్టించడాన్ని ఆర్థికలోటు అని పిలుస్తాం. ఈ విధానాలన్నింటి వలన డబ్బు చలామణి అధికంగా అభివృద్ధి ఫలితాలు ఉత్తమం అవుతాయి.

భారతదేశంలో నాలుగు రకాలలోటు పరికల్పనలను వినియోగించబడుతున్నది మరియు వాటిని కింది విధంగా లెక్కించబడుతుంది.

**(i) ద్రవ్యలోటు (Fiscal Dificit):** ఆదాయ-వ్యయాలలో ప్రభుత్వ రాబడి ఆదాయం మరియు ఋణాలేతర పెట్టు బడి ఆదాయల కంటే ప్రభుత్వ మొత్తం ఖర్చు ఎక్కువగా ఉన్నచో, దానిని ద్రవ్యలోటు (విత్తీయ కొరత) అంటారు దానిని కింది విధంగా కనుగొంటాం.

**ద్రవ్యలోటు = (రాబడి ఆదాయం + ఋణాలేతర పెట్టుబడి ఆదాయం) – మొత్తం వ్యయం**

**(ii) ఆర్థికలోటు:** ఆర్థికరాబడి ఖాతాలోని ఖర్చు రాబడి ఖాతాలోని ఆదాయం కంటే ఎక్కువగావున్నప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది.

**రాబడి లోటు = రాబడి ఖాతాలోని ఆదాయం–రాబడి ఖాతాలోని వ్యయం.**

**(iii) ప్రాథమికలోటు:** కరెంట్ (ప్రస్తుత) సంవత్సర ద్రవ్యలోటు నుండి గత సంవత్సర వడ్డీ చెల్లింపులను రద్దు చేసినప్పుడు ప్రాథమికలోటు లభిస్తుంది.

**ప్రాథమికలోటు = ద్రవ్యలోటు – వడ్డీ చెల్లింపులు.**

**(iv) ముందస్తు పత్రం లేదా ఆదాయ – వ్యయాలలోటు:** ఇది మొత్తానికి ఆదాయం మరియు వ్యయాల మధ్య అంతరందాని లెక్క కింది విధంగా చేస్తాం.

**ముందస్తు పత్రం లేదా ఆదాయ-వ్యయాల లోటు = మొత్తం ఆదాయం-మొత్తం వ్యయం.**

అయితే, అధిక మొత్తంలో లోట్లు ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదు. ఎందుకనగా అవి దేశానికి భారం సృష్టించడ మేగాక, అనియంత్రణ లోట్లు ఆర్థిక అశిస్తును చూపుతుంది. అది డబ్బు ఉపయోగాన్ని పెంచుతుంది. అందువలన అలాంటి ప్రవృత్తులను నియంత్రించడానికి 2003లో భారత ప్రభుత్వం ద్రవ్య భాధ్యత మరియు ముందస్తు పత్రం నిర్వహణా చట్టాన్న (Fiscal Responsibility and Budget Management act FRBMA) జారీకి తెచ్చింది. అది ముఖ్యంగా ఆర్థిక క్రమశిక్షణ, లోటును తగ్గించడం, ఆర్థిక నిర్వహణను ఉత్తమ పరచడం, సర్వజన నిధుల సరైన నిర్వహణ ద్వారా ముందస్తు పత్రంలో సమతోలనం సాధించు లక్ష్యం కల్గియుండి. దాని ప్రకారం. కింది 2015-16వ సంవత్సర కేంద్ర ప్రభుర్వ ముందస్తు ప్రతం స్థూల వివరణ ఇవ్వబడినది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| క్ర. సం. | విషయ వివరణ | కోట్ల రూపాయలు |
|---|---|---|
| 1. | రాబడి (రెవెన్యూ) ఖాతా ఆదాయం | 1515575 |
| 2. | పన్నుల ఆదాయం (కేంద్ర భాగం) | 1227014 |
| 3. | పన్నులేతర ఆదాయం | 288757 |
| 4. | పెట్టుబడి ఖాతా ఆదాయం (5+6+7) | 630964 |
| 5. | ఋణాల వసూలు (రాబడి) | 11932 |
| 6. | ఇతర వస్తూళు (రాబళ్ళు) | 72500 |
| 7. | ఋణాలు మరియు ఇతర బాధ్యతలు | 546532 |
| 8. | మొత్తం వసూళ్ళు (రాబడులు) (1+4) | 2146735 |
| 9. | ప్రణాళికల మీద వ్యయం | 945078 |
| 10. | రాబడి ఖాతా, | 674657 |
| 11. | పెట్టుబడి ఖాతా | 271021 |
| 12. | ప్రణాళికేతర వ్యయం (13+15) | 1201657 |
| 13. | రాబడి (రెవెన్యూ) ఖాతా | 1162877 |
| 14. | వడ్డీ చెల్లింపులు | 523078 |
| 15. | పెట్టుబడి ఖాతా | 38780 |
| 16. | మొత్తం వ్యయం (9+12) | 2146735 |
| 17. | రాబడి ఖాతా వ్యయం | 1536047 |
| 18. | అందులో అనుదానాలు మరియు ఆస్తుల సృష్టికొరకు | 195350 |
| 19. | పెట్టుబడి ఖాతా వ్యయం (12+15) | 309801 |
| 20. | ఆర్థిక లోటు (17–1) | 321163 |
| 21. | ద్రవ్య లోటు [16–(1+5+6)] | 546532 |
| 22. | ప్రాథమిక లోటు (22–14) | 23454 |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**I. ఖాళీ వదిలిన స్థలాలను సరైన జవాబులతో పూరించండి.**

1. ప్రభుత్వం సర్వజన ద్రవ్యాన్ని ____________ ద్వారా నిర్వహిస్తుంది.
2. ఆదాయ వ్యయాలలో ప్రభుత్వ ఆదాయం, దానివ్యయం కంటే ఎక్కువగానున్నచో దానిని ____________ అని పిలుస్తారు.
3. కేంద్ర ప్రభుత్వ ఆదాయ-వ్యయాలను లోకసభలో ప్రవేశ పెట్టువారు ____________.
4. ప్రభుత్వం ఆంతరిక మరియు విదేశీ ఋణాల ద్వారా సేకరించు ఆదాయాన్ని ____________ అంటారు.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానాలివ్వండి.**

1. సర్వజన ద్రవ్యం అర్థం తెల్పండి.
2. ఆదాయ - వ్యయం అనగానేమి?
3. లోటు ఆదాయ-వ్యయాల అర్థం రాయండి.
4. ప్రత్యక్ష పన్నులు అనగానేమి?
5. ద్రవ్యలోటును సూత్ర రూపంలో రాయండి.

**III. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1. సర్వజన వ్యయం పెరుగుదలకు కారణాలు వివరించండి.
2. ప్రభుత్వం ఏ రకం పన్నులు విధిస్తుంది?
3. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా వ్యయాలను పట్టీచేయండి.
4. కేంద్ర ప్రభుత్వ పన్నులేతర ఆదాయ మూలాలను తెల్పండి.
5. ఆర్థిక లోటు అనగానేమి? దాని నాలుగు విధాలు తెల్పండి.

**IV. కార్యాచరణాలు.**

1. మీ సమీపంలోగల గ్రామ పంచాయతి లేదా తాలూకా పంచాయతీని సందర్శించి, అక్కడి ఆదాయ-వ్యయాల గురించి వివరాలు సేకరించండి.
2. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ-వ్యయాలు ప్రవేశ పెట్టడాన్ని దూరదర్శన్ ద్వారా వీక్షించి, వాటి గురించి తరగతిలో చర్చించండి.
3. ఆదాయ-వ్యయాలు ప్రవేశ పెట్టిన మరుసటిరోజు దినపత్రికలలో వచ్చేడి నివేదికలు సేకరించి, తరగతిలో ప్రదర్శించండి.
4. మీ కుటుంబ ఆదాయ-వ్యయాలను తయారు చేయండి.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# వాణిజ్య అధ్యయనం

## అధ్యాయం – 3

## ప్రపంచీకరణ లావాదేవీలు (Globalization)

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ప్రపంచీకరణం అర్థం
- ప్రపంచీకరణ ముఖ్య లక్షణాలు
- ప్రపంచీకరణనిష్ఠ యోజనాలు
- ప్రపంచీకరణంలో దాగిఉన్న అంశాలు
- ప్రపంచీకరణ ప్రయోజనాలు
- ప్రపంచ వ్యాపార సంస్థ (W.T.O)

ప్రపంచీకరణం లావాదేవీల క్షేత్రానికి కొత్తదేమికాదు. 1870 నుండి 1913 వరకు ప్రపంచీకరణం లావాదేవీల క్షేత్రంలో ఒక పాత్ర పోషించింది. అయితే 1980 తరువాత ప్రపంచీకరణంఫి తీవ్రగతిలో ప్రగతి సాధించి, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక సంస్కరణలలో వెలుగుతెచ్చింది. ఇటీవల ప్రపంచంలో ఏర్పడిన సాంకేతిక మరియు సంపర్క సాధనాలు, అంతర్జాల సంవహనాల వలన పెద్ద లావాదేవీ (వ్యవహార) ఘటకాల ప్రపంచ అంశాలయ్యాయి. అనగా వీటి కార్యాచరణాలు వీటి స్థాపనా స్థళాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచమంతటా విస్తరించబడ్డాయి. దీనివలన ప్రపంచంలోని దేశాల మధ్య నికట సంబంధం, పరస్పర అన్యోన్యత ఏర్పడి లావాదేవీలు మరియు మార్కెట్ విశ్వవ్యాప్తి చెందింది.

### ప్రపంచీకరణ అర్థం

అంతర్జాతీయ ఆర్థిక నిధి **(IMF)** ప్రపంచీకరణాన్ని కింది విధంగా వ్యాఖ్యానిస్తున్నది. ''సరుకులు, సేవలు మరియు అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహం, తీవ్రత మరియు విస్తారమైన సాంకేతిక ప్రసరణల ద్వారా ప్రపంచమంతటా అధిక ప్రమాణంలో వైవిధ్యత సరిహద్దు వెలుపలి వ్యవహారాలవలన పెరుగుతున్న దేశాల అంతర స్వావలంబనం''.

(**IMF**-has defined Globalisation as “The growing economic inter dependence of countries through increasing volume and variety of cross-border transactions in goods and services and international capital flows and also through the rapid and wide spread deffusion of Technology”.)

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఈ వ్యాఖ్యతో స్పష్టమయ్యేదేమనగా**

- ప్రపంచీకరణం సరుకులు, సేవలు పెరుగుతున్న సరిహద్దు వెలుపలి చలనం.
- పెట్టుబడులు, సాంకేతికత మరియు అంతర్జాతీయ ప్రవాహం.
- మొత్తం ప్రపంచాన్నే ఒక మార్కెట్‌గా పెట్టుకొని ముడిపదార్థాలు, ఇతర వనరులను ప్రపంచం లోని చౌక మార్కెట్ నుండి పొందడం.
- ప్రపంచంలోని ఏదైనా ప్రదేశంలో తక్కువ వ్యయంతో సరుకులు ఉత్పత్తి చేయడం.

**ప్రపంచీకరణంలో దాగివున్న అంశాలు**

- ప్రపంచీకరణం ప్రపంచమంతటా ఆధునిక సంపర్క జాలం, ప్రయాణ సౌకర్యాలు, చట్టం లో మూలభూత స్థిరత్వం అలాగే ప్రజ్ఞాపూర్వక ఆర్థిక, సాంకేతిక, రాజకీయ మరియు సం స్కృతులలో వినిమయాన్ని చూపడం.
- రాజకీయ పరిణామాలలో సరిహద్దు ప్రాంతాల సంబంధాల ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు, వ్యాపారాలు ప్రోత్సహించడం.
- దిగుమతులు, ఎగుమతుల సుంకాలను నిర్మూలించి, ముక్త వలయాలను సృష్టించడం.
- రవాణా ఖర్చులను సముద్ర యానంలో కంటైనర్ సేవలకు అలవర్చడం ద్వారా తక్కువ చేయడం.
- పెట్టుబడులు గుప్పిట్లో పెట్టుకోవడాన్ని తక్కువ చేయడం లేదా నిర్మూలించడం.
- ప్రపంచ వ్యాప్త సంస్థలకు ప్రోత్సాహక దనం (Subsidies) సృష్టించడం.
- అనేక దేశాల మధ్య బౌద్ధిక ఆస్తి సంబంధ చట్టాలు నిర్బంధాలు లేకుండా సామరస్యం కల్గించడం.

  (**ఉదా:** చైనాలోని కొన్ని అనుమతి పొందిన (Patent) వస్తువులు అమెరికాలోని కొన్ని ప్రముఖ అంగళ్ళలో లభిస్తున్నాయి.)

**ప్రపంచీకరణ ముఖ్య లక్షణాలు**

- ప్రపంచీకరణం ప్రపంచంలోని ఆర్థికత్వ పెరుగుదలకంటే తీవ్రంగా అంతర్జాతీయ వ్యాపారాలను పెంచుతోంది.
- అంతర్జాతీయ పెట్టుబడులను వృద్ధిచేసి, పెట్టుబడుల ప్రవాహాలను మరియు పెట్టుబడులు నేరుగా పెట్టడాన్ని పెంచుతోంది.
- అంతర్జాతీయ వ్యాపార ఒప్పందాలను సృష్టిస్తోంది. దీనివలననే ప్రపంచ వ్యాపార సంస్థ ప్రారంభమైంది.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ప్రపంచ ఆర్థిక నీతిని అభివృద్ధి చేస్తోంది.
- అంతర్జాతీయ సంస్థలైన ప్రపంచ వ్యాపార సంస్థ (WTO) మరియు అంతర్జాతీయ ఆర్థిక నిధి (IMF) ల పాత్ర పెరుగుతోంది.
- కొన్ని ఆర్థిక లావాదేవీల పద్ధతులైన వెలుపలి సహాయం (Out source) మొదలగువాటిని బహుళజాతి సంస్థల ద్వారా పెంచుతోంది.
- అంతర్జాతీయ సాంస్కృతిక వినిమయాలను పెంచుతోంది.
- వివిధ సాంస్కృతిక పద్ధతులను వ్యాపించడానికి సహాయపడుతోంది.
- అంతర్జాతీయ ప్రయాణ మరియు పర్యటనలకు అవకాశాలు సమకూర్చుతోంది.
- దేశాల మధ్య వలసలు వెళ్ళుటను పెంచుతోంది. ఇది చట్ట విరుద్ధ వలసలకు కూడా అవకాశం కల్పిస్తోంది.
- స్థానిక ఆహార పదార్థాలు వేరే దేశాలకు కూడా విస్తరించడానికి సాధ్యమవుతోంది.
- ప్రపంచ వ్యాప్త సంవహన సందేశాలు, అంతర్జాలం మరియు సంపర్క సాధనాలు తమ మూలభూత సాధనాలతో సరిహద్దులు (Border) దాటి వెళ్ళడానికి సహాయపడుతోంది.
- సమాచారాల వినిమయం (Exchange of Data) సాంకేతిక, సెల్‌ఫోన్‌లు, అంతర్జాతీయ దూర సంపర్క క్షిపణులు రూఢీలోనికి వస్తున్నాయి.

**ప్రపంచీకరణ ప్రయోజనాలు: (సకారాత్మక పరిణామాలు) (Positive Impacts of Globalisation.)**

- ప్రపంచీకరణం ఆర్థికాభివృద్ధిని ఉత్తేజపరచి, అధిక సరుకులు, సేవలు విశాలంగా ఉత్పత్తి కావడానికి సహాయపడుతుంది.
- ప్రపంచీకరణం ప్రజల జీవనస్థాయి పెంచడానికి సహాయపడుతుంది.
- ప్రపంచీకరణం వలన ప్రపంచమంతటా ఒకేవిధమైన వస్తువులు లభించడానికి సాధ్యమవుతుంది.
- ప్రపంచీకరణం దేశ జాతీయ ఉత్పత్తులను (Gross Domestic product) పెంచుతుంది.
- ప్రపంచీకరణం ఒక దేశ ప్రజల లాభాలను పెంచుతుంది.
- వేర్వేరు దేశాల వస్తువులు మార్కెట్‌లో లభించడం వలన ప్రజలకు వస్తువులు ఎంచుకోవడంలో విశాలత్వం కనబడుతుంది.
- స్థానిక వ్యాపార సంస్థల మధ్య పైపోటి ఏర్పడి, సరుకుల రేట్లు తక్కువ అవుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ప్రపంచీకరణం సరుకుల ఉత్పాదనలో ప్రావీణ్యతను సృష్టించి, వివిధ దేశాల, వివిధ రకాల వస్తువులు తయారు చేస్తారు. ఈ వస్తువులు నాణ్యతతో కూడియుంటాయి.
- ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక అవలంబనం ఏర్పడి, దేశాల మధ్య సామాజిక మరియు రాజకీయ సామరస్యం ఏర్పడటానికి సాధ్యమవుతుంది.

**ప్రపంచీకరణలోని నకారాత్మక పరిణామాలు (Negative Effects of Globalisation)**

ప్రపంచీకరణం ప్రపంచంలో కొన్ని కొత్త వ్యాప్తులు తెచ్చిననూ, ప్రజలు అధికంగా వృత్తులలో ఒకరికొకరు ఒకటిగా కలిసిననూ కొన్ని ఆక్షేపాలు, నకారాత్మక పరిణామాలు కొత్త మలుపులో ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే ఒప్పుకోవాల్సి ఉంటుంది. ప్రపంచీకరణంలోని కొన్ని నకారాత్మక పరిణామాలు కింది విధంగా ఉంటాయి.

- వ్యయాలను తక్కువ చేయు దిశలో అభివృద్ధి చెందిన దేశాలు తమ ఉత్పాదనలను బయటి మూలాలనుండి రూఢీలోనికి తెచ్చి ఉద్యోగ అధికార (White colour) పనులను ఉత్తేజపరుస్తోంది. దీనివలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో బానిసత్వం, బాలకార్మిక పద్ధతులు ఏర్పడు అవకాశం ఉంది.
- ప్రపంచీకరణం వలన ప్రపంచ మార్కెట్‌లో ఉగ్రవాదుల పైపోటి ఏర్పడి అనేక చట్ట విరుద్ధ పద్ధతులు వ్యవహార లావాదేవీలలో రూఢీలోకి వచ్చే అవకాశం ఉంది.
- ప్రపంచీకరణం భయోత్పాదకం, పాపాలకు సహాయపడుతుంది. ప్రపంచీకరణం సరిహద్దులకు వెలుపల మానవులు, వస్తువులు, ఆహారం, నిధులు మొదలైనవి ముక్తంగా సాగించడానికి ఉత్తేజపరుస్తోంది.
- ప్రపంచీకరణం వలన పట్టణాలు అభివృద్ధి చెంది చెత్తతొట్లుగా మార్పుచెందు అవకాశం ఏర్పడింది. పారిశ్రామిక వ్యర్థాలు సేకరించబడి కాలుష్యం ఆకాశం ఎత్తుకు పెరుగుతోంది.
- శీఘ్ర, ఆహార సరళులు (Fast food chains) ఎక్కువగా వ్యాపిస్తున్నాయి. ఉదా: K.F.C; Mc Donald etc. దీనివలన ప్రయోజనకరం కాని ఆహార (Junk food) సేవనం ఎక్కువైంది. ప్రజా ఆరోగ్యం పతనం చెంది, అనేక రోగ కారకాలకు దారి కల్పిస్తోంది. సాంప్రదాయక ఆహార సేవనలు క్రమేణ నిర్మూలనం చెందుతున్నాయి.
- మరొక అపాయకర పరిణామం అనగా ఐశ్వర్యవంతులు ఇంకా ఐశ్వర్యవంతులు అవుతున్నారు. పేదలు ఒక పూట భోజనానికి శ్రమపడాల్సి వస్తున్నది.
- అనేక మారణాంతక వైరస్ క్రిముల వ్యాప్తిచెందు (Aids, Cancer) రోగాలు ప్రపంచమంతటా వ్యాపిస్తున్నాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ప్రపంచీకరణం పరిసరాల పతనానికి కారణమవుతున్నాయి.
- పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలను సహజ వనరులనుండి పొందడం వలన భూఖండంలో కాలుష్యం అధికమై మనం శ్వాసించు గాలి కూడా కాలుష్యంతో కూడి బ్రతుకు రక్షణకు కష్టసాధ్యమవుతోంది.
- చౌక వస్తువుల దిగుమతి వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తులు తక్కువై, నిరుద్యోగ సమస్య ఎక్కువవుతున్నది.
- పెరుగుతున్న పైపోటి వలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో క్రొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి సాధ్యపడదు. వస్తువులను ఎక్కువ ఎక్కువగా వస్తువులను అభివృద్ధి చెందిన దేశాలు తెచ్చి, నింపి వస్తువుల దరలు తక్కువై స్థానిక వస్తువులకు మార్కెట్టేలేకుండా పోతున్నది.

### ప్రపంచ వ్యాపార సంస్థ (World Trade Organisation W.T.O)

ప్రపంచ వ్యాపార సంస్థ ప్రపంచంలోని ఒక శాశ్వత సంస్థ. ప్రపంచ వ్యాపార లావాదేవీలకు సంబంధించిన విచారాలన్నింటిని పర్యవేక్షిస్తుంది. ఇది 1995 జనవరి 1 న ఉనికిలోనికి వచ్చింది. ప్రస్తుతం 149 దేశాలు ఈ సంస్థ సభ్యత్వ దేశాలయ్యాయి. దీని ప్రధాన కార్యాలయం స్విట్జర్యాండ్‌లోని జెనీవాలో ఉంది. ఇది ప్రతి రెండు సంవత్సరాల కొకసారి సమ్మేళనం నిర్వహిస్తుంది.

### ప్రపంచ వ్యాపార సంస్థ ఉద్దేశాలు

- బహుళ జాతి వ్యాపార ఒప్పందాలను ప్రపంచమంతటా అమల్లోకి తేవడం.
- బహుళ జాతి వ్యాపార లావాదేవీల మధ్య మధ్యవర్తిగా పనిచేయడం.
- ప్రపంచమంతటా ముక్త మరియు స్వతంత్ర అంతర్జాతీయ వ్యాపారానికి ప్రాధాన్యత నివ్వడం.
- వివిధ దేశాల మధ్య ఉద్భవించు వ్యాపార సంబంధ భిన్నాభిప్రాయాలను పరిష్కరించడం.
- అంతర్జాతీయ వ్యాపారంలో పన్నులు తక్కువ చేయడం.
- ప్రపంచ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని, ఉత్పాదన మరియు వ్యాపార విస్తరణ అలాగే సేవాక్షేత్రాలను సంరక్షించడం.
- అంతర్జాతీయ వ్యాపారాలను చట్టపరిదిలోనికి లోబరచడం.
- అంతర్జాతీయ వ్యాపారం వలన వెనుకబడిన దేశాలు అధిక ప్రయోజనం పొందడానికి అన్ని ప్రయత్నాలు చేయడం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### ప్రపంచ వ్యాపార సంస్థ యొక్క ఇతర లక్ష్యాలు

- జీవన వ్యయాన్ని తక్కువ చేసి, సభ్యత్వ దేశాల ప్రజల జీవనస్థాయిని పెంచడం.
- సభ్యత్వ దేశాల మధ్య ఉద్భవించు వ్యాపార వ్యాజ్యాలను పరిష్కరించడం.
- సభ్యత్వ దేశాల ఆర్థిక స్థాయిని పెంచి, ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడం.
- అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార వ్యయాలను తక్కువ చేయడం.
- సభ్యత్వ దేశాలలో ఉత్తమ ప్రభుత్వం నిర్మించడానికి సహాయపడటం.
- సభ్యత్వ దేశాలలో శాంతి, స్థిరత్వం లేదా దృఢత్వం కాపాడటానికి సహకరించడం.

## అభ్యాసాలు

**I. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానాలు రాయండి.**

1. ప్రపంచీకరణం అనగానేమి? వివరించండి.
2. ప్రపంచీకరణం ప్రపంచంలో ఆర్థిక చలనానికి ఎలా సహకారి అయింది?
3. ప్రపంచీకరణం వలన కలుగు ప్రయోజనాలేవి?
4. ప్రపంచీకరణంలో గుర్తించదగు లక్షణాలు పట్టీ చేయండి.
5. ప్రపంచీకరణంతో ఏర్పడు నకారాత్మక పరిణామాలను ఉదాహరణంతో వివరించండి.
6. ప్రపంచ వ్యాపార సంస్థ ఉద్దేశాలు ఏవి?

**II. కార్యాచరణాలు:**

1. ప్రపంచీకరణంవలన అమలులోకి వచ్చిన సంస్థల పేర్లు పట్టీ చేయండి.
2. ప్రపంచీకరణం వలన సరఫరా అవుతున్న విశేష సరుకుల వివరాలు సేకరించండి.
3. ప్రపంచీకరణం వలన ప్రారంభమైన ఒక వాణిజ్య సంస్థ మరియు వంశపారంపర్యంగా మనలోగల వాణిజ్య సంస్థను సందర్శించి, వ్యత్యాసాలను గుర్తించి, పట్టీ చేయండి.

**III. కార్యాయోజనం:**

ప్రపంచీకరణం వలన కలుగు ప్రభావాల గురించి అంతర్జాలం సహాయంతో చిత్ర సహిత వివరాలు సేకరించి, నివేదిక తయారుచేయండి.

**చర్చించండి:** "ప్రపంచీకరణం వలన ఆహార పద్ధతి మార్పుచెందింది".

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అధ్యాయం-4

# వినియోగదారుని విద్య మరియు రక్షణ

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- వినియోగదారుని హక్కులు, శోషణ మరియు వినియోగదారుని చైతన్యం గురించి వినియోగదారుడు.
- వినియోగదారుని సంరక్షణా చట్టంలోని ముఖ్యాంశాలు ప్రాముఖ్యత.
- వస్తువులు లేదా సేవలను పొందునప్పుడు ముందు జాగ్రత్తలు వహించు అభ్యాసాలు.
- వినియోగదారుని విద్యయొక్క గొప్పతనం తెలుసుకొని, వినియోగదారుల న్యాయాలయాలలో ఫిర్యాదులు చేయు విధానం మరియు వాటి కార్య నిర్వహణ.

©KTBS Not to be republished

### వినియోగదారుడు మరియు సరఫరాదారుడు

సేవలు మరియు వస్తువులను వినియోగించేవారిని స్వయం సేవా సంస్థలు 'వినియోగదారులు' అని పిలిచాయి. ప్రభుత్వం తన చట్టంలో వారిని 'వినియోగదారుడు' లేదా అనుభవించేవాడు అని పిలిచింది. వినియోగదారుని నుండి డబ్బుపొంది వస్తువు లేదా సేవను ఇచ్చేవాడే 'సరఫరాదారుడు'. వినియోగదారుడు ఇచ్చే డబ్బుకు ప్రతిఫలంగా యోగ్యమైన నాణ్యతగల వస్తువు లేదా సేవను ఒదిగించడం సరఫరాదారులు మరియు వ్యాపారుల కర్తవ్యం. దీనిని పొందు హక్కు ప్రతి వినియోగదారునికి ఉంటుంది. తాము చెల్లించే డబ్బుకు యోగ్యమైన వస్తువు లేదా సేవ పొందడానికి ప్రతి పౌరుడు ప్రయత్నించాలనేదే వినియోగదారుల ఆందోళన యొక్క మూల ఆశయం.

### వినియోగదారుల శోషణకు కారణాలు

ఒక దశలో ఉత్పాదకులు సరుకులను వినియోగదారులకు నేరుగా చేర్చేవారు. ఉదాహరణకు: పాలు, పండ్లు, కూరగాయలు మొదలగునవి. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండేదికాదు. అయితే, వ్యవసాయం అభివృద్ధి చెందేకొద్దీ వస్తువులను అమ్మెడి విధానం కూడా మారింది. తయారీదారులు మరియు వినియోగదారుల మధ్య అంతరం పెరిగి, వారిద్దరి మధ్య ఎటువంటి నేరు లావాదేవీ లేనట్లయింది. ఉత్పాదకులు మరియు వినియోగదారులు కలిసి నిర్ణయించవలసిన వెలను మధ్యవర్తులే నిర్ణయిస్తున్నారు. దీనివలన వినియోగదారుల కష్టం, నష్టం మరియు సమస్యలు ఉత్పాదకులకు తెలియకుండాపోయినట్లయింది. సమాచార సాంకేతిక జ్ఞాన అభివృద్ధివలన ప్రస్తుతం ఇంట్లోనే కూర్చొని వస్తువులను కొనెడి 'టెలిషాపింగ్' దీనికొక ఉదాహరణ.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**టెలిషాపింగ్ అనగానేమి?**

వస్తువులను కొనడానికి వ్యాపార అంగళ్ళకు వెళ్ళడానికి బదులు అంతర్జాలం ద్వారానే సంబంధించిన అంగళ్ళను సంపర్కించి కావలసిన వస్తువులను ఎంపిక చేసుకొని, తీర్చుకోవడానికి అవసరమైనవాటిని కోరవచ్చు, డబ్బు కూడా చెల్లించవచ్చు. అదేవిధంగా దూరదర్శన్ వాహినిలలో అబ్బురపరచు ప్రకటలను గమనించండి. ఆ క్షణంలోనే వస్తువులను కొనడానికి మొబైల్ ఫోన్ ద్వారా ఎస్.యం.ఎస్. చేయవచ్చు. స్థిర దూరవాణి (land line) ద్వారా కూడా ప్రకటన కారులను సంపర్కించవచ్చు. ఈ విధమైన లావాదేవాలను 'టెలిషాపింగ్' అని అంటారు.

**వినియోగదారుడు:** వినియోగదారుడు అనగా వస్తువులను కొనేవాడు లేదా సేవలను విలువ యొక్క రూపంలో సంభావన లేదా వేతన ప్రతిఫలం ఇచ్చి పనిచేసుకొనేవారు. కొన్న వస్తువులు తమ స్వంత అవసరాలకు కావచ్చు లేదా ఏదైనా లావాదేవిగాని లాభపు ఉద్దేశంకొరకు చేసినచో దానిని వ్యాపార ఉద్దేశం అంటారు. ప్రతి వినియోగదారునికి కొన్ని కోరికలుంటాయి. ఈ కోరికలను నెరవేర్చుకోవడానికి వస్తువులను కొంటాడు. ప్రతి ఉత్పాదకుని కర్తవ్యం వినియోగదారుల అవసరాలను తీర్చడం అవుతుంది. మనలో స్వంత ఆర్థిక నియమాలు రూఢీలో ఉన్నాయి. వినియోగదారుడు 'మార్కెట్ రాజు' అనునది ఆకర్షకమైన ప్రకటన. అందువలన అతడు చాలా ప్రముఖ స్థానం పొందాడు. అయితే, అనేక సందర్భాలలో అమ్మకందారులు వినియోగదారులను నిర్లక్షం చేస్తారు. వారిని శోషించబడుతుంది మరియు మోసం చేస్తారు.

**వినియోగదారుని రక్షణ:** వినియోగదారులను ఉత్పాదకులు మరియు వ్యాపారుల శోషణనుండి రక్షించడానికి చేపట్టిన కార్యాలను వినియోగదారుని రక్షణ అంటారు. శోషణనుండి విముక్తి చేయడానికి వినియోగదారునికి రక్షణ అవసరం. వినియోగదారుని హితాసక్తులను రక్షించడానికి అనేక హక్కులు మరియు భరోసాలు ఇవ్వబడినది. ఈ భరోసాలను వినియోగదారుల హక్కులు అంటారు.

**వినియోగదారుని సంరక్షణా చట్టం:** నిరంతర శోషణ వలన విసుగు చెందిన కొంతమంది వినియోగదారుల అసహాయకతను తెలుసుకొని వినియోగదారుల పరమైన పోరాటాలు, ఉద్యమాలు ప్రారంభించారు. ఈ విధమైన ఒత్తిళ్ళనుండి ప్రభుత్వం తలొగ్గి వినియోగదారుల పరమైన నూతన చట్టాలను తయారుచేసింది. గడిచిన ఐదు దశాబ్దాలలో సుమారు 30 కంటే ఎక్కువ చట్టాలు అమలయ్యాయి. ఉదాహరణ–అవసరమైన వస్తువుల చట్టం, తూనికలు మరియు కొలతల చట్టం, ఆహార కల్తీ నిరోధక చట్టం మొదలగునవి. భారత ప్రభుత్వం 1986లో అమల్లోకి తెచ్చిన వినియోగదారుని సంరక్షణా చట్టం ఈ దిశలో చాలా మహత్తరమైనది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ప్రపంచ వినియోగదారుల దినోత్సవం:** ప్రపంచ వినియోగదారుల ఉద్యమ చరిత్రలో మార్చి 15, 1962 ఒక మహత్తర రోజు. ఆరోజు అప్పటి అమెరికా అదక్షుడైన జాన్ ఎఫ్. కెనడి అక్కడి పౌరులకు సురక్షత, సమాచార, నివేదన మరియు పరిహారం అను నాలుగు హక్కులనిచ్చు చట్టాలను అంగీకరించాడు. ఆ కారణంగా ఆ రోజును ''ప్రపంచ వినియోగదారుల దినోత్సవం''గా ఆచరించబడుతోంది.

**చట్టంలోని ముఖ్య ఉద్దేశ్యాలు**

- వినియోగదారుల చట్టం సురక్షత మరియు నాణ్యతకు మొదటి ప్రాధాన్యతనివ్వడం.
- ప్రమాదకర వస్తువులు తయారుచేయడం మరియు అమ్మకాలను తప్పించడం.
- మార్కెట్‌లో జరుగు అనుచిత లావాదేవీ పద్ధతులను అరికట్టడం.
- నాణ్యత, కొలత, తూనిక, విలువ (వెల) మొదలగు వాటి మీద నిఘా వహించడం.
- వినియోగదారులు తాము కొనెడి వస్తువులు లేదా సేవల వలన సమస్యలకు లోనైనచో వారికి సరైన పరిహారం ఇప్పించడం.
- వినియోగదారులకు విద్య నివ్వడం ద్వారా ప్రజలలో చైతన్యం కల్గించడం.

మొత్తానికి ఆరోగ్యకరమైన పోటీతోపాటు యోగ్యమైన వెలకు (దర) ఉత్తమ నాణ్యతగల వస్తువు లేదా సేవ లభించునట్లు చేయడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

వినియోగదారుని సంరక్షణా చట్టం జమ్ము మరియు కాశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు అన్వయించబడింది. అది అన్నిరకాల సరుకులు మరియు సేవలకు అన్వయించబడుతుంది. ఈ చట్టం కింది ఇచ్చినట్లుగా వినియోగదారుల హితాసక్తులను కాపాడుతుంది.

- వినియోగదారుల జీవనం మరియు ఆసక్తికి ప్రమాదకరం అనిపించు సరుకుల విక్రయాలకు వ్యతిరేకంగా రక్షించబడు హక్కు.
- సమాచారం పొందు హక్కు సరుకులు మరియు సేవల నాణ్యత, ప్రమాణం, శక్తి సామర్థ్యం, పరిశుద్ధత మరియు విలువకు వ్యతిరేకంగా సమాచారం పొందు హక్కు.
- వస్తువుల ఎంపిక హక్కు వినియోగదారుల ఇష్టాలను అడిగి తెలుసుకొని అతనిని సరైన విధానంలో పరిగణించు హక్కు.
- శోషణకు వ్యతిరేకంగా పరిహారం అడిగెడి హక్కు వినియోగదారులకు వంచన లేదా మోసం చేయు ఆచరణలకు వ్యతిరేకంగా హక్కు పొందడం.
- వినియోగదారుని విద్య హక్కు వినియోగదారులకు వారి హక్కుల గురించి సరైన అవగాహనం పొందు హక్కు.
- వంచన లేదా మోసానికి వ్యతిరేక హక్కు.
- వినియోగదారులకు ఉత్తమ ఆరోగ్యకర మరియు భౌతిక పరిసరాలను ఏర్పరచి, వారిజీవన విధానాలను ఉత్తమ పరచు హక్కు.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వినియోగదారుల సంరక్షణా చట్టం యొక్క కేంద్ర సంరక్షణా మండళి స్థాపనకు దారికల్పించి, జాతీయ స్థాయిలో జాతీయ సంరక్షణా వేదిక, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర వినియోగదారుల సంరక్షణా వేదిక, జిల్లా స్థాయిలో జిల్లా వినియోగదారుల సంరక్షణా మండళ్ళను స్థాపించింది. కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల సంక్షేమ శాఖామంత్రి జాతీయ సంరక్షణా వేదికకు అధ్యక్షులు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ వినియోగదారుల సంబంధ శాఖా మంత్రి రాష్ట్ర వినియోగదారుల సంరక్షణా వేదిక అధ్యక్షులవుతారు. జిల్లా వినియోగదారుల మండళికి జిల్లా కలెక్టరు అధ్యక్షులవుతారు.

వినియోగదారుల సంరక్షణా చట్టం ప్రకారం వినియోగదారుల రక్షణకు కింది వేదికలు నిర్మాణం చేయబడ్డాయి.

(i) జిల్లా వేదిక (District Forum)

(ii) రాష్ట్ర కమిషన్ (State Commission)

(iii) జాతీయ కమిషన్ (National Commission)

**వినియోగదారుల వివాద పరిహార సంస్థల కార్యాలు**

**1. జిల్లా వేదిక (District Forum):** ప్రతి జిల్లాలో కూడా ఒక వేదిక ఉంటుంది. జిల్లా వేదికకు జిల్లా న్యాయాధీశుల అర్హతగల వ్యక్తి అధ్యక్షుడవుతాడు. ఈ వేదిక ఇరవై లక్షల రూపాయల కంటే ఎక్కువగాలేని వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరిస్తుంది. అందులో ఇద్దరు సభ్యులుండి, వారిలో ఒకరు మహిళా సభ్యులుంటారు.

**2. రాష్ట్ర కమిషన్ (State Commission):** రాష్ట్ర ఉన్నత న్యాయాలయ నివృత్త న్యాయమూర్తిగాని లేదా ప్రస్తుత న్యాయమూర్తిగాని ఈ కమిషన్ అధ్యక్షులవుతారు. అందులో సర్వజన లావాదేవి రంగాలలో సామర్థ్యం కలిగియున్న ఇద్దరు సభ్యులుంటారు. వారిలో ఒకరు మహిళా సభ్యులుంటారు. ఈ కమిషన్ ఇరవై లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉండి, ఒక కోటి రూపాయల వరకు విలువగల వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరిస్తుంది.

**3. జాతీయ కమిషన్ (National Commission):** ఈ కమిషన్ కేంద్ర ప్రభుత్వం నుండి నియమించబడిన సర్వోన్నత న్యాయాలయంలోని ఒక న్యాయమూర్తి అధ్యక్షతతో కూడియుం టుంది. అందులో ఇతర నలుగురు సభ్యులుంటారు. వారు సర్వజన లావాదేవీలు లేదా పరిపాలనలో నిపుణులై ఉండాలి. వారిలో ఒకరు మహిళా సభ్యురాలు ఉంటారు. ఈ కమిషన్ ఏదైనా ఫిర్యాదు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగియున్నచో, అలాంటి ఫిర్యాదులను పరిష్కరిస్తుంది.

**వినియోగదారుల న్యాయాలయంలో చేయు ఫిర్యాదులో ఉండవలసిన వివరాలు**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ఫిర్యాదులు చేతిరాత లేదా టైపు చేసిన నమూనాలో ఉండాలి.
- ఈ వివరాలలో ఫిర్యాదుదారుని పేరు, చిరునామా మరియు దూరవాణి సంఖ్య సరిగ్గా నమోదు చేసి వుండాలి.
- ఏ వస్తువుతో నష్టం కలిగింది లేదా మోసం జరిగిందో అనునది మరియు నష్టపోయిన విలువను సరిగ్గా నమోదు చేసి ఉండాలి.
- నష్టానికి సరైన పరిహార విలువ మరియు దానిని సంబంధించిన రషీదు లేదా బిల్లు జతచేయాలి.
- ఫిర్యాదుకు ఎటువంటి శుల్కం లేదా రిజిస్ట్రేషన్ శుల్కం ఉండదు.
- వినియోగదారుడే నేరుగా తన ఫిర్యాదును అధ్యక్షుడి ముమదు వాదించవచ్చు. వకీలు అవసరం లేదు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి:**

1. వినియోగదారునికి ఉన్న మరొక పేరు ________.
2. డబ్బు పొంది వస్తువు లేదా సేవ నిచ్చువాడు ________.
3. ప్రతి సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ________ న ఆచరిస్తాం.
4. పరిహారం మొత్తం 5 లక్షల రూపాయలు మీరినచో ________ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి.

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. వినియోగదారుడు అనగా ఎవరు?
2. వినియోగదారుని ఉద్యమం యొక్క మూల ఆశయం ఏది?
3. ప్రతి వినియోగదారునికి గల హక్కు ఏది?
4. భారతదేశంలో వినియోగదారుని సంరక్షణా చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
5. జిల్లా వినియోగదారుల పీఠం యొక్క అధ్యక్షున్ని ఎవరు నియమిస్తారు?

**III. కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. వినియోగదారులు అనుభవిస్తున్న కష్టాలేవి?
2. వినియోగదారుల శోషణకు కారణాలేవి?
3. వినియోగదారుల సంరక్షణా చట్టంలోని నాలుగు ముఖ్య ఉద్దేశ్యాలను తెల్పండి.
4. వినియోగదారుల సంరక్షణా పరిషత్తు యొక్క ముఖ్య కార్యమేమి?
5. మూడు దశల వినియోగదారుల న్యాయాలయాలను తెల్పండి.
6. వినియోగదారుల న్యాయాలయానికి చేసిన ఫిర్యాదులో ఉండవలసిన వివరాలేవి?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**IV.** ఇక్కడ చిత్రం గమనించి, కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.




1. పాకెట్ మీద నమోదు చేసిన ఉత్పాదనా సంస్థ పేరేమిటి?
2. నమోదు చేసిన గరిష్ఠ అమ్మకపు వెల ఎంత?
3. ఆ వస్తువును తయారు చేసిన తేది ఏది?
4. ఏ తేదీలోపల దానిని ఉపయోగించాలి?

**V. కార్యాచరణాలు.**

1. మీ జిల్లా కేంద్రంలోగల జిల్లా వినియోగదారుల వేదికకు ఉపాధ్యాయుల జతలో సందర్శించి, అక్కడి కార్య విధానాలను గమనించి వివరాలు సేకరించండి.
2. వినియోగదారులకు చైతన్యం కల్గించదగు నాలుగు ప్రకటలను తయారుచేయండి.
3. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం అని జాథా చేపట్టి వినియోగదారుల చైతన్యంలో మీరు కూడా పాల్గొనండి.
4. వివిధ రకాల రషీదు (బిల్లులు)లను సేకరించండి.

**VI. కార్యయోజనం.**

1. ఒక వస్తువు కొనడంలో మీరు మోసపోయిన ఒక సందర్భాన్ని కల్పించుకొని, జిల్లా వినియోగదారుల వేదికకు చేయు ఫిర్యాదును తయారుచేసి, సరైన రికార్డులను మీరే సృష్టించుకోండి.



Downloaded from https:// www.studiestoday.com